
విశ్వకర్మ ప్రణీత

# విశ్వకర్మ ప్రకాశము

## ఆధునిక వాస్తు సమస్యలకు సమాధాన గ్రంథము



జ్యోతిష విశారద - వాస్తు సమ్రాట్

డా॥ ముదుండి విశ్వనాథరాజు

ఓం

## విశ్వకర్మప్రణీత

# విశ్వకర్మ ప్రకాశము

సుఖ సమృద్ధికారక మౌలిక జాన ప్రదాయక సర్వోత్తమ వాస్తు గ్రంథము


వ్యాఖ్యానం
జ్యోతిష విశారద
**డాక్టరు. ఎం. విశ్వనాథ రాజు**
భాషాప్రవీణ
ఎం. ఏ. తెలుగు, హిందీ, సంస్కృతం, జ్యోతిషం (గోల్డ్‌మెడల్)



ప్రకాశకులు

**శ్రీ సాయి వాస్తు పబ్లికేషన్స్**
హైదరాబాదు - 50052

ఫోన్ : 9440945403
9030406958

Visva karma Pranitha
Visvakarma Prakasam
Translated by Dr. M. Viswanatha Raju
Sri Sai Vastu Publications

First Edition - 1000 copies
Feb : 2012
Price : 150/-

Books available at
**Dr. M. V. Raju**
*H.No. 6-3-120/6, N.P.A. Colony*
*Near Mahesh Vidya Bhavan School*
*Sivarampally, Hyderabad - 500052*
*Phone : 9440945403*
*9030406958*

**D.T. P:** Sri Vagdevi Grafics.Hyderabad, **Ph No :** 9490025154

***Printer:***

***All Visalandra Show Rooms***
*Bank Street, Hyderabad ph: 24602946*
***Sri Gopal Publications**, Lane Opp. Arya Samaj Mandir,*
*Hyderabad - 027.Ph : 24658101*
***Telugu Book House**, Hyd - 027, Ph No: 9247446497*
***Gandhi Book House**, Gandhi Gnana Mandir, Koti,*
*Hyderabad, Ph : 9490004261*

## ముందు మాట

# విశ్వకర్మ ప్రకాశ విశిష్టత

ప్రపంచములోని ప్రాచీన వాస్తు కళాక్షేత్రములలో భారతదేశమునకు అత్యంత గౌరవపూర్వకమైన స్థానమున్నది. ఈ విషయమును మనము గర్వముతో చెప్పవచ్చును. దీనిలో ఏ విధమైన అతిశయోక్తి లేదు. శిల్పి చిత్రకళలలో రాజభవన నిర్మాణరీతులలో భారతీయ వాస్తుసంపద అపూర్వమైనది.

ఆధునిక కాలంలో యాంత్రిక యుగంలో జీవించే మనుషులకు ప్రాచీనకళలు సిద్ధాంతములు తెలుసుకొనుటకు తగిన సమయములేదు. అయినప్పటికి ఉన్న సమయములో కొంత సమయాన్ని కేటాయించి మన ప్రాచీనవాస్తు విశిష్టతను దానిలో ఉన్న వైజ్ఞానిక సాంకేతిక జ్ఞానాన్ని గ్రహించవలసిన అవసర మెంతైన ఉన్నది. ఆ అవసరాన్ని గుర్తించి సంప్రదాయ బద్ధమైన, వైజ్ఞానికమైన,ఆధ్యాత్మిక దృష్టికోణముతో లోకము యొక్క హితముకోరి రచింపబడిన ప్రథమ వాస్తుశాస్త్ర ప్రవర్తక గ్రంథమైన విశ్వకర్మ ప్రకాశమును అనువదించి మీముందుంచుటకు ప్రయత్నించితిని.

విశ్వకర్మచే రచింపబడిన ఈ విశ్వకర్మ ప్రకాశమను వాస్తుగ్రంథము పరమ ప్రామాణికమైనది. సమరాంగణ సూత్రధారములో విశ్వకర్మను గురించి తెలుపబడిన కథ ఉన్నది.

బ్రహ్మ సృష్టి చేసిన తరువాత బ్రహ్మాండస్వరూపమును తయారు చేయుపనిని 'పృథువు' అను రాజునకు అప్పగించెను. కాని పృథువు రాజు అగుట వలన స్థపతి కార్యమును (భవనాది నిర్మాణ కార్యము) ఎట్లు చేయగలుడు? అందువలన అతడు పితామహుని దగ్గరకు వెళ్ళెను. భూదేవి కూడా బ్రహ్మ దగ్గరకు వచ్చినది. ఇద్దరి వచనములను విన్న బ్రహ్మ విశ్వకర్మను పిలిచి ప్రపంచ నిర్మాణ కార్యమును అప్పగించెను. విశ్వకర్మ మొదట దేవతల నగరమును నిర్మించెను. తరువాత గృహనిర్మాణ రీతులను తెలియజేస్తు వాస్తుశాస్త్రమును రచించెను. వాస్తు శాస్త్రవేత్తకు సాముద్రికముష గణితము, జ్యోతిషము, ఛందస్సుల జ్ఞానమావశ్యకమని తెలిపెను. విశ్వకర్మ దేవతల వాస్తుశిల్పి తరువాత భూలోకవాసులకు ప్రథమవాస్తు ప్రవర్తకుడయ్యెను.

ప్రస్తుతం అనేక ఆధునిక వాస్తు గ్రంథములు బజారులో లభ్యమగుచున్నవి.

అనువాద జ్యోతిష గ్రంథములున్నవి. కాని సంప్రదాయ వాస్తు గ్రంథమొక్కటి లభించుటలేదు. నాకు తెలిసి ఇదే మొదటి అనువాద వాస్తు శాస్త్ర గ్రంథమని భావించుచున్నాను. సాంప్రదాయబద్ధమైన, వైజ్ఞానిక రూపమైన ఈ విశ్వకర్మ ప్రకాశమును చదివి పాఠకులు ప్రయోజనము పొందగలరను ఉద్దేశముతో అనువాద రచన మీకందించుచున్నాను. ఈ అనువాద పఠనము వలన ఏ కొంత ప్రయోజనము చేకూరినను నాప్రయత్నము సఫలమైనదని భావింతును.

ఈ రచనకు ప్రోత్సాహించిన మాగురుదేవులు దైవజ్ఞ శ్రీ గోరస వీరభద్రాచార్యులు వారికి దైవజ్ఞ శ్రీ సి.వి.బి. సుబ్రహ్మణ్యంగారికి ప్రియమిత్రులు శ్రీ రామచందర్ గారికి (ఓ.ఎస్. డి దూరవిద్యా కేంద్రం) నాహృదయ పూర్వక నమస్కారములు తెలియజేయుచున్నాను.

ఎంత జాగ్రత్త వహించినను తప్పులు దొర్లుట సహజము. దయ ఉంచి

దోషములున్న తెలియజేసిన పండితులకు నమస్సులర్పిస్తూ మళ్ళీ ముద్రణలో
సరిజేయగలవాడను. ఈ గ్రంథ ముద్రణలో సహకరించి ప్రోత్సహించిన మిత్రులు శ్రేయోభిలాషులందరికి హృదయపూర్వక నమస్సులతో

భవదీయుడు

**డాక్టరు.ఎం.విశ్వనాథరాజు**

ఓం

## ఆశీర్వచనము

జ్యోతిషశాఖాధిపతి
తెలుగు విశ్వవిద్యాలయము
హైదరాబాదు.

జ్యోతిష మహార్ణవ, వాస్తుసమ్రాట్
దైవజ్ఞ శ్రీ గౌరస వీరభద్రాచార్యులు ఎం.ఏ

**'వాస్తుశాస్త్రం ప్రవక్ష్యామి లోకానాం హితకామ్యయా'** వాస్తుశాస్త్రమును లోకములోని జనులు హితము కోరి వ్రాస్తున్నాను అని విశ్వకర్మ తెలిపెను. లోకహితము కోరి చేయు ఏ పనియైన అమోదింపదగినదే. అటు వంటి కార్యమును తలపెట్టి సంపూర్ణ సాఫల్యము పొందినారనుటకు ఈ గ్రంథము ఉదాహరణము.

మయమతము, అపరాజిత పృచ్ఛ, సమరాంగణ సూత్రధారము, మానసారము, వస్తు రత్నాకరాది సంప్రదాయ వాస్తు గ్రంథముల అనువాదము చేసి గృహస్థులకందజేయ వలసిన అనసరమున్నది. ప్రస్తుతకాలంలో వాస్తు శాస్త్రమున శాస్త్రాధార విషయాలు కాక అశాస్త్రీయ విషయములకు ఎక్కువ ప్రాధాన్యత నిచ్చుచున్నారు. ఇట్టి తరుణములో తెలుగు వారికి శాస్త్రీయ విషయములు బోధించు ఈ గ్రంథము ప్రజోపకారి కాగలదు.

తెలుగులో శాస్త్రీయ వాస్తు గ్రంథముల కొరతను తీర్చుటకు చేసిన ప్రయత్నమే ఈ విశ్వకర్మ ప్రకాశ గ్రంథము.

ఈ గ్రంథ రచయిత తెలుగు విశ్వవిద్యాలయ విద్యార్థి కావటం మాకు గర్వకారణం. ఈ గ్రంథ అనువాద విషయమై వారు ఆసక్తి కనబరచినపుడు ప్రోత్సాహించుట జరిగినది. ఆధునిక వాస్తు గ్రంథముల పరంపరలో సంప్రదాయ వాస్తు కనుమరుగయ్యే స్థితిలో ఇటు వంటి గ్రంథ రచన చేయుట ఎంతైన అవసరము.

ఈనాడు గృహనిర్మాణము చేయువారుగాని, గృహనిర్మాణమునందలి బాగోగులను గురించి విజ్ఞాన సముపార్జన చేయువారికి గాని ఇది అత్యంత ఉపయోగకరమైన గ్రంథము. ప్రతి గృహము నందుండవలసినదని దీనిని అధ్యయనము చేసిన వారు గుర్తించగలరు. తెలుగు భాషలో మొట్ట మొదట అనువదింపబడి అందరికి అర్థమగు రీతిలో సులభమైన శైలిలో వ్రాయబడినది.

సమాజ శ్రేయస్సును కోరి ఇటువంటి సంప్రదాయ వాస్తు గ్రంథముల రచనలను మరిన్ని చేయగలరని ఆశీర్వదించుచున్నాను.

తేది:                                                  – గౌరస వీరభద్రాచార్యులు

# విషయసూచిక

**ప్రథమోఽధ్యాయ:**

**వాస్తు శాస్త్రము - వాస్తు పురుష వర్ణనము**


| | | |
|---|---|---|
| 1. | వాస్తుశాస్త్రము ఎందుకు చదవాలి ? | 1 |
| 2. | వాస్తు పురుషుని ఉత్పత్తి | 2 |
| 3. | వాస్తు శాంతి ఎప్పుడు చేయాలి ? | 5 |
| 4. | భూ లక్షణము | 5 |
| 5. | శుభాశుభ ఆకారభూములు | 6 |
| 6. | భూ ఫలవిచారము | 8 |
| 7. | భూపరీక్షా విచారము | 11 |
| 8. | శకున విచారము | 13 |
| 9. | భూఖనన విచారము | 15 |
| 10. | రాహుఫల విచారము | 19 |
| 11. | చక్రవాస జ్ఞానము | 21 |
| 12. | లోహదండాది పూజనము | 21 |
| 13. | ఖనన సమయ శకునములు | 22 |
| 14. | ఖనన సమయములో అపశకునములు | 23 |


**ద్వితీ యోఽధ్యాయ: - స్వప్నవిధి విచారము**


| | | |
|---|---|---|
| 1. | స్వప్న విచారము | 24 |
| 2. | దిక్సాధనము | 26 |
| 3. | భూమి పల్లముగా ఉన్న ఫలము | 26 |
| 4. | గృహనిర్మాణ మాసఫలము | 27 |
| 5. | గృహారంభ సంక్రాంతి ఫలము | 28 |
| 6. | గ్రహబల విచారము | 29 |
| 7. | రాశిగత రవిఫలము | 30 |

| | | |
|---|---|---|
| 08. | గృహ ప్రమాణము | 31 |
| 09. | గృహారంభ విషయములో విడువ వలసిన తిథులు | 32 |
| 10. | ఆయ విచారము | 32 |
| 11. | వర్ణానుసార ఆయ విచారము | 34 |
| 12. | గృహాయ సాధనము | 35 |
| 13. | అంశ సాధనము | 36 |
| 14. | గృహ మేలాపకము | 36 |
| 15. | గృహరాశి విచారము | 37 |
| 16. | గృహ నక్షత్ర ఫలము | 38 |
| 17. | గృహ విస్తారము | 39 |
| 18. | కక్షా విచారము | 40 |
| 19. | గృహ నామ ప్రస్తారము | 41 |
| 20. | అలింద విచారము | 43 |
| 21. | గృహ దైర్ఘ్యము (పొడవు) | 44 |
| 22. | గృహశాలా నిర్ణయము | 45 |
| 23. | రాజ గృహ ప్రమాణము | 47 |
| 24. | మంత్రి గృహ ప్రమాణము | 47 |
| 25. | రాణి గృహ ప్రమాణము | 48 |
| 26. | రాజకుమారుల గృహ ప్రమాణము | 48 |
| 27. | ఇతర గృహ ప్రమాణములు | 49 |
| 28. | చతుశ్శాలా గృహము | 50 |
| 29. | వీధి ప్రమాణము | 50 |
| 30. | గృహము యొక్క ఎత్తు | 51 |
| 31. | అన్య వర్ణ గృహ ప్రమాణము | 51 |
| 32. | గోడ ప్రమాణము | 52 |
| 33. | ద్వార ప్రమాణము | 52 |

| | | |
|---|---|---|
| 33. | స్తంభ ప్రమాణము | 52 |
| 34. | సర్వతో భద్రగృహము | 53 |
| 35. | ద్విశాలా గృహములు | 53 |
| 36. | త్రిశాలా గృహములు | 56 |
| 37. | చతుశ్శాలా గృహములు | 56 |
| **తృతీయోఽధ్యాయ: – గృహారంభ విచారము** | | |
| 1. | శుభ సమయ విచారము | 58 |
| 2. | వాస్తు చక్రవిచారము | 59 |
| 3. | గృహాయు యోగములు | 61 |
| 4. | అశుభ యోగములు | 63 |
| 5. | లగ్న సమయవిచారము | 64 |
| 6. | భావఫలము | 65 |
| **చతుర్థోఽధ్యాయ: – శయ్యా విచారము** | | |
| 1. | శయ్యాది విచారము | 69 |
| 2. | గృహనామ విచారము | 70 |
| 3. | శుభ సమయ విచారము | 72 |
| 4. | శంకు నిర్మాణము | 75 |
| 5. | శిలా విచారము | 75 |
| **పఞ్చమోఽధ్యాయ: – శిలాన్యాస విచారము** | | |
| 1. | వాస్తు పురుష విచారము | 78 |
| 2. | వాస్తు పూజా విధానము | 80 |
| 3. | ఏకాశీ పదవాస్తు | 81 |
| 4. | శిరా ప్రమాణ ఫలము | 83 |
| 5. | శల్య జ్ఞానము | 84 |
| 6. | వాస్తు పురుష రేఖా విచారము | 85 |
| 7. | శల్యజ్ఞానము– అన్యవిధము | 86 |

8. శిలాన్యాస రీతి 87
9. బలి విధానము 96
10. అభిషేమంత్రము 102
11. ప్రార్థనా మంత్రము 105
12. శుభాశుభ శకున విచారము 106
13. శిలా స్వరూప విచారము 108
14. విసర్జన మంత్రము 114

**షష్ఠోఽధ్యాయ: - ప్రాసాద నిర్మాణము**

1. ప్రాసాద నిర్మాణ విచారము 115
2. దేవాలయ మహత్వము 115
3. ప్రాసాద శిలన్యాసవిధి 116
4. శుభ శిలా లక్షణము 117
5. ఇటుక లక్షణము 118
6. ప్రాసాద విభాగ లక్షణము 122
7. అన్య లక్షణములు 123
8. తృతీయప్రాసాద లక్షణము 124
9. శికర, ప్రాసాద నామములు - ప్రమాణములు 126
10. పీఠికా లక్షణము 130
11. అన్యశుభ విచారము 130
12. మండప లక్షణము 132

**సప్తమోఽధ్యాయ: - దుర్గ నిర్మాణము**

1. గృహముఖా దిశా పద్ధతులు 134
2. తిథి విచారము 143
3. ద్వార స్థాపన విధి 144
4. స్తంభ స్థాపన విధి 145
5. దిశా సాధనము 146

| | | |
|---|---|---|
| 6. | ద్వార ఫల విచారము | 147 |
| 7. | ద్వారవేధ విచారము | 150 |
| 8. | ద్వార ప్రమాణము | 152 |
| 9. | ద్వారవేధ పరిహారము | 153 |
| 10. | కపాట (తలుపు) లక్షణము | 153 |
| 11. | శకట లక్షణము | 154 |
| 12. | గృహస్థితి విచారము | 155 |
| **అష్టమోఽధ్యాయ: - జలాశయ విచారము** | | |
| 1. | జలాశయ విచారము | 157 |
| 2. | మాస శుద్ధి విచారము | 157 |
| 3. | లగ్నశుద్ధి విచారము | 158 |
| 4. | జలాశయ దిశా విచారము | 160 |
| 5. | గ్రహస్థితి ననుసరించి ఫలము | 161 |
| 6. | జలాశయారంభ విధము | 162 |
| 7. | జలాశయ ప్రతిష్ఠా ముహూర్తము | 162 |
| **నవమోఽధ్యాయ: - వృక్షఛేదన - కాష్ఠవిచారము** | | |
| 1. | వృక్షవిచారము | 164 |
| 2. | వృక్ష ఛేదన ముహూర్తము | 164 |
| 3. | శుభాశుభ వృ- విచారము | 165 |
| 4. | వృక్షఛేదన రీతి | 167 |
| 5. | వృక్షకాష్ఠ సంబంధ విచారము | 169 |
| **దశమోఽధ్యాయ:- గృహప్రవేశ విచారము** | | |
| 1. | గృహప్రవేశ విచారము | 171 |
| 2. | గృహ ప్రవేశ సమయ విచారము | 172 |
| 3. | గృహ ప్రవేశము - శుభాశుభ విచారము | 173 |
| 4. | వాస్తుపూజా ముహూర్తము | 175 |

5. అన్య శుభాశుభా విచారము 176

6. శయన సంబంధ విచారము 178

7. శయ్యా విచారము 179

8. శయ్యాకాష్ఠ ఫలము 182

9. ఛిద్రనామములు – లక్షణములు 185

10. గృహ ప్రవేశ కుంభ చక్ర విచారము 186

11. గృహప్రవేశ సమయ నియమము 186

**ఏకాదశోఽధ్యాయ: – దుర్గ నిర్మాణ విచారము**

1. దుర్గ నిర్మాణము 190

2. దుర్గనామములు – లక్షణములు 190

3. దుర్గశాంతి విధానము 194

**ద్వాదశోఽధ్యాయ: – శల్య జ్ఞాణ శోధనము**

1. శల్యజ్ఞానము 198

2. శల్యజ్ఞాన రీతులు 199

3. శల్యములు తీయు విధము 202

**త్రయోదశోఽధ్యాయ: – గృహవేధ నిర్ణయము**

1. వేధ నిర్ణయము 210

2. అన్య గృహ విచారము 212

3. బాహ్యా వేధలు 213

4. ద్విజులు గృహవేధలు 217

5. అన్యవేధలు 218

6. శుభ గృహ – కూప విచారము 222

7. వృక్ష వేధ విచారము 223

8. వేధ దోషనివారణము 225

9. పతాకారోపనము 226

సమాపనము 228



# విశ్వకర్మప్రకాశము

**జయతి వరద మూర్తిర్మఙ్గలం మఙ్గలానామ్**
**జయతి సకలవంద్యా భారతీ బ్రహ్మరూపా**
**జయతి భువనమాతా చిన్మయీమోక్షరూపా**
**దిశతు మమ మహేశో వాఙ్మయ: శబ్దరూపమ్ –1**

వరముల నొసంగు మూర్తి, మంగళములకు మంగళము కలిగించు శ్రీగణపతికి జయమగుగాక. అందరికి వందనీయురాలు బ్రహ్మ స్వరూపిణియైన సరస్వతికి జయమగు గాక, చేతనస్వరూపిణి మోక్షదాయినియైన జగన్మాతకు జయమగుగాక. ఓమహేశా! నాకు శబ్దరూప జ్ఞానమును కలిగించుము.

## ఒకటవ అధ్యాయము

## వాస్తుశాస్త్రము - వాస్తు పురుషవర్ణనము

### 1. వాస్తుశాస్త్రము ఎందుకు చదవాలి ?

**ఆ బ్రహ్మభువనాల్లోకా గృహస్థాశ్రమ మాశ్రితా:**
**యతస్తస్మాత్ గృహారమ్భ ప్రవేశ సమయం హ్యహమ్ –2**

బ్రహ్మలోకము మొదలుకొని భువనపర్యంతము ఎన్నిలోకములున్నవో అన్నింటిలోను గృహస్థాశ్రమ ధర్మాన్ని ఆశ్రయించిన వారున్నారు. అందువలన గృహారంభము గృహప్రవేశము గూర్చి తెలుపుతున్నాను.

**కథయామి మునిశ్రేష్ఠ శృణు ష్వైకాగ్రమానస:**
**యదుక్తం శమ్భునా పూర్వం వాస్తుశాస్త్రం పురాతనమ్ –3**

ఓ మునిశ్రేష్ఠుడా ! నీవు ఏకాగ్ర చిత్తుడవై వినుము. నేను ప్రాచీన వాస్తుశాస్త్రమును చెబుతున్నాను. దీనిని పూర్వకాలములో పరమశివుడు మొదటగా తెలిపెను.

**పరాశర: ప్రాహ బృహద్రథాయ బృహద్రథ: ప్రాహ చ విశ్వకర్మణే**

**సవిశ్వకర్మా జగతాం హితాయ ప్రోవాచ శాస్త్రం బహుభేదయుక్తమ్ –4**

వాస్తుశాస్త్రమును పరాశరుడు బృహద్రథునకు తెల్పెను. బృహద్రథుడు విశ్వకర్మకు తెలుపగా అతడు లోకకళ్యాణము కొరకు అనేక భేదములతో కూడిన వాస్తుశాస్త్రమును ఉక్తియుక్తముగా తెలిపెను.

**విశ్వకర్మోవాచ –**

**వాస్తుశాస్త్రం ప్రవక్ష్యామి లోకానాం హితకామ్యయా –5**

"జగత్తుకు కళ్యాణము చేయుట కొరకు వాస్తుశాస్త్రమును తెలుపుతున్నాను. అని విశ్వకర్మ తెలిపెను.

## 2. వాస్తు పురుషుని ఉత్పత్తి

**పురా త్రేతాయుగే హ్యాసీన్మహాభూతం వ్యవస్థితమ్**

**స్వాప్యమానం శరీరేణ సకలం భువనం తత: –6**

పూర్వము త్రేతాయుగములో ఒక పెద్ద భూతము ఉద్భవించినది. అది తన శరీరముతో సమస్త ప్రపంచమును ఆక్రమించినది.

**తం దృష్ట్వా విస్మయం దేవా గతా: సేన్ద్రాభయావృతా:**

**తతస్తే భయమాపన్న బ్రహ్మాణం శరణం యయు: –7**

**భూత భావన భూతేశ మహాద్భయముపస్థితమ్**

**క్వ యాస్యామ: క్వ గచ్ఛామో వయం లోకపితామహ –8**

అది చూచి ఇంద్రాది సమస్త దేవతలు భయభీతులై బ్రహ్మను శరణువేడిరి.

'ఓ మహానుభావా! లోకపితామహా ! చాలాభయము కలుగుతున్నది. మేము ఎక్కడికి వెళ్ళాలి?

**మా కుర్వంతు భయం దేవా విగృహ్యా తన్మహా బలమ్**

**నిపాత్యాధోముఖం భూమౌ నిర్విశఙ్కా భవిష్యథ –9**

ఓ దేవగణములారా ! భయపడవలదు. మీరు ఈ భూతమును పట్టుకొని భూమి యందు అధోముఖముగా పడవేసి నిర్భయులు కాగలరు అని బ్రహ్మచెప్పెను.


**తతస్తై: క్రోధ సన్తప్తైర్గృహీత్వా తం మహాబలమ్**

**వినిక్షిప్తమధో వక్రం స్థితాస్తత్రైవ తే సురా: –10**

బహ్మ మాటలు విని క్రోధముతో కూడిన దేవగణము మహాబలుడైన భూతమును

పట్టుకొని అధోముఖముగా భూమిపై పడవేసి ఆ భూతముపై కూర్చొనిరి.

వాస్తు పురుషుని చిత్రము




## వాస్తు పురుషుని పై స్థాపన కాబడిన దేవతలు

వాయువ్యము ఉత్తరం ఈశాన్యం

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| రోగ | నాగ | ముఖ్య | భల్లాట | సోమ | సర్ప | అదితి | దితి | శిఖి |
| పాప | రుద్ర | | | | | | అప వత్స | పర్జన్య |
| శోక | శేష | రుద్ర | పృధ్వీధర | | | అప | జయంత | |
| అసుర | | మిత్ర | బ్రహ్మ | | | వత్స | కులిశాయుధ | |
| వరుణ | | | | | | ఆర్యమ | సూర్య | |
| పుష్పదంత | | | | | | | సత్య | |
| సుగ్రీవ | | ఇంద్ర | వివశ్వాన్ | | | సవిత | భృశ | |
| దౌవారిక | జయ | భృంగరాజ | గంధర్వ | యమ | గృహక్షత | వితథ | పవిత్ర | ఆకాశ |
| పితృ | మృగ | | | | | | పూష | అగ్ని |

పశ్చిమం తూర్పు

నైరృతి దక్షిణం ఆగ్నేయం

**తమేవ వాస్తుపురుషం బ్రహ్మాసమ సృజత్ప్రభు:**
**కృష్ణపక్షే తృతీయాయాం మాసి భాద్రపదేతథా** **–11**
**శనివారే భవేజ్జన్మ నక్షత్రే కృత్తికాసు చ**
**యోగస్తస్య వ్యతీపాత: కరణం విష్టిసంజ్ఞకమ్** **–12**

ఆ మహాభూతమునకే బ్రహ్మ వాస్తుపురుషుడని నామము నొసంగెను. భాద్రపదమాసము కృష్ణపక్షములో తదియ శనివారము కృత్తికా నక్షత్రము వ్యతీపాత యోగము విష్టికరణము.

**భద్రాంతరే భవేజ్జన్మ కులికే తు తథైవ చ**
**క్రోశమానం మహాశబ్దం బ్రహ్మాణం సమపద్యత** **–13**
**చరాచరమిదం సర్వం త్వయా సృష్టం జగత్ప్రభో**
**వినాపరాధేన చ మాం పీడయన్తి సురాభృశమ్** **–14**

భద్రమధ్యములో కులికముహూర్తములో వాస్తు పురుషుని ఉత్పత్తి జరిగినది. అతడు

పుట్టిన వెంటనే భయంకరముగా గర్జిస్తు బ్రహ్మ ఎదుటికివచ్చి ఈవిధముగా పలికెను. ఓ **ప్రభూ ! నీవు ఈ సంపూర్ణ జగత్తుకు సృష్టికర్తవు. ఏ అపరాధము చేయనప్పటికి దేవతలు** నాకు కష్టమును కలిగిస్తున్నారు. వారి నుండి నన్ను రక్షింపుము.

**వరం తస్మై దదౌప్రీతో బ్రహ్మాలోకపితామహ:**
**గ్రామో వా నగరేవాపి దుర్గేవా పత్తనోఽపి వా** **–15**
**ప్రాసాదే చ ప్రపాయాం చ జలోద్యానే తథైవ చ**
**యస్త్వాం న పూజయేన్మర్త్యో మోహాద్వాస్తునర ప్రభో** **–16**

**ఆశ్రియం మృత్యుమాప్నోతి విఘ్నస్తస్య పదే పదే**
**వాస్తుపూజా మకుర్వాణ స్తవాహారో భవిష్యతి** **–17**
**ఇత్యుక్త్వాన్తర్దధే సద్యో బ్రహ్మా విదాంవర:**
**వాస్తుపూజాం ప్రకుర్వీత గృహారమ్భ– ప్రవేశనే** **–18**

ఈ వచనములు విని బ్రహ్మ ప్రసన్నుడై గ్రామము, నగరము, దుర్గము, గృహము, **రాజప్రసాదము, జలాశయము, ఉద్యానవనములు, నిర్మించినపుడు ఓ ప్రభూ! వాస్తు పురుషా! మోహవశమున నీ పూజను చేయనివారు దరిద్రమును మృత్యువును పొందెదరు. అటు వంటి వారికి ప్రతి క్షణము కష్టములు కలుగును. భవిష్యత్తులో నీకు ఆహారమయ్యెదరు** అని వాస్తు పురుషునికి వరమునొసంగి బ్రహ్మ అంతర్ధానయ్యెను. అందువలన గృహారంభ,

గృహ ప్రవేశ సమయములలో  వాస్తు పూజచేయవలెను.

**3. వాస్తుశాంతి ఎప్పుడు చేయాలి ?**

**ద్వారా భివర్తనే చైవ త్రివిధే చ ప్రవేశనే**
**ప్రతివర్షే చ యజ్ఞాదౌ తథా పుత్రస్యజన్మని -19**
**వ్రతబంధే వివాహే చ తథైవ చ మహోత్సవే**
**జీర్ణోద్ధారే తథా శల్యాన్యాసే చైవ విశేషత: -20**
**వజ్రాగ్నిదూషితే భగ్నే సర్పచాణ్డాలవేష్టితే**
**ఉలూకవాసితే సప్తరాత్రౌ కాకాధివాసితే -21**
**మృగాధివాసితే రాత్రౌ గోమార్జారాభినాదితే**
**వారణాశ్వాది విరుతే స్త్రీణాం యుద్ధాభిదూషితే -22**
**కపోతక గృహావాసే మధూనాం నిలయేతథా**
**అన్యైశ్చైవ మహోత్పాతైర్దూషితే  శాన్తిమాచరేత్ -23**

ద్వారనిర్మాణము, త్రివిధ గృహప్రవేశము (యాత్ర నుండి తిరిగి వచ్చినపుడు, నూతన గృహప్రవేశము, యాత్రానంతర నవీన గృహప్రవేశము)లలో యజ్ఞాదులు చేయునపుడు, పుత్రుడు జన్మించినపుడు, యజ్ఞోపవీత ధారణము, వివాహము, ఉత్సవము, జీర్ణోద్ధారణ చేయునపుడు. శల్యములను సంగ్రహించినపుడు, జీర్ణమైనపుడు, పిడుగు పడినపుడు, అగ్నితోదగ్ధమైన ఇంటిలో,  సర్పము నివసించిన ఇంటిలో, గుడ్లగూబ కాకి ఏడు రోజులు ఇంటిలో ఉన్నపుడు, గృహములో రాత్రులందు జంతువులు నివసించినపుడు, గోవు పిల్లి అరచినపుడు, ఏనుగు, గుర్రము విశేషశబ్దములు చేయునపుడు, స్త్రీలు జగడము లాడినపుడు, ఇంటిలో పావురమున్నపుడు, తేనెపట్టు ఇంటిలో పెట్టినపుడు, అనేక విధములైన ఉపద్రవములు కలిగినపుడు వాస్తుశాంతి తప్పక చేయవలెను.

**4. భూ లక్షణము**

**అథాఽ త: సమ్ప్రవక్ష్యామి లోకానాం హితకామ్యయా**
**శ్వేతా రక్తాచ తథా పీతా కృష్ణవర్ణానుపూర్వత: -24**
**సుగన్ధా బ్రాహ్మణీ భూమీ రక్తగన్ధాతు క్షత్రియా**
**మధుగన్ధా భవేద్వైశ్యా మద్యగన్ధా చ శూద్రిణీ -25**

ఇప్పుడు నేను భూమిపై ఉన్న జనులకు శుభము కలుగుటకు భూ లక్షణమును చెప్పెదను. బ్రాహ్మణాది వర్ణములకు వరుసగా తెలుపు,ఎరుపు,పసుపు,నలుపు,రంగు భూములు శుభమును కలిగించును. తెలుపురంగు కలిగిన భూమి బ్రాహ్మణులకు, ఎరుపురంగు భూమి క్షత్రియులకు, పసుపు రంగు భూమి వైశ్యులకు నలుపురంగు భూమి శూద్రులకు మంచిది. మంచి వాసన కలిగిన భూమి బ్రాహ్మణి, రక్తపువాసన కలిగిన భూమి క్షత్రియ, తేనెవాసన కలిగిన వైశ్య, మధ్యపువాసన కలిగిన భూమి శూద్రిణి అని చెప్పబడును.

**మధురాబ్రాహ్మణీ భూమి: కషాయా క్షత్రియామతా**
**ఆమ్లావైశ్యా భవేత్ భూమిస్తిక్తా శూద్రా ప్రకీర్తితా** **-26**

ఏ భూమిలో మట్టిరుచి మధురంగా ఉంటుందో అది బ్రాహ్మణి, కషాయ రుచి గల భూమి క్షత్రియ,పులుపు రుచి గల భూమి వైశ్య, చేదు రుచిగల భూమి శూద్ర అవుతుంది.

**భూలక్షణ పట్టిక**

| భూ వివరణ | భూమిరంగు | భూమివాసన | భూమిరుచి | ఎవరికి శుభము |
|---|---|---|---|---|
| బ్రాహ్మణి | తెలుపు | మధురము | మధురము | బ్రాహ్మణులు |
| క్షత్రియ | ఎరుపు | రక్తమాంసము | కషాయము | క్షత్రియులు |
| వైశ్యా | పసుపు | తేనె సదృశం | పులుపు | వైశ్యులు |
| శూద్ర | నలుపు | మద్యసదృశం | చేదు | శూద్రులు |

## 5. శుభాశుభ ఆకారభూములు

**చతురస్రాం గజాకారాం సింహ వృషభ రూపిణీమ్**
**వృత్తాశ్చ భద్రపీఠాశ్చ త్రిశూల లింగసన్నిభమ్** **-27**
**ప్రాసాద ధ్వజకుమ్భాది- దేవానామపి దుర్లభామ్**

చతురస్రాకారభూమి, ఏనుగు ఆకారము కలిగిన భూమి, సింహము, ఎద్దు, గుర్రము,ఏనుగు ఆకారభూమి, గోళాకారము, భద్రపీఠము (పొడవు, వెడల్పులు సమానముగా ఉండి మధ్య సమతలముగా ఉన్నభూమి) చతురస్రము, త్రిశూలము, శివలింగము, కుంభము,(కుండ) ఆకారము కలిగిన భూమి దేవతలకు కూడా లభించుట కష్టము.

**త్రికోణాం శకటాకారాం సూర్పవ్యజన సన్నిభామ్** **-28**
**మురజాకార సదృశాం సర్ప - మణ్డూక రూపిణీమ్**

**ఖరాజగర సజ్కాశాం బకాఞ్చిపిట రూపిణీమ్** **–29**

**ముద్గరాభాం తథోలూక– కాకసర్పనిభాం తథా**

**శూకరోష్ట్రా జసదృశాం ధను: పరశురూపిణీమ్** **– 30**

**కృకలాస శవాకారాం దుర్గమ్యాం చ వివర్జయేత్**

**మనోరమా చ యా భూమి: పరీక్షేత ప్రయత్నత:** **– 31**

త్రికోణభూమి, బండి ఆకారము కలిగిన భూమి, శూర్పాకార (చేట) భూమి, విత్తనము వలె ఉన్నభూమి,మృదంగము, సర్పము, కప్ప, గాడిద, కొండశిలువ, కొంగ, చిపిటము (అటుకులు), ముద్గరము (మృదంగము), గుడ్లగూబ, కాకి, పంది, ఒంటె, కుక్క ధనుస్సు, గొడ్డలి, బల్లి, శవము ఆకారముగల భూములు,నడిచి వెళ్ళటానికి అనుకూలముకాని భూమి ఇటువంటివాటిని వదిలివేయవలెను. సుందరమైన యోగ్యమైన భూమిని పరీక్ష చేయవలెను.

**ద్వితీయా దృఢభూమిశ్చ నిమ్నా చోత్తర పూర్వకే**

**గమ్భీరా బ్రాహ్మణీ భూమిర్నృపాణాం తుఙ్గమాశ్రితా** **– 32**

**వైశ్యానాం సమభూమిశ్చ శూద్రాణాం వికటా స్మృతా**

**సర్వేషాం చైవ వర్ణానాం సమభూమి: శుభావహా** **– 33**

ఉత్తరపూర్వదిశలందు పల్లముగా ఉన్న భుమి దృఢభూమి అని చెప్పబడుతుంది. బ్రాహ్మణులకు గంభీరభూమి, క్షత్రియులకు ఎత్తుగా ఉన్నభూమి, వైశ్యులకు సమతలభూమి, శూద్రులకు వంకరభూమి భవన నిర్మాణము కొరకు శుభకరమైనది. అన్నివర్ణముల వారికి సమతలభూమి శుభకరము.

**శుక్ల వర్ణాచ సర్వేషాం శుభా భూమిరుదాహృతా**

**కుశకాశయుతా బ్రాహ్మీ దూర్వా నృపతివర్గజా** **– 34**

**ఫలపుష్పలతా వైశ్యా శూద్రాణాం తృణసంయుతా**

శ్వేతవర్ణ భూమి చతుర్వర్ణములవారికి శుభమును కలిగిస్తుంది. దర్భలు రెల్లుపొదలు ఉత్పన్నమయ్యే భూమి బ్రాహ్మణభూమి బ్రాహ్మణులకు శుభకరము. దూర్వా (గరిక) యుక్త భూమి క్షత్రియులకు, ఫలపుష్పయుక్తభూమి వైశ్యులకు, తృణ (గడ్డి) యుక్తభూమి శూద్రులకు శుభమును కలిగించును.

**నదీపాత్రశితాం తద్వన్మహాపాషాణసంయుతామ్ - 35**

**పర్వతాగ్రేషు సంలగ్నాం గర్తాం వివరసంయుతామ్**

**వక్రాం సూర్పనిభాం తద్వల్లకుటాభాం కురుపిణీమ్ - 36**

**ముసలాభాం మహాఘోరాం వాయునా వాపి పీడితామ్**

**భల్లభల్లూకసంయుక్తాం మధ్యే వికటరూపిణీమ్ -37**

నది ఒడ్డున ఉన్న పెద్దరాళ్ళతో కూడినభూమి, పర్వతముపై ఉన్న భూమి, గోతులతో కూడిన భూమి, వంకరటింకరగా ఉన్నభూమి, శూర్పా (చేట) కార భూమి,దండము (కర్ర) వలె ఉన్న భూమి మూసల (రోకలి) సమానము వాయు పీడితమైన భూమి నిస్తేజముగా ఉన్నభూమి,ఎలుగుబంట్లతో కూడిన భూమి, మధ్యలో వికటరూపముతో ఉన్న భూమిని వదిలి పెట్టవలెను.

**శ్వశృగాలనిభాం రూక్షాం దన్తకై: పరివారితామ్**

**చైత్యశ్మశాన వల్మీక ధూర్తకాలయవర్జితామ్ -38**
**చతుష్పథమహావృక్షదేవమంత్రినివాసితామ్**

**దూరాశ్రితాం చ భూగర్త యుక్తాం చైవ వివర్జయేత్ -39**

కుక్క, పంది ఆకారము కలిగిన భూమి, దంతములతో కూడినభూమి, చైత్యము, శ్మశానము, పుట్టలతో కూడినభూమి, నక్కలు తిరిగేభూమి, చౌరాస్తా, పెద్ద వృక్షములు, భూతములు నివసించుభూమి, పట్టణమునకు దూరముగా గోతులతో కూడిన భూమిని వదిలి వేయాలి. ఇటువంటి భూములలో భవననిర్మాణము చేయరాదు.

## 6. భూఫల విచారణము

**స్వవర్ణగన్ధా సురసా-ధనధాన్యసుఖావహా**

**వ్యత్యయే వ్యత్యయఫలా అత: కార్యం పరీక్షణమ్ -40**

స్వవర్ణానుసారము వాసనకలిగి, స్వాదిష్టమైన, సుందరమైన భూమిలో నివాసమున్నవారికి ధన ధాన్య సమృద్ధి సుఖము చేకూరును. వ్యతిరేక లక్షణములు కలిగిన భూమిలో వ్యతిరేక ఫలితములు కలుగును. అటువంటి భూమిని పరీక్షచేయాలి.

**చతురస్రా మహాధన్యా ద్విపాభా ధనదాయినీ**

**సింహాభా సగుణాన్ పుత్రాన్ వృషాభా పశువృద్ధిదా -41**

**వృత్తా సద్వృత్తదా భూమిర్భద్రపీఠ నిభా తథా**

**త్రిశూలరూపా వీరాణాముత్పత్తిర్ధన సౌఖ్యదా** **-42**

చతురస్ర భూమి ధనధాన్యములను, గజసదృశ భూమి (గజము వంటి ఆకారము కలిగిన భూమి) ధనమును, సింహాకార భూమి గుణవంతులైన పుత్రులను, వృషభాకారభూమి పశువృద్ధిని, వృత్తాకార భద్రపీఠ సమానభూమి ధనమును, త్రిశూలాకార భూమి వీరులను దానితోపాటు ధనమును కలిగించును.

**లిఙ్గాభా లిఙ్గినాం శ్రేష్ఠా ప్రాసాదధ్వజ సన్నిభా**
**పదోన్నతిం ప్రకురుతే కుమ్భాభా ధనవర్ధినీ** **-43**

శివలింగ ఆకారభూమి సాధువులకు శ్రేష్ఠము, ధ్వజాకారభూమి ఉన్నత పదవినిచ్చును. కుంభాకార భూమి ధనవృద్ధిని కలిగించును.

**త్రికోణా శకటాకారా శూర్పవ్యజనాసన్నిభా**
**క్రమేణ సుతసౌఖ్యార్థ-ధర్మహానికరీ స్మృతా** **-44**

**మురజా వంశహా సర్పమణ్డూకాభా భయావహా**
**నైః స్వం ఖరానుకారా చ మృత్యుదాఽజగరాన్వితా** **-45**

త్రికోణ, శకట (బండి) సూపాకార (చేట), బీజసదృశ భూములు క్రమముగా పుత్ర, సుఖ, ధన, ధర్మములకు హాని కలిగించును. అనగా త్రికోణాకార భూమి పుత్రహానిని, బండి ఆకారము గల భూమి సుఖహానిని, సూపాకారభూమి ధన హానిని, విత్తన ఆకారముగల భూమి ధర్మహానిని కలిగించును. మృదంగాకార భూమి వంశహానిని, సర్పము, కప్ప ఆకారము గల భూమి భయమును, గాడిద ఆకారముగల భూమి దరిద్రమును, కొండశిలువ ఆకారముగల భూమి మృత్యువును కలిగించును.

**చిపిటా పౌరుషైర్హీనా ముద్గరాభా తథైవచ**
**కాకోలూకనిభా తద్వత్ దు:ఖశోక భయప్రదా** **-46**
**సర్పాభా పుత్రపౌత్రఘ్నీ వంశాభా వంశహానిదా**
**శూకరోష్ట్రాజ సదృశీ ధను: పరశురూపిణీ** **-47**
**కుచైలాన్మలినాన్ మూర్ఖాన్ బ్రహ్మఘ్నాన్ జనయేత్సుతాన్**
**కృకలాసశవాకారా మృతపుత్రా ధనార్తిదా** **-48**

చిపిట (అటుకులు) ముద్గరా (సమ్మెట)కార భూములు పురుషార్థమునకు హానిని కలిగించును. కాకి, గుడ్లగూబ ఆకారము కలిగిన భూములు శోకమును, భయమును

కలిగించును. సర్పాకార భూమి పుత్ర పౌత్రనాశమును, గెడ ఆకారముగల భూమి వంశ నాశమును, పంది, ఒంటె, మేక, ధనుస్సు, గొడ్డలి ఆకారము కలిగిన భూమి అశుభ్రముగా ఉండేవారిని, మూర్ఖులను, బ్రాహ్మణనాశము చేయు పుత్రులను ఇచ్చును. తొండ, శవాకారము కలిగిన భూమి పుత్రనాశము, ధనహాని కష్టములను కలిగించును.

**దుర్గమ్యా పాపినాం వంశప్రజాభూమిం పరిత్యజేత్**
**మనోరమా సుతప్రదా దృఢా ధనప్రదా మతా**
**సుతార్థదా తథా పృదక్సురేశదిక్ప్లవా మహీ -49**

ఏ భూమిపైకి వెళ్ళుట కష్టమగునో అటువంటి పాపయుక్తమైన భూమిని వదిలిపెట్టాలి. మనస్సునకు ఆనందము కలిగించు భూమి పుత్రులనిస్తుంది. దృఢమైన భూమి ధనము నిచ్చును. పూర్వోత్తర దిశలలో పల్లము కలిగిన భూమి పుత్రలాభమును కలిగించును.

**గమ్భీర శబ్దాజనయే త్పుత్రాన్ గమ్భీరని: స్వనాన్**
**తుఙ్గా పాదాన్వితాన్కుర్యాత్ సమా సౌభాగ్యదాయినీ -50**

గంభీర ధ్వనినీ చేయుభూమి పుత్రకారకము ఉన్నత భూమి ఉన్నత పదవిని పొందు పుత్రులనిచ్చును. సమతలభూమి సౌభాగ్యమును కలిగించును.

**వికటా శూద్రజాతీనాం తథా దుర్గనివాసినామ్**
**శుభదా నా పరేషాం చ తస్కరాణాం శుభావహా -51**

వికటభూమి శూద్రులకు, కోటలందు నివాసించు వారలకు దొంగలకు శుభకరమైనది. మిగిలిన వారికి అశుభమును కలిగించును.

**స్వవర్ణవర్ణ సౌఖ్యా వర్ణానామన్యాదిప్రత్యదా**
**శుక్లవర్ణా చ సర్వేషాం పుత్రపౌత్ర వివర్ధినీ -52**

స్వవర్ణ సదృశభూమి సవర్ణులకు సుఖమును, అన్యవర్ణులకు అధోగతి కలిగించును. శుక్లవర్ణము కలిగిన భూమి కలిగినవారు పుత్రపౌత్ర లాభమును పొందుదురు.

**కుశకాశాన్వితా బ్రహ్మవర్చసాన్ కురుతే సుతాన్**
**దూర్వాన్వితా వీరజని: ఫలాఢ్యా ధనపుత్రదా -53**

దర్భలు, రెల్లుగడ్డి కలిగినభూమి బ్రహ్మతేజముతో కూడిన పుత్రులనిస్తుంది. గరికతో కూడిన భూమి వీరులను, ఫలములతో కూడిన భూమి ధనమును ఇచ్చును.

**నదీఘాతాశ్రితా మూర్ఖాన్నృతవత్సాంస్తథైవ చ**

**దరిద్రానశ్మ మధ్యస్థా గర్తావస్థా మృషాయుతాన్ -54**

నది ఒడ్డున ఉన్నభూమి మూర్ఖులకు, సంతానహీనులకు జన్మనిస్తుంది. రాళ్ళతో కూడిన భూమి దరిద్రులను, గోతులతో కూడిన భూమి అబద్ధములాడు పుత్రులను పుట్టిస్తుంది.

**వివరా పశుపుత్రార్తిదాయినీ సౌఖ్యహారిణీ**
**వక్రాతివక్రా జనయేత్పుత్రాన్ విద్యావిహీనకాన్ -55**

బొరియలు కలిగిన భూమి పశువులకు, పుత్రులకు దు:ఖము కలిగించును. వంకర టింకరలు కలిగిన భూమి చదువురాని పుత్రులనిచ్చును.

**శూర్పమార్జార లకుటనిభా భీతి సుతార్తిదా**
**ముసలా ముసలాన్ పుత్రాన్ జనయేద్వంశఘాతకాన్ - 56**

శూపాకారము (చేట) మార్జాలా (పిల్లి) కారము, లకుటాకారము కలిగిన భూమి భయమును పుత్రులకు కష్టమును కలిగించును. మూసలాకార (రోకలి) భూమి వంశనాశకులైన పుత్రులనిచ్చును.

**ఘోరా ఘోరప్రదా వాయుపీడితా వాయుభీతిదా**
**భల్ల భిల్లక సంయుక్తా పశుహానిప్రదా సదా - 57**

ఘోర భూమి భయమును, వాయు పీడిత భూమి వాయుభీతిని భల్ల భిల్లులతో కూడినభూమి పశుహానిని కలిగించును.

**వికటా వికటాన్ పుత్రాన్ శ్వశృగాలనిభాంస్తథా**
**దదాతిరూక్షా పరుషా దుర్వచాన్ జనయేత్సుతాన్ - 58**

వికటభూమి, కుక్క, నక్క ఆకారముగల భూమి వికట పుత్రులకు జన్మనిచ్చును. శుష్కించిన (ఎండిన) భూమి శుష్కస్వభావముగల, దుర్వచనములను పలుకు పుత్రులనిచ్చును.

**గృహస్వామి భయం చైత్యే వల్మీకే విపద: స్మృతా:**
**ధూర్తాలయ సమీపేతు పుత్రస్య మరణం ధ్రువమ్ - 59**

చైత్య (చెమ్మతో కూడిన) భూమి భూస్వామికి భయమును, పుట్టలతో కూడిన భూమి విపత్తును కలిగించును. ధూర్తుల సమీపంలో భవనము నిర్మించిన పుత్రనాశనమగును.

**చతుష్పథే త్వకీర్తి: స్యాదుద్వేగో దేవపద్మని**
**అర్థహానిశ్చ సచివేశ్వభ్రే విపద ఉత్కటా**
**గర్తాయాం తు పిపాసా స్యాత్కూర్మాభే ధననాశనమ్ - 60**

చౌరస్తాలో గృహనిర్మాణము కీర్తినాశనమును, దేవమందిర సమీపంలో ఉద్వేగమును, మంత్రులుండు గృహసమీపంలో ధనహానిని కలిగించును. గోతులలో గృహనిర్మాణము కష్టమును అధిక దాహమును, తాబేలు ఆకారముగల భూమి ధనహానిని కలిగించును.

## 7. భూపరీక్షా విధానము

**ప్రథమ పద్ధతి**

**నిఖనేద్ధస్తమాత్రేణ పునస్తేనైన పూరయేత్**
**పాంశునాధికమధ్యోనా శ్రేష్ఠా మధ్యాధమా క్రమాత్ –61**

ఏ భూమిలో భవన నిర్మాణము చేయదలచితిమో ఆ భూమిలో సమానమైన పొడవు వెడల్పులు కలిగిన ఒక గోతిని తవ్వి మట్టిని భయటకు తీయాలి. తరువాత అదేమట్టిని అగోతిలో పూడ్చిన మట్టి అధికముగా ఉన్న, లేక సరిపోయిన, లేక తక్కువ అయిన క్రమముగా ఉత్తమ, మధ్యమ, అధమ ఫలితములనిచ్చును.

**ద్వితీయ పద్ధతి**

**జలేనా పూరయేచ్ఛ్వభ్రం శీఘ్రం గత్వా పదై:శతమ్**
**తత్రైవాగమ్య వీక్షేత న హీనసలిలా శుభా**

హస్త ప్రమాణము గల గోతిలో నీటిని నింపి వంద అడుగుల దూరము వెళ్ళి తిరిగి వచ్చిచూచిన ఆగోతిలో జలము తక్కువైన ఆభూమి శుభకరమైనదికాదు.

**తృతీయ పద్ధతి**

**అరత్నిమాత్రే శ్వభ్రే వా హ్యనులిప్తే చ సర్వత: –62**

**[illegible] –63**
**దీప్తాపూర్వాది గృహ్ణీయా ద్వర్ణానామనుపూర్వశ:**

గోతిని నాలుగు ప్రక్కల అలికి దానిలో మట్టిప్రమిద నుంచి నెయ్యిపోసి నాలుగు ప్రక్కలనాలుగు వత్తులను వెలిగించి చూచిన ఏదిశలో వత్తి అధిక ప్రకాశవంతముగా ఉండునో ఆ దిశయందున్న భూమి పూర్వ దిశాదిగా బ్రాహ్మణ,క్షత్రియ, వైశ్య, శూద్ర వర్ణముల వారికి అనుకూలముగా ఉండును.

**చతుర్థ పద్ధతి**

**హలాకృష్టే తథోద్దేశే సర్వబీజాని వాపయేత్ –64**

**త్రిపఞ్చసప్తరాత్రేణ న ప్రరోహన్తి తాన్యపి**
**ఉప్తబీజా త్రిరాత్రేణ సాంకురా శోభనా మహీ** **-65**
**మధ్యమా పఞ్చరాత్రేణ సప్తరాత్రేణ నిన్దితా**
**తిలాన్వా వాపయేత్తత్ర యవాంశ్చాపి చ సర్షపాన్** **-66**
**అథవా సర్వధాన్యాని వాపయేచ్చ సమన్తత:**
**యత్ర నైవ ప్రరోహన్తి తం ప్రయత్నేన వర్జయేత్** **-67**

గృహనిర్మాణము చేయుభూమిని నాగలితో దున్ని అన్నిరకముల విత్తనములను చల్లవలెను. మూడు, ఐదు, ఏడు రాత్రులలో మొలకలు రాని యెడల ఆభూమి అశుభ కరమైనదిగా భావించాలి.మూడు రాత్రులలో మొలకలు వచ్చిన శ్రేష్ఠభూమి, ఐదు రాత్రులలో వచ్చిన మధ్యమభూమి, ఏడురాత్రులలో వచ్చిన అధమభూమిగా భావించాలి. నువ్వులు, ఆవాలు, యవలు, మున్నగు ధాన్యములను విత్తినపుడు మొలకలురాని భూమిని వదిలి పెట్టవలెను.

**వ్రీహయ: శాలయో ముద్గా గోధూమా: సర్షపాస్తిలా:**
**యవాశ్చౌషధయ: సప్త సర్వబీజాని చైవ హి** **-68**
**సువర్ణ తామ్రపుష్పాణి శ్వభ్ర మధ్యగతానిచ**
**యస్య నామ్ని సమాయన్తి సా భూమిస్తస్య శోభనా** **-69**

వ్రీహి,శాలధాన్యములు, మినుములు, గోధుమలు, ఆవాలు, నువ్వులు,యవాది ఓషధులను సర్వబీజములని అందురు. వీటిని చల్లిన తరువాత వచ్చిన ఫలితాన్ని చూచి ఫలాన్ని నిర్ణయించాలి. భూమి త్రవ్వినపుడు స్వర్ణము, తామ్ర (ఇత్తడి)పు రంగులలో కనిపించు పూలుగల భూమి భూపతికి శుభమును కలిగించును.

**పాంశవో రేణుతాం నీత్వా నిరీక్షేదన్తరిక్షగా:**
**అధోమధ్యోర్ధ్వగా నృణాం గతితుల్యఫలప్రదా** **-70**
**కృష్టాం ప్రరూఢబీజాం గోఽ దృషితాం బ్రాహ్మణైస్తథా**
**గత్వా మహీం గృహపతి: కాలే సాంవత్సరోదితే** **-71**

భూమిపై ఉన్న ధూళిని తీసుకొనిపైకి ఎగురవేసిన అది అధోభాగము, మధ్యభాగము, ఊర్ధ్వభాగములకు వెళ్ళిన స్థితిననుసరించి ఆభూమి, అధో, మధ్య, ఊర్ధ్వగతులనిచ్చును. మట్టి రేణువులు ప్రయాణించే స్థితిననుసరించి రాజుకు వృద్ధి కలుగును.నాగలిచే

దున్నబడిన, బీజములు చల్లిన, గోవులు బ్రాహ్మణులు నివసించినటువంటి భూమిలో శుభ ముహూర్తములో గృహస్థుడు గృహప్రవేశము చేయవలెను.

## 8. శకున విచారము

**పుణ్యాహ శఙ్ఖాధ్యయనామ్బుకుమ్భా విప్రాశ్చ వీణాపటహస్వనాని**
**పుత్రాన్వితా స్త్రీగురవో మృదఙ్గవాద్యాని భేరీనినదా: ప్రశస్తా: –72**

భూమిలో ప్రవేశించే సమయంలో పుణ్యాహవచనము, శంఖము, అధ్యాపన ధ్వని, పూర్ణకుంభము, బ్రాహ్మణ సముదాయము, వీణాధ్వని, పుత్రునితో ఉన్న స్త్రీ, గురుజనులు, మృదంగాదియంత్ర ధ్వనులు, భేరిధ్వనులు శుభమును కలిగించును.

**కన్యా సుధౌతామ్బరవాసకారీ మృద : సురస్యాస్సురభీస్సుగన్ధా :**
**పుష్పాణి చామీకరరౌప్యముక్తా ప్రవాలభక్ష్యాణి శుభావహాని –73**

పరిశుభ్రమైన వస్త్రములు ధరించిన కన్య, మంచి వాసన కలిగిన మట్టి, పుష్పము, స్వర్ణము, ముత్యము, వెండి, పట్టు, రుచికరమైన భోజనపదార్థ దర్శనము శుభఫలమునిచ్చును.

**మృగారాఞ్జనబద్దైక పశుశ్చోష్ణీషచన్దనమ్**
**ఆదర్శవ్యజనం వర్ధమానాశ్చాపి శుభావహా: –74**

భూమిని అమ్మే సమయములో, గృహప్రవేశ సమయములో మృగము, అంజనము, కట్టబడిన పశువు, తలపాగ, చందనము, ఆదర్శభోజ్యపదార్థము దువ్వెన మొదలైన వాటి దర్శనము శుభమును కలిగించును.

**ఆమిషం దధి దుగ్ధం చ నృయానం ఛత్రమేవ చ**
**మీనాళి మిథునం పుంసామాయురారోగ్య వృద్ధిదమ్ –75**

మాంసము, పెరుగు, పల్లకి, గొడుగు, చేపలు, స్త్రీపురుషుల జంట కనిపించిన ఆయుర్వృద్ధి,ఆరోగ్యవృద్ధి కలుగును.

**కమలమమలం గీతారావ: సితోక్షమృగాద్విజా గమనసమయే**
**పుంసాంధన్యా గృహాద్యాధివాసితే గజహయసువాసిన్యస్తథా**
**ప్రవరాఙ్గనా ధనసుఖారోగ్యాయుష్ప్రదా గృహకర్మాణి –76**

స్వచ్ఛమైన కమలము, సంగీతధ్వని, మంచివర్ణము కలిగిన ఎద్దు, మృగము, విప్రుడు, గృహకార్యము కొరకు వెళ్ళు సమయములో కనిపించిన ఉత్తమఫలితము కనిపించును. గృహప్రవేశ సమయములో ఏనుగు, గుఱ్ఱము, సౌభాగ్యవతియైన స్త్రీ కనిపించిన ధనము

సుఖము ఆరోగ్యము ఆయుస్సు కలుగును.

**గణికా చాఙ్కుశం దీపం మాలాం బాలాం సుభాషితామ్**

**తథా వృష్టిర్గృహారమ్భే నివేశే సమభీష్టదా** **–77**

గృహరంభ ప్రవేశ సమయములలో వేశ్య, అంకుశము, దీపముల సమూహము, భూషణములు ధరించిన కన్య కనిపించిన వర్షము కురిసిన, ఉత్తమఫలితము కలుగును.

**దూర్వాణి శత్రువాణీ చ మద్యం చర్మాస్థిరేవ చ**

**తృణం తుషం తథా సర్పచర్మచాఙ్గారమేవ చ** **–78**

గృహారంభ ప్రవేశ సమయములలో చెడుమాటలు, శత్రువుల వచనములు, మద్యము, చర్మము, ఎముకలు, గడ్డి, బూడిద, సర్పచర్మము, బొగ్గులు కనిపించుట అపశకునము అశుభ ఫలదాయకము.

**కార్పాస – లవణ – పఙ్కక్లీబ తైలౌషధానిచ**

**పురీషం కృష్ణధాన్యాని వ్యాధితాభ్యక్తమేవచ** **–79**

పత్తి, ఉప్పు, బురద, నపుంసకుడు, నూనె, ఔషధము, పురీషము, నల్లనిధాన్యము, అనారోగ్యవంతుడు కనిపించుట అపశకునము, అశుభఫలదాయకమగును.

**పతితో జటిలోన్మత్తౌ ముణ్డీ నగ్నశిరస్తథా**

**ఇంధనాని విరావం చ ద్విపక్షి మృగమానుషమ్** **–80**

పతితుడు, జటాధారి, ఉన్మత్తుడు(పిచ్చివాడు) బోడితలవాడు, ఇంధనము, చెడు మాటలు, రెండు పక్షులు, మృగము మనిషి ఒకేచోట కనిపించడము అపశకునమగుట వలన ఆసమయమ్ములో శుభకార్యములు చేసిన నష్టముకల్గును.

**జ్వలితాశాసు దగ్ధాసు ధూమితాసు చ వశ్యత:**

**మరణం నిర్దిశేత్ పాఙ్ఞస్తత్ర శల్యం వినిర్దిశేత్** **–81**

మండుతున్న, మండిన,నాలుగువైపుల పొగ కనిపించుచున్న సమయములో మనుష్యుడు గృహప్రవేశము చేసిన అది అతని మృత్యువగును, ఆభూమిలో ఎముకలున్న మృత్యువు కలుగును.

**యస్యాపశకునం తస్య శల్యం తత్ర భవేత్ గృహే**

**తత్ర వాసం నకుర్వీత గృహం చైవ న కారయేత్** **–82**

ఎక్కడ మనిషికి అపశకునం కనిపిస్తుందో అక్కడ గృహములో ఎముకలుండును.

అటువంటి గృహములో నివాసముండరాదు. గృహము కూడా అటువంటి స్థలములో కట్టరాదు..

**9. భూఖనన విచారము**

**జ్యోతిష శాస్త్రానుసారేణ సుదినే శుభవాసరే**
**సులగ్నే సుముహూర్తే చ సుస్నాత: ప్రాఙ్ముఖో గృహీ** **-83**
**పూజయే ద్గణనాథఞ్చ గ్రహాంశ్చ కలశే స్థితాన్**
**పరీక్షితే చ భూభాగే గోమయేనానులిప్య చ** **-84**
**తత్ర సమ్పూజయే ద్విప్రాన్ దైవజ్ఞం చ తథైవ చ**
**యావత్ప్రమాణా భూర్గ్రాహ్యా గృహార్థం తావతామహీ** **-85**
**పఞ్చగవ్యౌషధి జలైస్తథా పఞ్చామృతేన చ**
**సేచయేచ్ఛుద్ధి కామేన భూసంస్కారాంశ్చ కారయేత్** **-86**

జ్యోతిష శాస్త్రానుసారము, శుభదిన, వార, లగ్న సుముహూర్తములలో స్నానమాచరించి

పూర్వాభిముఖులై కలశముపై గణేశుని స్థాపించి నవగ్రహ పూజనాచరించి, పరీక్షించిన భూమిని ఆవుపేడతో అలికి బ్రాహ్మణులను దైవజ్ఞులను పూజించి గృహమును నిర్మించవలెను. గృహమును నిర్మించుభూమి శుద్ధి చేయుట కొరకు పంచగవ్యము (ఆవుపాలు, పెరుగు, నెయ్యి, మల, మూత్రములు) సర్వఓషధులు, జలము, పంచామృతము, భూమిపై జల్లవలెను.

**తత్ర కుమ్భం నివేశ్యాదౌ హేమగర్భం ఫలైర్యుతమ్**
**సర్వధాన్యయుతం సర్వగన్ధ సర్వౌషధైర్యుతమ్** **-87**

**పుష్పాన్వితం రక్తవర్ణ సవస్త్రం మన్త్రమన్త్రితమ్**
**తస్మిన్నావాహయేత్ఘటే వరుణప్రముఖాస్తదా** **-88**

ఆస్థలములో స్వర్ణయుక్తము, ఫలయుక్తము, సర్వధాన్య యుక్తము, సర్వగంధము, సర్వౌషధయుక్తము, ఫలయుక్తమైన కలశమును ఎరుపురంగు వస్త్రముతో కప్పి మంత్రముతో అభిమంత్రించి కలశముపైకి గ్రహములను వరుణాది దేవతలను ఆహ్వానించవలెను.

**తస్మిన్నావాహయేద్ భూమిం సశైలవనకాననామ్**
**నదీనద సమాయుక్తాం కర్ణికాభిశ్చ భూషితామ్** **-89**
**సాగరైర్వేష్టితామ్ తత్ర పూజయేత్ప్రార్థయేత్తత:**
**దిక్పాలాన్ కులదేవీశ్చ దేవాన్యక్షాంస్తథోరగాన్** **-90**

పర్వతములు వనములు నదీ నదములు సాగరములతో చుట్టబడిన భూమిని ఆవాహన చేసి పూజించితరువాత దిక్పాలకులకు కులదేవతకు నాగులకు పూజను చేయవలెను.

**బలిం చ దత్వా విధి వజ్జలాయేతి జపేత్తత:**
**షడ్బుచం రుద్రజాపఇ్చ ష కారయే ద్విధిపూర్వకమ్ -91**
**తస్మిన్సమ్పూజయే ద్వాస్తుం ప్రార్థయేత్పూజయేత్తత:**
**ఓం నమో భగవతే వాస్తుపురుషాయ కపిలాయచ -92**
**పృథ్వీధరాయ దేవాయ ప్రధానపురుషాయ చ**
**సకల గృహప్రాసాద పుష్కరోద్యాన కర్మణి -93**
**గృహారమ్భప్రథమకాలే సర్వసిద్ధి ప్రదాయక**
**సిద్ధ దేవమనుష్యైశ్చ పూజ్యమానో దివానిశమ్ -94**
**గృహస్థానే ప్రజాపతిక్షేత్రేఽస్మింస్తిష్ట సాప్రృతమ్**

**ఇహాగచ్ఛ ఇమాం పూజాం గృహాణ వరదో భవ -95**

బలి ఇచ్చి 'జలాయ'మంత్రమును జపించాలి. రుద్రాధ్యాయమును విధి ప్రకారము పఠించి తరువాత వాస్తుపురుషుని పూజించాలి. **ఓం నమోభగవతే వాస్తుపురుషాయ కపిలాయచ, పృథ్వీధరాయ దేవాయ ప్రధాన పురుషాయచ** అను మంత్రమును ఉచ్చారణ చేసి నమస్కరించాలి. సకల గృహముల,రాజభవనముల, ఉద్యానవనముల గృహారంభ సమయములలో సర్వశుభములనిచ్చేవాడు, మనుష్యలచే రాత్రిపగలు సేవలందుకొనేవాడు అయిన వాస్తుపురుషుడు ఈక్షేత్రములోనికి వచ్చి పూజలందుకొని వరములనివ్వవలెనని పలుకవలెను.

**వాస్తుపురుష నమస్తేఽస్తు భూశయ్యాభిరత ప్రభో**
**మద్గృహం ధన-ధాన్యాది సమృద్ధం కురుసర్వదా -96**

**ఓ వాస్తుపురుషుడా! భూమిరూపమైన శయ్యపై పరుండేవాడవైన ఓ ప్రభో! నీకు నమస్కారము. నాగృహములో ఎల్లప్పుడు ధనధాన్య సమృద్ధిని కలిగించుము.**

**ఇతి ప్రార్థ్య తతో భూమౌ సంలిఖేద్ వాస్తుపూరుషమ్**
**పిష్టాతకై స్తణ్డులైర్వా నాగరూపధరాం విభుమ్ -97**

ఈ విధముగా ప్రార్థించి బియ్యపుపిండితో నాగరూపముతో కూడిన వాస్తుపురుషుని తయారుచేయవలెను.

**ఆవాహయేద్ వేదమన్త్రైః పూజయేచ్చ స్వశక్తితః**
**ఆవాహయామ్యహం దేవం భూమిస్థం చ అధోముఖమ్** **-98**

వేదమంత్రములతో ఆహ్వానించి శక్తిననుసరించి పూజచేయాలి. ఆహ్వానించే సమయములో భూమిపై అధోముఖుడై ఉన్న వాస్తుపురుషుని ధ్యానించవలెను.

**వాస్తునాథం జగత్ప్రాణం పూర్వస్యాం ప్రథమాశ్రితమ్**
**'విష్ణోరరాటే'తి మంత్రేణ పూజయే త్సర్పనాయకమ్** **-99**

వాస్తువుకు నాథుడు జగత్తుకు ప్రాణము, ప్రథమముగా తూర్పుదిశ యందుండువాడు, సర్పములస్వామి అయిన వాస్తుపురుషుని **విష్ణోరరాట్** అనుమంత్రముతో పూజించాలి.

**'నమోஉస్తు సర్వేభ్య' ఇతి వా పూజయేచ్చ స్వశక్తితః**
**కుక్షి ప్రదేశే నిఖనేద్ వాస్తునాగస్య మన్త్రతః** **-100**

అట్లుకానిచో మనశక్తిననుసరించి **నమోஉస్తు సర్వేభ్య** అను మంత్రముతో

వాస్తుపురుషుని పూజచేయాలి. మంత్రములను పఠిస్తు వాస్తుపురుషుని కుక్షి ప్రదేశమున త్రవ్వవలెను.

**త్రిషు త్రిషు చ మాసేషు నభస్యాదిషు చ క్రమాత్**
**యుద్దిఙ్ముఖో వాస్తునర స్తన్ముఖసదనం శుభమ్** **-101**

భాద్రపదమాసము మొదలుకొని మూడు మూడు మాసముల క్రమములో వాస్తు పురుషుని ముఖము పూర్వాది దిశలలో ఉండును. వాస్తు పురుషుని ముఖమున్న దిశలో గృహమును నిర్మించిన శుభము కలుగును.

**వాస్తు పురుష దిశాజ్ఞాన పట్టిక**

| **మాసము** | **ముఖదిశ** |
|---|---|
| భాద్రపద, ఆశ్వయుజ, కార్తీక | పూర్వ |
| మార్గశిర, పుష్య, మాఘ | దక్షిణ |
| ఫాల్గుణ, చైత్ర, వైశాఖ | పశ్చిమ |
| జ్యేష్ఠ, ఆషాఢ, శ్రావణ | ఉత్తర |

**అన్యదిఙ్ముఖగేహం తు దుఃఖశోకభయప్రదమ్**
**వృషార్కాదిత్రికం వేద్యాం సింహాది గణయేద్ గృహే** **-102**
**దేవాలయే చ మీనాది తడాగే మకరాదికమ్**

**పూర్వాదిషు శిర:కృత్వా నాగశ్శేతే త్రిభిస్త్రిభి: -103**

ఇతర దిశలలో గృహారంభము చేసిన దు:ఖము, భయము కలుగును. వృషభ మిధున కర్కాటక రాశులలో వేదిక నిర్మాణము, సింహ కన్య తులా రాశులలో గృహ నిర్మాణము. మీన మేష వృషభ రాశులలో దేవాలయ నిర్మాణము, మకర కుంభ మీన రాశులలో తటాక నిర్మాణము చేయవలెను. ముందు చెప్పబడిన క్రమము ననుసరించి పూర్వదిశాదిగా వాస్తుపురుషుడు ముఖము నుంచి శయనించవలెను.

**భాద్రాద్యైర్వామ పార్శ్వే చ తస్య కోణే గృహం శుభమ్**
**ఈశానత: కాలసర్ప: సంహారేణ ప్రసర్పతి -104**

భాద్రపదాది మూడు మాసములలో వాస్తుపురుషునికి వామభాగములో గృహము నిర్మించుట వలన శుభము కలుగును. ఈశాన్య దిశ నుండి విలోమ క్రమములో కాలసర్పము నడచును.

**విదిక్షు శేషవాస్తోశ్చ ముఖం త్యాజ్యం చతుర్థకమ్**
**ఖనేచ్ఛ సౌరమానేన వ్యత్యయం చా శుభం భవేత్ -105**
**చతుస్త్రికాదిశాలానామేష దోషో న విద్యతే**
**ఏకం నాగోడు సంశుద్ధ్యా మన్దిరారమ్భణం శుభమ్ -106**

విదిశలో ఉన్న వాస్తుపురుషుని ముఖమును వదిలి సౌరమానము ననుసరించి భూమిని త్రవ్వవలెను. దీనికి వ్యతిరేకముగా చేసిన శుభము కలుగదు. త్రిశాలలు, చతుశ్శాలలు నిర్మించినపుడు ఈ దోషముండదు. వాస్తునాగము, నక్షత్రము శుభమైనపుడు మందిర మారంభించిన శుభము కలుగును.

**అధోముఖే చ నక్షత్రే శుభేऽహ్ని శుభవాసరే**
**చన్ద్రతారానుకూలే చ ఖననారమ్భణం శుభమ్ -107**

అధోముఖ నక్షత్రములు (మూల, ఆశ్లేష, కృత్తిక, విశాఖ, పూర్వఫల్గుణి, పూర్వాషాఢ, పూర్వాభాద్ర, భరణి, మఘ) శుభవారము, అనుకూల చంద్రుడున్న దినములలో త్రవ్వటము ప్రారంభించిన శుభము కలుగును.

## 10. రాహుఫల విచారము

**త్రిషు త్రిషు చ మాసేషు మార్గశీర్షాదిషు క్రమాత్**
**పూర్వదక్షిణతోయేశ- పౌలస్త్యాశా క్రమాదగు: -108**

**స్తమ్భే వంశవినాశః స్యాద్ ద్వారే వహ్నిభయం భవేత్**

**గమనే కార్యహానిః స్యా ద్గృహారమ్భే కులక్షయః** **-109**

మార్గశీర్షము మొదలు మూడేసి మాసములు రాహువు పూర్వ, దక్షిణ, పశ్చిమ, ఉత్తర దిశలలో ఉండును. రాహువుండు దిశలో స్తంభము స్థాపించిన వంశనాశము ద్వారమును స్థాపించిన అగ్నిభయము, యాత్రలు చేసిన కార్యహాని, గృహారంభము చేసిన కులనాశము కలుగును.

**రాహు దిశా పట్టిక**

| మాసము | దిశ |
|---|---|
| మార్గశీర్ష , పుష్య, మాఘ | పూర్వ |
| ఫాల్గుణ, చైత్ర. వైశాఖ | దక్షిణ |
| జ్యేష్ఠ, ఆషాఢ, శ్రావణ | పశ్చిమ |
| భాద్రపద, ఆశ్వయుజ, కార్తీక | ఉత్తర |

**రక్షః కుబేరాగ్నిజలేశయామ్య-వాయవ్య-కాష్ఠాసు చ సూర్యవారాత్**

**వసేదగుశ్చాష్టసు దిగ్భచక్రే ముఖేవివర్జ్యో గమనం గృహంచ** **-110**

రవివారము మొదలుకొని నైర్రుతి, ఉత్తర,ఆగ్నేయ, పశ్చిమ, ఈశాన్య దక్షిణ, వాయువ్య దిశలలో క్రమముగా రాహువు యొక్క ముఖముండును. వీటిలో యాత్ర, గృహారంభము చేయరాదు.

**శిరస్థానే వినాశః స్యాన్మాత్రా పిత్రోశ్చ పృష్ఠకే**

**స్త్రీపుత్రనాశః పుచ్ఛే తు గాత్రే పుత్రవినాశనమ్** **-111**

రాహువు యొక్క శిర (తల) స్థానములో త్రవ్విన వినాశము, వీపుభాగము త్రవ్విన తల్లిదండ్రుల నాశము, తోక భాగము త్రవ్విన స్త్రీపుత్రనాశము, శరీరముపై త్రవ్విన పుత్రనాశము కలుగును.

**కుక్షౌ సర్వసమృద్ధిః స్యాద్ధనధాన్యసుతాగమః**

**సింహాదిషు చ మాసేషు ఆగ్నేయాం కుక్షిమాశ్రితః** **-112**

**వృశ్చికాదిషు ఈశాన్యం కుమ్భాదిషు చ వాయుదిక్**

**వృషాదిషు చ నైరృత్యాం ముఖం పుచ్ఛం న శోభనమ్** **-113**

కుక్షిలో (పొట్ట) ఖననము (తవ్వుట) చేసిన ధనధాన్య సమృద్ధికలుగును. సింహ

కన్య తుల రాశులలో సూర్యుడున్న ఆగ్నేయంలో, వృశ్చిక ధనూ మకరములలో సూర్యుడున్న ఈశాన్యకోణములో, కుంభ మీన మేషరాశులలో సూర్యుడున్న వాయువ్యకోణములో, వృషభ మిథున కర్కాటక రాశులలో సూర్యుడున్న నైరృతికోణములో కుక్షి ఉండును. రాహువు యొక్క ముఖము, పుచ్ఛము (తోక) లందు తవ్వుట మంచిది కాదు. కుక్షి యందు తవ్వవలెను.

**కుక్షి. ముఖ. పుచ్ఛాజ్ఞాన పట్టిక**

| రాశి | సింహ, కన్య తుల | వృశ్చిక, ధన మకర | కుంభ,మీన మేష | వృషభ మిథున, కర్క |
|---|---|---|---|---|
| **కుక్షి దిశ** | ఆగ్నేయం | ఈశాన్యం | వాయువ్యం | నైరృతి |
| **ముఖ దిశ** | ఈశాన్యం | వాయువ్యం | నైరృతి | ఆగ్నేయం |
| **పుచ్ఛ దిశ** | నైరృతి | ఆగ్నేయం | ఈశాన్యం | వాయువ్యం |

## 11. చక్రవాస జ్ఞానము – చంద్రదిశా ఫలము

**కృత్తికాద్యం సప్తపూర్వే మఘాద్యం సప్తదక్షిణే**
**మైత్రాద్యం పశ్చిమే సదా ధనిష్ఠాద్యం తథోత్తరే –114**

కృత్తికాది ఏడు నక్షత్రములు పూర్వదిశలో, మఘాది ఏడునక్షత్రములు దక్షిణదిశలో, అనూరాధాది ఏడునక్షత్రములు పశ్చిమములో, ధనిష్ఠాది ఏడు నక్షత్రములు ఉత్తరములో ఉ ండును..

**అగ్రే చన్ద్రే స్వామిభయం కర్మాకర్తా చ పృష్ఠకే**
**దక్షిణే చ ధనం దద్యుర్వామే స్త్రీసుఖసమ్పద: –115**

చంద్రుడు అగ్రభాగములో ఉంటే గృహస్వామికి భయము, వెనుకభాగములో ఉంటే కార్యకర్తకు (పనిచేయువానికి) భయము, దక్షిణములో ఉంటే ధనలాభము, వామ భాగములో ఉంటే స్త్రీసుఖము, సంపద కలుగును.

**గృహోపలబ్ద ఋక్షేషు యత్ర ఋక్షేషు చన్ద్రమా:**
**శలాకాసప్తకే దేయం కృత్తికాది క్రమేణచ –116**
**ఋక్షం చన్ద్రస్య వాస్తోశ్చ అగ్రే పృష్ఠే న శస్యతే**
**లగ్నాదృక్షా ద్విచార్యో సౌ చన్ద్ర: సద్య: ఫలప్రద: –117**

**గృహచన్ద్రే సమ్ముఖస్థే పృష్ఠస్థే న శుభం గృహమ్**

**వామదక్షిణగశ్చన్ద్ర: ప్రశస్తో వాస్తుకర్మణి**

గృహము యొక్క నక్షత్రము, చంద్రుని యొక్క నక్షత్రము కృత్తికాది నక్షత్ర క్రమములో సప్తశలాక చక్రములో ఉంచి అవి ఏదిశలో ఉన్నది చూడాలి. చంద్రుడు మరియు గృహనక్షత్రములు గృహారంభ సమయములో అగ్ర, పృష్ఠభాగములో ఉన్న శుభమును కలిగించవు. లగ్నము మరియు నక్షత్రముల విచారణచేసిన చంద్రుడు శీఘ్ర ఫలము నిచ్చును. గృహములో చంద్రుడు అగ్రభాగ వెనుకభాగములో శుభమును కలిగించడు. సప్తశలాక చక్రములో చంద్రుడు గృహముల యొక్క నక్షత్రములు చూచి నిర్ణయము చేయవలెను. వామ దక్షిణ భాగములలో చంద్రుడున్నపుడు గృహారంభము చేసిన శుభము కలుగును.

## 12. లోహదండాది పూజనము

**లోహదణ్డంచ సమ్పూజ్య భైరవశ్చ తథైవ చ**

**తద్దిక్పాలం నమస్కృత్య పృథివీఞ్చ తథైవచ** **-119**
**శివో నామేతి మంత్రేణ లోహదణ్డం ప్రపూజయేత్**

**నివర్తయామీత్యృచా వై ధ్యాయేదీశముమాపతిమ్** **-120**

**బలేన లోహదణ్డేన నిఖనేద్ వాస్తుపురుషమ్**

**యావత్ప్రమాణం భువమేతి తావత్తస్య స్థితిర్భవేత్** **-121**

లోహదండము (పార)నకు భైరవునకు పూజచేసి దిక్పాలకులకు భూమికి నమస్కరించాలి. **శివ** నామ మంత్రముతో లోహదండమును పూజించాలి, **నివర్తయామి**

అను మంత్రముతో శివుని పూజించాలి. పూజ చేసిన పిమ్మట లోహదండముతో వేగముగా వాస్తుపురుషుని ఖననము చేయాలి. లోహదండము ఎంతలోతు భూమిలోనికి వెళుతుందో

అంతకాలము గృహము స్థిరముగా ఉండును.

## 13. ఖనన సమయ శకునములు

**తం లోహదండం వస్త్రాక్తం బ్రాహ్మణాయ నివేదయేత్**

**పుత్రాద్యం విషమేఽఙ్గుల్యే సమేఽఙ్గుల్యే తు కన్యకామ్** **-122**

**నిర్దిశేత్తు తయోర్మధ్యే లోహఖణ్డార్తిదం తథా**

**తస్మిన్కాలే శుభాం వాణీం మాఙ్గల్యం చారుదర్శనమ్** **-123**

**వేదగీతధ్వనిం పుష్పఫలలాభం తథైవచ**

**వేణువీణామృదఙ్గానాం శ్రవణం దర్శనం శుభమ్ –124**
**దధిదూర్వాకుశశ్చేతి కల్యాణద్రవ్యదర్శనమ్**
**సువర్ణం రజతం తామ్రం శఙ్ఖ మౌక్తిక విద్రుమాన్ –125**
**మణయో రత్నవైదూర్య స్ఫాటికం సుఖదా మృద:**
**గారుడం చ ఫలం పుష్పం మృణ్మయం గుల్మమేవ చ –126**
**ఖాద్యాని కన్దమూలాని సాభూమి: సుఖదాయినీ**

లోహదండము వస్త్రముతో చుట్టి బ్రాహ్మణునికి ఇవ్వాలి. లోహదండము విషమాంగుళమైన పుత్రలాభము, సమాంగుళమైన కన్యాలాభము కలుగును. సమ విషమాంగుళములకు భిన్నముగా ఉన్న దు:ఖకరమగును. ఖనన సమయములో శుభ కరమైన వాక్కులు మంగళకరమైన వస్తు దర్శనము, వేద ధ్వని వినడం,ఫలపుష్పలాభము వేణువు వీణ మృదంగ శ్రవణము లేక దర్శనము శుభమును కలిగించును. పెరుగు, దూర్వా (గరిక) దర్భలు, బంగారము, వెండి, ఇత్తడి, శంఖము, ముత్యము, పట్టువస్త్రము, రత్నములు, వైదూర్యము, స్ఫటికము శుభకరమైన మట్టి, గారుడవృక్ష ఫలము, పుష్పము మట్టిముద్ద, ఖాద్యపదార్థములు, కందమూలములు మున్నగువాటిని చూచుటవలన శుభము కలుగును.

## 14. ఖనన సమయములో అపశకునములు

**కణ్టకం చ తథా సర్ప ఖర్జూరం దద్రుమేవచ**
**వృశ్చికాశ్మక-వజ్రఇఙ్భ వివరం లోహముద్గరమ్ –127**
**కేశాఙ్గారక-భస్మాశ్చ చర్మాస్థిలవణం తథా**
**రుధిరం చ తథా మజ్జా రసాక్తా తా న శోభనా –128**

ముళ్ళ వృక్షములు, సర్పము, ఖర్జూరము, తామర, తేలు, విరిగిన రాయి, లోహ ముద్గరము, (వ్యాయామసాధనము) వెంట్రుకలు, భస్మము (బూడిద) చర్మము,ఎముకలు ఉప్పు, రక్తము, మూలుగుల దర్శనము అశుభ ఫలమును కలిగించును.

**ఒకటవఅధ్యాయము సమాప్తము**

# రెండవ అధ్యాయము

## స్వప్నవిధి విచారము

### 1. స్వప్నవిచారము

**గణేశం లోకపాలాంశ్చ పృథివీం చ విశేషత:**
**గ్రహాంశ్చ కలశే పూజ్య యథామంత్రం యథోదితమ్ -1**

గణేశుని,లోకపాలుని విశేషించి భూమిని, గ్రహములను,కలశమును మంత్ర శాస్త్రాను సారము పూజించవలెను.

**యథాకల్పముపస్కృత్య శుచౌ దేశే కుశాసన:**
**భూమౌ శుద్ధేన వస్త్రేణ శీర్షే సంపూజయేచ్ఛ్రియమ్ -2**

అవసరమైన సామగ్రిని తీసుకొని పరిశుభ్రమైన స్థానములో ధర్భాసనముపై కూర్చొని

పరిశుభ్రమైన వస్త్రముపై శిరోస్థానమున (పరుండినపుడు ఏవైపు తలపెడతామో ఆవైపు) లక్ష్మీదేవిని పూజించాలి.

**పద్మాఇచ్ఛ భద్రకాలీఇచ్ఛ బలిం దత్వా తథైవ చ**
**సర్వబీజాన్వితాన్ కుమ్భాన్సర్వ రత్నౌషధేర్యుతాన్ -3**
**కృత్వోభయతటే రమ్యాన్నవాఇచ్ఛుద్ధోదకాన్వితామ్**
**కల్పయిత్వా సుమనస: కృత్వా స్వస్త్యయనాదికమ్ -4**
**సావధాన: శుచి: సూక్ష్మ క్షౌమవాసా జితేన్ద్రియ:**
**ప్రాఙ్ముఖో రుద్రరుద్రేతి హృది రుద్రవిధింజపేత్ -5**
**షడృచం రుద్రచాపం చ కారయేత్ప్రయత: శుచి: -6**

పద్మాదేవికి భద్రకాళికి బలినిచ్చి, సర్వవిధ బీజములు,రత్నములు, ఔషధములతో కూడిన కుంభములను రెండువైపుల ఉంచి, రమ్యమైన నూతన శుద్ధ జలముతో ప్రసన్న చిత్తముతో స్వస్తి వాచకములను సావధాన చిత్తముతో పలుకవలెను. పవిత్రమైన పట్టు వస్త్రములను ధరించి జితేంద్రియులై పూర్వాభిముఖులై **రుద్ర రుద్ర** అని పలికి మనస్సులో జపించాలి. ఆరు విధములైన ఋక్కులతో రుద్రజపం చేయాలి.

**దుకూలముక్తామణి భృన్నరేన్ద్ర: సమంత్రిదైవజ్ఞపురోహితో౽న్త:**

**స్వదేవతాగారమనుప్రవిశ్య నివేశయేత్తత్ర దిగీశ్వరార్చామ్ -7**

గృహస్థుడు, వస్త్రము, ముత్యము, మణులను ధరించి మంత్రి పురోహిత జ్యోతిష్కులతో కలిసి ఇష్టదేవతా మందిరమునకు వెళ్ళి దిక్పాలకుల స్థాపనచేసి పూజచేయాలి.

**అభ్యర్చ్య మన్త్రైస్తు పురోహితస్తా మతశ్చ తస్యాం భువి సంస్కృతాయామ్**

**దర్భైశ్చ కృత్వా [illegible] – 8**

పురోహి[illegible]మిపై దర్భలను పరచి అక్షతలు, ఆవాలను జల్లాలి.

**బ్రాహ్మీంసదూర్వామథ నాగయూధిం కృత్వోపధానం శిరసి క్షితీశ:**

**పూర్ణాన్ఘటాన్ పుష్పఫలాన్వితాం స్తానాశాసు కుర్యాచ్ఛతుర: క్రమేణ – 9**

**యజ్జాగ్రతో దూరముదైతి దేవమావర్త్య మన్త్రాన్ప్రయతస్థైతాన్**

**లఘ్వేక భుగ్దక్షిణపార్శ్వశాయీ స్వప్నం పరీక్షేత యథోపదేశమ్ –10**

దర్భలు గరిక నాగయూధులను జల్లాలి. తరువాత శయ్యను ఏర్పాటు చేసుకొని నాలుగువైపుల ఫలపుష్పములతో కూడిన కుంభములను ఉంచి రాజు శయనించాలి. ఒకమారు అల్పాహారమును స్వీకరించి **యజ్జాగ్రతో దూరముపైతిదైవమ్** ఇత్యాది మంత్రములను జపిస్తు రాజు లేక గృహస్థుడు దక్షిణవైపుకి పరుండి గురువు యొక్క ఆజ్ఞానుసారము స్వప్నము(కల) కొరకు ఎదురు చూడవలెను.

**నమ:శమ్భో త్రినేత్రాయ రుద్రాయ వరదాయచ**

**వామనాయ విరూపాయ స్వప్నాధిపతయే నమ: –11**

**భగవన్దేవ దేవేశ శూలభృద్ వృషవాహన**

**ఇష్టాని మే సమాచక్ష్య స్వప్నే సుప్తస్య శాశ్వతమ్ –12**

**ఏకవస్త్ర: కుశాస్తీర్ణే సుప్త: ప్రయతమానస:**

**నిశాన్తే పశ్యతి స్వప్నం శుభం వా యది వాऽశుభమ్ –13**

శయనించే సమయంలో మనసులో ఓ శంభో! త్రినేత్రుడా! రుద్రుడా! వరదాతా! వామనరూపుడా! ఓ స్వప్నాధిపతి నీకు నమస్కారము. ఓ భగవంతుడా! ఓ దేవదేవుడా! ఓశూలధారీ! ఓవృషభవాహనా! శయనించే సమయములో నాకోరికలు తీర్చుము, అని ప్రార్థించాలి.రాజు (గృహస్థుడు) సావధాన చిత్తుడై ఏకవస్త్రధరుడై దర్భాసనముపై పరుండి ఏకాగ్ర చిత్తముతో రాత్రియొక్క చివరిలో శుభస్వప్నమును తిలకించవలెను.


**2. దిక్సాధనము**

**చతురస్రాం సమాం శుద్ధాం భూమిం కృత్వా ప్రయత్నత:**

**తస్మిన్ దిక్–సాధనం కార్యం వృత్త మధ్యగతే దిశి** **–14**

చతురస్రభూమిని సమతలముగ శుద్ధముగా తయారుచేసి మధ్యలో వృత్తాకారముగాచేసి దిక్సాధన చేయవలెను.

**దిక్చక్రము**




**3. భూమి పల్లముగా ఉన్నఫలము**

**పూర్వప్లవే భవేల్లక్ష్మీరాగ్నేయాం శోకమాదిశేత్**

**యామ్యాయాం యాతి యమద్వారం నైరృతే చ మహాభయమ్** **–15**

**పశ్చిమే కలహం కుర్యాత్ వాయవ్యాం మృత్యుమాదిశేత్**

**ఉత్తరే వంశవృద్ధి: స్యాదీశానే రత్నసఞ్చయ:**

**దిఙ్మూఢే కులనాశ: స్యాత్వక్రే దారిద్ర్యమాదిశేత్** **–16**

భూమి పూర్వదిశలో పల్లముగా ఉన్న ధనలాభము, ఆగ్నేయదిశలో పల్లమైన శోకము, దక్షిణములో పల్లమైన భయకారకము నైరృతిదిశ భయము,పశ్చిమము కలహము, వాయువ్యము పల్లమైన మృత్యువు, ఉత్తరములో పల్లమైన వంశవృద్ధి ఈశాన్యములో పల్లమైన రత్నలాభము కలుగును. స్థలము ఏ దిశలోను పల్లముగాలేని యెడల కులనాశము, వంకరటింకరులుగా ఉన్న దరిద్రము కలుగును.

### 3. గృహనిర్మాణ మాసఫలము

**చైత్రే వ్యాధిమవాప్నోతి యో నవం కారయేద్ గృహమ్**
**వైశాఖే ధనరత్నాని జ్యేష్ఠే మృత్యుస్తథైవ చ** **–17**
**ఆషాఢే భృత్య రత్నాని పశువర్గమవాప్నుయాత్**
**శ్రావణే మిత్రలాభస్తు హానిం భాద్రపదే తథా** **–18**
**యుద్ధం చైవాశ్వినే మాసి కార్తికే ధనధాన్యకమ్**
**ధనవృద్ధిర్మా ర్గశీర్షే పౌషే తస్కరతో భయమ్** **–19**
**మాఘే త్వగ్నిభయం విద్యాల్లక్ష్మీ వృద్ధిశ్చ ఫాల్గుణే**

చైత్రమాసములో గృహనిర్మాణము వ్యాధిని కలిగించును.వైశాఖములో ధనరత్నములు, జ్యేష్ఠ మాసములో మృత్యువు, ఆషాఢములో గృహనిర్మాణము భృత్యుల రత్నముల పశువుల నాశనము కలిగించును.శ్రావణమాసమైన మిత్రలాభము భాద్రపదమాసము హానిని కలిగించును. ఆశ్వయుజ మాసమైన యుద్ధము, కార్తీకమాసము ధనధాన్యలాభము, మార్గశిరమాసము ధనవృద్ధి, పుష్యమాసమైన దొంగలభయము,మాఘమాసమైన అగ్ని భయము,పాల్గుణమాసములో గృహనిర్మాణము చేసినధనలాభము కలుగును.

**గృహనిర్మాణ మాసఫల పట్టిక**

| మాసము | – | గృహనిర్మాణ ఫలము |
|---|---|---|
| చైత్రము | – | వ్యాధి |
| వైశాఖము | – | ధనరత్నములు |
| జ్యేష్ఠము | – | మృత్యువు |
| ఆషాఢము | – | భృత్యు ధన పశునష్టము |
| శ్రావణము | – | మిత్రలాభము |
| భాద్రపదము | – | హాని |
| ఆశ్వయుజము | – | యుద్ధభయము |
| కార్తీకము | – | ధన ధాన్యలాభము |
| మార్గశీర్షము | – | ధనవృద్ధి |
| పుష్యము | – | దొంగలవలన భయము |
| మాఘము | – | అగ్నిభయము |
| ఫాల్గుణము | – | లక్ష్మీవృద్ధి |

## 5. గృహారంభ సంక్రాంతి ఫలము

**గృహసంస్థాపనం సూర్యే మేషస్థే శుభదం భవేత్ –20**
**వృషస్థే ధనవృద్ధి:స్యాన్మిథునే మరణం భవేత్**
**కర్కటే శుభదం ప్రోక్తం సింహే భృత్యవివర్ధనమ్ –21**

**కన్యారోగం తులాసౌఖ్యం వృశ్చికే ధనధాన్యకమ్**
**కార్ముకే చ మహాహానిర్మకరే స్యాద్ధనాగమ: –22**
**కుమ్భేతు రత్నలాభ: స్యాన్మీనే స్వప్నం భయావహమ్**
**చాపమీననృయుక్కన్యా మాసా దోషవహా: స్మృతా: –23**
**జ్యేష్ఠోర్జమాఘసింహాఖ్యా: సౌరమానేతు శోభనా:**
**మాసే తపస్యే తపసి మాధవే నభసి త్విషే –24**
**ఊర్జే చ గృహనిర్మాణం పుత్రపౌత్రధనప్రదమ్**

సూర్యుడు మేషరాశిలో ఉండగా మేష సంక్రాంతిలో గృహారంభము శుభమును కలిగించును. వృషభంలో ధనవృద్ధి, మిథునంలో మృత్యువు, కర్కాటకములో శుభము, సింహములో సేవకవృద్ధి,కన్యలో రోగము, తులలో సుఖము, వృశ్చికములో ధనధాన్యవృద్ధి, ధనస్సులో హాని, మకరంలో ధనాగమము, కుంభములో రత్నలాభము

**గృహారంభ సంక్రాంతి ఫల పట్టిక**

| సూర్య రాశి | – | ఫలము |
|---|---|---|
| మేషము | – | శుభము |
| వృషభము | – | ధనవృద్ధి |
| మిథునము | – | మృత్యువు |
| కర్కాటకము | – | శుభము |
| సింహము | – | సేవకవృద్ధి |
| కన్య | – | రోగము |
| తుల | – | సుఖము |
| వృశ్చికము | – | ధనధాన్యవృద్ధి |
| ధనుస్సు | – | హాని |
| మకరం | – | ధనాగమము |
| కుంభం | – | రత్నలాభము |
| మీనం | – | భయంకర స్వప్న దర్శనము |

మీనంలో గృహారంభము చేసిన భయమును కలిగించు స్వప్నములు వచ్చుట జరుగును. ధనూ,మీన,మిధున, కన్యా, సంక్రాంతులలో గృహారంభము దోషదాయకమగును. (సింహ)సౌరమానము ప్రకారము జ్యేష్ఠ, కార్తీక, మాఘ, భాద్రపద, మాసములలో గృహారంభము శుభమును కలిగించును. ఫాల్గుణ, వైశాఖ, ఆశ్వయుజ, కార్తీక మాసములలో గృహారంభము పుత్రపౌత్ర వృద్ధిని కలిగించును.

**నిషిద్ధేష్వపి కాలేషు స్వానుకూలే శుభే దినే** **–25**
**తృణదారు గృహారమ్భే మాసదోషో న విద్యతే**
**పాషాణేష్ట్యాది గేహాని నిన్ద్యమాసే న కారయేత్** **–26**
**నిన్ద్యమాసేఽ పి చన్ద్రస్య మాసేన శుభదం గృహమ్**
**గోచారాష్టకవర్గాభ్యాం వామవేధం విచిన్తయేత్** **–27**
**దశాన్తరదశాదీనాం విచారశ్చాత్ర కర్మణి**

నిషిద్ధ మాసములలో కూడా శుభదినములున్న గృహస్థుడు అనుకూల సమయములో తృణ (గడ్డి) దారు (కర్ర) సంబంధిత గృహములను ప్రారంభించ వచ్చును. తృణ,దారువులతో నిర్మించు గృహములకు మాసదోషము లేదు. రాతితో ఇటుకులతో కట్టు గృహములు నిషిద్ధమాసములలో ప్రారంభించరాదు. గోచారము అష్టకవర్గ వామవేద విచారము మరియు దశ, అంతర్దశల సమయ విచారణ గృహారంభ సమయములో చేయవలెను.

**6. గ్రహబల విచారము**

**గురుశుక్రబలే విప్రాన్సూర్య భూమిజ యోస్తథా** **–28**
**శశిసౌమ్యబలే సౌరే వర్ణాన్ము క్రమశః**
**గృహారమ్భం ప్రకుర్వీత వర్ణనాథబలేసతి** **–29**
**సర్వేషామపి వర్ణానాం సూర్యచన్ద్రబలం స్మృతమ్**

గురు శుక్రుల బలమున్నప్పుడు బ్రాహ్మణులు,రవికుజుల బలమున్నప్పుడు క్షత్రియులు,చంద్రబుధుల బలమున్నప్పుడు వైశ్యులు, శని బలమున్నప్పుడు శూద్రులు గృహారంభము చేయవలెను. వర్ణానుసారముగా గ్రహములు బలముగా ఉన్నప్పుడు ఆవర్ణములవారు గృహారంభము చేయాలి. సూర్యచంద్రుల బలము అన్నివర్ణముల వారికి తెలుపబడింది.

**విషమస్థే రవౌ స్వామీ పీడ్యతే గృహిణీవిధౌ** **–30**

**శుక్రేణ పీడ్యతే లక్ష్మీ జీవేన సుఖసంపద:**

**బుధేన పుత్రపౌత్రాశ్చ భౌమేన భ్రాతృబాంధవా: –31**

**సౌరేణ దాసవర్గాశ్చ పీడ్యన్తే నాత్ర సంశయ:**

**విశేషేణ తు సూర్యస్య బలే ప్రోక్తం గృహం బుధై: –32**

**సర్వేషామపి వర్ణానాం రవిశుద్ధిర్విధీయతే**

**దశాపతౌ హీనబలే వర్ణనాథే తథైవచ –33**

**పీడిత ర్క్షగతే సూర్య న విదధ్యాత్కదాచన**

గృహారంభ సమయములో సూర్యుడు బలహీనుడైన గృహస్థునకు పీడకలుగును. చంద్రుడు బలహీనుడైన గృహిణికి,శుక్రుడు బలహీనుడైన లక్ష్మికి, గురుడు బలహీనుడైన సుఖసంపదలకు, బుధుడు బలహీనుడైన పుత్రపౌత్రులకు, కుజుడు బలహీనుడైన సోదరులకు బంధువులకు, శని బలహీనుడైన సేవకులకు పీడ కలుగును. విశేషించి సూర్యబలమున్నపుడు గృహనిర్మాణముచేయాలి. అన్నివర్ణములవారికి సూర్యబలమవసరము. దశాపతి వర్ణాధిపతి బలహీనులైనపుడు, సూర్యుడు పీడిత నక్షత్రములో ఉన్నప్పుడు గృహనిర్మాణము చేయరాదు.

## 7. రాశిగత రవిఫలము

**ప్రథమే కోష్ఠరోగం చ ద్వితీయేచార్థనాశనమ్ –34**

**తృతీయే ధనలాభం చ చతుర్థే భయదోరవి:**

**పఞ్చమే పుత్రనాశాయ శత్రునాశాయ శత్రుభే –35**

**స్త్రీకష్టం సప్తమే సూర్యే మృత్యుశ్చాష్టమగేహగే**

**నవమే ధర్మనాశాయ దశమే కర్మసంయుతి –36**

**ఏకాదశే భవేల్లక్ష్మీ ద్వాదశే చ ధనక్షయ:**

**పుత్రే ద్వితీయే ద్యూనే చ ధర్మే మధ్యబలో రవి: –37**

**ద్వితీయపుత్రాఙ్కగతో వివాహోత్సవతౌ శుభ:**

**అస్తగా నీచరాశిస్థా: పరరాశౌ పరైర్జితా: –38**

**వృద్ధస్థా బాలభావస్థా వక్రగాశ్చాతిచారగా:**

**రిపుదృష్టివశం యాతా ఉల్కాపాతేన దూషితా: –39**

**న ఫలన్తి గ్రహా గేహప్రారమ్భే తాన్ప్రపూజయేత్**

సూర్యుడు నామరాశిలో ఉన్న కుక్షి సంబంధ రోగము,ద్వితీయ రాశిలో ఉన్న ధనహాని,

తృతీయరాశిలో ఉన్న ధనలాభము, చతుర్థంలో ఉన్న భయము,పంచమంలో స్త్రీలకు కష్టము,షష్ఠమంలోశత్రునాశము,సప్తమంలో స్త్రీకష్టం,అష్టమంలో మృత్యువు, నవమంలో ధర్మనాశము, దశమంలో కార్యవృద్ధి,ఏకాదశంలో ధనలాభము,ద్వాదశంలో ఉన్న ధనహాని కలుగును. ద్వితీయ పంచమ నవమ స్థానములలో సూర్యుడున్న మధ్యమ బలము కలుగును. ద్వితీయ పంచమ నవమ రాశులలో సూర్యుడున్న వివాహము తప్ప మిగిలిన కార్యములలో శుభము జరుగును. గ్రహము అస్తంగత్వములో, నీచలో, శత్రురాశిలో ఉన్న, శత్రువుచే జయింపబడిన వృద్ధ లేక బాల్యావస్థలో గాని వక్రము లేక అతిచారములో గాని, శత్రువుచే చూడబడుటగాని, ఉల్కాపాతము వలన దూషితమగుటగాని జరిగిన గృహారంభ సమయములో శుభఫలము నివ్వదు. అందువలన గృహారంభ సమయములో గృహమును తగిన రీతిలో పూజించవలెను.

## 8. గృహ ప్రమాణము

**[illegible] చ** **–40**
**అనామికాన్తం హస్త: స్యాదూర్ధ్వబాహోశ్వరాంశక:** **–41**
**కనిష్ఠకా మధ్యమా వా ప్రమాణే నైవ కారయేత్**
**స్వామిహస్త ప్రమాణేన జ్యేష్ఠ పత్నీకరేణచ** **–42**
**గర్భమాత్రం భవేద్దేహం నృణాం ప్రోక్తం పురాతనై:**
**స్వామిహస్త ప్రమాణేన గృహం కుర్యాదతన్ద్రిత:** **–43**
**హస్తాది రేణు పర్యన్తమయుగ్మం యుగ్మమేవచ**

గృహస్థుని హస్తప్రమాణము, జ్యేష్ఠపత్ని యొక్క హస్తప్రమాణము, జ్యేష్ఠ పుత్రుని హస్తప్రమాణము, లేక గృహనిర్మాణము చేయువాని హస్తప్రమాణముతో గృహము యొక్క పొడవు వెడల్పులను లెక్కించవలెను. హస్త మూలము నుండి అనామిక వ్రేలివరకు హస్తప్రమాణముండును. లేక నిలబడిన పురుషుని ఎత్తులో ఐదవవంతు హస్తప్రమాణమగును. కనిష్ఠ, మరియు మధ్యవ్రేలి వరకు హస్తప్రమాణమును లెక్కించకూడదు. గృహస్థుని, లేక జ్యేష్ఠపత్ని యొక్క హస్తప్రమాణముతో గృహమును నిర్మించవలెను. గృహము యొక్క (పొడవు, వెడల్పుల గోడలను వదలి) గర్భమునే గృహముగా గుర్తించవలెనని ప్రాచీన విద్వాంసుల మతము. గృహస్థుని హస్త ప్రమాణముతోనే గృహము నిర్మించాలి. హస్తము మొదలు రేణుపర్యంతము సమ, విషమ గృహముల ప్రమాణమగును.

**9. గృహారంభ సమయములో విడువ వలసిన తిథులు**

కృష్ణపక్షే తిథిం షష్ఠీం గణ్డాన్తే రవిసంక్రమే -44
రవిభౌమదినే విష్ట్యాం వ్యతీపాతే చ వైధృతౌ
మాసదగ్ధం వారదగ్ధం తిథిం షష్ఠీం వివర్జయేత్ -45
అనుక్తేష్వేవ ధిష్ణ్యేషు న కర్తవ్యం కదాచన
క్రకచం తిథిదగ్ధం చ యోగానాం వజ్రసంజ్ఞకమ్ -46
ఉత్పాతైర్దూషితమృక్షం నిసర్గం దర్శసంజ్ఞకమ్
వజ్రవ్యాఘాతశూలేషు వ్యతీపాతాతిగణ్డయో: -47
విష్కమ్భం గణ్డపరిఘం వర్జ్యయోగేషు కారయేత్
స్వాతీమైత్రేఽథ మాహేన్ద్రే గాన్ధర్వే భగరోహిణే -48
స్తమ్భోచ్ఛ్రాయాది కర్తవ్యమన్యత్ర పరివర్జయేత్

కృష్ణపక్షములో షష్ఠి తిథి, గండాంతము మరియు సూర్యసంక్రమణము, ఆది, మంగళ వారములు, భద్ర, వ్యతీపాత, వైధృతి వజ్రయోగములు, మాసదగ్ధ, వారదగ్ధ నక్షత్రములు షష్ఠి తిథిని వదిలిపెట్టాలి. శాస్త్రములో చెప్పబడిన నక్షత్రములలో గృహారంభము చేయరాదు. క్రకచ యోగము, దగ్ధతిథి, వజ్రయోగము, ఉత్పాతములతో కూడిన నక్షత్రము, అమావాస్య, వ్యాఘాత,శూల, వ్యతీపాత, అతిగండ, విష్కంభ, గంద, పరిఘ యోగములను వదలి మిగిలిన యోగములలో గృహారంభము చేయవలెను. స్వాతి, అనూరాధ,జ్యేష్ఠ ధనిష్ఠ, పూర్వఫల్గుణి, రోహిణి నక్షత్రములలో స్తంభములను నిలబెట్టవలెను. మిగిలిన నక్షత్రములను వదిలిపెట్టవలెను.

**10. ఆయు విచారము**

విస్తారేణ హతం దైర్ఘ్యం విభజేదష్టభిస్తత: -49
యచ్ఛేషం సంభవేదాయో ధ్వజాద్యాస్తే స్యురష్టధా
ధ్వజో ధూమ్రో హరి:శ్వా గౌ:ఖరేభౌ వాయసోఽష్టమ: -50
పూర్వాదిదిక్షు చాష్టానాం ధ్వజాదీనామపి స్థితి:
స్వస్థానాత్ పఞ్చమే స్థానే వైరత్వం చ మహద్భవేత్ -51
విషమాయ: శుభ:ప్రోక్త: సమాయ:శోకదు:ఖద:
స్వస్థానాగా బలిష్ఠా: స్యుర్న చాన్యస్థానగా: శుభా: -52

**ధ్వజ: సింహే తౌ చ గజే హ్యేతే గవి శుభప్రదా:**
**వృషో న పూజితో హ్యత్ర ధ్వజ: సర్వత్ర పూజిత: -53**

గృహము యొక్క పొడవు, వెడల్పులను గుణించి వచ్చిన ఫలమును ఎనిమిదిచే భాగించిన వచ్చు శేషము ధ్వజాది ఎనిమిది విధములైన ఆయములగును. ధ్వజము, ధూమ్రము, సింహము, శ్వానము, గౌ,(వృషభ) ఖరము, గజము, కాకము అని ఆయములు ఎనిమిది విధములు. ఈ ఎనిమిది ఆయములు పూర్వదిశ మొదలుకొని ఎనిమిది దిశలకు వర్తించును. వీటిలో ప్రతి ఆయమునకు ఐదవ ఆయము శత్రువు అగును. గృహములో విషమాయము (1,3,5,7)లు శుభమును కలిగించును. సమాయములు (2,4,6,8) దు:ఖమును కలిగించును. ఆయము తానున్న దిశలో శుభమును కలిగించును. అన్యదిశలో కాదు. ధ్వజము, సింహము ఏనుగు గోవు శుభదాయకములగును. గృహములో వృషభాయము పూజనీయము కాదు. ధ్వజాయము సర్వత్రా పూజనీయము.

**వృషసింహగజాశ్చైవ పుటకర్వటకోటయో:**
**ద్విప: పున: ప్రయోక్తవ్యో వాపీ కూపసరస్సు చ -54**
**మృగేంద్రమాసనే దద్యాచ్ఛయనేషు గజం పున:**
**వృషం భోజన పాత్రేషు ఛత్రాదిషు పునర్ధ్వజమ్ -55**
**అగ్నివేశ్మసు సర్వేషు గృహే వస్త్రోపజీవినామ్**
**ధూమ్రం నియోజయేత్కె చిచ్ఛ్వానం మ్లేచ్ఛాదిజాతిషు -56**
**ఖరో వైశ్యగృహే శస్తో ధ్వాంక్ష: శేషకుటీషు చ**
**వృషసింహధ్వజాశ్చాపి ప్రాసాదపురవేశ్మసు -57**

వృషభ, సింహ, ధ్వజాయములు పుట, కర్వట, కోటలను నిర్మించుటకు, గజాయము వాపి కూప(బావి) తటాక నిర్మాణమునకు యోగ్యమైనది.సింహాయములో ఆసనము, గజాయములో శయనము,వృషభాయములో భోజనపాత్రలు, ధ్వజాయములో ఛత్రాదు (గొడుగు)లు నిర్మించిన శుభము కలుగును. వంటశాలకు వస్త్రముతో జీవనము చేయువారి గృహమునకు ధూమ్రాయము, మ్లేచ్ఛాదులకు శ్వానాయము శ్రేష్ఠం.వైశ్యుల గృహములకు ఖరాయము, మిగిలిన గృహములకు కాకాయము శ్రేష్ఠము. వృషభ సింహ ధ్వజాయములు ప్రాసాదములకు పురములకు వేశ్మలకు శ్రేష్ఠము.

**గజాయేవా ధ్వజాయే వా గజానాం సదనం శుభమ్**

**అశ్వాలయం ధ్వజాయే చ ఖరాయే వృషభేఽ పి వా** –58

**ఉష్ట్రాణాం మన్దిరం కార్యం గజాయే వా వృషధ్వజే**

**పశుసద్మ వృషాయే చ ధ్వజాయే వా శుభప్రదమ్** –59

గజ,ధ్వజాయములు గజశాలలకు శుభమును కలిగించును. అశ్వగృహములకు ధ్వజ ఖర, వృషభాయములు, ఒంటెల శాలలకు గజ, వృషభాయములు శుభమును కలిగించును. పశు శాలలకు వృషభ ధ్వజాయములు శ్రేష్ఠము.

**శయ్యాసు వృషభ: శస్త: పీఠే సింహ: శుభప్రద:**

**అమత్రచ్ఛత్రవస్త్రాణాం వృషాయే వా ధ్వజేఽ పివా** –60

**పాదుకోపానహౌ కార్యౌ సింహాయేఽ ప్యథవా ధ్వజే**

**స్వర్ణరూప్యాదిధాతూనామన్యేషాం తు ధ్వజ: స్మృత:** –61

శయ్యకు వృషభాయము, ఆసన స్థానములకు సింహాయము శుభమును కలిగించును.

పాత్రలు,ఛత్రము (గొడుగు) వస్త్రాదులకు వృషభాయము,ధ్వజాయము శుభము. పాదుకలు, ఉపానహములకు సింహ ధ్వజాయములు శ్రేష్ఠము. స్వర్ణము వెండి మొదలగు ధాతువులుండు స్థానము మరియు ఇతర స్థానములలో ధ్వజాయము శ్రేష్ఠము.

## 11. వర్ణానుసారము ఆయ విచారము

**బ్రాహ్మణేషు ధ్వజ: శస్త: ప్రతీచ్యాం కారయేన్ముఖమ్**

**సింహశ్చ భూభృతాం శస్త: ఉదీచ్యాంచ ముఖం శుభమ్** –62

**విశాంవృష:ప్రాగ్వదనే శూద్రాణాం దక్షిణే గజ:**

**సర్వేషా మపివర్ణానాం ధ్వజ: శ్రేష్ఠతమో మత:** –63
**ధ్వజాయ: క్షత్రియవిశో: ప్రశస్తాల గురురబ్రవీత్**

**సింహాయ: సర్వథా త్యాజ్యో బ్రాహ్మణేన వృషేప్సునా** –64

**సింహాయే చణ్డతా గేహే అల్పాపత్య: ప్రజాయతే**

**ధ్వజాయే పూర్ణసిద్ధి: స్యాత్ వృషాయ: పశువృద్ధిద** –65

**గజాయే సంపదాం వృద్ధి: శేషాయా: శోకదు:ఖదా:**

బ్రాహ్మణులకు ధ్వజాయము పశ్చిమ ముఖద్వారము శ్రేష్ఠము. క్షత్రియులకు సింహాయము ఉత్తర ముఖద్వారము శుభము, వైశ్యులకు వృషభాయము పూర్వ ముఖ ద్వారము శుభము. శూద్రులకు గజాయము దక్షిణముఖ ద్వారము శుభము. అన్నివర్ణముల

వారికి ధ్వజాయము శ్రేష్ఠము. క్షత్రియులకు వైశ్యులకు ధ్వజాయము శ్రేష్ఠమని బృహస్పతి తెలిపెను. బ్రాహ్మణులకు ధ్వజాయము పశ్చిమ ముఖద్వారము శ్రేష్ఠము. క్షత్రియులకు సింహాయము ఉత్తర ముఖద్వారము శుభము, వైశ్యులకు వృషభాయము పూర్వ ముఖ ద్వారము శుభము. శూద్రులకు గజాయము దక్షిణముఖ ద్వారము శుభము. అన్నివర్ణముల వారికి ధ్వజాయము శ్రేష్ఠము. క్షత్రియులకు వైశ్యులకు ధ్వజాయము శ్రేష్ఠమని బృహస్పతి తెలిపెను.

## 12. గృహాయ సాధనము

**పిణ్డే నవాఙ్కాఙ్గగజవహ్నినాగాష్టసాగరై: –66**
**నాగైశ్చ గుణితే భక్తే క్రమాదేతే పదార్థకా:**
**నాగాద్రినవసూర్యాష్ట భూతిథ్యృక్షఖభానుభి: –67**
**ఆయోవారోంఽశకో ద్రవ్యమృణమృక్షం తిథిర్యుతి:**

**ఆయుశ్చాథ గృహేశర్క్ష గృహమైక్యం మృతిప్రదమ్ –68**
**సమ్పూర్ణా శ్శుభదా హ్యేతే హ్యసమ్పూర్ణాస్త్వనిష్టదా:**

గృహపిండమును (పొడవు వెడల్పులను గుణించగా వచ్చినది) తొమ్మిది స్థానములలో ఉంచి క్రమముగా 9,9,6,8,3,8,8,4,8 అంకెలచే గుణించి వచ్చిన ఫలమును 8, 7, 9, 12,8,27,15,27,120 అంకెలచే భాగించగా వచ్చిన శేషము క్రమముగా ఆయము, వారము, అంశము, ద్రవ్యము, ఋణము, నక్షత్రము, తిథి, యోగము, ఆయువుగా గుర్తించవలెను. ఆయాదులు సంపూర్ణమైన శుభమును,అసంపూర్ణమైన అశుభమును కలిగించును.

1. ఆయము – గృహపిండము × 9 ÷ 8
2. వారము – గృహపిండము × 9 ÷ 7
3. అంశము – గృహపిండము × 6 ÷ 9
4. ద్రవ్యము – గృహపిండము × 8 ÷ 12
5. ఋణము – గృహపిండము × 3 ÷ 8
6. నక్షత్రము – గృహపిండము × 8 ÷ 27
7. తిథి – గృహపిండము × 8 ÷ 15
8. యోగము – గృహపిండము × 4 ÷ 27
9. ఆయువు – గృహపిండము × 8 ÷ 120

**ధిష్ణ్యేచ వశుభిర్భక్తే వ్యయ: స్యాచ్ఛేష కాఙ్కకే**

**ధనాధికం గృహే వృద్ధ్యై నిర్ధనాయ ఋణాధికమ్ –69**

గృహనక్షత్రమును 8చే భాగించగా వచ్చు శేషము వ్యయమగును. ఏగృహములో ధనమధికముగా ఉండునో ఆగృహములో నివాసమున్న వృద్ధి కలుగును. ఋణమధికముగా ఉన్న గృహములో నివాసమున్న దరిద్రమే కలుగును.

## 13. అంశ సాధనము

**వ్యయాన్వితే క్షేత్ర ఫలే ధృవాద్యక్షరసంయుతే –70**

**త్రిభి:శేషే క్రమాదిన్ద్రయమ భూమ్యాధిపాంశకా:**

**ఇంద్రాంశే పదవీవృద్ధి ర్మహత్సౌఖ్యం ప్రజాయతే –71**

**యమాంశే మరణం నూనం రోగశోకమనేకధా**

**రాజాంశే ధనధాన్యాప్తి: పుత్రవృద్ధిశ్చజాయతే –72**

వ్యయమునకు గృహపిండమును జోడించి దానికి ధృవాది గృహనామాక్షర సంఖ్యను కలిపి 3చే భాగించిన శేషము క్రమముగా ఇంద్ర, యమ, రాజ అంశలగును. ఒకటి శేషమైన ఇంద్రాంశము దీనివలన పదవిలోవృద్ధి, అధికసుఖము కలుగును. రెండు శేషమైన యమాంశము దీనివలన మృత్యువు రోగము, దు:ఖము కలుగును. మూడు శేషమైన రాజాంశము దీని వలన ధనధాన్యవృద్ధి పుత్రవృద్ధి కలుగును.

## 14. గృహ మేలాపకము

**రాశీకూటాదికం సర్వం దమ్పత్యోరివ చిన్తయేత్**

**నై:స్వం ద్విర్ద్వాదశే నూనం త్రికోణే హ్యనపత్యయా –73**

**షడష్టకే నైధనం స్యాత్ వ్యత్యయేన ధనం స్మృతం**

**ద్యూనస్థితే పుత్రలాభం స్త్రీలాభం తథైవ చ –74**

**జన్మ తృతీయే చ తథా ధనధాన్యాగమో భవేత్**

**దశమేకాదశే చన్ద్రో ధర్మాయుర్బహు పుత్రద: –75**

**చతుర్థాష్టమరి:ఫస్థో మృత్యుపుత్ర వినాశద:**

**త్రికోణే త్వనపత్యం స్యాత్కేచిద్బన్ధు గృహేశుభమ్ –76**

**వదన్తి చన్ద్రమునయో నైతన్మమ మతంస్మృతమ్**

వివాహసమయంలో ఏ విధముగా వధూవరుల మేలాపక విచారణ చేయుదురో అదే విధముగా గృహమునకు గృహస్థునకు, గృహమునకు నక్షత్రమునకు మేలాపక విచారణ చేయవలెను.

గృహము మరియు గృహస్వామి, యొక్క రాశులు రెండు పన్నెండు అయిన నిర్ధనము, ఐదు తొమ్మిది అయిన నిస్సంతానము, ఆరు ఎనిమిది అయిన ధనలాభము, రెండవ ఏడవరాశి అయిన పుత్ర స్త్రీ లాభము కలుగును. లగ్న తృతీయము లయిన ధనధాన్యలాభము పది పదకొండు రాశులలో చంద్రుడున్న ధనము, ఆయువు బహుపుత్ర లాభము కలుగును. పరస్పరము నాలుగు ఎనిమిది పన్నెండు రాశులయిన మృత్యువు పుత్రహాని కలుగును. తొమ్మిది ఐదు అయిన నిస్సంతానము కొందరు మునులు దీనిని శుభమందురు కాని ఇది సమ్మతముకాదు.

## 15. గృహరాశి విచారము

**అశ్విన్యాది త్రయం మేషే సింహే ప్రోక్తం మఘాత్రయమ్ –77**
**మూలాది త్రితయశ్చాపే శేషరాశిర్ద్వికే ద్వికే**

అశ్విని మొదలుకొని మూడు నక్షత్రములు మేషరాశి (అశ్వని, భరణి, కృత్తిక) మఘ మొదలుకొని మూడు నక్షత్రములు సింహరాశి (మఘ, పుబ్బ, ఉత్తర) మూల మొదలుకొని మూడు నక్షత్రములు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ) ధనూరాశి అగును. మిగిలిన రాశులకు రెండు రెండు నక్షత్రములుండును.

**సూర్యారవారాశ్యాంశా: సదా వహ్నిభయప్రదా: –78**

**శేషగ్రహాణాం వారాంశా: కర్తురిష్టార్థ సిద్ధిదా:**
**గృహస్యాగతభం యత్తు తద్ద్విరాశ్యాత్మకం యది –79**

**తన్నవాంశవశాత్త త్ర జ్ఞాతవ్యం సర్వదా గృహమ్**

**విపత్ప్రదా విపత్తారా ప్రత్యరి: ప్రతికూలదా –80**

**నిధనాఖ్యాతు యాతారా సర్వథా నిధనప్రదా**

**వివర్జ్యతారకాస్వేత న్నిర్మాణమశుభప్రదమ్ –81**

రవి, కుజ,శనివారాంశలు అగ్నిభయమును కలిగించును. మిగిలిన వారాంశలు గృహస్థునికి అభీష్టసిద్ధిని కలిగించును. గృహనక్షత్రము రెండు రాశులకు సంబంధించినదైన (కృత్తిక, మృగశిరాదులు)వాటి పాదానుసారము గృహ విచారణ చేయవలెను. గృహనిర్మాణ

సమయములో విపత్తార అయిన విపత్తు, ప్రత్యక్తార అయిన ప్రతికూలత, నైధనతార అయిన మృత్యువు కలుగును. నిషేధింపబడిన నక్షత్రములలో గృహనిర్మాణము చేసిన అశుభఫలము నిచ్చును.

**[illegible] –82**
**కుర్వన్నజ్ఞానతో మోహాద్ దు:ఖబాగ్ వ్యాధిభాగ్ భవేత్**

ప్రత్యక్ తార అధికభయమును, ఇరవై మూడవతార మృత్యువును నిధనతార స్త్రీపురుషులకు కష్టములను కలిగించును. అజ్ఞానము లేక మోహవశమున ఈ సమయములో గృహమును నిర్మించిన దు:ఖమును వ్యాధిని పొందవలసి వచ్చును.

## 16. గృహనక్షత్ర ఫలము

**తిథౌరిక్తే దరిద్రత్వం దర్శే గర్భనిపాతనమ్ –83**

**కుయోగే ధనధాన్యాదినాశ: పాతశ్చ మృత్యుద:**
**వైధృతి: సర్వనాశాయ నక్షత్రైఖ్యే తథైవ చ –84**

**ఆయుర్విహీనే గేహే తు దుర్భగత్వం ప్రజాయతే**

**నాడీవేధో న శుభదస్తారా రోగభయప్రదా –85**

**గణవైరే పుత్రహానిర్ధనహానిస్తథైవచ**

**యోనౌ కలిర్మహాదు:ఖం యమాంశే మరణం ధ్రువమ్ –86**

**నక్షత్రైక్యే స్వామిమృత్యుర్వర్ణే వంశవినాశనమ్**

**పాపవారే దరిద్రత్వం శిశూనాం మరణం తథా –87**
**కేచిచ్ఛనిం ప్రశంసన్తి చౌరభీతిస్తు జాయతే.**

రిక్తతిథులలో (4,9,14) గృహమును నిర్మించిన దరిద్రము, అమావాస్యలో గర్భపాతము జరుగును. అశుభయోగములలో ధనధాన్యహాని, ఉల్కాపాతముతో మృత్యువు కలుగును. వైధృతి మరియు ఒకే నక్షత్రములో సర్వనాశనమగును. అయు రహిత గృహము దుర్భాగ్యమును పొందును. నాడీవేధ అశుభమును కలిగించును. అశుభతారలో రోగము, భయము కలుగును. గణము వైరమును పొందిన పుత్రధనములకు హాని, యోని వైరమైన దు:ఖము, యమాంశమైన మరణము,ఏకనక్షత్రమైన గృహస్వామికి మృత్యువు, ఏకవర్ణమైన వంశనాశము కలుగును. పాపగ్రహ వారములలో దరిద్రము,

బాలురకు మృత్యువు కలుగును. కొంతమంది ఆచార్యులు శనివారమును శుభమందురు కాని దొంగల భయము కలుగును.

## 17. గృహ విస్తారము

**రేఖాది హస్తపర్యన్తే [illegible]** **–88**
**కరమానాదధికం చేత్తదాఙ్గులాని ప్రదాయ చ**
**క్షేత్రఫలం గణితేన ప్రసాధయేదిష్టసిద్ధ్యర్థమ్** **–89**

గృహస్థుని హస్త ప్రమాణముననుసరించి గృహనిర్మాణము చేయవలెను. రేఖ మొదలు కొని హస్తపర్యంతము (పొడవు, వెడల్పులలో) విషమ సంఖ్యను తీసుకొనవలెను. హస్త ప్రమాణము అధికమైన అంగుళ ప్రమాణమును గ్రహించి అభీష్టసిద్ధి కొరకు గణితముతో క్షేత్రఫలమును సాధన చేయవలెను.

**కరమానాదధికం చేదఙ్గులాని ప్రసాధయేత్**
**దీర్ఘే దేయాని వానూనం న విస్తీర్ణే కదాచన** **–90**
**అఙ్గులై: కల్పితా నాభిర్వర్గీకృత్య పదం భవేత్**
**ప్రాప్త హస్తాదిమానం స్యాత్కుర్యాదాయతనం తత:** **–91**
**ఏకాదశ కరాదూర్ధ్వం యావద్ద్వాత్రింశ హస్తకమ్**
**తావదాయాదికం చిన్త్యం తదూర్ధ్వే నైవచిన్తయేత్** **–92**
**న జీర్ణే చిన్తయేద్గృహే ఆయువ్యయౌ మాసశుద్ధిం**
**శిలాన్యాసం ప్రకుర్వీత మధ్యే తస్య విధానత:** **–93**

హస్త ప్రమాణము వలన అభీష్టసిద్ధి కలగనిచో అంగుళ ప్రమాణమును తీసుకొనవలెను. అంగుళప్రమాణమును పొడవును కొలుచునపుడు మాత్రమే తీసుకొనవలెను. వెడల్పును కొలుచునపుడు కాదు. అంగుళప్రమాణముతో నాభిని గుర్తించవచ్చును. దాని వర్గమునకు సమానముగా పదమేర్పడును. ఈ విధముగా ప్రాప్తించిన హస్తప్రమాణము ననుసరించి గృహనిర్మాణము చేయవలెను.


11హస్తములనుండి 32 హస్తముల వరకు ఆయాదుల విచారణచేయవలెను. దీనికన్న అధికమైన ఆయాది విచారణ అవసరములేదు. ఆయ, వ్యయ, మాసములను పురాతన

గృహములకు చూడవలసిన పనిలేదు. గృహమధ్యములో విధిపూర్వకముగా శిలాన్యాసము చేయవలెను.

## 18. కక్షా విచారము

**ఈశాన్యాం దేవతాగేహం పూర్వస్యాం స్నానమన్దిరమ్**
**ఆగ్నేయ్యాం పాకసదనం భాణ్డారం గృహముత్తరే -94**
**ఆగ్నేయ పూర్వయోర్మధ్యే దధిమన్థన మందిరమ్**
**అగ్ని ప్రేతేశయోర్మధ్యే ఆజ్యగేహం ప్రశస్యతే -95**
**యామ్యనైరృత్య యోర్మధ్యే పురీషత్యాగమందిరమ్**
**నైరృత్యామ్బుపయోర్మధ్యే విద్యాభ్యాసస్య మన్దిరమ్ -96**
**పశ్చిమానిలయోర్మధ్యే రోదనార్థం గృహం స్మృతమ్**
**వాయవ్యోత్తరయోర్మధ్యే రతిగేహం ప్రశస్యతే -97**
**ఉత్తరేశానయోర్మధ్యే ఔషధార్థం తు కారయేత్**
**నైరృత్యాం సూతికాగేహం నృపాణాం భూతిమిచ్ఛతాం -98**
**ఆసన్నప్రసవే మాసి కుర్యాచ్చైవ విశేషత:**
**తద్వత్ప్రసవకాలే స్యాదితి శాస్త్రేషు నిశ్చయ: -99**
**మాసే తు నవమే ప్రాప్తే పూర్వపక్షే శుభేదినే**
**ప్రసూతి సమ్భవే కాలే గృహరమ్భణమిష్యతే 100**

ఈశాన్య కోణములో దేవతా గృహము, పూర్వదిశలో స్నానగృహము, ఆగ్నేయములో వంటగది,ఉత్తరదిశలోధనాగారము, ఆగ్నేయ పూర్వదిశల మధ్యలో మంథన గృహము (పాలు,పెరుగు చిలికే గృహము) ఆగ్నేయ దక్షిణదిశలలో నేతిగృహము, దక్షిణ నైరృతి దిశల మధ్యలో శౌచాలయము, నైరృతిపశ్చిమ దిశలమధ్యలో విద్యాభ్యాస గృహము, పశ్చిమవాయువ్య కోణముల మధ్యలో రోదన గృహము, వాయువ్యఉత్తరదిశల మధ్యలో రతిగృహము, ఉత్తర ఈశాన్య దిశల మధ్యలో ఔషధ గృహము, నైరృతిలో సూతికా గృహము నిర్మించవలెను. సూతికాగృహము ప్రసవ సమయములో నిర్మించవలెను. ఆవిధముగా శాస్త్రములో తెలుపబడినది. తొమ్మిదవ నెలలో పూర్వపక్షములో శుభదినములో ప్రసూతిగృహమును ప్రారంభించిన శ్రేష్ఠము.




## 18. గృహనామ ప్రస్తారము

గురోరధో లఘు: స్థాప్య: పురస్తాదూర్ధ్వవన్న్యసేత్
గురుభి: పశ్చిమే పూర్వే సర్వలఘ్వవధిర్విధి: -101
స్యాదలిన్దో లఘుస్థానే నాలిన్దం గురుమాశ్రితమ్
ప్రదక్షిణైర్గృహద్వారాదాలిన్దైర్దశ షడ్విధా -102

ధ్రువసంజ్ఞం గృహం త్వాద్యం ధనధాన్యసుఖప్రదమ్
ధాన్యం ధాన్యప్రదం నృణాం జయం స్యాద్ విజయప్రదమ్ -103
నందం స్త్రీహానిదం నూనం ఖరం సంపద్వినాశనమ్
పుత్రపౌత్రప్రదం కాన్తం శ్రీప్రదం స్యాన్మనోరమమ్ -104
సువక్రం భోగదం నూనం దుర్ముఖం విముఖప్రదమ్
సర్వదు:ఖప్రదం క్రూరం రిపుదం శత్రుభీతిదమ్ -105
ధనదం ధనదం గేహం క్షయం సర్వక్షయావహమ్
ఆక్రన్దం శోకజనకం విపులం శ్రీయశ:ప్రదమ్
విపులం నామసదృశం ధనదం విజయాభిధమ్ -106

గురువు (ऽ) కు నీచలో లఘువు (।) ను స్థాపించవలెను. దానికి ముందు ఊర్ధ్వ సమానముగా స్థాపించవలెను. గురువులకు ముందువెనుకలందు లఘువుల నుంచవలెను. లఘువు స్థానములో అలిందము (ద్వారము)నుంచవలెను. గురు చిహ్న మున్న చోట అలిందము నుంచరాదు. గృహములో ప్రదక్షిణ క్రమములో ద్వారములున్న స్థానములననుసరించి 16 విధములు.

**గృహనామ ఫలపట్టిక**

| క్రమ సంఖ్య | గృహ నామము | చిహ్నములు | | | | ద్వారదిశ | ఫలితము |
|---|---|---|---|---|---|---|---|
| | | పూర్వ | దక్షిణ | పశ్చిమ | ఉత్తర | | |
| 1. | ధ్రువ | ऽ | ऽ | ऽ | ऽ | ద్వారహీనము | ధణధాన్య సుఖం |
| 2. | ధాన్య | । | ऽ | ऽ | ऽ | పూర్వము | ధాన్యసుఖము |
| 3. | జయ | ऽ | । | ऽ | ऽ | దక్షిణము | విజయము |
| 4. | నంద | । | । | ऽ | ऽ | పూర్వ దక్షిణ | స్త్రీహాని |
| 5. | ఖర | ऽ | ऽ | । | ऽ | పశ్చిమము | సంపత్తి నాశము |
| 6. | కాంత | । | ऽ | । | ऽ | పూర్వ పశ్చిమ | పుత్ర పౌత్ర సుఖము |
| 7. | మనోరమ | ऽ | । | । | ऽ | దక్షిణ పశ్చిమ | లక్ష్మీప్రదము |
| 8. | సుముఖ | । | । | । | ऽ | పూర్వ దక్షిణ పశ్చిమం | భోగప్రదము |
| 9. | దుర్ముఖ | ऽ | ऽ | ऽ | । | ఉత్తరం | దు:ఖము |
| 10. | క్రూర | । | ऽ | ऽ | । | పూర్వఉత్తరం | సర్వ దు:ఖకారి |
| 11. | రిపుద | ऽ | । | ऽ | । | దక్షిణ ఉత్తరం | శత్రుభయము |
| 12. | ధనద | । | । | ऽ | । | పూర్వ దక్షిణ ఉత్తరం | ధనలాభము |
| 13. | క్షయ | ऽ | ऽ | । | । | పశ్చిమం ఉత్తరం | సర్వనాశము |
| 14. | ఆక్రంద | । | ऽ | । | । | పూర్వ పశ్చిమ ఉత్తరం | శోకము |
| 15. | విపుల | ऽ | । | । | । | దక్షిణ, పశ్చిమ ఉత్తరం | ధన యశోవృద్ధి |
| 16. | విజయ | । | । | । | । | నాల్గుదిశలు | విజయము |

మొదటి గృహము ధ్రువము,ధనధాన్యసుఖము కలిగించును. ధాన్యనామక గృహము ధాన్యమును, జయనామక గృహము జయమును, నందనామక గృహము స్త్రీహానిని

ఖరనామక గృహము ధననాశమును, కాంతక నామగృహము పుత్రపౌత్రాదులను, మనోరమగృహము లక్ష్మీప్రదమును, సుముఖగృహము భోగమును, దుర్ముఖగృహము దు:ఖమును, ఉగ్రగృహము సర్వదు:ఖములను, రిపుదగృహము శత్రుభయమును, ధనదగృహము ధనలాభమును, క్షయగృహము సర్వనాశమును, ఆక్రందగృహము శోకమును విపులగృహము ధనమును, కీర్తిని, విజయగృహము విజయమును కలిగించును.

**20. అలింద విచారము**

**ప్రదక్షిణే సప్తముఖాదలిన్దం విద్యాల్లఘుస్థాన సమాశ్రితమ్ చ**
**గృహస్యపూర్వాదిగతేష్వలిన్దే షేవం భవేయుర్దశషడ్ చ భేదా: -107**
**భవేయుర్న శుభాలిన్దం గృహం కాపాలసంజ్ఞకమ్**
**విస్తారాత్ ద్విగుణం గేహం గృహస్వామి వినాశనమ్ -108**

లఘుస్థానములో ప్రదక్షిణ క్రమములో అలిందము (ద్వారము)ల నుంచిన సప్తసుఖములు కలుగును. గృహములో పూర్వాది దిశల నుండి అలిందముల నుంచిన పదహారు భేదములగును. శుభస్థానములలో ద్వారము లేకున్న ఆగృహము శుభమును కలిగించదు. దానిని కాపాలమందురు. గృహము వెడల్పు కన్న పొడవు రెట్టింపు ఉన్న గృహస్థునికి నాశనము కలుగును.

**నిరర్థకం తద్గృహం స్యాద్ భయం వ రాజసంభవమ్**
**కేచిదలిందకం ద్వారం ప్రవదన్తి మనీషిణ: -109**
**కేచదలిన్దం శాలాం చ కేచిచ్చాలిన్దకం చ తత్**

**గృహబాహ్యాసితా: కాష్ఠా గృహమత్యన్తనిరతా: -110**
**కాష్ఠా కాష్ఠస్య యద్గేహాం తద్వాచాలిన్దసంజ్ఞకమ్**
**గృహాద్ బహిశ్చ యే కాష్ఠా గృహస్యాన్తర్గతాశ్చ యే -111**
**తేషాం కోష్ఠీకృతం తిర్యగ్గేహచ్చాలిన్ద సంజ్ఞకమ్**
**స్తమ్భహీనం గృహాత్ బాహ్యే న్నిర్గతం కాష్ఠనిర్మితమ్ -112**

రాజువలన భయము కలుగు గృహము వ్యర్థము. కొందరు విద్వాంసులు అలిందమును ద్వారమందురు. కొందరు అలిందమును శాల అందురు. కొందరాలింద మందురు. గృహము నుండి బయటకు వచ్చుదిశలో మరియు గృహములో ప్రవేశించే దిశలో కర్రతో గాని కర్రలేక గాని ఉన్నదానిని ఆలిందమని కొందరందురు. గృహమునుండి బయటకు వచ్చుదిశలో మరియు

గృహములో ప్రవేశించే దిశలో ఏటవాలుగా కర్రతోనిర్మించబడిన దానిని ఆలిందమని కొందరందురు. స్తంభము నుండి హీనమై బయటకు వచ్చిన కాష్ఠనిర్మిత వస్తువును అలిందమందురు.

**[illegible] -113**
**అలిన్దం ద్వారహీనఞ్చ గృహకోటీసమం స్మృతమ్**
**యత్రాలిన్దం తత్ర శాలా తత్ర ద్వారే చ శోభనమ్ -114**

గృహమధ్యములో ఊర్ధ్వభాగములో తయారైన గృహమును అలింద మందురు. ఏభాగములో అలిందమున్నదో ఆభాగములో ద్వారమును నిర్మించుట శ్రేష్ఠము. గృహమధ్యములో పైభాగమును అలిందమందురు. అలిందము ద్వారము లేని గృహము కోట సమానమగును. అలిందమున్న గృహములో శాలా ద్వారము శోభను కలిగించును.

**శాలాలిన్దద్వారహీనం న గేహం కారయేద్బుధః**
**యద్ వాస్తుని చ విస్తారః సైవోచ్ఛ్రాయః శుభః స్మృతః -115**
**శూకశాలో గృహః కార్యో విస్తారాద్ ద్విగుణోదశ**
**చతుశ్శాల గృహస్యైవముచ్ఛ్రాయో వ్యాససమ్మితః -116**

వసారా ముంగిలి ద్వారము లేకుండ గృహము శుభమునివ్వదు. గృహముయొక్క విస్తారము(వెడల్పు)నకు సమానమైన ఎత్తులో గృహమును నిర్మించాలి. శూకశాల అను పేరు కలిగిన గృహమును వెడల్పుకు రెట్టింపు పొడవులో నిర్మించాలి. పది, నాలుగు శాలలు కలిగిన గృహము ఎత్తు వెడల్పుకు సమానముగా ఉండవలెను.

## 21. గృహ దైర్ఘ్యము (పొడవు)

**విస్తారాద్ ద్విగుణం దైర్ఘ్యమేకశాలే ప్రశస్యతే**
**విస్తీర్ణే యద్ భవేద్గేహం తదూర్ధ్వం త్వేకలశాలకమ్ -117**
**ద్విశాలే ద్విగుణం ప్రోక్తం త్రిశాలే త్రిగుణం తథా**
**చతుశ్శాలే పఞ్చగుణం తదూర్ధ్వం నైవ కారయేత్ -118**

వెడల్పు కంటె రెట్టింపు పొడవు ఏకశాలా గృహమునకు ప్రశస్తము. వెడల్పుతో సమానమైన ఎత్తుతో ఏకశాలా గృహముండును. ద్విశాలా గృహము యొక్క పొడవు రెట్టింపు, త్రిశాలా గృహము యొక్క పొడవు మూడు రెట్లు, చతుశ్శాలా గృహము యొక్క పొడవు ఐదు

రెట్లు ఉండవలెను. దీని కంటె ఎక్కువ పొడవు ఉండరాదు.

## 22. గృహశాలా నిర్ణయము

**శిఖా చైవ త్రిభాగం తు గృహం చోత్తమసంజ్ఞకమ్**

**[illegible] –119**

దేని యొక్క శిఖ గృహములో నాల్గింట మూడు భాగములుండునో అది ఉత్తమ సంజ్ఞకమగును. ఏకశాలాగృహము నిర్మించవలెనన్న 8 మరియు 27 భాగములను శోధన చేయాలి. ద్విశాలా గృహమును దక్షిణ దిశలలో నిర్మించాలి. త్రిశాలా గృహమును పూర్వ ఉత్తర దిశలలో నిర్మించరాదు.

**ఊర్ధ్వభాగత్రయం త్యక్త్వా హ్యధోభాగద్వయం తథా**
**మధ్యేనాభిం విజానీయాదితి ప్రాహు పరాశర: –120**

పూర్వదిశలో పైభాగము నుండి మూడుభాగములు, పశ్చిమములో రెండు భాగములు వదలి మధ్యభాగములో నాభి ఉండునని పరాశరుడు తెల్పెను.

**పూర్వాదిషు చతుర్దిక్షు వామమేకాదయో ధ్రువా:**
**విస్తారస్యాథ దైర్ఘ్యస్య తథైవైకైక సంయుతం –121**
**వామం వాతాది కోణేషు ధ్రువం విస్తారదైర్ఘ్యయో:**
**ఏకాద్యా: స్వేచ్ఛయా సర్వే కార్యా వేదసమన్వితా: –122**
**అనేనైవ ప్రకారేణ క్రియమాణే చ వాస్తుని**
**ఆయ వ్యయాది సంశుద్ధిం చిన్తయన్తి న పూర్వజా: –123**

పూర్వాది నాలుగుదిశలలో వామక్రమములో ఏకాది ధ్రువములుండును. పొడవు వెడల్పులలో ఒక్కొక్క భాగమును కలిపినచో వాయువ్యాది కోణముల నుండి ఎడమవైపున ఉన్న విస్తారము (వెడల్పు), దీర్ఘము (పొడవు) ధ్రువములగును. ఏకశాలనుండి చతుశ్శాల వరకు తమ ఇచ్ఛానుసారము జనులందరు గృహములను నిర్మించుకొనవచ్చును. ఈవిధముగా నిర్మించిన గృహములలో ఆయవ్యయాది విచారణ చేయవలసిన అవసరములేదని పూర్వాచార్యులు తెలిపిరి.

**[illegible] –124**

**సర్వేషామేవ వర్ణానామేకశాలం ప్రశస్యతే** **-125**

**ఏకశాలం ద్విశాలం వా త్రిశాలం తుర్యశాలకమ్**

**యథాలిన్దం గృహే కుర్యాత్ తాదృక్ శాలాప్రశస్యతే** **-126**

**శాలాది భిన్నకర్తవ్యా: [illegible] ప్రాకారమేవ చ** **-127**

బ్రాహ్మణులు చతుశ్శాలాగృహము, క్షత్రియులు త్రిశాలాగృహము, వైశ్యులు ద్విశాలాగృహము, శూద్రులు ఏకశాలాగృహమును నిర్మాణము చేయవలెను. ఏకశాలా గృహము అన్నివర్గములవారికి శుభమును కలిగించును. ఏకశాల, ద్విశాల, త్రిశాల, చతుశ్శాలా గృహములను నిర్మాణము చేయవలెను. ఏవిధముగా గృహములో అలిందము నిర్మించెదరో అదే విధముగా శాలా నిర్మాణము చేయవలెను. కొన్నిచోట్ల అతిఎత్తుగ కొన్నిచోట్ల అతిపల్లముగా శాలానిర్మాణము చేయరాదు. సమానమైన ఎత్తులోగృహమును దానికనుగుణముగా ప్రాకారమును నిర్మించవలెను.

**కులీన వృశ్చికౌ మీన: ఉత్తరద్వారసంస్థితా:** **-128**

**మేషసింహధనుర్ద్వారా: పూర్వద్వారేషుసంస్థితా:**

**వృషభం మకరం కన్యాయామ్యద్వారే సమాశ్రితా:** **-129**

**మిథునం తులాకుమ్భౌచ మిథునం పశ్చిమద్వారమాశ్రితా:**

**బ్రాహ్మణా: క్షత్రియా వైశ్యా: శూద్రాశ్చైవ యథాక్రమమ్** **-130**

**యద్దిశా రాశయ: ప్రోక్తస్తస్మిన్ శాలాప్రశస్యతే**

**అథవా పూర్వభాగే తు బ్రాహ్మణా ఉత్తరే నృపా:** **-131**
**వైశ్యానాం దక్షిణే భాగే పశ్చిమే శూద్రకాస్తథా**

**ఆగ్నేయాది క్రమేణైవ అన్త్యజా వర్ణసఙ్కరా:** **-132**

**జాతిభ్రష్టాశ్చ చౌరాశ్చ విదిక్స్యా శోభనా: స్మృతా:**

**బ్రాహ్మణా: క్షత్రియా వైశ్యా: శూద్రా: ప్రాగాదిషు క్రమాత్** **-133**

కర్కాటక, వృశ్చిక, మీనరాశులు ఉత్తర ద్వారములో స్థితిని పొంది ఉండును.మేష, సింహ, ధనూరాశులు పూర్వద్వారములో, వృషభ, మకర, కన్యారాశులు దక్షిణ ద్వారములో తులా,కుంభ,మిథున రాశులు పశ్చిమ ద్వారములో స్థితిని కలిగి ఉండును. ఇదే క్రమములో బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రుల నివాసములుండును. ఏదిశలో రాశులు చెప్పబడినవో ఆ

దిశలలో శాలానిర్మాణము చేయవలెను. అనగా బ్రాహ్మణులు పూర్వదిశలో, క్షత్రియులు ఉత్తరదిశలో,వైశ్యులు దక్షిణదిశలో,శూద్రులు పశ్చిమదిశలో శాలానిర్మాణము చేయవలెను. ఆగ్నేయాది కోణములలో అంత్యజులు, సంకరజాతివారు నివాసముండవలెను. గ్రామములోని కోణ దిశలలో జాతినుండి బహిష్కరింపబడినవారు, చోరులు నివాసమున్న శుభము కలుగును. పూర్వాది దిశలు మొదలుకొని బ్రాహ్మణ, క్షత్రియ,వైశ్య, శూద్రజాతుల వారు నివాసమున్న శుభము కలుగును.

## 23. రాజ గృహ ప్రమాణము

**అష్టోత్తరశతం హస్తవిస్తారన్నృప మన్దిరమ్** **-134**
**కార్యం ప్రధానమన్యాని తథాష్టా ష్టా నిర్మితాని చ**
**విస్తారం పాదసంయుక్తం దైర్ఘ్యం తేషాం ప్రకల్పయేత్**
**ఏవం నృపాణాం పఞ్చైవ గృహాని శుభదాని చ** **-135**

రాజగృహము 108 హస్తముల వెడల్పుతో నిర్మించవలెను. మిగిలిన నాలుగు గృహముల వెడల్పును క్రమముగా ఎనిమిది హస్తముల ప్రమాణమును తగ్గిస్తూ నిర్మాణము చేయవలెను. అన్నిగృహముల విస్తారము(వెడల్పు)పొడవుతో ఐదింట నాలుగువంతులు ఉండవలెను. ఈ విధముగా రాజు ఐదు గృహములు వేరువేరుగా నిర్మించవలెను.

**రాజగృహ ప్రమాణ పట్టిక**

| సంఖ్య | 1 | 2 | 3 | 4 | 5 |
|---|---|---|---|---|---|
| వెడల్పు | 108 | 100 | 92 | 84 | 76 |
| పొడవు | 135 | 125 | 115 | 105 | 95 |

## 24. మంత్రి గృహప్రమాణము

**షష్టి: షడ్భిర్విహీనాశ్చ చతు: షష్ఠిమితస్యచ**
**పఞ్చైవ తస్యవిస్తారం దైర్ఘ్య షడ్భాగసంయుతమ్** **-136**
**షష్టి: చతుర్విహీనాని వేశ్మాని సచివస్యచ**
**పఞ్చషష్ఠాంశ సంయుక్తం దైర్ఘ్యం తస్యార్థమేవ చ** **-137**

64 హస్తములు కలిగిన గృహములో క్రమముగా ఆరేసి హస్తములు తక్కువగా ఐదు గృహములుండును. వెడల్పు, పొడవులో 6వభాగము తక్కువగా ఉండును. 60హస్తముల వెడల్పు కలిగిన గృహములో క్రమముగా నాలుగేసి హస్తములు తగ్గించిన మంత్రి గృహమగును.

దీని పొడవు వెడల్పులో 6వభాగము లేక సగము అధికముగా ఉండును అటు వంటివి ఐదు గృహములుండును.

## 24. రాణి గృహప్రమాణము

[illegible] వ హి -138

రాణి యొక్క గృహప్రమాణము ఐదు విధములుగా ఉండును. వెడల్పు 80 హస్తముల నుండి ప్రారంభమై ఆరేసి హస్తములు తక్కువగా 5 గృహములుండును.

| సంఖ్య | 1 | 2 | 3 | 4 | 5 |
|---|---|---|---|---|---|
| విస్తారము | 80 | 74 | 68 | 62 | 56 |

## 25. రాజకుమారుల గృహప్రమాణము

త్రిశద్యుతం తద్ దైర్ఘ్యంచ యువరాజగృహాని చ

పఞ్చాశదూర్ధ్వం తస్యై వ భ్రాతృణాం ప్రభవన్తిచ -139

రాణి గృహ ప్రమాణము కన్న 30 హస్తములు అధికముగా రాజకుమారుల గృహము పొడవుగా ఉండును. యువరాజు గృహము కంటె 50 హస్తములు అధికముగా రాజు యొక్క సోదరుల గృహముండును.

**రాజకుమారుల గృహప్రమాణ పట్టిక**

| సంఖ్య | 1 | 2 | 3 | 4 | 5 |
|---|---|---|---|---|---|
| రాజకుమారులు | 110 | 104 | 98 | 92 | 86 |
| రాజసోదరులు | 160 | 154 | 148 | 142 | 136 |

## 26 ఇతర గృహప్రమాణములు

నృపమన్త్రి గృహాణాం చ అన్తరం యత్ప్రమాణకమ్

సామన్తరాజపుత్రాణాం ప్రవరాణాం గృహం స్మృతమ్ -140

నృపాణాం యువరాజస్య గృహాణామన్తరేణ యత్

తద్గృహం కఞ్చుకీవేశ్యాకలాజ్ఞానాం తథైవచ -141

యువరాజ మన్త్రిణాం తు ప్రభవేద్ధి యదన్తరమ్

[illegible] -142

రాజు [illegible]తో (తేడా) సమాన[illegible]

సామంతరాజుల పుత్రుల, ప్రవరుల గృహములు నిర్మించాలి. రాజు యువరాజు గృహములలో అంతరము(తేడా)న్నట్లుగా కంచుకి, వేశ్యాది కళాకారుల గృహములు నిర్మించాలి. రాజకుమారుల మంత్రుల గృహముల అంతరముతో సమానముగా అధ్యక్ష, దూతగృహములు కార్యకుశలురైన వారి గృహములు నిర్మించాలి.

**అధ్యక్షాది కృతానాం చ రతికోశప్రమాణకమ్**
**చత్వాంశచ్చతుర్హీనా:పఞ్చగేహా భవన్తి హి -143**
**షడ్భాగసంయుతం దైర్ఘ్యం దైవజ్ఞభిషజాం తథా**
**పురోహితానాం శుభదం సర్వేషాం కథయామ్యత: -144**
**హస్తద్వాత్రింశతాయుక్తం విస్తారస్యద్విజాలయమ్**
**విస్తార సదృశాం శస్తు దైర్ఘ్యం తస్యప్రకల్పయేత్ -145**

అధ్యక్ష, అధికారుల గృహములు రతి మరియు కోశాగార గృహముల ప్రమాణము కలిగిఉండును. 36హస్తముల ప్రమాణముతో ఐదు గృహములుండును. ముందు చెప్పబడిన వారి గృహముల పొడవునకు ఆరవభాగము కలపగా వచ్చిన పొడవుతో దైవజ్ఞుని మరియు వైద్యుని గృహముండును. పురోహితుని గృహము ఇదే ప్రమాణము కలిగి ఉన్న శుభమును కలిగించును. పురోహితుని గృహము 32హస్తముల వెడల్పు కలిగి ఉండవలెను. వెడల్పు ననుసరించి పొడవును కల్పన చేయవలెను.

**త్రయాణాం క్షత్రియాదీనా మాలయం పూర్వచోదికమ్**
**నృపసేనాపతేర్గేహ స్యాన్తరం యద్భవేదిదమ్ -146**
**తత్కోశగేహం భవతి రతిగేహం తథైవచ**
**సేనాపతి గృహాణాం చ అన్తరే యత్ప్రమాణకమ్ -147**
**చాతుర్వర్ణ్యస్య యద్గేహం తద్రాజపురుషం మతమ్**
**అథ పార శవాదీనాం మాతాపిత్రోర్యదన్తరమ్ -148**
**బ్రాహ్మణస్య చ యన్మానం శూద్రేణ సహయద్భవేత్**
**మూర్ధావసిక్త క్షత్రాసు తథైవ మృతకణ్టక: -149**
**పశ్చాచ్ఛ్రమి జనానాం చ యథేష్టం కారయేద్గృహమ్**

క్షత్రియ, వైశ్య,శూద్ర గృహముల ప్రమాణము ముందుగాచెప్పబడినది. రాజు, సేనాధిపతుల గృహములకుండు అంతరములో సమానముగా కోశాగారము మరియు రతి

గృహములుండును. అదేక్రమములో నాలుగువర్ణముల, రాజపురుషుల గృహములుండును. మాతాపితరుల గృహముల అంతరముతో సమానముగా పారశవుల (భిన్నజాతి మాతాపితలకు పుట్టిన) గృహములుండును. బ్రాహ్మణ శూద్రగృహముల ప్రమాణములో ఉండు అంతరము మూర్ధాభిషిక్తులగు రాజులకు మృతకంతకులకు ఉండును. దీనికి అతిరిక్తముగా ఇచ్ఛానుసారముగా శ్రామికుల గృహములు నిర్మించవచ్చును.

**28. చతుశ్శాలాగృహము**

**శతహస్తోచ్ఛ్రితం కార్యం చతుశ్శాలా గృహం భవేత్ –150**
**ప్రమితం త్వేకశాలం తు శుభదం తత్ప్రకీర్తితమ్**
**సేనాపతి నృపాదీనాం సప్తత్యా సహితే కృతే –151**
**వ్యాసే చతుర్దశ హృతే శాలామానం వినిర్దిశేత్**
**పఞ్చత్రింశద్ధృతేఽ న్యత్రాలిన్దమానం భవేచ్చ తత్ –152**

చతుశ్శాలా గృహము యొక్క పొడవు వంద హస్తములుండును. ఏకశాల సామాన్యముగా సుఖదాయకము. సేనాపతి మరియు రాజుయొక్క గృహవ్యాస ప్రమాణమునకు 70 కలిపి 14చే భాగించగా వచ్చిన లబ్దముతో సమానముగా శాలా ప్రమాణముండును. 35చే భాగించిన వచ్చు లబ్దముతో సమానముగా అలింద ప్రమాణముండును.

**29. వీధి ప్రమాణము**

**శాలాత్రిభాగతుల్యాచ కర్తవ్యా వీథికా బహి:**
**భవనాత్పూర్వతోష్ణీషం పశ్చాస్యాపాశ్రయం భవేత్ –153**
**సావష్టమ్భం పార్శ్వయోస్తు సర్వత్ర సుస్థితం భవేత్**

గృహప్రమాణములో మూడవవంతుకు సమానమైన వీధిని గృహము బయట నిర్మించవలెను. గృహము యొక్క పూర్వభాగములో ఉష్ణీషము (వస్త్రములుంచు స్థానము) పశ్చిమభాగములో శయనస్థానముండును. మిగిలిన పార్శ్వము(ప్రక్కలలో)లు అవష్ఠంభ (ఆధారము) సహితమై దృఢముగా ఉండును.

**30. గృహము యొక్క ఎత్తు**

**విస్తారషోడశాంశస్తు చతుర్హస్తయుతశ్చయ: –154**
**తదన్తరస్యోచ్చతరం ప్రమాణం ప్రవదేద్ బుధ:**

**ద్వాదశ[illegible] –155**

గృహము[illegible] హస్తముల ప్రమాణము[illegible]

కలిపిన ఎంతగునో అంత ఎత్తులో మధ్యగృహముండవలెను. పన్నెండవ భాగమును తగ్గిస్తు మిగిలిన అంతస్తుల యొక్క ఎత్తును ఉంచవలెను.

## 31. అన్యవర్ణ గృహప్రమాణము

**యజన్తే రాజసూయద్యై: క్రతుభిర్వ్యవనీశ్వరా:**
**నలైరర్థాష్టమైస్తేషాం కారయేద్భవనోత్తమమ్ –156**
**తథా చ సప్తమైరేవ విప్రాణాం కారయేద్ గృహమ్**
**అర్ధషష్ఠై: క్షత్రియాణాం వైశ్యానామర్ధపఞ్చమై: –157**
**త్రిభి: సార్ధైశ్చ శూద్రాణాం భవనం శుభదం స్మృతమ్**
**స్వగృహాణాం విభాగేన ప్రమాణమిహ లక్షయేత్ –158**
**విస్తారాయామ గుణితం నలై: షోడశభి: స్మృతమ్**
**విషమా: శుభదా హ్యేతే సమా దు:ఖప్రదాయకా: –159**

రాజులు రాజసూయాది యజ్ఞములు చేయుదురు. అందువలన ఎనిమిదిహస్తముల నలములచే గృహనిర్మాణముచేయుట ఉత్తమము. ఏడు హస్తముల నలములచే బ్రాహ్మణగృహము ఆరున్నర హస్తముల నలములచే క్షత్రియగృహము, ఐదున్నర హస్తముల నలములచే వైశ్యగృహము, మూడున్నర హస్తముల నలములచే శూద్రగృహము నిర్మించవలెను. స్వగృహముల విభాగముతోనే ప్రమాణమును గుర్తించాలి.వెడల్పు పొడవులను విడివిడిగా పదహారు నలములచే గుణించినపుడు విషమసంఖ్య వచ్చిన శుభము, సమ సంఖ్య వచ్చిన దు:ఖము కలుగును.

## 32. గోడ ప్రమాణము

**వ్యాసస్య షోడశోభాగ: సర్వేషాం భిత్తయ: స్మృతా:**

**పక్వేష్టకాకృతానాం చ న దారుణాం కదాచన –160**

ఇటుకులతో గృహమును నిర్మించినపుడు గృహము యొక్క వెడల్పులో 16వ వంతు భాగమునకు సమానమైన వెడల్పుతో గోడను నిర్మించవలెను. ఇటుకులతో నిర్మించే గృహములో ఈప్రమాణమును తీసుకొనవలెనుకర్రతో నిర్మించే గృహములో ఈప్రమాణమును తీసుకొనరాదు.

## 33. ద్వారప్రమాణము

**నృపసేనాపతి గృహమష్టాశీతి శతైర్యుతా:**

**[illegible] –161**

**ద్వారస్య మానం తత్ప్రోక్తం త్రిగుణో చ్ఛ్రాయ ముచ్యతే -162**

**ఉచ్ఛ్రాయహస్తసంఖ్యాయా: పరిమాణాఙ్గులాని చ**

**శాఖాద్వయేఽ పి బాహుల్యం కార్యం ద్వాదశసంయుతమ్ -163**

రాజు, సేనాపతుల గృహముల ద్వారా ప్రమాణము 188 అంగుళములుండవలెనని విద్వాంసులు తెలిపిరి. బ్రాహ్మణాది వర్ణములకు 27 అంగుళముల ద్వార ప్రమాణమును తెలిపిరి. ద్వార ప్రమాణమునకు మూడురెట్లు ఎత్తుచెప్పబడినది. ద్వారముయొక్క ఎత్తు ఎన్ని హస్తముల ప్రమాణముండునో అన్ని అంగుళములకు 12 కలిపిన వచ్చు అంగుళముల మందముతో ద్వారముయొక్క రెండుశాఖలను తయారుచేయవలెను.

## 34. స్తంభ ప్రమాణము

**ఉచ్ఛ్రాయాత్సప్త గుణితాద్దశేతి పృథుతా మతా**

**భాగ: పునర్నవగుణాఽశీత్యంశస్తత ఏవ చ -164**

**దశాంశహీనస్యాగ్ర: స్తమ్భానాం పరిమాణకమ్**

**వేదాస్రో రుచక: స్తమ్భో వజ్రో ఽష్టాస్రియుతో మత: -165**

**ద్వవజ్ర: షోడశాస్రి: స్యాద్ ద్విగుణాస్రి: ప్రలీనక:**

**సమన్తవృత్తో వృత్తాఖ్య: స్తమ్భ: ప్రోక్తో ద్విజోత్తమై: -166**

**విభజ్య వనధా స్తమ్భం కుర్యాదుద్వహనం ఘటమ్**

**పద్మం చ సోత్తరోష్ఠం చ కుర్యాద్భావోన భాగత: -167**

**స్తమ్భసమం బాహుల్యం భారతులానాముపర్యుపరి యాసామ్**

**భవతి తులోపతులానామూనం పాదేన పాదేన -168**

ఎత్తును 17చే గుణించి 80చే భాగించిన వచ్చు లబ్దమునకు సమానముగా స్తంభమూలము యొక్క ప్రమాణముండును. దీనిలో పదవ భాగము తగ్గించగా వచ్చిన ప్రమాణముతో సమానముగా స్తంభము యొక్క పైభాగముండును. నాలుగుకోణములు గల స్తంభమును **రుచక** మందురు. ఎనిమిది కోణములు గల స్తంభమును **వజ్ర** మందురు. పదహారు కోణములు గల స్తంభమును **ద్వివజ్ర** మందురు. ముప్పదిరెండు కోణములుగల స్తంభమును **ప్రలీనక** మందురు. వృత్తాకార స్తంభమును **వృత్త** స్తంభమందురు.

స్తంభమును తొమ్మిదిభాగములు చేసి ప్రథమభాగములో ఉద్వహన ఘటము, రెండవభాగములో పద్మమును, మూడవభాగములో ఉత్తరోష్ఠనము ఈ విధముగా క్రమముగా తయారు చేయవలెను. స్తంభముపై ఉంచు వంపుకర్రను **భారతుల** అందురు. భారతులపై

ఉంచు కర్రను **తులోపతుల** అందురు. భారతుల మందము స్తంభ మందముతో సమానముగా ఉండును. తులోపతుల మందము నాల్గవభాగము తగ్గుతూ ఉండును.

### 35. సర్వతోభద్ర గృహము

**అప్రతిషిద్ధాలిన్దం సమన్తతో వాస్తు సర్వతోభద్రమ్**
**నృపవిబుధ సమూహానాం కార్యం ద్వారైశ్చతుర్భిరపి -169**

నాలుగు వైపుల అలిందములుండు గృహమును **సర్వతోభద్ర** గృహమందురు. దీనిలో నాలుగు దిక్కులలో ద్వారములుండును. ఇది రాజులకు దేవతలకు శుభమును కలిగించును.

### 36. ద్విశాలా గృహములు

**యామ్యశాలా న్యసేదాదౌ ద్వితీయా పశ్చిమే తత:**
**తృతీయా చోత్తరే స్థాప్యా చతుర్థీ పూర్వపశ్చిమా -170**

మొదటిశాల దక్షిణములో, రెండవది పశ్చిమములో, మూడవది ఉత్తరములో నాల్గవది పూర్వ పశ్చిమముల మధ్యభాగములో నిర్మించవలెను.

**దక్షిణే దుర్ముఖం కృత్వా పూర్వే చ ఖరసంజ్ఞకమ్**
**తద్వాతాఖ్యం భవేద్గేహం వాతరోగప్రదం స్మృతమ్ -171**

దక్షిణములో **దుర్ముఖ** నామముతో, పూర్వదిశలో **ఖర** నామముతో గృహముండును. ఇది వాతనామక గృహము వాతరోగమును కలిగించును.

**దక్షిణే దుర్ముఖం గేహం పశ్చిమే ధాన్యసంజ్ఞకమ్**
**సిద్ధార్థాఖ్యం ద్విశాలం చ సర్వసిద్ధికరం నృణామ్ -172**

దక్షిణములో **దుర్ముఖ** నామముతో పశ్చిమములో **ధాన్య** నామముతో ఉన్న ద్విశాలా గృహమును **సిద్ధార్థ**మని అందురు. అన్ని సిద్ధులను కలిగించును.

**పశ్చిమే ధాన్యనామానాముత్తరే జయసంజ్ఞకమ్**
**మయసూర్యాం ద్విశాలం తన్మృత్యుదం నాశదం స్మృతమ్ -173**

పశ్చిమములో **ధాన్య**నామముతో ఉత్తరములో **జయ**నామముతో ఉన్న ద్విశాలా గృహమును **మయసూర్య**మని అందురు. మృత్యువు, నాశనమును కలిగించును.

**పూర్వే తు ఖరనామానాముత్తరే ధాన్యసంజ్ఞకమ్**
**దణ్డాఖ్యం తద్ద్విశాలం స్యాద్దణ్డం కుర్యాత్పున: పున: -174**

తూర్పుదిశలో ఖర నామముతో, ఉత్తరదిశలో ధాన్యనామముతో ఉన్న ద్విశాలా గృహమును **దండ**మందురు. దండమును కలిగించును.

**దక్షిణే దుర్ముఖం కుర్యాదుత్తరే జయసంజ్ఞకమ్**
**వాతాఖ్యం తద్ద్విశాలాం తు బన్ధునాశం ధనక్షయమ్ -175**

దక్షిణములో దుర్ముఖనామముతో ఉత్తరములో జయనామముతో ఉన్న ద్విశాలా గృహమును **వాత** గృహమందురు. బంధునాశము ధనహానిని కలిగించును

**ఖరంచ పూర్వదిగ్భాగే పశ్చిమే ధాన్యసంజ్ఞకమ్**
**గృహం చుల్కీ ద్విశాలం తత్పశువృద్ధి ధనప్రదమ్ -176**

పూర్వదిశలో ఖరనామముతో పశ్చిమదిశలో ధాన్యనామముతో ఉన్న ద్విశాలను **చుల్లకి** అందురు. పశువృద్ధిని ధనలాభమును కలిగించును.

**విపక్షం దక్షిణే భాగే పశ్చిమే క్రూరసంజ్ఞకమ్**
**శోభనాఖ్యం ద్విశాలం తద్ధనధాన్యకరం పరమ్ -177**

దక్షిణ భాగములో విపక్షనామముతో పశ్చిమములో క్రూరనామముతో ఉన్న ద్విశాలను **శోభన** గృహమని అందురు. అధిక ధనమునిచ్చును.

**విజయం దక్షిణేభాగే విజయం చైవపశ్చిమే**
**ద్విశాలాం చైవ కుమ్భాఖ్యం పుత్ర దారాది సంయుతమ్ -178**

దక్షిణములో **విజయ** నామముతో, పశ్చిమములో కూడా విజయ నామముతో ఉన్న ద్విశాలను **కుంభ** మని అందురు. స్త్రీ సుఖమును కలిగించును.

**ధనంచ పూర్వదిగ్భాగే ధాన్యఞ్చైవ తు పశ్చిమే**
**నన్దాఖ్యం తద్ద్విశాలం చ ధనదం శోభనం స్మృతమ్ -179**

పూర్వదిశలో ధననామముతో పశ్చిమదిశలో ధాన్య నామముతో ఉన్న ద్విశాల గృహమును గృహమందురు. ధనమును శుభమును కలిగించును.

**నంవిజయం సర్వదిగ్భాగే ద్విశాలాఖ్యం తదైవహి**
**శఙ్ఖాఖ్యం నామ తద్గేహం శుభదం చ నృణాం భవేత్ -180**

అన్నిదిశలలో విజయ నామముతో గృహములున్న ద్విశాలా గృహమును **శంకు** గృహమందురు. రాజులకు శుభమును కలిగించును.

**విపులం సర్వదిగ్భాగే ద్విశాలం తత్ర్పజాయతే**
**తాని సమ్పుటసంజ్ఞాని ధనధాన్య ప్రదానిచ -181**

అన్నిదిశలలో విపులనామముతో గృహమున్న ద్విశాలా గృహమును **సంపుట**మని

అందురు. ధన[illegible]

**[illegible] సర్వదిగ్భాగే సువక్త్రం వా మనోరమమ్**

**కాన్తం నామతు తద్గేహం సర్వేషాం శోభనం స్మృతమ్ -182**

అన్నిదిశలలో ధనదము, సుముఖము, మనోరమమైన గృహమున్న ద్విశాలా గృహమును **కాంత** మని అందురు. ఇది అన్ని విధముల శుభమును కలిగించును.

**ద్విశాలానాం తద్ గృహాణాం భేదాశ్చైవ త్రయోదశ**

**ఫలజ్ఞానార్థమేతేషాం మయా ప్రోక్తం సువిస్తరాత్ -183**

ద్విశాలాగృహములు 13 విధములుగా ఉండును ఫలితము తెలుసుకొనుటకు పలువిధములుగా వివరించుట జరిగినది.

**పూర్వయామ్యమథ యామ్యపశ్చిమం పశ్చిమోత్తర మథోత్తర పూర్వకమ్**

**ప్రాక్ప్రతీచమథ దక్షిణోత్తరం వాస్తు షడ్విధమిదం ద్విశాలకమ్ -184**

పూర్వ–దక్షిణ, దక్షిణ–పశ్చిమ, పశ్చిమ–ఉత్తర, ఉత్తర–పూర్వ, పూర్వ–పశ్చిమ, దక్షిణ–ఉత్తరములుగా ఆరువిధములైన ద్విశాలా గృహములుండును.

## 37. త్రిశాలా గృహములు

**ఉత్తరద్వారహీనం యత్త్రిశాలాం ధనధాన్యదమ్**

**హిరణ్యనాభనామానం రాజ్ఞాం సౌఖ్యాభివర్ధనమ్ -185**

**ప్రాగ్ద్వార శాలహీనం తు సుక్షేత్రం నామ తద్గృహమ్**

**వృద్ధిదం పుత్రపౌత్రాణాం ధనధాన్య సమృద్ధిదమ్ -186**

**యామ్యశాలా విహీనం తత్త్రిశాలం చుల్లిసంజ్ఞకమ్**

**వినాశనం ధనస్యాపి పుత్రపౌత్రాది నాశనమ్ -187**

**ప్రత్యగ్శాలా విహీనమ్ తు పక్షఘ్నం నామ తద్గృహమ్**

**పుత్రాణాం దోషదం చైవ పరఇ్చ పురవాసినామ్ -188**

**[illegible] చతుర్దశ -189**

ఉత్తరదిశలో ద్వారము లేకుండ మూడుశాలలతో కూడిన గృహమును **హిరణ్యానాభ** మందురు. ఆ గృహము రాజులకు ధనధాన్యములను సౌఖ్యమును కలిగించును. పూర్వదిశలో ద్వారము మరియు శాల లేకుండ ఉన్న గృహమును **సుక్షేత్ర** మందురు. ఈగృహము పుత్రపౌత్రాభివృద్ధి ధనధాన్య సమృద్ధిని కలిగించును. దక్షిణవైపు శాలలేకుండ ఉన్న త్రిశాలా గృహమును **చుల్హి** అందురు. ఇది ధనమును పుత్రులను నాశనము చేయును. పశ్చిమవైపు శాల లేకుండ ఉన్న గృహమును **పక్షఘ్న** మందురు. ఇది పుత్రనాశమును, పురజనులతో శత్రుత్వమును కలిగించును. ఈ విధముగా నాలుగు విధములైన త్రిశాలలను తెల్పిరి. బుద్ధిమంతులైన మనుష్యులు అన్ని విధముల విచారణ చేసి గృహనిర్మాణము చేయవలెను.

## 38. చతుశ్శాలా గృహములు

**అలిన్దానాం హ్యవచ్ఛేదో నాస్తి యత్ర సమన్తత:**
**తద్వాస్తు సర్వతోభద్రం చతుర్ద్వార సమన్వితమ్**
**ఏకగ్రామే చతు:శాలే దుర్భిక్షే రాజ్యవిప్లవే –190**

**స్వామినా నీయమానాయాం ప్రతిశుక్రం న దుష్యతి**
**నృపాణాం విబుధానాం చ గృహం సౌఖ్యప్రదాయకమ్ –191**
**ప్రదక్షిణాన్తగై: సర్వై: శాలాభిత్తిరలిన్దకై:**
**వినాపరేణ ద్వారేణ నన్ద్యావర్తమితి స్మృతమ్**
**శ్రేష్ఠం సుతారోగ్యకరం సర్వేషాం శుద్ధజన్మనామ్ –192**

నాలుగువైపుల అలిందములు లేకుండా ద్వారములు మాత్రమే ఉన్న గృహమును **సర్వతోభద్ర** వాస్తువు అందురు. ఒకే గ్రామములో చతుశ్శాలా గృహములో నివసిస్తున్న గృహస్థుడు దుర్భిక్షములో రాజ్యోపద్రవ సయయములలో తనభార్యను ప్రతిశుక్ర సమయములో తనతో తీసుకొని వెళ్ళినను సమ్ముఖ శుక్రదోషముండదు. రాజుల, దేవతల గృహములు సుఖదాయకములగును. శాల, గోడ, అలిందము ప్రదక్షిణ క్రమములో ఉండి, పశ్చిమ దిశలో ద్వారములేకుండా గృహమున్న **నంద్యావర్త**నమందురు. అటువంటి గృహము శుద్ధ జన్మమును పొంది శ్రేష్ఠులైన పురుషులకు సుఖమును ఆరోగ్యమును ఇచ్చును.

**ద్వారాలిన్దో గతస్త్వేకో నేత్రేయోర్దక్షిణాగత: –193**
**విహాయ దక్షిణద్వారం వర్ధమానమితి స్మృతమ్**
**శుభదం సర్వవర్ణానాం వృద్ధిదం పుత్రపౌత్రదమ్ –194**
**పశ్చిమోత్తరతోఽ లిన్ద: ప్రాగన్తౌ ద్వౌ తదుత్థితౌ**

**[illegible] –195**
**సౌమ్య ద్వారం వినా తు స్యాద్రుచకాఖ్యం తు తత్ స్మృతమ్ –196**

గృహములో ప్రధాన ద్వారమునకు ఎదురుగా అలిందముండి దక్షిణదిశలో ద్వారము లేకున్న దానిని **వర్ధమాన** మని అందురు. ఇది అన్నివర్ణములవారికి శుభమును పుత్రపౌత్రవృద్ధిని కలిగించును. గృహములో పశ్చిమదిశలో ఉన్న రెండు అలిందములు తూర్పుదిశవరకు వ్యాపించి ఉండి పూర్వదిశలో ద్వారమున్న దానిని **స్వస్తిక** మందురు. శుభమును కలిగించును. పూర్వపశ్చిమ దిశల చివరి వరకు అలిందములుండి ఉత్తర దిశను వదలి మిగిలిన దిశలలో ద్వారమున్న దానిని **రుచక** మందురు.

**రెండవ అధ్యాయము సమాప్తము**

# మూడవ అధ్యాయము

## గృహారంభ విచారము

### 1. శుభసమయ విచారము

**అధాత: సమ్ప్రవక్ష్యామి గృహే కాలవినిర్ణయమ్**
**యథాకాలం శుభం జ్ఞాత్వా భవనమారభేత్ –1**

ఇప్పుడు గృహారంభము చేయుటకు కాల నిర్ణయము తెలియజేయుచున్నాను. శుభ ముహూర్తము నిర్ణయించి గృహనిర్మాణమునకు శుభారంభము చేయవలెను.

**మృదు ధ్రువ స్వాతిపుష్యధనిష్ఠాద్వితయే రవౌ**
**మూలే పునర్వసౌ సౌమ్యవారే ప్రారమ్భణం శుభమ్ –2**

మృదు సంజ్ఞకములు (మృగశిర, రేవతి,చిత్త, అశ్విని) ధ్రువ సంజ్ఞకములు (ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర, రోహిణి) స్వాతి, పుష్యమి, ధనిష్ఠ, శతభిష, హస్త, మూల, పునర్వసు నక్ష త్రములలో సూర్యుడున్నప్పుడు మరియు శుభ వారములలో గృహారంభము చేసిన శుభమగును.

**ఆదిత్యభౌమవర్జం తు వారా: సర్వే శుభావహా:**
**ద్వితీయా చ తృతీయా చ షష్ఠీ చ పఞ్చమీ తథా –3**
**సప్తమీ దశమీ చైవ ద్వాదశ్యేకాదశీ తథా**
**త్రయోదశీ పఞ్చదశీ తిథయ: స్యు: శుభావహా: –4**
**దారిద్ర్యం ప్రతిపత్కుర్యాచ్చతుర్థీ ధనహారిణీ**

**అష్టమ్యుచ్చాటనం చైవ నవమీ శస్త్రఘాతినీ –5**
**దర్శే రాజభయం భూతే సుతదారవినాశనమ్**

**ధనిష్ఠాపఞ్చకే నైవ కుర్యాత్ స్తమ్భసముచ్ఛ్రయమ్ –6**

రవి వారము మంగళవారములను వదలి మిగిలినవారములన్ని శుభము నిచ్చును. ద్వితీయ, తృతీయ, షష్ఠి, పంచమి, దశమి, ద్వాదశి, ఏకాదశి, త్రయోదశి, పూర్ణిమ తిథులు శుభము కలిగిస్తాయి. పాడ్యమిలో దరిద్రము, చతుర్థిలో ధనహాని, అష్టమిలో బహిష్కారము, నవమిలో శస్త్రఘాతము (దెబ్బ) అమావాస్యలో రాజభయము, చతుర్దశిలో పుత్ర పౌత్రనాశము

జరుగును. అందువలన గృహారంభమునకు పాడ్యమి, చతుర్థి, అష్టమి, నవమి, అమావాస్య,
చతుర్దశి తిథులను వదలవలెను. ధనిష్ఠా పంచకములో (ధనిష్ఠ, శతభిషం, పూర్వాభాద్ర,

ఉత్తరాభాద్ర, రేవతి నక్షత్రాలు) స్తంభములను ప్రతిష్ఠించరాదు.

**శూత్రధారశిలాన్యాసప్రాకారాది సమారభేత్**
**యామిత్రం ద్వివిధం వర్జ్యం వేధోపగ్రహకర్తరీ** **– 7**

**ఏకార్గలలత్తా వ్యత్యుతి క్రకచపాతసంజ్ఞకవైధృతి:** **– 8**
**కుయోగా వనసంజ్ఞశ్చ తథా త్రిస్పృక్ ఖలం దినమ్**
**పాపలగ్నాని పాపాంశా: పాపవర్గాస్తథైవ చ** **– 9**
**కులికం కణ్టకం కాలం యమఘణ్టాం తథైవ చ**
**జన్మతృతీయ పఞ్చాజ్గతారా వర్జ్యాని భాని చ** **–10**
**కుయోగాస్తిథివారోత్థాస్తిథిభోత్థా భవారజా**
**వివాహదిషు యే వర్జ్యాస్తే వర్జ్యావాస్తు కర్మణి** **–11**

సూత్రధారుడు శిలాస్థాపన చేసి ప్రాకారాదులను ఆరంభించవచ్చును. రెండు విధములైన యామిత్రము, వేధ, ఉపగ్రహము, కర్తరీయోగము, ఏకార్గళయోగము. లత్త, యుతి, క్రకచము, వ్యతీపాతము, వైధృతాదులు విడువదగినవి. కుయోగము, వనసంజ్ఞకయోగము, మూడుతిథుల స్పర్శ కలిగిన దినము, పాపలగ్నము, పాప నవాంశము, పాపగ్రహవర్గమును వదలవలెను. కులికము కంటకము, కాలము, యమఘంటము, జన్మ నుండి మూడు, ఐదు, ఆరు నక్షత్రములు, తిథినక్షత్రములచే ఉత్పన్నమగు కుయోగము వివాహాది శుభకార్యములలో వాస్తు కర్మలలో వదిలిపెట్టవలెను.

**2. వాస్తుచక్ర విచారము**

**వాస్తుచక్రం ప్రవక్ష్యామి యచ్చ వ్యాసేన భాషితమ్**
**యస్మిన్నృక్షే స్థితో భానుస్త దాదౌ త్రీణిమస్తకే** **–12**
**చతుష్కమగ్రపాదే స్యాత్పునశ్చత్వారి పశ్చిమే**
**పృష్ఠేచ త్రీణి ఋక్షాణి దక్షకుక్షౌ చతుష్కకమ్**
**పుచ్ఛే చత్వారి ఋక్షాణి కుక్షౌ చత్వారి వామత:** **–13**
**ముఖే భత్రయమేవ స్యురష్టావింశతితారకా:**
**శిరస్థారాగ్నిదాహోయ గృహోద్వాసోగ్రపాదయో:** **–14**
**స్థైర్యం స్యాత్పశ్చిమే పాదే పృష్ఠే చైవం ధనాగమ:**

**కుక్షౌస్యాద్ దక్షిణే లాభ: పుచ్ఛేచస్వామి నాశనమ్** **-15**

**వామకుక్షౌ చ దారిద్ర్యం ముఖేపీడా నిరన్తరమ్**

**పునర్వసౌ నృపాదీనాం కర్తవ్యం సూతికాగృహమ్** **-16**

వ్యాసుడు తెల్పిన వాస్తుచక్ర విషయమును నేను తెలియజేయుచున్నాను. సూర్యుడున్న నక్షత్రమునుండి మూడు నక్షత్రములు తలపై, నాలుగు నక్షత్రములు అగ్రపాదము మీద, నాలుగు నక్షత్రములు పశ్చిమపాదము మీద, మూడునక్షత్రములు వీపుపైన, దక్షిణ కుక్షిలో నాలుగు నక్షత్రములు, పుచ్ఛము(తోక)పై మూడు నక్షత్రములు, నాలుగు నక్షత్రములు ఎడమ కుక్షిపైన,మూడునక్షత్రములు ముఖముపైన స్థాపనచేయాలి. ఈ విధముగా 28 నక్షత్రము లగును. మస్తకనక్షత్రములో అగ్నిదాహము,అగ్రపాద నక్షత్రములో బయటకు వెళ్ళటం, పశ్చిమపాద నక్షత్రములో స్థిరత్వము, పృష్ఠభాగ నక్షత్రములో ధనలాభము, దక్షిణకుక్షి నక్షత్రములో లాభము పుచ్ఛనక్షత్రములో స్వామినాశనము,వామకుక్షి నక్షత్రములో దారిద్ర్యము,

ముఖనక్షత్రములో గృహారంభము చేయుట వలన పీడ కలుగును. పునర్వసు నక్షత్రములో సూతికా గృహ నిర్మాణము చేయవలెను.

**శ్రావణాభిజితో ర్మధ్యే ప్రవేశం తత్ర కారయేత్**

**చరలగ్నే చరాంశే చ సర్వథా పరివర్జయేత్** **-17**

శ్రవణ,అభిజిత్ నక్షత్రముల మధ్యలో సూతికాగృహ ప్రవేశము చేయవలెను. చరలగ్నములో చరనవాంశలో గృహారంభము చేయరాదు.

**వాస్తుచక్రము**

| **శరీరాంగము** | **నక్షత్రము** | **ఫలితము** |
|---|---|---|
| మస్తకము(తల) | మొదటి 3 నక్షత్రాలు | అగ్నిదాహము |
| ముందుపాదము | తరువాతి 4 నక్షత్రాలు | గృహము నుండి వెడలుట. |
| వెనుక పాదము | తరువాతి 4 నక్షత్రాలు | స్థిరత్వము |
| పీఠము | తరువాతి 3 నక్షత్రాలు | ధనలాభము |
| దక్షిణకుక్షి | తరువాతి 4 నక్షత్రాలు | లాభము |
| పుచ్ఛము(తోక) | తరువాతి 3 నక్షత్రాలు | స్వామినాశము |
| వామకుక్షి | తరువాతి 4 నక్షత్రాలు | దరిద్రము |
| ముఖము | తరువాతి 3 నక్షత్రాలు | నిరంతరపీడ |

**జన్మభాచ్చోపచయభే లగ్నే వర్గే తథైవ చ**
**ప్రారమ్భణం ప్రకుర్వీత నైధనం పరివర్జయేత్ -18**
**పాపై స్త్రిషష్ఠాయగతై: సౌమ్యై: కేన్ద్రత్రికోణగై:**
**నిర్మాణం కారయేద్ధీమానష్టమస్థై: ఖలైర్మృతి: -19**

జన్మరాశి నుండి ఉపచయరాశులలో (3,6,10,11రాశులు) గృహారంభము చేయాలి. జన్మ లగ్నము నుండి ఎనిమిదవ లగ్నాన్ని వదలి గృహారంభము చేయాలి. లగ్నము నుండి 3,6,11 భావాల్లో పాపగ్రహములున్న శుభగ్రహములు కేంద్రకోణములలో ఉన్న (1,4,7,10,5,9 భావాలు) గృహారంభము చేయవచ్చును. 8వ భావములో పాప గ్రహమున్న మృత్యువు కలుగును.

**మనుష్యలగ్నే సౌమ్యానాం దృగ్యోగే యోగతస్తథా**
**కుమ్భం విహాయాన్యతరే లగ్నే సౌమ్యగ్రహాన్వితే -20**
**జలాశయాది వాస్తూనాం ప్రారమ్భ: శుభద: స్మృత: -21**

మనుష్యలగ్నములో (1,3,5,7,9) శుభగ్రహదృష్టి ఉన్నప్పుడు కుంభముగాక ఇతర లగ్నములో శుభగ్రహములున్నపుడు జలాశయాదులను ప్రారంభించిన శుభము కలుగును.

## 3. గృహాయు యోగములు

**గురుర్లగ్నే రవి: షష్ఠే ద్యూనే సౌమ్యే సుఖే సితే**
**తృతీయస్థేఽర్కపుత్రే చ తద్గృహం శతమాయుషమ్ -22**
**భృగుర్లగ్నేఽమ్బరే సౌమ్యే లాభస్థానే చ భాస్కరే**
**గురు: కేన్ద్రగతో యత్ర శతవర్షాణి తిష్ఠతి -23**

గురువు లగ్నములో, సూర్యుడు ఆరవభావములో, బుధుడు ఏడవభావములో,శుక్రుడు నాల్గవభావములో,శని మూడవభావములో ఉన్నప్పుడు గృహారంభము చేసిన గృహాయువు వంద సంవత్సరములుండును. లగ్నములో శుక్రుడు, దశమభావములో బుధుడు, లాభభావములో సూర్యుడు, కేంద్రములో గురువున్నపుడు నిర్మించిన గృహము వంద సంవత్సరములుండును.

**హిబుకే జ్ఞేఽమ్బరే చన్ద్రే లాభే చ కుజభాస్కరౌ**
**ప్రారమ్భ: కురుతే యస్య ఆశీత్యాయు: క్రమాత్భవేత్ -24**

ఏకాదశభావములో కుజుడు సూర్యుడున్నపుడు గృహారంభము చేసిన 80 సంవత్సరములు

ఆయువుండును.

**లగ్నేభృగౌ పుత్రగేజ్యే షష్ఠే భౌమే తృతీయగే**

**రవౌ యస్య గృహారమ్భ: స చ తిష్ఠేచ్ఛతద్వయమ్** **–25**

లగ్నంలో శుక్రుడు, పంచమభావంలో గురుడు, షష్ఠమభావంలో కుజుడు, తృతీయభావంలో సూర్యుడున్నపుడు గృహారంభము చేసిన రెండువందల సంవత్సరములు గృహముండును.

**లగ్నస్థౌ గురుశుక్రౌ చ రిపురాశిగతే కుజే**

**సూర్యే లాభగతే యస్య ద్విశతాబ్దాని తిష్ఠతి** **–26**

లగ్నంలో గురు శుక్రులు, షష్ఠమభావంలో కుజుడు, ఏకాదశభావంలో సూర్యుడున్నప్పుడు గృహారంభము చేసిన రెండువందల సంవత్సరముల ఆయువుండును.

**సోచ్చస్థో వా భృగులగ్నే స్వోచ్చే జీవే సుఖస్థితే**

**స్వోచ్చే లాభగతే మన్దే సహస్రాణాం సమాస్థితి:** **–27**

శుక్రుడు ఉచ్చరాశిలో (మీనం) లగ్నంలో ఉన్నప్పుడు గురుడు ఉచ్చరాశిలో (కర్కాటకము) నాల్గవభావములో ఉన్నప్పుడు, ఉచ్చరాశిలో శని ఏకాదశభావంలో ఉన్నప్పుడు గృహారంభము చేసిన ఆగృహము వేయిసంవత్సరములు ఆయువు కలిగి ఉండును.

**సోచ్చే స్వభవనే సౌమ్యైర్లగ్న స్థైర్వాపి కేన్ద్రగై:**

**ప్రారమ్భ: క్రియతే యస్య స తిష్టతి శతద్వయమ్** **–28**

ఉచ్చరాశిలో శుభగ్రహములు లగ్నములో లేక కేంద్రములో ఉన్నప్పుడు గృహారంభము చేసిన గృహము రెండువంధల సంవత్సరములుండును.

**కర్కలగ్నగతే చన్ద్రే కేన్ద్రస్థానే చ వాక్పతి:**

**మిత్రో స్వోచ్చస్థితై: ఖేటైర్లక్ష్మీస్తస్య చిరం భవేత్** **–29**

**ఇజ్యోత్తరాత్రయా హీన్దువిష్ణుధాతృజ లోదుషు**

**వారుణా సహితేష్వేషు కృతం గేహం శ్రియాయుతమ్** **–30**

**ద్విదైవత్వాష్ట్రవారీశరుద్రాదితివసూదుషు**

**శుక్రేణ సహితేష్వేషు కృతే ధాన్యప్రదం గృహమ్** **–31**

**[illegible]** **–32**

కర్కాటక లగ్నంలో చంద్రుడు, కేంద్రములో గురువు, మిత్ర లేక ఉచ్చరాశులలో గ్రహములున్న సమయములో గృహరంభము చేసిన చిరకాలము లక్ష్మీ నివాసముండును. పుష్యమి, ఉత్తరాత్రయము(ఉత్తర, ఉత్తరాషాఢ, ఉత్తరాభాద్ర) ఆశ్లేష, మృగశిర, శ్రవణం, రోహిణి, పూర్వాషాఢలలో గృహారంభము చేసిన లక్ష్మీవృద్ధి కలుగును. విశాఖ, చిత్త, శతభిష, ఆర్ద్ర, పునర్వసు, ధనిష్ఠ నక్షత్రములలో శుక్రుడున్నప్పుడు గృహప్రవేశము చేసిన ధాన్యవృద్ధి జరుగును. హస్త, ఉత్తర, చిత్త, అశ్విని, అనూరాధ నక్షత్రములలో బుధుడున్నప్పుడు గృహారంభము చేసిన ధనము కలుగును.

## 4. అశుభ యోగములు

**శత్రుక్షేత్రగతై:ఖేటై: నీచస్థైర్వా పరాజితై**
**ప్రారమ్భే యస్య భవనే లక్ష్మీస్తస్య వినశ్యతి –33**
**ఏకోఽపి పరభాగస్థో దశమే సప్తమేఽపివా**

**వర్గాధిపే బలైర్హీనే తద్గృహం పరహస్తగమ్ –34**
**పాపాన్తరగతే లగ్నే న చ సౌమ్యయుతేక్షితే**
**అష్టమస్థేఽర్కపుత్రే చ అశీత్యబ్దాద్విహన్యతే –35**
**మన్దే లగ్నగతే చైవ కుజే సప్తమసంస్థితే**
**శుభైరవీక్షితే వాపి శతవర్షాణిహన్యతే –36**
**లగ్నగే శశిని క్షీణే మృత్యుస్థానే చ భూసుతే**
**ప్రారమ్భ: క్రియతేయస్య శీఘ్రం తద్ధి వినశ్యతి –37**
**దశాపతౌ బలైర్హీనం వర్ణనాథే తథైవ చ**

**పీడితర్క్షగతే సూర్యే న విదధ్యాత్కదాచన –38**

గ్రహము శత్రులేక నీచరాశిలో ఉన్న పరాజితమైన సమయములో గృహారంభము చేసిన ధననాశమగును. ఒక్క గ్రహమైన శత్రునవాంశలో ఉండి సప్తమ దశమభావాల్లో ఉన్న, వర్గాధిపతి నిర్బలుడైన సమయములో గృహారంభము చేసిన ఆగృహము ఇతరుల చేతిలోనికి వెళ్ళును. పాపగ్రహముల మధ్య లగ్నమున్నప్పుడు, శుభగ్రహముల యుతి లేనపుడు ఎనిమిదవ భావములో శని ఉన్నప్పుడు గృహారంభము చేసిన 80 సంవత్సరములలో గృహము నష్టమగును. శని లగ్నములో కుజుడు ఏడవభావములో ఉండి శుభగ్రహ దృష్టిలేనపుడు

గృహేయున్నప్పుడు గృహసంవత్సరములోపలిదును. శీఘ్రములో క్షీణచంద్రుడు ఎనిమిదవ భావములో
కుజుడున్నప్పుడు గృహారంభము చేసిన అది శీఘ్రముగా నష్టమగును. దశాధిపతి బలహీనుడై

వర్ణాధిపతి కూడా నిర్బలుడై సూర్యుడు కూడా అశుభ భావంలో ఉన్నప్పుడు గృహారంభము చేయరాదు.

**పితృమూలే జ్యభాగ్యార్క పౌష్ణభేషు చ యత్కృతమ్**

**[illegible] చ గ్నినా -39**

**పూర్వాఫాల్గుణిహస్తే చ మఘా చైవ తు సప్తకమ్ -40**

**ఏషు భౌమేన యుక్తషు వారే తస్యైవ వేశ్మ యత్**

**అగ్నినా దహ్యతే కృత్స్నం పుత్రనాశ: ప్రజాయతే -41**

**అగ్ని నక్షత్రగే సూర్యే చన్ద్రే చ తత్ర సంస్థితే**

**నిర్మితం మన్దిరం నూనమగ్నినా దహ్యతే చిరాత్ -42**

మఘ, మూల,పుష్యమి, పుబ్బ, హస్త, రేవతి నక్షత్రములలో కుజుడున్నపుడు గృహారంభము చేసిన అగ్ని ప్రమాదము జరుగును. మూల, రేవతి, కృత్తిక, పూర్వాషాఢ, పుబ్బ, హస్త, మఘ నక్షత్రములలో మంగళ గ్రహమున్నపుడు మంగళవారము గృహారంభము చేసిన అగ్నిప్రమాదము పుత్రనాశము జరుగును. సూర్యుడు చంద్రుడు కృత్తికా నక్షత్రములో ఉన్న సమయములో నిర్మించిన గృహము అగ్నికి ఆహుతియగును.

**జ్యేష్ఠానురాధకే చైవ భరణీస్వాతీ పూర్వభే**

**ధనిష్ఠాస్వపి ఋక్షేషు శనిస్తిష్ఠేద్ దినస్య చ -43**

**కృపణో నామత: ప్రోక్తో ధనధాన్యాదికే గృహే**

**పుత్ర జాతే ధనే తస్మిన్ గృహ్యతే యక్షరాక్షసై: -44**

**ప్రాసాదేష్వేవమేవ స్యాద్వాపీ కూపేషు చైవ హి**

**తస్మాద్విచార్య కర్తవ్యా గృహారమ్భ: శుభేప్సితా -45**

జ్యేష్ఠ, అనూరాధ, భరణి, స్వాతి, పూర్వాభాద్ర, పూర్వాషాఢ, పుబ్బ, ధనిష్ఠ నక్షత్రములలో శని గ్రహమున్న శనివారములో గృహారంభము చేసిన గృహమును **కృపణ** మందురు. ఆ గృహములో ధనధాన్యములున్నప్పటికి, పుత్రులుత్పన్నమైనప్పటికి యక్షరాక్షసులు వారిని తీసుకొనివెళ్ళెదరు. ప్రాసాదములో వాపికూప నిర్మాణములో ఈ విధమైన ఫలితములు కలుగును. అందువలన శుభఫలితమును కోరువారు అన్ని విషయములను విచారించి గృహారంభము చేయవలెను.

**5. లగ్న సమయవిచారము**

**నాశం దిశన్తి మకరాలికులీరలగ్నే**
**మేషే ఘటే ధనుషి కర్మసు దీర్ఘసూత్రమ్**
**కన్యార్ఝసే మిథునగే ధ్రువమర్థలాభం**
**జ్యోతిర్విద:కలశసింహ వృషేషుసిద్ధిమ్** **-46**
**మధ్యాహ్నేతు కృతం వాస్తు కర్తుర్విత్తవినాశనమ్**
**మహానిశాస్వపి తథా సన్ధ్యయోర్నైవ కారయేత్** **-47**

మకర, వృశ్చిక, కర్కాటక లగ్నములో గృహారంభము చేసిన నాశనమగును. మేష, తుల,ధనూ లగ్నములలో గృహారంభము చేసిన పని ఆలస్యముగా జరుగును. కన్య, మీన, మిథున లగ్నములలో గృహారంభము చేసిన అర్థలాభం కుంభ సింహ వృషభములో సర్వసిద్ధులు కలుగునని జ్యోతిర్విదులు తెలిపిరి. మధ్యాహ్నములో అర్ధరాత్రిలో గృహారంభము చేసిన ధననాశము జరుగును. రెండు సంధ్యలలో గృహారంభము చేయరాదు.

**6. భావఫలము**

**లగ్నేఽర్కే వజ్రపాత: స్యాత్ కోశహానిశ్చ శీతగౌ**
**మృత్యుర్విశ్వమ్భరాపుత్రే దారిద్ర్యం రవినన్దనే** **-48**
**జీవేధర్మార్థ కామా: స్యు: పుత్రోత్పత్తిశ్చ భార్గవే**
**చన్ద్రజే కుశలాసక్తిర్యావదాయు: ప్రవర్తతే** **-49**

గృహారంభ సమయములో లగ్నములో సూర్యుడున్న వజ్రపాతము జరుగును. చంద్రుడున్న ద్రవ్యహాని, మంగళ గ్రహమున్న మృత్యువు, శని ఉన్న దరిద్రము కలుగును. గురు గ్రహమున్న ధర్మార్థకామలాభము, శుక్రుడున్న పుత్రజననము బుధుడున్న జీవితాంతము వరకు సుఖము కలుగును.

**ద్వితీయస్థే రవౌహానిశ్చన్ద్రే శత్రుక్షయో భవేత్**
**భూమిజే బంధనం ప్రోక్తం నానావిఘ్నాని భానుజే** **-50**
**బుధే ద్రవిణసంపత్తిర్గురౌ ధర్మాభివర్ధనమ్**
**యథాకామవినోదేవ భృగౌ కామం వ్రజేత్ఫలమ్** **-51**

గృహారంభ సమయములో ద్వితీయభావములో సూర్యుడున్న హాని, చంద్రుడున్న శత్రునాశము,కుజుడున్న బంధనము శని ఉన్న విఘ్నము కలుగును.బుధుడు ద్వితీయ భావములో ఉన్న అధికసంపత్తి,గురుడున్న ధర్మవృద్ధి,శుక్రుడున్న అనుకూల కార్యసిద్ధి జరుగును.

**తృతీయస్థేషు పాపేషు సౌమ్యేష్వేవ విశేషత:**
**సిద్ధి: స్యాదచిరాదేవ యథాభిలషితం ప్రతి** **-52**
**చతుర్థస్థానగే జీవే పూజా సంపద్యతే నృపాత్**

**[illegible]** **-53**
**బుద్ధినాశో నిశానాథే సర్వనాశోఽర్క నన్దనే** **-54**

మూడవభావములో పాపగ్రహమున్న విలంబము (ఆలస్యము) శుభగ్రహమున్న ఇచ్ఛానుసారము కార్యసిద్ధి జరుగును. నాల్గవభావములో గురుడున్న రాజసన్మానము, బుధుడున్న ధనలాభము శుక్రుడున్న భూలాభము, సూర్యుడున్న మిత్రహాని, కుజుడున్న మంత్రభేదము, చంద్రుడున్న బుద్ధినాశము శని ఉన్న సర్వనాశము జరుగును.

**పఞ్చమే తు సురాచార్యేమిత్రం వసుధనాగమ:**

**శుక్రే పుత్రసుఖావాప్తి రత్నలాభస్తథేన్దుజే**
**సుతదు:ఖ సహస్రాంశౌ శశాఙ్కే కలహ: స్మృత:** **-55**
**భౌమే కార్యావరోధ: స్యాత్సౌరే బన్ధువిమర్ధనమ్** **-56**

గృహారంభ సమయములో ఐదవ భావములో గురుడున్న మిత్ర ధనలాభములు, శుక్రుడున్న పుత్రసుఖప్రాప్తి, బుధుడున్న రత్నలాభము, సూర్యుడున్న సంతానసష్టము, చంద్రుడున్న కలహము, కుజుడున్న కార్యహాని, శని గ్రహమున్న బంధునాశము జరుగును.

**షష్ఠస్థానగతే సూర్యేరోగనాశం వినిర్దిశేత్**
**చన్ద్రేపుష్టి: కుజేప్రాప్తి: సౌరే శత్రుబలక్షయ:** **-57**
**గురౌ మన్త్రోదయ: ప్రోక్తో భృగౌవిద్యాగమో భవేత్**
**సమ్యగ్ జ్ఞానార్థ కౌశల్యం నక్షత్రపతినన్దనే** **-58**

గృహారంభ సమయములో ఆరవభావములో సూర్యుడున్న రోగనాశము, చంద్రుడున్న పుష్టి, కుజుడున్న లాభము, శని ఉన్న శత్రునాశము జరుగును. గురుగ్రహమున్న మంత్రోదయము, శుక్రుడున్న విద్యాప్రాప్తి, బుధుడున్న జ్ఞానధనలాభము కలుగును.

**సప్తమస్థానగే జీవే బుధే దైత్యపురోహితే**
**గజవాజి ధరిత్రీణాం క్రమాల్లాభో వినిర్దిశేత్** **-59**

**[illegible]** **-60**

గృహారంభ సమయములో ఏడవభావములో గురు, బుధ, శుక్ర గ్రహములున్న ఏనుగు, గుర్రము, భూలాభము క్రమముగా కలుగును. సూర్యుడున్న కీర్తినాశము, కుజుడున్న ఆపద, చంద్రుడున్న క్లేశము, శని ఉన్న అంగహీనత కలుగును.

**నైధనేచ సహస్రాంశౌ విద్విషోజనితాపద:**
**హాని: శీతమయూఖే చ భౌమేసౌరే చ రుగ్భయమ్ -61**
**బుధే మానధనప్రాప్తిర్జీవే చ విజయేభవేత్**
**శుక్రే స్వజనభేద: స్యాన్మన్త్రజ్ఞస్యాపి దేహిన: -62**

గృహారంభ సమయములో ఎనిమిదవ భావములో సూర్యుడున్న శత్రుభయము చంద్రుడున్న హాని, కుజ శని గ్రహములున్న రోగభయము బుధుడున్న ధనలాభము గౌరవము, గురుడున్న విజయము, శుక్రుడున్న స్వజనులతో విరోధము కలుగును.

**వాగీశే నవమస్థానే విద్యాభోగాదినన్దనమ్**
**బుధే వివిధభోగాశ్చ శుక్రే చ విజయో భవేత్ -63**
**చన్ద్రే ధాతుక్షయ: ప్రోక్తో ధర్మహానిశ్చ భాస్కరే**
**కుజే చార్థక్షయం విద్యాద్రవిజే ధర్మదూషణమ్ -64**

గృహారంభ సమయములో నవమభావములో గురు గ్రహమున్న విద్య, భోగాది ఆనందము, బుధుడున్న వివిధభోగములు, శుక్రుడున్న విజయము, చంద్రుడున్న ధాతుక్షయ రోగము సూర్యుడున్న ధర్మహాని, కుజుడున్న ధననాశము, శని ఉన్న ధర్మనాశము కలుగును.

**దశమస్థానగే శుక్రే శయనాసన సిద్ధయ:**
**సురాచార్యే మహత్ శౌఖ్యం విజయం స్త్రీధనంబుధే -65**
**మార్తాణ్డే చ సుహృద్ వృద్ధిశ్చన్ద్రే శోకవివర్ధనమ్**
**భౌమే రత్నాగమ: ప్రోక్త: కోణే కీర్తివిలోపనమ్ -66**

గృహారంభ సమయములో దశమభావంలో శుక్రుడున్న శయ్యాసౌఖ్యము, ఆసనసుఖము, గురుడున్న అధికసుఖము, బుధుడున్న విజయము, స్త్రీధనలాభము, సూర్యుడున్న మిత్రులవృద్ధి చంద్రుడున్న శోకవృద్ధి, కుజుడున్న రత్నలాభము, శని ఉన్న కీర్తినాశము కలుగును.

**లాభస్థానేషు సర్వేషు లాభస్థానం వినిర్దిశేత్**
**వ్యయస్థానేషు సర్వేషు వినిర్దేశ్యోవ్యయ: సదా -67**
**స్వోచ్చే పూర్ణఫల: ప్రోక్త: పాదోనం స్వర్క్షగోగ్రహ:**
**స్వత్రికోణేఒ ర్ధఫలద: పాదం మిత్రగృహాశ్రిత: -68**
**సమర్క్షే రిపురాశౌ చ సమకష్టఫలౌ గ్రహౌ**

**నీచస్థో నిష్ఫల: ప్రోక్తో వర్గే సత్ఫలద:శుభ: -69**

అన్ని గ్రహములు లాభస్థానములో ఉన్న లాభమును, వ్యయస్థానములో ఉన్న వ్యయమును, కలిగించును. గ్రహము ఉచ్చరాశిలో ఉన్న పూర్ణ ఫలితమునిచ్చును. స్వరాశిలో మూడువంతులు, మూలత్రికోణములో ఉన్న సగము, మిత్రక్షేత్రములో ఉన్న పావువంతు ఫలమునిచ్చును. సమరాశిలో సమఫలము, శత్రురాశిలో కష్టము నిచ్చును. నీచరాశిలో ఉన్న గ్రహము ఫలితము నివ్వదు. శుభవర్గులలో శుభఫలమునిచ్చును.

**గ్రహభావ ఫలపట్టిక**

| గ్రహములు - ఫలితములు | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| **భావములు** | **రవి** | **చంద్రుడు** | **కుజుడు** | **బుధుడు** | **గురుడు** | **శుక్రుడు** | **శని** |
| **1వ భావము** | వజ్ర పాతము | ద్రవ్యహాని | మృత్యువు | కుశలము | ధర్మార్థ కామలాభం | పుత్రలాభం | దరిద్రము |
| **2వ భావము** | హాని | శత్రునాశము | బంధనం | సంపత్తి | ధర్మవృద్ధి | కార్యసిద్ధి | విఘ్నము |
| **3వ భావము** | విలంబనము | కార్యసిద్ధి | విలంబనము | కార్యసిద్ధి | కార్యసిద్ధి | కార్యసిద్ధి | విలంబనము |
| **4వ భావము** | మిత్రహాని | బుద్ధినాశము | మంత్రభేదం | ధనలాభం | రాజ సన్మానము | భూలాభం | సర్వనాశం |
| **5వ భావము** | సంతాన నష్టం | కలహం | కార్యబాధ | రత్నలాభం | మిత్రధన లాభం | పుత్రసుఖం | బంధునాశం |
| **6వ భావము** | రోగనాశం | పుష్టి | లాభం | జ్ఞానధన లాభం | మంత్రోదయం | విద్యాప్రాప్తి | శత్రునాశం |
| **7వ భావము** | కీర్తినాశం | కష్టం | విపత్తి | అశ్వలాభం | గజలాభం | భూలాభం | అంగహీనం |
| **8వ భావము** | శత్రుభయం | హాని | రోగభయం | మాన ధన లాభం | విజయము | స్వజన విరోధము | రోగభయం |
| **9వ భావము** | ధర్మహాని | ధాతురోగం క్షయరోగం | ధననాశం | వివిధ భోగములు | విద్యాభోగము | విజయము | ధర్మదోషము |
| **10వ భావము** | మిత్రవృద్ధి | శోకవృద్ధి | రత్నలాభం | స్త్రీ ధనలాభం | అంత్యంత సుఖము | విజయము | ధర్మదోషము |
| **11వ భావము** | లాభం | లాభం | లాభం | లాభం | లాభం | లాభం | లాభం |
| **12వ భావము** | వ్యయం | వ్యయం | వ్యయం | వ్యయం | వ్యయం | వ్యయం | వ్యయం |

**మూడవ అధ్యాయము సమాప్తము**

# నాలుగవ అధ్యాయము

## శయ్యా విచారము

### 1. శయ్యాది విచారము

**చతుర్దశవిధా: ప్రోక్తా గృహాశ్చోత్తమమధ్యామా:**
**నిన్దితాశ్చ ప్రమాణఞ్చ కథయామి సమాసత: -1**
**గృహం తద్ ద్వివిధం ప్రోక్తం శరీరం తు పృథగ్విధమ్**
**శరీరన్తు గృహం నామ శయ్యాశయనచక్రకే -2**

ఉత్తమ, మధ్యమ, నిందితములని గృహములు 14 రకములుగా చెప్పబడెను. వీటి లక్షణములను క్రమముగా తెల్పెదను. గృహములు రెండు విధములుగా ఉండును. శరీరము వేరుగా ఉండును. శయ్యాసన చక్రములో శరీరమునే గృహముందురు.

**శయ్యామానం స్వదేహేన సమం కార్యం సుఖేప్సునా**
**ఏకాశీత్యఙ్గులా శయ్యా నవత్యఙ్గుల సమ్మితా -3**
**తదర్థేన చ విస్తీర్ణా పాదుకాబుద్యతాఙ్గులౌ**
**ఆసనం తు ప్రకర్తవ్యం శయ్యావిస్తారమానకమ్ -4**
**విస్తారం పాదహీనం తు తద్విస్తారం ప్రకల్పయేత్**
**ఉపానహౌ ప్రకర్తవ్యౌ స్వపాదప్రమితౌ తథా -5**
**పాదుకేఽపి యథాకార్యే అన్యథా దు:ఖశోకదౌ**

**అష్టాఙ్గులేన మానేన శయ్యామానం ప్రకల్పయేత్ -6**

సుఖమును [illegible] శరీర[illegible] శయ్యను నిర్మించుకోవాలి. 81 లేక 90 అంగుళములు శయ్య పొడవుండును.దానిలో సగము వెడల్పు ఉండును.వెడల్పుకంటె అర అంగుళము ఎత్తులో పాదములుండును. శయ్యయొక్క వెడల్పుతో సమానముగా ఆసనమును తయారుచేయాలి. ఆసనము వెడల్పు శయ్య వెడల్పులో నాల్గవవంతు తగ్గిఉండాలి. చెప్పులు తమకాళ్ళకు తగినట్టుగా తయారు చేసుకోవాలి. వేరే విధముగా చేసిన దు:ఖశోకములను కలిగించును. ఎనిమిది అంగుళముల ప్రమాణముతో శయ్యా కొలతలను ఏర్పరచవలెను.

**అథవా హ్యపరాప్రోక్తా నృపానాం కామ్యమిచ్ఛతామ్**

**శతాఙ్గులా నృపాణాన్తు మహతీ పరికీర్తితా -7**

**కుమారాణాం తు నవతి: సా షడూనా తు మన్త్రిణామ్**

**సా ద్వాదశోనా వలయ పర్యఙ్కోపరి కల్పితా** **-8**

**పురోహితానాం చ తథా హీనా ధృత్యఙ్గులైస్తత:**

**[illegible]** **-9**

**సర్వేషాం చైవ నర్ణానామేకాశీతిమితా స్మృతా** **-10**

**సామన్తానాం తు నవతి: సైకాశీతిమితా తథా**

**స్వదేహోన్నాతి దీర్ఘాసా న విస్తారా తథైవ చ** **-11**

**హీనా రోగప్రదా దీర్ఘా దు:ఖదా సుఖదా సమా**

రాజులకు అనుకూలత కొరకు వేరేవిధముగా తెలుపబడినది.రాజుల కొరకు 100 అంగుళముల శయ్యను నిర్మించవలెను.రాజుకుమారుల శయ్య 90 అంగుళము లుండవలెను. 84 అంగుళముల శయ్య మంత్రులకు తెలుపబడెను. పై దానికి 12అంగుళములు తక్కువగా శయ్యపై వలయము(పరుపు) ఉన్నట్లుగా భావించి ప్రమాణమును నిర్ణయించవలెను. 18 అంగుళములు తక్కువగా పురోహితుని శయ్య ఉండవలెను. పైదానికి సగములో 8వ వంతు తగ్గించి పాదము చెప్పబడినది, పొడవులో మూడవభాగము పాదముల ఎత్తు ఉండుటకు 81 అంగుళముల శయ్య నిర్మించిన శుభమును కలిగించును. సామంతులకు 90అంగుళములు లేక 81 అంగుళముల శయ్యఉండవలెను. తనశరీరము కంటే పొడవు, వెడల్పు అతి ఎక్కువగా ఉండరాదు. తక్కువగా ఉన్న శయ్య రోగకారకము, శరీరముకంటె పొడవుగా ఉన్న శయ్య దు:ఖదాయకము శరీరమునకు తగిన శయ్య సుఖదాయకము.

శయ్యాప్రమాణ పట్టిక

| రాజు | రాజ కుమారుడు | మంత్రి | సామంతులు | పురోహితులు |
|---|---|---|---|---|
| 100 (అంగుళము) | 90 | 84 | 90-81 | 66 |

**2. గృహనామ విచారము**

**[illegible] స్మృతమ్** **-12**

**అనిష్టకై: సుమనస్తు సుధారం కర్దమేన తు** **–13**

**మానస్యం వర్ధితం కాష్ఠైర్వేత్రైశ్చ చన్దనం స్మృతమ్**

**వస్త్రైశ్చ విజయం ప్రోక్తం రాజ్ఞాం శిల్పివికల్పితమ్** **–14**

**కాలమేతాని చ విజ్ఞేయాన్యష్టౌ గృహజాతిషు**

**ఉత్తమాని చ చత్వారి గృహాణి గృహమేధినామ్** **–15**

**సౌవర్ణం రాజతం తామ్రమాయసం చ ప్రకీర్తితమ్**

**సౌవర్ణే తు కరం నామ రాజతం శ్రీభవం తథా** **–16**

**తామ్రేణ సూర్యమన్త్రస్తు చండనామ తథాయసమ్**

రాళ్ళతో నిర్మించు గృహమును మందిర మందురు. ఇటుకులచే నిర్మించు గృహమును **భవన** మందురు. ఇది ఉత్తమమైనది. పచ్చి ఇటుకులతో నిర్మించు గృహమును **సుమన** మందురు. జిగురుమట్టితో నిర్మించు గృహమును **సుధార** మందురు. కర్రతో నిర్మించు గృహమును **మానస్య** మందురు. బెత్తముతో నిర్మించు (గుడారము) గృహమును **విజయ** మందురు. గడ్డితో నిర్మించు ఎనిమిది విధములైన గృహములను **కాల**మందురు. గృహస్థుల కొరకు నాలుగు ఉత్తమమైన గృహములున్నవి. స్వర్ణము, వెండి, ఇత్తడి, లోహములతో నిర్మించునవి, స్వర్ణగృహమును **కర** మని, రజతగృహమును **శ్రీభవ** మని తామ్రగృహమును **సూర్యమంత్ర** మని, లోహగృహమును **చండ** మని అందురు.

**దేవమానవ గన్ధర్వయక్ష రాక్షసపన్నగా:** **–17**

**ద్వాదశైతే ప్రకారాస్తు గృహాణాం నియతా: స్మృతా:**

**జాతుషం త్వనిలం నామ ప్రాయువం వారిబంధనమ్** **–18**

**ఏవం సర్వాసు జాతీషు గృహాణి చ చతుర్దశ**

**చత్వారశ్చోత్తమా యే చ తే గృహా వర్ణపూర్వకా:** **–19**

**శుభదా బ్రాహ్మణాదీనాం సర్వేషామపి శోభనా:**

**ఉత్తమా: శుద్ధకాలేషు స్థాప్యా:శుద్ధ విధానత:** **–20**

**దేవ దానవ గంధర్వ యక్ష** నాగులు వీటికి అధిపతులు ఇవి పన్నెండు రకములైన గృహములు. లక్కతో నిర్మించిన గృహమును **అనిల** మందురు. జలావరోధము (జలముఅగుట)

గల గృహమును **ప్రాయువ** మందురు. ఈవిధముగా అన్ని జాతులవారికి 14విధములైన

గృహములున్నవి. వర్ణక్రమము ననుసరించి నిర్మించు గృహములు ఉత్తమములు. బ్రాహ్మణాది

వర్ణములవారికి శుభమును కలిగించును. ఉత్తమ గృహములను శుభ సమయములో శాస్త్రోక్తముగా ఆరంభించవలెను.

**3. శుభసమయ విచారము**

**కాష్ఠాదికృత గేహేషు కాలాపేక్షాం న కారయేత్**
**తృణాదిభూ గృహారమ్భే వికల్పో నైవ కారయేత్ –21**
**సౌవర్ణాది గృహారమ్భే మాసదోషో న విద్యతే**
**పఞ్చాఙ్గ శుద్ధకాలే తు న చైత్రే సింహపౌషకే –22**
**ప్రవేశనం చ కర్తవ్యం మహోత్సవదినే తథా**

కర్రతో నిర్మించే గృహముల నిర్మాణములో శుభసమయమును చూడవలసిన అవసరములేదు. గడ్డితో, కర్రతో నిర్మించు గృహములకు ఏదోషములేదు. స్వర్ణాది గృహములకు మాసదోషముండదు. పంచాంగశుద్ధి చేసి ప్రారంభించవచ్చును.కాని చైత్రమాసములో, సింహరాశిలో సూర్యుడున్నప్పుడు, పుష్యమాసములో గృహారంభము చేయరాదు, మహోత్సవములో ప్రవేశముచేయరాదు.

**పక్వేష్టకా నిర్మితే తు శిలామానం ప్రవక్ష్యతే –23**
**కాష్ఠాది నిర్మితే గేహే స్యమ్భమానం ప్రచక్షతే**
**సౌవర్ణాద్యే హస్తమానం జాతుషాద్యే న కిఞ్చన –24**
**పాదుకోపానహౌ కార్యౌ అంగులస్య ప్రమాణత:**
**మఞ్చాది కఞ్చాసనఞ్చ అంగులేనైవ కారయేత్ –25**

ఇటుకులతో నిర్మించు భవనములో శిలయొక్క మానము(కొలత)ను తెలియజేయు చున్నాను. కర్రతో నిర్మించు గృహములో స్తంభముల కొలతను తెలుపుచున్నాను. స్వర్ణము, లక్కతో నిర్మించు భవనములకు ఏకొలత లేదు.పాదుకలు,చెప్పులను అంగుళప్రమాణముతో తయారుచేయవలెను. వేదిక, ఆసనములను అంగుళ ప్రమాణముతో తయారుచేయవలెను.

**ప్రతిమా పీఠికా చాపి లిఙ్గం వా స్తమ్భమేవ వా**
**గవాక్షాణాం ప్రమాణఞ్చ శిలామానం తథైవ చ –26**
**ఖడ్గచర్మాయుధాదీనాం ప్రమాణం చాంగులాని చ**

**త్రిజగ్గలస్య ప్రమాణస్తు కథయామి సమాసత: –27**

నవాష్టసప్తషట్పూర్వా అఙ్గులా: పరికీర్తితా: -28
త్రివిధస్యాపి హస్తస్య ప్రత్యేకం కర్మ దర్శితమ్
గ్రామఖేట పురాదీనాం విభాగోఽ యమ విస్తరాత్ -29

ప్రతిమ, పీఠము, లింగము, స్తంభము, ద్వారము, శిల, ఖడ్గము, చర్మము,
ఆయుధములను అంగుళప్రమాణముతో చేయవలెను. విషమాంగుళ ప్రమాణమైన (1,3,5,7,9) శుభమునిచ్చును. సమాంగుళమైన(2,4,6,8,10) నాశనము కలిగించును. అంగుళ ప్రమాణమును యథాక్రమముగా తెలియ జేయు చున్నాను. పూర్వాచార్యులు 9,8,7,6 'యవ' అంగుళ ప్రమాణములను తెలిపి ఉన్నారు. మూడు విధములైన హస్తముల ప్రత్యేక కర్మను (పనిని) దర్శించిఉన్నారు. గ్రామ,ఖేట పురాదులవిభాగమును సంక్షిప్తముగా తెలియజేయుచున్నాను.

పరిఖాద్వారరథ్యాశ్చ స్తమ్భా: ప్రాసాదవేశ్మనామ్
తేషాం నిర్గమమార్గే చ సీమాన్తేఽ త్రాన్తరాణి చ -30
దిశాన్తర విభాగాశ్చ వస్త్రాయోధనయోస్తథా
అధ్వన: పరిమాణం చ కోశగవ్యూతియోజనై: -31
ఖాతక్రకచ రాశీ చ ప్రాసాదాయనమాపనమ్
నవయవాంగులే హస్తే తస్యమానం ప్రచక్షతే -32
ఆయోధనాని చర్మాణి తథా చణ్డాయుధాని చ
వాపీకూప ప్రమాణాని తథా చ గజవాజినామ్ -33

ఇక్షుయంత్రారఘంటాశ్చ హలయూపయుగధ్వజామ్
అతోయాని చ నావశ్చ శిల్పినాం వాప్యుపస్కరమ్ -34
పాదుకే వదశీ ఛత్రం ధర్మోద్యానాని చైవ హి
మాత్రాష్ట యవహస్తేన న చ దణ్డాశ్చ మాపయేత్ -35

కంధకము, ద్వారము స్తంభములు గృహములు వాటినుండి బయటకు వెళ్ళుమార్గములు, లోపల ఉన్న దిశల విభాగములు, వస్త్రములు, ఆయోధన విభాగములు, మరియు దారుల పరిమాణములు కోశము, గవ్యూతి, యోజనముల కొలతలతోఉండును. చెరువులు క్రకచములు

ప్రాసాదముల పొడవులను కొలుచుటకు నవ(తొమ్మిది)యవాంగుళమానముతో కూడిన హస్తము
నుపయోగించవలెను. ఆయోధనము చర్మము మరియు ఆయుధములను వాపికూప

ప్రమాణమును ఏనుగు, గుర్రముల ప్రమాణమును, గానుగ జలయంత్రము, నాగలి యూపము(యజ్ఞములో పశువును కట్టు స్తంభము) బండి, ధ్వజము జలము లేనినావ,శిల్పులుపయోగించు ఉపకరణము, పాదుకలు, ధాన్యపుగాదె, గొడుగు, ధర్మోద్యానము (ధార్మిక సంబంధమైన ఉద్యానవనము)ల ప్రమాణమును ఎనిమిది యవ అంగుళముల ప్రమాణము కలిగిన హస్తముతో కొలువవలెను. దండముతో కొలవరాదు.

**జాలంధరే హస్తసంఖ్యా౽ వధే చ దణ్డకాస్తథా**
**మధ్యదేశే క్రోశసంఖ్యా ద్వీపాన్తరే చ యోజనమ్** **-36**
**చతుర్వింశత్యఙ్గులైస్తు హస్తమానం ప్రచక్షతే**
**చతుర్హస్తో భవేద్దణ్డః క్రోశం తద్ద్విసహస్రకమ్** **-37**
**చతుష్క్రోశం యోజనంతు వంశో దశకరైర్మితః**
**నివర్తనం వింశతికరైః క్షేత్రం తచ్చ చతుష్కరైః** **-38**

జలంధరములో హస్తసంఖ్యను, అవధ దేశములో దండసంఖ్యను, మధ్యదేశములో క్రోశసంఖ్యను, ద్వీపములలో యోజనసంఖ్యను ఉపయోగించెదరు. 24అంగుళములు ఒక హస్తమగును. నాలుగుహస్తములు ఒక దండము, రెండువేల దండములు ఒక క్రోశము, నాలుగు క్రోశములు ఒక యోజనమగును. పదిహస్తములు ఒక వంశమగును. ఇరవై హస్తములు నివర్తనము, ఇరవైనాలుగు హస్తములు క్షేత్రమగును.

**గృహపరిమాణ పట్టిక**

| | | |
|---|---|---|
| 24అంగుళములు | - | 1 హస్తము |
| 4 హస్తములు | - | 1 దండము |
| 2000దండములు | - | 1 కోశము |
| 4 క్రోశములు | - | 1 యోజనము |
| 10 హస్తములు | - | 1 వంశము |
| 20 హస్తములు | - | వర్తనము |
| 24 హస్తములు | - | క్షేత్రం |

**శతవేశ్మని దేశాంశ్చ గృహాదీనాం నివర్తనమ్**
**ఏకాశీతి పదేనైవ సర్వం స్థానం చ మాపయేత్** **-39**

ప్రాసాదా ద్వివిధా: ప్రోక్తాశ్చలా: స్థిరతరాస్తథా
మణ్డపాశ్చ చతుష్షష్టి:ప్రాకారా దేవతాశ్రయా: -40
విశేషేణాపి యే ఛత్రాస్తథా యే చాష్టమణ్డపా:

చతుష్షష్టిపదేనైవ ప్రాస్యేతాన్ మాపయేత్
నగర గ్రామ కోటాది స్థవరాణాం చ భూభృతామ్ -41
స్థపతిస్థాస్థితయది ప్రవిభాగేన మాపయేత్ -42

వంద గృహములున్న స్థానములో 81 పదముల వాస్తునుపయోగించి గృహనిర్మాణము చేయవలెను. చల, స్థిరములని ప్రాసాదములు రెండు విధములు. దేవతామండప ప్రాకారములు 64 విధములు, విశేషించి ఛత్రాదిమండపములు ఎనిమిది విధములు, వీటిని 64పదముల వాస్తుననుసరించి నిర్మించవలెను. నగర, గ్రామ, కోట రాజ ప్రాసాదములను ప్రధాన స్థపతి లేక అకస్మాత్తుగా అక్కడకు వచ్చిన సన్యాసి హస్తప్రమాణము నుపయోగించి కొలువవలెను.

## 4. శంకు నిర్మాణము

స్నిగ్ధాది భూభాగసముపస్థితానాం న్యగ్రోధ బిల్వద్రుమఖాదిరాణామ్
శమీవటోదుమ్బర దేవదారు క్షీరస్వదేశోత్థఫలద్రుమాణామ్ -43
ఉపోషిత: శిల్పిజనస్తు యేషాం మధ్యాత్తు తీక్ష్ణేన కుఠారకేణ
ఛిన్నాత్తతో దిక్పతితోత్తరస్యాం శుభే విలగ్నే పరిగృహ్యశంకుమ్ -44
కరప్రమాణం పరతశ్చతస్ర స్తదర్థమానేనతతో౽ ను గృహ్య
నీత్వాన్యసేత్తాని గృహే చ తావద్యావత్ప్రతిష్ఠాన సమశ్చ శంకో: -45

మృదువైన భూమిలో ఉత్పన్నమైన జువ్వి, మారేడు, ఖాది, జమ్మి, మర్రి, ఉదుంబర, దేవదారు, క్షీరవృక్షములు, ఫలములనిచ్చు వృక్షములు. ఈ వృక్షముల మధ్యభాగమున ఉపవాసముతోఉన్న శిల్పి పదును కలిగిన కత్తితో నరికి ఉత్తరదిశకు పడినవృక్షము నుండి శుభలగ్నములో కర ప్రమాణముతో గాని లేక అర హస్త ప్రమాణముతో గాని శంకువును తీసుకొనవలెను. శంకువును ప్రతిష్ఠచేయు వరకు గృహములో ఉంచవలెను.

## 5. శిలావిచారము

నన్దన్తి శుక్లా కథితేశ కోణేహుతాశనాఖ్యే శుభగేతి చాన్యా

పుష్పాంజలీ నైరృతిభాగేషు ... భద్రజుర్ది మారుతకోణయాతా
వృషాశ్చ ... లింగపదాజ్ఞాత్ ... స్తద్దికానాం క్రమశ: శిలానామ్ -46

**అఖణ్డితానాం సుదృఢీకృతానాం సులక్షణానాం గ్రహణం నిరుక్తమ్ –47**

**కూర్మశ్చ శేషశ్చ జనార్దన: శ్రీర్ధ్రువశ్చమధ్యే భవనస్యసంస్థా:**

**నివేశనీయా: క్రమశ: శిలానాం ప్రమాణమేతన్మునిభి: ప్రదిష్టమ్ –48**

ఈశాన్య కోణములో ఉన్న శిలానామము **శుక్ల** ఆగ్నేయకోణములో ఉన్న శిలానామము **శుభగ** నైరృతిలో ఉన్న శిలానామము **సుమంగళి** వాయవ్యకోణములో ఉన్న శిలానామము **భద్రంకరి** ఆనందాది శిలలు క్రమముగా వృషభము, అశ్వము, పురుష, సర్ప చిహ్నాములతో ఉండవలెను. ఈశిలలు అఖండముగా సుందరముగా దృఢముగా మంచి లక్షణములు కలిగి ఉండవలెను. ఈ శిలలు మధ్యలో క్రమముగా కూర్మము (తాబేలు) శేషనాగము, విష్ణువు, శ్రీ ధ్రువములను గృహము యొక్క శుభస్థితి కొరకు నివేశన (చెక్కవలెనని) చేయవలెనని మునులు తెలిపిరి.

**శిలాప్రమాణం క్రమశ: ప్రదిష్టం వర్ణానుపూర్వేణ తథాఙ్గులానామ్**

**అథైక విశం ధనవిశ్వనన్దా విస్తారకే వ్యాసమితం తదర్ధమ్ –49**

**తదర్ధమానం త్వథ పిణ్డికా స్యాదూర్ధ్వాధికా న్యూనతరా న కార్యా**

**ప్రమాణహీనా సుతనాశకారిణీ వ్యఙ్గావ్యయం భ్రష్టవివర్ణదేహా –50**

**ధనార్తి దాప్రస్తరగేహమానే కార్యాశిలా శిల్పిజనానుకూలా –51**

బ్రాహ్మణాది వర్ణములకు క్రమముగా 21అంగుళములు, 17 అంగుళములు, 13అంగుళములు, 9అంగుళములను గ్రహించవలెను. దీనిలో సగము వెడల్పుగా భావించవలెను. వెడల్పులో సగము మందము కలిగి ఉండవలెను. పైభాగమును అధికముగా లేక తక్కువగా నిర్మించరాదు. చెప్పబడిన ప్రమాణమునకు తక్కువైన పుత్రనాశము, సరియైన ఆకారము లేక విరిగినట్లున్న శిల వలన అధికఖర్చు, నాశనము,ధనహాని కలుగును. రాతి గృహములను శిల్పులకు నచ్చిన శిలలతో నిర్మాణము వేయవలెను.

**పాషాణ గేహేకర్తవ్యా శిలా పాషాణ సమ్భవా**

**శైలజే శైలజ: పీఠేశ్చేష్టకే చేష్టక:స్మృత: –52**

**శిలన్యాసాదికో భద్రే మూలపాదో విధీయతే**

**పక్వేష్టనిర్మితే చైవ ఇష్టకానాం చ కారయేత్ –53**

**ఇష్టికానిర్మితే గేహే ప్రమాణమిహ లక్షయేత్**

**తత్పరిశేషే గృహాణాం తు శిలామానేన చిన్తయేత్ –54**

**ఆధార భూతా తు శిలా ప్రకల్ప్యా దృఢా మనోజ్ఞా పరిమాణయుక్తా**

**సల్లక్షణా చాపరిమాణమానా న చాధికా న్యూనతరా న కృష్ణా –55**

**ద్వారాధిపాధీన్నతయో గజాశ్వా: సమ్పూజనీయా బలిభి: సమన్త్రై:**

**స్నానార్థ మానీయ సుతీర్థతోయం తతో ప్రహోమై: ప్రతిపూజ్య కుంభమ్ –56**

**ధ్రువే శిలాయాస్తు తత: ఖనిత్వా కుంభం ప్రతిష్ఠాప్య శరాఙ్గులీయమ్**

**విప్రాది వర్ణానుగత: ప్రశస్త స్తదర్ధమానం తు తదర్ధమానమ్ –57**

పాషాణ గృహములో రాతిశిలను, శైలగృహములో శైలశిలను, ఇటుకల గృహములో ఇష్టికా శిలను తీసుకొనవలెను. భద్రనామక గృహములో మూలపాద శిలను స్థాపనచేయవలెను. పూర్తిగా ఇటుకలతో నిర్మించు గృహములో ఇటుకులను తీసుకొనవలెను. ఇటుకులతో నిర్మించు గృహములో అదే ప్రమాణమును తీసుకొనవలెను. ఇతరపదార్థములతో నిర్మించు గృహములో శిలాప్రమాణమును గూర్చి చింతించవలసిన అవసరములేదు.

దృఢమైనది మనోహరమైన పరిమాణముతో ఉన్నది, అన్ని శుభలక్షణములు కలిగినది, తక్కువ ఎక్కువ కాని పరిమాణము లేనిది నిర్మించవలెను. ద్వారాధిపతికి గజ,అశ్వములకు బలిని మరియు మంత్రములతో పూజను చేయవలెను. స్నానమునకు మంచి తీర్థజలములను తీసుకొనిరావలెను. పూజాసామగ్రితో కుంభమునకు పూజచేయవలెను. తరువాత శిలయొక్క ధ్రువభాగములో ఐదు అంగుళములు తవ్వి తీసి కుంభమును స్థాపించవలెను. బ్రాహ్మణాది వర్ణముల ననుసరించి సగము సగము ప్రమాణముతో కుంభమున్న ప్రశస్తమగును.

**జలాక్షత వ్రీహిసపఞ్చగవ్యం మధ్వాజ్యజాత పరిపూర్యసమ్యక్**

**శిలావిన్యాస కాలేతు సంభారాంశ్చోపకల్పయేత్ –58**

**సముద్రే యాని రత్నాని సువర్ణం రజతం తథా**

**సర్వ బీజాని గన్ధాశ్చ శరా దర్భాస్తథైవ చ –59**

**శుక్లా: సుమనస:సర్పి:శ్వేతఞ్చ మధురోచనా**

**ఆమిషఞ్చ తథా మద్యం ఫలాని వివిధాని చ –60**

**నైవేద్యార్థం చ పక్వాన్నం వస్త్రాణ్యాభరణాని చ**

**శ్వేతం పీతం తథా రక్తం కృష్ణం వర్ణక్రమేణ చ –61**

**రత్నాదీంశ్చైవ వస్త్రం చ పుష్పాణి చ తథైవ చ**

**వాస్తుపద్యే పదే జ్ఞ: కారయేత్సు సమాహిత: –62**

కుంభములో జలము, అక్షతలు, వ్రీహిధాన్యము, పంచామృతము, పంచగవ్యము, మధువు, నెయ్యి మొదలగువాటిని ఉంచి స్థాపన చేయవలెను. శిలాస్థాపన సమయములో అన్ని స్థాపన సామగ్రులను ఒకచోట ఉంచవలెను. సముద్రములో దొరుకు రత్నములు, స్వర్ణము, వెండి, గంధము, దర్భలు, తెల్లనిపుష్పములు, నెయ్యి, తెల్లని మధువు, గోరోజనము, సర్వబీజములు, మాంసము, మద్యము, వివిధఫలములు, నైవేద్యమునకు వండిన అన్నము, అన్నిరకముల ఆభరణములు, బ్రాహ్మణాది వర్ణములకు క్రమముగా తెలుపు, పసుపు, ఎరుపు, నలుపురంగుల వస్త్రములు, గంధము అనేక రకములైన పుష్పములు వాస్తువిదుని సలహాప్రకారము ఏకాగ్రచిత్తముతో ఒకచోట ఉంచవలెను.

**నాలుగవ అధ్యాయము సమాప్తము**

# ఐదవ అధ్యాయము

## శిలాన్యాస విచారము

### 1. వాస్తు పురుష విచారము

ప్రోక్తా యచ్ఛ్రవతా సమ్యక్ప్రాసాదీనాం యథాక్రమమ్
అధునా శ్రోతుమిచ్ఛామి వాస్తు దేవస్య లక్షణమ్ –1
పురా స భగవాన్వాస్తుపురుష: పరికీర్తిత:
పూర్వోత్తరముఖో వాస్తు పురుష: పరికల్పిత: –2

యథాక్రమముగా ప్రాసాదాది లక్షణములు చెప్పినవి విన్నాము. ఇప్పుడు వాస్తు దేవత యొక్క లక్షణములు వినుటకు ఆసక్తి కలిగి ఉన్నాము. మొదట వాస్తుపురుషుని భగవంతునిగా తెల్పెను. పూర్వోత్తర ముఖము (ఈశాన్యముఖము) కలిగిన వాస్తు పురుషుని కల్పన చేసెను.

దేవై: సేన్ద్రాదిభిస్తస్మిన్కాలే భూయో నిపాతిత:
అవాఙ్ముఖో నిపతిత: ఈశాన్యాం దిశి సంస్థిత: –3

ఆ కాలములో ఇంద్రాది దేవతలు వాస్తు పురుషుని భూమిపై పడత్రోసిరి. వాస్తు పురుషుడు క్రింది వైపు ముఖముంచి ఈశాన్యము కోణములో పడెను.

శిరోభాగే స్థితో వహ్ని: ముఖే ఆప: స్తనే యమ:
ఆపవత్సశ్చోత్తరస్యాం సవ్యమార్గం సమాశ్రిత: –4
పర్జన్యాద్యాస్తథా నాసాదృక్ శ్రవోర:స్థలాంసగా
సత్యాద్యా: పఞ్చ చ భుజే విన్యస్య పురుషోత్తమే
హస్తే సవితా సావిత్రీ వితథో౽థ గృహక్షత: –5
పార్శ్వే జఠరే వివస్వాంశ్చ ఆస్థిత: పరిత: సదా
ఊరు జాను జఙ్ఘస్ఫిచో యమాద్యై: పరివేష్టితా:
ఏతే దక్షిణ పార్శ్వస్థా వామపార్శ్వే తథైవ చ –6
శేషాదణ్డ జయన్తౌ చ మేఢ్రే బ్రహ్మా హృదిస్థిత:
పాదే సమాశ్రిత ఇతి పితృభి: పరివారిత:
చత్వారింశత్పఞ్చయుక్తా: పరితో బ్రహ్మణస్తథా –7


**చతుష్షష్టి పదే వాస్తౌ దేవా బ్రహ్మాదయస్తథా**
**కోణే తేషాం ప్రకర్తవ్యాస్తిర్యక్కోష్ఠ గతా ద్విజా: -8**

వాస్తు పురుషుని శిరస్సుపై అగ్ని స్థితుడైనాడు. ముఖములో జలము, స్తనములలో యముడు, ఉత్తర భాగములో యముడు, వామస్తనములో ఆపవత్స్యుడు కూర్చున్నారు. పర్జన్యాది దేవతలు క్రమముగా నాసిక, నేత్రములు, కర్ణములు, వక్షస్థలము మరియు స్కంధములో, సత్య మొదలుకొని ఐదు దేవతులు భుజములలో, హస్తములో సవిత, సావిత్రి, వితథ, గృహక్షత, పొట్టపై నాలుగు పక్కల వివశ్వానుడు, జంఘ, తొడ, జానువు (మోకాలు)లో యమాది దేవతలు దక్షిణ వామ పార్శ్వములలో ఉన్నారు. మిగిలిన దేవతలు లింగములో, బ్రహ్మ హృదయములో, చరణములలో పితృదేవతలతో సహా కింద పడిన వాస్తుపురుషుడుండెను. ఈవిధముగా 45 కోష్ఠకములు (విభాగములు) బ్రహ్మకు సంబంధించినవి. 64 విభాగముల వాస్తులో బ్రహ్మాది దేవతలుందురు. కోణములలో ఉన్న పదములలో ద్విజులుందురు.

**చతు: షష్టి పదోవాస్తు: ప్రాసాదే బ్రహ్మణా స్మృత:**
**బ్రహ్మచతుష్పదో హ్యత్రకోణాద్యర్థం పదా:స్మృతా: -9**
**షోడశకోణగా: సార్ధపదాశ్చాథోభయస్థితా:**
**వింశతి ద్విపదాశ్చైవ చతు:షష్టిపదే స్మృతా: -10**
**జీర్ణోద్ధారే తథోద్యానే తథాగృహ నివేశనే**
**నవప్రాసాదభవనే ప్రాసాదపరివర్తనే -11**
**ద్వారాభివర్తనే తద్వత్ప్రాసాదేషు గృహేషు చ**
**వాస్తూపశమనం కుర్యాత్పూర్వమేవ విచక్షణ: -12**

బ్రహ్మ 64 పదముల వాస్తును ప్రాసాదములలో తెలిపెను. దీనిలో బ్రహ్మకు నాలుగు పదములుండును. కోణములో ఉన్న పదముల రెండేసి భాగములగును. బ్రహ్మ యొక్క నాలుగు కోణములలో అర్ధ పదములలో పదహారు దేవతలుందురు. రెండు రెండు పదముల వాస్తులో ఇరవై దేవతలను తెలిపెను. జీర్ణోద్ధరణలో తోట,గ్రామ నిర్మాణములలో, నూతన భవన ద్వార నిర్మాణములో,భవనమును మార్పుచేయు సమయములోవాస్తు శాంతి ముందుగా చేయవలెను.

## చతుష్షష్టి పదవాస్తు




**2. వాస్తు పూజా విధానము**

**వాస్తు మణ్డల కోణేషు ఈశానాది క్రమేణ చ**

**శంకూనాం రోపనం శస్తం ప్రాదక్షిణ్యేన మార్గత: –13**

**“అస్మిన్ గృహేఽవతిష్ఠన్తు ఆయుర్బలకరా: సదా” –14**

**ప్రాసాదారామవాపీషు కూపోద్యానేషు చైవ హి**

**తన్నామ పూర్వికా రోప్యా కోణే శఙ్కుచతుష్టయమ్ –15**

**“అగ్నిభ్యోఽ పృథ సర్వేభ్యో యే చాన్యే తత్సమాశ్రితా:**

**తేభ్యో బలిం ప్రయచ్ఛామి పుణ్యమోదన ముత్తమమ్ –16**

వాస్తు వేదిక యొక్క నాలుగు దిశలలో, ఈశాన్యదిశలో ప్రారంభించి యథాప్రకారముగా శంకుస్థాపన చేయవలెను. శంకుస్థాపన చేయు సమయమున ఈ మంత్రమును చదువవలెను.

**“దిశన్తు భూతలే నాగా లోకపాలాశ్చ సర్వశ:**

**అస్మిన్ గృహేఽ వ తిష్ఠన్తు ఆయుర్బలకరా: సదా"**

"ఓ నాగా ! భూతలమునందు ప్రవేశింపుము. ఆయువు బలమును ఇచ్చేవాడవు సమస్త లోకపాలుడవు. ఎల్లప్పుడు ఈ గృహములో స్థిరముగా ఉండుము."

ప్రాసాదము ఆరామము బావి ఉద్యానవనములలో నామోచ్చారణ పూర్వకముగా నాలుగు కోణములలో శంకువులను స్థాపించవలెను. క్రింద తెలుపబడిన మంత్రమును పఠిస్తు అన్నము పెరుగు శంకువుల ప్రక్కన ఉంచవలెను.

**"అగ్నిభ్యోఽ పృథ సర్పేభ్యో యే చాన్యే తత్సమాశ్రితా:**
**తేభ్యో బలిం ప్రయచ్ఛామి పుణ్యామోదన ముత్తమమ్"**

అగ్ని,సర్పములు,అన్నిదిశలలోని దేవతల కొరకు పవిత్రమైన ఉత్తమమైన పెరుగన్నము బలిని ఇచ్చుచున్నాను.

**3. ఏకాశీ పదవాస్తు**


**ఏకాశీతి పదం కుర్యాద్రేఖాభి: కనకేన చ**
**పశ్చాత్పిష్టేన చాలిఖ్య సూత్రేణాలోడ్య సర్వత; –17**
**దశపూర్వాయతా రేఖా దశ చైవోత్తరాయతా:**
**సర్వా వాస్తు విభాగేషు విజ్ఞేయా నవకా నవ –18**
**శాన్తా యశోవతీ కాన్తా విశాలా ప్రాణవాహినీ**
**సతీ చ సుమనా నన్దా సుభద్రా సుస్థితా తథా –19**
**పూర్వాపరాగతా హ్యేతా ఉదగ్యామ్యాశ్రితా స్తథా**
**హిరణ్యా సువ్రతా లక్ష్మీ ర్విభూతిర్విమలా ప్రియా –20**
**జయా కాలా విశోకా చ తథేన్ద్రా దశమీ స్మృతా**
**ఏకాశీతిపదే హ్యేతా శిరాశ్చ పరికీర్తితా: –21**

బంగారు దండముతో 81 పదముల వాస్తు రచన చేసి దారమును నాలుగువైపుల ఉంచి సున్నముతో రేఖలను గీయవలెను. పూర్వపశ్చిమ దిశలకు పదిరేఖలు ఉత్తర దక్షిణ దిశలకు పదిరేఖలు గీసిన 81 పదముల వాస్తుచక్రము తయారగును. పూర్వ పశ్చిమదిశలకు గీయబడిన రేఖల నామములు శాంత,యశోవతి, కాంత, విశాల, ప్రాణవాహిని, సతి, సుమన, నంద,సుభద్ర, సుస్థిత మున్నగునవి. ఇదేవిధముగా ఉత్తర దక్షిణములకు గీయు రేఖల నామములు వరుసగా హిరణ్య, సువ్రత, లక్ష్మీ, విభూతి, విమల, ప్రియ, జయ, కాల, విశోక, ఇంద్ర అనునవి. ఇవి ఏకాశీతి పదవాస్తులో శిరలని చెప్పబడతాయి.

ఏకాశీపద వాస్తు శిరా పట్టిక

ఉత్తరదిశ

పశ్చిమదిశ




పూర్వదిశ

దక్షిణ దిశ

**శ్రియా యశోవతి కాన్తా సుప్రియాపి పరా శివా**

**సశోభా సాధనా జ్ఞేయా తథైతా నవమీ స్మృతా** **–22**


**పూర్వా పరా తథా హ్యేతాశ్చతుష్ష ష్టిపదే స్థితా:**

**ధన్యాధరా విశాలా చ స్థిరా రూపా గదా నిశా** **–23**
**విభవా ప్రభవా చాన్యా సౌమ్యా సౌమ్యాశ్రితా: శిరా:**

**పదస్యాష్టాంశకో భాగస్తత్ప్రోక్తం మర్మసంజ్ఞకమ్** **–24**

చతుష్షష్టి (64) పదవాస్తులో తొమ్మిది రేఖలు పూర్వ పశ్చిమ దిశలకు,తొమ్మిది రేఖలు ఉత్తరదక్షిణ దిశలకు గీయవలెను. పూర్వపశ్చిమ దిశలకు గీసిన రేఖలు నామములు వరుసగా శ్రియ, యశోవతి, కాంత, సుప్రియ, యశ, శివ, శోభ, సాధన, జ్ఞేయ అనునవి. ఉత్తర దక్షిణదిశలకు గీసిన రేఖల నామములు వరుసగా ధన్య, ధర, విశాల, స్థిర, రూప, గద, నిశ, విభవ. ప్రభవ అనునవి. పాదము యొక్క ఎనిమిదవ భాగమును మర్మసంజ్ఞకమందురు.


## చతుష్షష్టి పదవాస్తు శిరా పట్టిక




### 4. శిరా ప్రమాణ ఫలము

**పదహస్త సంఖ్యయా సమ్మితో నివేశోఽఙ్గలాని**
**విస్తీర్ణ వంశవ్యాసోర్థం శిరామానం ప్రచక్షతే —25**
**సమ్పాతా అపి వంశానాం మధ్యమాని సమాని చ**
**పదానాం పాతితాన్విద్యాత్సర్వాణి భయదాన్యపి —26**
**న తాని పీడయేత్ప్రాజ్ఞః శుచిబాణైశ్చ కీలకైః**
**స్తమ్భైశ్చ శల్య దోషైశ్చ గృహ స్వామిషు పీడనమ్ —27**

వాస్తులో ఒక పదము యొక్క విస్తారము ఎన్ని హస్తములుండునో అన్ని అంగుళముల విస్తారము ఒక వంశమునకగును. వంశము యొక్క విస్తారమునకు సగమును కలిపిన శిరల ప్రమాణమగును. వంశము యొక్క మధ్యభాగములో వచ్చిన సంధులు భయమును కలిగించును. ఈ సంధులున్న స్థలములలో ఇనుపకీలలు, స్తంభములు వచ్చిన పీడను కలిగించును. స్తంభములు, శల్యదోషముల వలన గృహస్థునికి పీడ కలుగును.




**5. శల్య జ్ఞానము**

**తస్మిన్నవయవే తస్య బాధా చైవ ప్రజాయతే**
**కణ్డూయతే యదఙ్గం వా గృహస్వామీ తథైవచ –28**
**హోమ కాలే చ యజ్ఞాదౌ తథా భూమి పరీక్షణే**
**అగ్నేర్వా వికృతిర్యత్ర తత్ర శల్యం వినిర్దిశేత్ –29**
**ధనహానిర్దారుమయే పశుపీడాస్థిసమ్భవే**
**రోగాస్యాపి భయంప్రోక్తం నాగ దన్తో౽పి దూషక: –30**

పైన చెప్పబడిన సంధి స్థానములు వాస్తుపురుషుని యొక్క ఏ అంగములో ఉండునో ఆ అంగములో గృహస్థునికి పీడ కలుగును. లేనియెడల ఏ శరీరాంగములో గృహస్థునికి దురద కలుగునో వాస్తుపురుషుని యొక్క అదేస్థానములో శల్యము (ఎముకలు)లుండును. హోమ సమయములో యజ్ఞము మరియు భూపరీక్షా సమయములో అగ్ని వికార స్థితిని పొందిన శల్యములున్నవని చెప్పవలెను. కాష్ఠపు వాసన వలన ధనహాని, శల్యముల వాసన వలన పశువులకు పీడ రోగభయము కలుగును. ఏనుగు దంతములు కూడా దూషితమగును.

**వంశానిమాన్ప్రవక్ష్యామి బహూనపి పృథక్ పృథక్**
**వాయుం యావత్తథా రోగా త్పితృభ్య:శిఖినంతథా –31**

**[illegible] వ తు –32**

**ఏతే వంశా: సమాఖ్యాతా:క్వచిద్దుర్జయ ఏవతు**
**ఏతేషాం యస్తు సంపాత: పదమధ్యే సమన్తత: –33**
**ఏతత్ప్రవేశ మాఖ్యాతం త్రిశూలం కోణకం చ యత్**
**స్తమ్భన్యాసేషు వర్జ్యాని తులాబన్ధేషు సర్వదా –34**

వివిధ ప్రకారములైన వంశములను తెలియజేయుచున్నాను **రోగము** నుండి **'వాయు'** పర్యంతము, **శిఖి** నుండి **పితురుల** వరకు **ముఖ్య** నుండి **భృశ** పర్యంతము, **శోకము** నుండి **వితథ** పర్యంతము **శుగ్రీవము** నుండి **అదితి** పర్యంతము, **భృంగ** నుండి **పర్జన్యము** వరకు వంశములను శాస్త్రజ్ఞులు తెలిపిరి. కొన్నిచోట్ల దుర్జయమని తెల్పిరి. పదము యొక్క మధ్యలో నాలుగు ప్రక్కల వచ్చు సంపాతములను ప్రవేశ, త్రిశూల, లేక కోణములని అందురు. ఈ సంపాతముల మీద స్తంభములను తులాబంధములను నిలబెట్టరాదు.

**6. వాస్తు పురుష రేఖా విచారము**

**సర్వత్ర వాస్తు నిర్దిష్ట: పితృవైశ్వానరాయత:**
**ఏకాశీతి పదే హ్యస్మిన్ దేవతా స్థాపనే శ్రుణు –35**
**రేఖాణాం చ ఫలం తత్ర కథయామి సమాసత:**
**వర్ణాను పూర్వేణ తథా అఙ్గస్పర్శనకం పరమ్ –36**
**విప్ర: స్పృష్ట్వా తథా శీర్షే చక్షు: క్షత్రియకస్తథా**
**వైశ్యశ్చోరుంచ శూద్రశ్చ పాదౌ స్పృష్ట్వా సమారభేత్ –37**
**అఙ్గుష్ఠ కేన వా కుర్యాన్మధ్యాఙ్గుల్యా తథైవ చ**
**ప్రదేశిన్యా హ్యాపి తథా స్వర్ణ రౌప్యాదిధాతునా –38**
**మణినా కుసుమైర్వాపి తథాదధ్యక్షతై: ఫలై:**

అన్ని కర్మలలో వాస్తు పురుషుడు దక్షిణము నుండి ఆగ్నేయ కోణ పర్యంతము పొడువుగా తెలుపబడెను. ఏకాశీతి పదవాస్తులో దేవతల స్థితి వినుము. రేఖల ఫలితములను కూడా సంక్షేపముగా చెప్పెదను. వర్ణముల క్రమము నుండి శ్రేష్ఠ అంగముల స్పర్శను కూడా తెల్పెదను. బ్రాహ్మణులు శిరస్సును, క్షత్రియులు నేత్రములను, వైశ్యులు తొడలును, శూద్రులు పాదములను స్పర్శించి వాస్తు పురుషుని పూజ చేయవలెను. బొటనవ్రేలితో లేక మధ్యవ్రేలితో, బంగారము వెండి మున్నగు ధాతువులతో, లేక మణులు, పూలు, పెరుగు, అక్షతలు ఫలములతో రేఖను గీయవలెను.

**శస్త్రేణ శత్రుతో మృత్యుర్బంధో లోహేన భస్మనా** **-39**

**అగ్నేర్భయం తృణేనాపి కాష్ఠాది లిఖితేన చ**

**నృపాద్భయం తథా వక్రే ఖండే శత్రుభయం భవేత్** **-40**

**అస్పష్టా చర్మదంతేన చాఙ్గారేణాస్థినాపి వా**

**న శివాయ భవేద్రేఖా స్వామినో మరణం తథా** **-41**

**అపసవ్యక్రమే వైరం సవ్యే సమ్పదమాదిశేత్**

**తస్మిన్కర్మ సమారమ్భే క్షుతం నిష్ఠీవితం తథా** **-42**

**వాచస్తు పరుషాస్తత్ర యే చాన్యే శకునాధమా:**

**తాన్వివర్జ్య ప్రకుర్వీత వాస్తు పూజనకర్మణి** **-43**

శస్త్రములతో రేఖను గీయుట వలన శత్రువుల వలన మృత్యువు, లోహముతో రేఖను గీయుట వలన బంధనము, భస్మముతో రేఖనుగీయుట వలన అగ్నిభయము, గడ్డి కాష్ఠములతో రేఖను గీయుట వలన రాజభయము, వంకరగా ఖండితముగా గీయుటవలనశత్రుభయము కలుగును. రేఖ స్పష్టముగా లేకున్న, చర్మము, దంతము, నిప్పు, ఎముకలతో రేఖను గీసిన కల్యాణ కారి కాదు. గృహస్థునికి మరణము కలుగును. అపసవ్య క్రమములో రేఖను గీసిన శత్రుత్వము, సవ్య క్రమములో రేఖను గీసిన సంపత్తి లాభము కలుగును. వాస్తు పూజను చేయునపుడు తుమ్ముట ఉమ్మివేయుట మున్నగునవి చేయకూడదు. వాస్తుపూజచేయు సమయములో కఠోర వచనములు పలుకుట, అపశకునములు కలుగుట మంచిది కాదు. వీటిని వదలి వాస్తు పూజను ప్రారంభము చేయవలెను.

### 7. శల్యజ్ఞానము - అన్యవిధము

**అకచటతపయశవర్గా ఇత్యష్టదిక్షు చ**

**ప్రాచీప్రభృతిషు వర్ణాస్తత్పరం కారయేత్ఫలమ్** **-44**

**ఏతేవర్ణా: ప్రశ్నకాలే మధ్యే పద్మైకమక్షరమ్**

**తేన శల్యం విజానీయాద్ దిశి తస్యాం చ వేశ్మన:** **-45**

**ఏతేభ్యో వా పరం బాహ్యే ప్రశ్నం యద్యక్షరం భవేత్**

**తదా శల్యం న జానీయద్ గృహమధ్యే వినిశ్చయ:** **-46**

పూర్వదిశ నుండి ప్రారంభించి ఎనిమిది దిశలలో క్రమముగా **అ, క, చ, ట, త, ప, య,** **శ** వర్గుల నుంచి వాటి ఆధారముగా ఫలితమును తెలుపవలెను. వర్ణ ప్రశ్నలో మధ్యలో

వచ్చిన అక్షరము యొక్క దిశననుసరించి శల్యము గుర్తించవలెను. అక్షరములతో ప్రశ్న కాకుండా వేరే విధమైన అక్షరప్రశ్న అయినచో గృహము మధ్యలో శల్యమున్నదని గుర్తించరాదు. ఇది శాస్త్ర నియమము.

**శల్య జ్ఞాన పట్టిక**

ఉత్తరము

| | | | | |
|---|---|---|---|---|
| | ప | య | శ | |
| పశ్చిమము | త | మధ్య భాగము | అ | తూర్పు |
| | ట | చ | క | |

దక్షిణము

**8. శిలాన్యాస రీతి**

**ఏకాశీతి పదం కుర్యా ద్వాస్తు విత్సర్వ వాస్తుషు**
**ఆదౌ సమ్పూజ్య గణపం దిక్పాలాన్ పూజయేత్తత: –47**
**ధరిత్ర్యాం కలశం స్థాప్య మాతృకా: పూజయేత్తత:**

**[illegible] –48**
**కుణ్డం కుర్యాద్విధానేన యోన్యాకారం విశేషత: –49**
**స్థణ్డిలం వా ప్రకుర్వీత మతి మాన్సర్వకర్మసు**
**పదస్థాన్పూజయేత్సర్వాన్ పఞ్చత్రింశత్తథైవ చ –50**

అన్ని వాస్తువులలో ఏకాశీ(81)పదముల వాస్తువును తయారు చేసి ముందుగా గణేశు ని ఉపాసన చేసి తరువాత దిక్పాలుర పూజను చేయాలి. భూమిపై కలశమును స్థాపించి మాతృకా పూజను చేయాలి. తరువాత నాందీశ్రాద్ధమును, పవిత్రబ్రాహ్మణ దేవతాదులకు ఆకారములో గుండమును తయారు చేయవలెను. లేని యెడల బుద్ధిమంతుడైన మనుజుడు

సమస్త కార్యములకు ఉపయోగించునట్లు వేదికను అగ్నిస్థాపన కొరకు తయారు చేసి ఆ వేదికపై 35 మంది దేవతలను స్థాపించి పూజ చేయవలెను.

**శిఖీచైకపదం ప్రోక్త: పర్జన్యశ్చ తథైవ చ**

**జయన్త: కులిశాయుధౌ తథా జ్ఞేయౌ ద్వికోష్ఠకౌ**
**సూర్య: సత్య భృశౌ వాపి తౌ చే జ్ఞేయౌ ద్వికోష్ఠకా** **-51**

**పదైకమన్తరిక్షస్తు వాయు శ్చైకపద: స్మృత:** **-52**

**పూషా చైకపదో హ్యస్మిన్ ద్విపదో వితథస్తథా**

**ద్విపదౌ దక్షిణా శాస్థౌ గృహక్షత యమావుభౌ** **-53**

**గన్ధర్వభృఙ్గరాజౌతు ద్విపదౌ పరికీర్తితా**

**మృగ: పిత్రు గణశ్చైవ దౌవారికశ్చైక పాదక:** **-54**

**సుగ్రీవ పుష్పదన్తౌ చ ద్విపదౌ వరుణస్తథా**
**అసురశ్చ తథా శోకో ద్విపదౌ: పరికీర్తితా:** **-55**

**పాపో రోగస్తథా సర్పస్త్రయశ్చైకపదామతా:**

**ముఖ్యభల్లాటసోమాఖ్యా: ద్విపదాస్తే త్రయ: స్మృతా:** **-56**

**సర్పశ్చ ద్విపద:ప్రోక్తో హ్యదితిశ్చ తథైవ చ**

**దితిశ్చైకపదా ప్రోక్తో ద్వాత్రింశద్బాహ్యత: స్థితా:** **-57**

ఈశాన్య కోణము నుండి ప్రారంభించి క్రమముగా శిఖి పర్జన్యులు ఒక్కొక్క పదములో జయంత కులిశాయుదులు రెండు పదములలో, సూర్యుడు సత్య లేక భృశుడు రెండు పదములలో ఉందురు. అంతరిక్షము, వాయువు, ఒక పదములో ఉండును. దక్షిణములో క్రమముగా పూష ఒక పదములో, విపథ రెండు పదములలో గృహక్షత,యములు, గంధర్వ భృంగరాజులు రెండు రెండు పదములలో ఉండును. మృగ, పితృ దౌవారికలు ఒకొక్క పదములో, సుగ్రీవ, పుష్పదంత, వరుణ, అసుర,శోక రెండు రెండు పదములలో, పాప, రోగ, సర్పము ఒకొక్క పదములో ఉండును. ముఖ్య, భల్లాట, సోమ, ఈ మూడు రెండురెండు పదములలో ఉండును. సర్పము,అదితి రెండురెండు పదములలో,దితి ఒకపదములో ఉండును. ఈ విధముగా బయట పదములలో 32 దేవతలుందురు.

**ఈశానాది చతుష్కోణే సంస్థితాన్పూజయేద్బుధ:**

ఆపశ్చైవాథ సావిత్రో జయో రుద్రస్తథైవ చ -58

తదన్తగాంశ్చైకపదానీశానాదిషు విన్యసేత్

అర్యమా త్రిపదం పూర్వే సవితా చ తథైకపాత్ -59

వివస్వాన్ త్రిపదో యామ్యే ఇన్ద్రశ్చైకపదస్తథా
నైరృత్యే పశ్చిమే మిత్రస్త్రిపద: ప్రకీర్తిత: -60

వాయువ్యే రాజయక్ష్మా చ ఏకపాద: ప్రకీర్తిత:

ఉత్తరే త్రిపదా: పృధ్వీధరా యశ్చైక పాత్తథా -61

మధ్యే నవ పదో బ్రహ్మా పీత: శ్వేతశ్చతుర్భుజ:

ఆబ్రహ్మన్బ్రాహ్మణ ఇతి మన్త్రోఽయం సముదాహృత: -62

బ్రహ్మ నుండి ఈశానాది నాలుగు కోణములలో క్రమముగా ఆపవత్స (జలము) సవిత్ర (సవిత) జయ, రుద్ర మున్నగు దేవతలకు బుద్ధిమంతుడైన మనుష్యుడు పూజచేయును. పూర్వభాగములో అర్యమ మూడు పదములలో, సవిత ఒక పదములో ఉండును. దక్షిణదిశలో వివశ్వాన్ మూడు పదములలో ఉండును. నైరృతి దిశలో ఇంద్రుడు ఒకపదములో, మిత్రుడు మూడు పదములలో పశ్చిమదిశలో చెప్పబడెను. వాయువ్యములో ఒక పదములో రాజయుక్ష్మ ఉత్తరములో మూడు పదములలో పృధ్వీధరుడుండును. మధ్యనున్న తొమ్మిది పదములలో పసుపు పచ్చని, తెల్లని వర్ణముతో చతుర్భుజుడైన బ్రహ్మను స్థాపన చేయవలెను. బ్రహ్మను **ఆబ్రాహ్మన్బ్రాహ్మణ** అను మంత్రముతో పూజ చేయవలెను.

అర్యమా కృష్ణ వర్ణశ్చ అర్యమ్ణా చ బృహస్పతి:

సవితా రక్తవర్ణస్తు ఉపయామగృహీతకమ్ -63
వివస్వాఇచ్ఛుక్లవర్ణస్తు వివశ్వన్నాదిత్య మన్త్రత:

ఇన్ద్రో రక్తేన్ద్రసుత్రామా మన్త్రోఽయం సముదాహృత: -64

మిత్ర: శ్వేతశ్చ తన్మిత్రం వరుణస్యాభిచక్షేత్వితి

రాజయక్ష్మా రక్తవర్ణో హ్యభిగోత్రాణి మన్త్రత: -65

పృధ్వీధరో రక్తవర్ణ: పృథివీ ఛన్దమన్త్రత:

ఆపవత్స: శుక్లవర్ణో భవ తన్నేతి మన్త్రత: -66

[illegible] -67

**ఉపయామగృహీతో౽ సి సవిత్రో౽ సీతి మన్త్రత:**

అర్యమ దేవత కృష్ణ వర్ణమును కలిగి ఉండును. ఇతని మంత్రము **అర్యమణం బృహస్పతి** అనునది. సవిత దేవత రక్త వర్ణము కలిగి ఉండును. **ఉపయామ గృహీ తో:** అని మంత్రము. వివస్వాన్ముడు శుక్ల (తెల్లని) వర్ణము ఇతని మంత్రము **వివస్వానాదిత్య** అనునది. ఇంద్రుడు రక్తవర్ణముతో ఉండును. **ఇన్ద్రస్సుత్రామా** అనునది మంత్రము. మిత్రుడు శ్వేతవర్ణములో ఉండును. **తంమిత్రస్య** అనునది మంత్రము. రాజయుక్ష్మ రక్త వర్ణముతో ఉండును. **అభిగోత్రాణి** అని మంత్రము. పృధ్వీధరుడు రక్తవర్ణముతో ఉండును **పృధ్వీచంద్ర** అని మంత్రము. ఆపవత్సుడు శుక్లవర్ణముతో ఉండును **భవతన్న** అని మంత్రము. ఆపుడు శుక్లవర్ణముతో ఉండును **ఆపోఅస్మాన్మాత** అని మంత్రము. సవిత్రుడు ఆగ్నేయ దిశలో శుక్లవర్ణముతో ఉండును **ఉపయామగృహీత** అని మంత్రము.

**జయన్త:శ్వేతో నైర్భత్యే మర్మాణితేతి మన్త్రత:** **–68**
**రుద్రో రక్తశ్చ వాయవ్యే సుత్రామా ఇతి మన్త్రత:**
**ఈశానే రక్తవర్ణశ్చ తమీశా నేతి వై శిఖి** **–69**
**పర్జన్య: పీత వర్ణశ్చ మహా ఇన్ద్రేతి వై తథా**
**జయన్త: పీతవర్ణశ్చ ధన్వనాగా ఇతి స్మృత:** **–70**
**కులిశాయుధ: పీత వర్ణో మహా ఇన్ద్రేతి వై తథా**
**సూర్యో రక్త: సూర్యరశ్మి ర్హరికేశేతి మన్త్రత:** **–71**

నైరృతి కోణములో ఉండు జయంతునిది శ్వేతవర్ణము **మర్మాణితే** అని మంత్రము. వాయవ్య కోణములో రుద్రుడు రక్త వర్ణములో ఉండును. **సుత్రామా** అని మంత్రము. ఈశాన్యకోణములో శిఖి రక్త వర్ణములో ఉండును. ఇతని మంత్రము **తమీశాన**. పర్జన్యుడు పీత వర్ణము కలవాడు ఇతని మంత్రము **మహాఇంద్ర.** జయంతుడు పీత వర్ణమువాడు ఇతని మంత్రము **ధన్వనాగ,** కులిశాయుధుడు పీతవర్ణము కలవాడు ఇతని మంత్రము **మహాఇన్ద్ర.** సూర్యునిది రక్తవర్ణము ఇతని మంత్రము **సూర్య రశ్మిర్హరికే.**

**సత్యశ్చ శుక్లోవ్రతేన దీక్షామాప్నోతి మన్త్రత:**
**భృశ: కృష్ణో మన్త్రమస్య భద్రజ్కర్ణేభిరేవ చ** **–72**

**[illegible] త:** **–73**

**పూషాచ రక్తవర్ణశ్చ పూషన్తవ ఇతీరిత:**
**శుక్ల వర్ణశ్చ వితథ సవితా ప్రథమేతి చ** **–74**
**గృహక్షత: పీత వర్ణ: సవితా త్వేతి మన్త్రత:**
**యమ: కృష్ణవపుర్వాయ్యే యమాయ త్వా ముఖాయచ** **–75**

సత్యునిది శుక్లవర్ణము ఇతని మంత్రము **ప్రతేసు దీక్షా మాప్నోతి.** భృశునిది కృష్ణ వర్ణము **భద్రం కర్ణేభి** అని మంత్రము. అంతరిక్షమునకు కృష్ణ వర్ణము **వయంసోమ** అని మంత్రము. వాయువునకు ధూమ్ర వర్ణము **ఆవాయో** అని మంత్రము. పూషకు రక్తవర్ణము **పూషన్తవ** అని మంత్రము, వితథకు శుక్లవర్ణము **సవితాప్రథమా** అని మంత్రము. గృహక్షతునకు పీతవర్ణము **సవితా త్వా** అని మంత్రము. యమునిది కృష్ణవర్ణము **యమాయత్వా** అని మంత్రము.

**గన్ధర్వో రక్తవర్ణశ్చ పృతద్వోవేతి మన్త్రత:**
**భృఙ్గరాజ: కృష్ణవర్ణో మృత్యు: సుపర్ణేతి వా తథా** **–76**
**మృగ: పీతశ్చ తద్విష్ణోర్మన్త్రేన నిర్ఋతిస్థిత:**
**పితృగణా రక్తవర్ణా: పితృభ్యశ్చేతి పూజయేత్** **–77**
**దౌవాతికో రక్తవర్ణో ద్రవిణోదా: పిపీషతి**
**శుక్లవర్ణశ్చ సుగ్రీవ: సుషమ్న: సూర్యరశ్మినా** **–78**
**పుష్పదన్తో రక్త వర్ణోనక్షత్రేభ్యేతి మన్త్రత:**
**వరుణ: శుక్లఇతరో మిత్రాస్య వరుణాస్యత:** **–79**

**అసుర: పీతరక్తశ్చ యే రూపాణీతి మన్త్రత:**
**శోక: కృష్ణవపుర్మన్త్ర మసవేస్వాహేత్యా వాహయేత్** **–80**

గంధర్వునిది రక్త వర్ణము **పృతద్వోవా** అని మంత్రము. భృంగరాజుది కృష్ణవర్ణము **సువర్ణ** అని మంత్రము. నైర్ఋతికోణములో మృగకు పీత వర్ణము **తద్విష్ణో** అని మంత్రము. పితృగణమునకు రక్తవర్ణము **పితృభ్య** అని మంత్రము. దౌవారికునిది రక్తవర్ణము **ద్రవిణోదా** అని మంత్రము. శుగ్రీవునిది శుక్లవర్ణము **సుషమ్న: సూర్య** అని మంత్రము. పుష్పదంతునిది రక్తవర్ణము **నక్షత్రేభ్య** అని మంత్రము. వరుణునిది శుక్లవర్ణము **మిత్రస్యవరుణ** అని మంత్రము.

అసురునిది పీతవర్ణము **యేరూపాణి** అని మంత్రము. శోకమునకు కృష్ణ వర్ణము **అసవేస్వాహా** అని మంత్రము.

పాపయక్ష్మా పీతవర్ణ: సూర్యరశ్మీతి మన్త్రత:

రక్త వర్ణస్తథా రోగ: శిరోమే ఇతి కోణకే –81

ద్విపదోఽ హిర్వాయుకోణే రక్తో నమోఽస్తు సర్పేభ్యశ్చ

ముఖ్యో రక్తవపు: కార్య ఇషేత్యా ఇతి పూజయేత్

భల్లాటక: కృష్ణ వర్ణో బణ్మహా అసి మన్త్రత: –82

సోమ: శ్వేతశ్చోత్తరే చ వయం సోమేతి మన్త్రత: –83

సర్ప: కృష్ణవపు: పూజ్య ఉదుత్య జాతవేదసమ్

అదితి: పీత వర్ణా తు ఉతనోఽ హిర్బుధ్న్యమన్త్రత: –84

దితి:పీతా అదితిర్ద్యౌర్మన్త్రేణేశాన కోణకే

ఈశాన క్రమేణైవ స్థాప్యా: పూజ్యా: స్వమన్త్రత: –85

పాపయుక్ష్మ పీతవర్ణము కలిగినది **సూర్యరశ్మి** అని మంత్రము. రోగకు రక్తవర్ణము **శిరోమే** అని మంత్రము. వాయువ్యములో రెండు పదముల సర్పమునకు రక్తవర్ణము **కార్యఇషే** అని మంత్రము. భల్లాటకు కృష్ణవర్ణము **బణ్మహాఅసి** అను మంత్రము.

ఉత్తరములో సోముడు శ్వేతవర్ణడు **వయంసోమ**: అను మంత్రము. సర్పము కృష్ణవర్ణము కలిగినది **ఉదృత్థ జాతవేదస** అను మంత్రము. అదితి పీత వర్ణముతో కూడునది **ఉతనోఽహిర్బుధ్న్య** అను మంత్రము. ఈశాన కోణములో ఉన్న దితిది పీతవర్ణము **అదితిర్ద్యౌ** అను మంత్రము. ఈశాన్యాదిగ వాటిని స్థాపన చేసి వాటి వాటి మంత్రములతో పూజ చేయవలెను.

నామమన్త్రేన్న వా స్థాప్యా: పూజ్యాశ్చైవ యథాక్రమమ్

భూర్భువ: స్వేతి మన్త్రేణ ప్రణవాద్యేన నావకై: –86

ఈశానే చరకీ స్థాప్యా ధూమ్ర వర్ణాయ బ్రాహ్యగా:

ఈశావాస్యేతి మన్త్రేణ స్థాప్యా: పూజ్యా: ప్రయత్నత: –87

విదారికా రక్తవర్ణా అగ్నిందూతేతి మన్త్రత:

పూతనా పీతహరితా నమ: స్వస్త్యాయ మన్త్రత: –88

పాపరాక్షసీ కృష్ణాభా వాయవ్యైరితి మన్త్రత:

ఽ

[illegible] పూజయేత్ –89

**అర్యమా దక్షిణే కృష్ణ అర్యమ్ణా చ బృహస్పతి:** **-90**

నామ మంత్రములతో స్థాపన చేసి యధాక్రమముగా పూజ చేయవచ్చును. లేక **భూ: భువ:స్వ:** మంత్ర నామమును తీసుకొని పూజించవలెను. ఈశాన్యదిశలో చరకీ దేవతను

స్థాపించి రేఖల యొక్క బయటి ప్రదేశములో **ఈశావాస్య** మంత్రముతో ప్రయత్న పూర్వకముగా భక్తి శ్రద్ధలతో పూజించవలెను. విదారిక రక్తవర్ణము కలిగినది. **అగ్నిందూత** మంత్రముతో పూజించవలెను. పూతన హరిత(పచ్చ) పీత(పసుపు)వర్ణము కలిగినది. దానికి సంబంధించిన మంత్రములతో పూజించవలెను. పాపరాక్షసి కృష్ణవర్ణము కలిగినది. **వాయవ్యై** మంత్రముతో బాహ్య ప్రదేశములో పూర్వాది క్రమముతో పూజించవలెను. స్కంధునిది రక్త కృష్ణ వర్ణము **ఏహ్యత్రమయ** మంత్రముతో పూజించవలెను. దక్షిణదిశలో అర్యమునిది కృష్ణ వర్ణము **అర్యమ్ణా చ బృహస్పతి** మంత్రముతో పూజించవలెను.

**పశ్చిమే రక్త వర్ణస్తు జమ్భక: పరికీర్తిత:**
**సరోభ్యో భైరవం మన్త్రం సముచ్చార్య ప్రపూజయేత్** **-91**
**పిలిపిచ్ఛిక: పీతవర్ణ: కారమ్భరేతి మన్త్రత:**
**భీమరూపస్తథేశానే యమాయ త్వేతి రక్తక:** **-92**
**త్రిపురారి: కృష్ణ వర్ణ స్త్ర్యంభకే త్వగ్నికోణకే**
**అగ్ని జిహ్వాస్తు నైరృత్యే అసున్వన్తేతి పీతక:** **-93**
**కరాలా రక్తవర్ణా తు వాతోహత్వా హణాస్థిత:**
**హేతుక: పూర్వదిక్కృష్ణో హేమన్తే ఋతునా తథా** **-94**

**అగ్నివేతాలకే యామ్యేకృష్ణో అగ్నిం దూతమిత్యపి**
**కాలాఖ్య: పశ్చిమే కృష్ణో వరుణస్యోత్తమ్భనంతథా** **-95**

పశ్చిమ దిశలో ఉండు జృభకునిది రక్తవర్ణము **సరోభ్యో భైరవ** మంత్రముతో పూజించవలెను. పీలిపిచ్ఛికము పీత వర్ణము కలిగినది. **కారమ్భరే** మంత్రముతో పూజించవలెను. ఈశాన్యకోణములో భీమ రూపము రక్తవర్ణము కలిగినది. **యమాయత్వ'** అని మంత్రము అగ్నికోణములో ఉన్న త్రిపురారిది కృష్ణవర్ణము దాని మంత్రము **త్ర్యంబకే** అనునది. నైరృతిదిశలో ఉన్న అగ్ని జిహ్వాది పీతవర్ణము **అసున్వంత** అనునది మంత్రము.

కరాల రక్తవర్ణము కలిగినది. **వాతోహత్వా** అనునది మంత్రము. పూర్వదిశలో ఉన్న హేతుకది
కృష్ణవర్ణము **హేమన్తే ఋతునా** అనునది మంత్రము. దక్షిణదిశలో ఉన్న అగ్ని బేతాలునది

కృష్ణవర్ణము **కృష్ణోఽగ్ని** అనునది మంత్రము. పశ్చిమదిశలో కాలుష్యునిది కృష్ణవర్ణము **వరుణస్యోత్తమ్భనం** అని మంత్రము.

**ఏకపాద: పీతవర్ణ: కువిదజ్గేతి చోత్తరే**

**ఈశాన పూర్వ యోర్మధ్యే గన్ధమాల్యశ్చ పీతక:**
**గన్ధద్వారేతి మన్త్రేణ పూజ్యమానో ఽన్తరిక్షకే** **–96**

**నైరృత్యాం బుద్ధిమధ్యస్థో జ్వాలాస్య: శ్వేత రూపధృక్** **–97**

**మహీద్యౌరితి మన్త్రేణ పూజనీయో విధానత:**

**యాబాహ్యా దేవతా: ప్రోక్తా: ప్రాసాదే తా: ప్రపూజయేత్** **–98**

ఉత్తరదిశలో ఒక పదము పీతవర్ణునికి **కువిదజ్ఞ** అని మంత్రము. ఈశాన్య పూర్వ దిశల మధ్యలో ఉన్న గంధమాల్యునిది పీత వర్ణము **గన్ధద్వారా** అను మంత్రముతో అంతరిక్షపదములో చేయాలి.నైరృతిదిశలో బుద్ధిమధ్యలో ఉన్న జ్వాలన్యునిది శ్వేతవర్ణము **మహీద్యౌ:** అను మంత్రముతో బ్రాహ్మణులు తెలిపిన విధముగా విధి యుక్తముగా పూజించవలెను.

**దుర్గే దేవాలయే చైవ శల్యోద్ధారే తథైవ చ**

**విశేషేణైవ పూజ్యాశ్చ చతు: షష్టిపదం తథా** **–99**

**కలశే స్థాపయేత్ దేవ వరుణం వరుణౌ తత:**

**కలశం పూరయేత్తీర్థ వారిణా సర్వబీజకై:** **–100**

దుర్గదేవాలయముల శల్యోద్ధారణలలో విశేష రీతిలో 64 పదముల వాస్తువును పూజించాలి. కలశములో వరుణ దేవతను స్థాపించాలి. కలశములో జలమును నింపి అన్ని బీజములు దానిలో వదలాలి.

**సర్వౌషధై: సర్వరత్నగన్ధైశ్చ వివిధైస్తథా**

**పల్లవై: పఞ్చకాషాయైర్మృదా శుద్ధోదకేన వా** **–101**

**గ్రహాణాం పూజానం తత్ర కారయేద్వేదికోపరి**

**మురా మాంసీ వచాకుష్ఠం శైలేయం రజనీద్వయమ్** **–102**

**శుణ్ఠీ చమ్పకముస్తా చ సర్వౌషధిగణ: స్మృత:**

**అశ్వత్థోదుమ్బర ప్లక్ష [illegible] సర్వకర్మసు శోభనా:** **–103**

**తులసీ సహదేవీ చ విష్ణుక్రాన్త శతావరీ** **-104**

**మూలాన్యేతాని గృహ్ణీయాచ్ఛతాలాభే విశేషత:**

**వటీర్వటో దుమ్బరస్య వేతసస్య తథైవ చ** **-105**

**అశ్వత్థశ్చైవ మూలశ్చ పఞ్చకాషాయకా: స్మృతా:**

**అశ్వస్థానాద్గజస్థానాద వల్మీకాత్సఙ్గమాద్ హ్రదాద్** **-106**

**రాజద్వారాచ్చ గోష్ఠాచ్చ మృదమానీయ నిక్షిపేత్**

అన్ని ఔషధములు, అన్ని రత్నములు, అన్ని రకముల గంధములు, పంచ పల్లవములు, పంచ కషాయములు, మట్టి, శుద్ధజలమును నింపి వేదికపై గ్రహముల నుంచి పూజచేయాలి. ముర, మాంసి,వచ, కుష్ఠము, చందనము, రెండు రకముల పసుపు. కర్పూరము, చంపకము, నగర మోధ వీటిని సర్వౌషధులందురు. రావి, మేడి, జువ్వి, మామిడి, మఱ్ఱి, వృక్షముల ఆకులను పంచపల్లములందురు. ఇవి అన్ని కార్యములలో శుభమును కలిగించును.

తులసి,సహదేవి,విష్ణుక్రాంత, శతావరుల వ్రేళ్ళను వంద ఔషధములు దొరకనప్పటికి ఉపయోగించ వచ్చును.జువ్వి, మఱ్ఱి, మేడి, రెల్లు, రావి వీటి మూలములతో పంచ కషాయములగును. అశ్వస్థానము, గజస్థానము, పుట్ట, నదీసంగమము, చెరువు, రాజద్వారము, గోశాలలందున్న మట్టి, సప్త మృత్తిక అనబడును.ఈ మట్టిని కలశములో వేయవలెను.

**సర్వేసముద్రా: సరిత: సరాంపి జలదా నదా:** **-107**

**ఆయాన్తు యాజమానస్య దురితక్షయకారకా:** **-108**

**శిఖాద్యాస్తత్ర సమ్పూజ్య ప్రత్యేకం పూజయేత్**

**వేదమన్త్రైర్వా ప్రణవవ్యాహృతిస్తథా** **-109**

**హోమస్త్రి మేఖలే కార్య: కుణ్డే హస్త ప్రమాణకే** **-110**

**యవై: కృష్ణ తిలైస్తద్వత్సమిద్భి: క్షీరవృక్షకై:**

**పాలాశై: ఖాదిరైర్వాపామార్గోదుమ్బరసమ్భవై:** **-111**

అన్ని సముద్రములు, చెరువులు, జలమునిచ్చు నదులు, వీటి జలములు పాప నాశకమైన కలశములో ఉంచి శిఖి మొదలైన 45 మంది దేవతలను పూజించాలి. ప్రత్యేల దేవతలకు వేదమంత్రములతో లేక ప్రణవ (ఓంకార) వ్యాహృతి యుక్తమైన నామ మంత్రములతో హస్త ప్రమాణములో గుంద్రముగా తయారుచేసిన గుండములో యవలు నల్లని నువ్వులు, పాలుగారు

వృక్ష సమిధలు లేక పలాశ చంద్ర, అపామార్గ, మేడివృక్షముల సమిధలతో హెూమము చేయవలెను.

**కుశదూర్వామయైర్వాపి మధుసర్పి: సమన్వితై:**

**కార్యస్తు పఞ్చభిర్బిల్వైర్బిల్వ బీజైరథాపి వా**
**హోమస్తే భక్ష్యభోజ్యైశ్చ వాస్తు దేశే బలిం హరేత్ -112**

**నమస్కారాన్తయుక్తేన ప్రణవాద్యేన సర్వత: -113**

**వేదోక్తేనైవ మన్త్రేణ సమ్పూజ్యా దేవతా: క్రమాత్**

**తతో వ్యాహృతిభిర్హోమ: స్విష్టకృద్ధోమమేవ చ -114**

**పూర్ణాహుతిఞ్చ జుహుయాత్సం స్రవప్రాశనం తత:**

**వాస్తుమణ్డలదేవేభ్యో బలిం దద్యాత్ విధానత: -115**

దర్భలు, దూర్వాది (గరిక), సమిధలు, మధువు, నెయ్యి, ఐదు మారేడు బీజములతో హోమము చేయవలెను. తరువాత భక్షభోజ్య పదార్థములతో వాస్తు ప్రదేశములో ప్రణవ నమస్కారములతో కూడిన వాక్యములతో దేవతలకు బలి ఇవ్వవలెను. వాస్తు మండలములో ఉన్న దేవతలకు వేదోక్త మంత్రములతో పూజచేయవలెను. వ్యాహృతులతో హోమము నిర్వహించి, శిష్టాచారముగా హవన క్రియను పూర్తి చేయవలెను. తరువాత నేతితో కూడిన భోజనము చేసి విధి విధానముతో వాస్తు దేవతకు బలిని ఇవ్వవలెను.

**9. బలి విధానము**

**ఘృతాన్నం శిఖినే దద్యాత్పర్జన్యాయ చ సోత్పలమ్**

**జయనాది వాస్తుమణ్డలదేవేభ్యో బలిం తత: -116**
**కులిశాయుధాయే పఞ్చరత్నం పౌష్టిక సమ్భవమ్**

**కౌశం సూర్యాయ ధూమ్రరక్తవినాపూపసక్తవై: -117**

**సత్యాయ ఘృతగోధూమం మత్స్యాన్నం చ భృశాయ చ**

**అన్తరిక్షాయ శష్కులీ మాంసం వాపి చ శాకునమ్ -118**

**వాయసే సక్తవ: ప్రోక్తా: పూష్ణే లాజా: సృతాబుధై:**

**వితథాయ చణకాన్నం చ మధ్వన్నం చ గృహక్షతే -119**

**భృఙ్గరాజాయ ... బలిర్భ... హరేత్ -120**

శిఖికి ఘృతాన్నము, పర్జన్యునకు ఘృతాన్నము కమలమును బలి ఇవ్వాలి. తరువాత జయంతునకు వాస్తు మండల దేవతలకు బలి ఇవ్వాలి. కులిశాయుధునకు పంచరత్నములతో కూడిన పుష్టి పదార్థము, సూర్యునకు దర్భలు, ధూమ్రరక్తవర్ణులకు ధూమ్ర రక్తవర్ణముల

చాంధ్రిని మిఠాయి పేలపిండిని బలి ఇవ్వాలి. సత్యకు నెయ్యి గోధుమలు, భృశకు మత్స్యము అన్నము, అంతరిక్షకు పూరీలు పక్షులకు మాంసము ఇవ్వాలి. వాయసకు పేలపిండి, పూషకు పేలాలు, వితథకు శనగలు అన్నము, గృహక్షతకు మధువు అన్నము బలి ఇవ్వాలి. యమునికి మాంసము గంధర్వునికి గంధోదనము, భృంగరాజుకు మేషజిహ్వ (గొర్రెనాలుక) ను బలి ఇవ్వాలి.

**మృగాయ యావకం దద్యాత్ బలిం నీలపదస్తథా**
**పిత్రుభ్య: కృశరాన్నం చ తథా దౌవారికాయ చ** **-121**
**దన్తకాష్ఠం కృష్ణపిష్టం దన్తధావనమేవ చ**
**సుగ్రీవాయ అనూపం చ యావకం చ తథైవ చ** **-122**
**పుష్పదన్తాయ పాయసం వరుణాయ తథైవ చ**
**కుశస్తమ్భం చ యమంచ పైష్టం హైరణ్యమేవ చ** **-123**
**అసురాయ సురా ప్రోక్తా శోషాయ చ ఘృతౌదనమ్**
**గోవాయా వై యక్ష్మణే చ రోగాయ ఘృతమోదనమ్** **-124**
**అహయే ఫల పుష్పాణి నాగకేశర ఇత్యపి**
**ముఖ్యాయ ఘృత గోధూమం భల్లాటే ముద్రమోదనమ్** **-125**

మృగమునకు నీలపదకు యవలు, పితరులకు దౌవారికులకు ఖిచిడి అన్నము బలిని ఇవ్వాలి. సుగ్రీవునకు దంతకాష్టము కృష్ణపిష్టము అనూపము(గుజ్జు పదార్థము) యవన్నము, పుష్పదంతునికి వరుణినికి పాయసము,యమునికి ధర్భలు బంగారమును బలి ఇవ్వాలి. అసురినికి మధ్యము,శోషకు ఘృతోదనము(నేతిఅన్నము) పాపయక్ష్మకు గోధుమలు, రోగకు నేతి అన్నము బలి ఇవ్వాలి. అహికి ఫల పుష్పములు, నాగకేసరము, ముఖ్యకు నెయ్యి, గోధుమలు, భల్లాటునకు పెసలు బియ్యమును బలి ఇవ్వాలి.

**సోమాయ పాయసఘృతం నాగేపౌష్టికశాలకమ్**

**ఆదిత్యాం భక్షి పౌష్టికాదిత్యై తథా సావిత్రే బలి కుశోదకమ్** **-126**

**లడ్డుకా మరిచఞ్చైవ జయాయ ఘృతచన్దనమ్ –127**

**రుద్రాయ పాయస గుడమర్యమ్ణే శర్కరాన్వితమ్**

**పాయసం చ సవిత్రేతు గుడాపూప బలి:స్మృత: –128**

**వివశ్వతే తథా దేయం రక్తచ్ఛన్న పాయసమ్**
**ఇన్ద్రాయ సఘృతం దేయఈ హారితాలోదనం తథా –129**

**ఘృతౌదనం చ మిత్రాయ ఆమమాంసమధుస్తథా**

మృగమునకు నీలపదకు యవలు, పితురులకు దౌవారికులకు ఖిచిడి అన్నము బలిని ఇవ్వాలి. సుగ్రీవునకు దంతకాష్టము కృష్ణపిష్టము అనూపము(గుజ్జు పదార్ధము) యవన్నము, పుష్పదంతునికి వరుణినికి పాయసము,యమునికి ధర్భలు బంగారమును బలి ఇవ్వాలి. అసురినికి మద్యము,శోషకు ఘృతోదనము(నేతిఅన్నము) పాపయుక్ష్మకు గోధుమలు, రోగకు నేతి అన్నము బలి ఇవ్వాలి. అహికి ఫల పుష్పములు, నాగకేసరము, ముఖ్యకు నెయ్యి, గోధుమలు, భల్లాటునకు పెసలు బియ్యమును బలి ఇవ్వాలి. తేనెను బలి ఇవ్వాలి.

**రాజయక్ష్మణే చ పృధ్వీధరాయ చ మితౌజసే –130**

**మాంసాని కూష్మాణ్డమితి ఆపవత్సాయ వైదధి**

**బ్రహ్మణే పఞ్చగవ్యం చ యవం తిలాక్షతం దధి –131**

**వివిధాన్నభక్ష్య భోజ్యాంశ్చ ఫలాని వివిధాని చ**

**యవం దత్వా బలిం సమ్యగ్ దద్యాత్తేభ్యో హిరణ్మయమ్ –132**

**ప్రణవాద్యైశ్చతుర్థ్యన్తైర్నామ మన్త్రేణ మన్త్రవిత్**

**సర్వేభ్యోఽపి హిరణ్యం చ బ్రహ్మణే గాం పయస్వినీమ్ –133**
**అథవా పాయసం దద్యాత్సర్వేభ్యశ్చ సదీపకమ్**

**తతో బాహ్యస్థితానాం తు బలిం దద్యాత్ విధానత: –134**

రాజయుక్ష్మ పృధ్వీధరులకు మాంసము కూష్మాండము అపవత్సునకు పెరుగు, బ్రహ్మకు పంచగవ్యము,యవలు, అక్షతలు పెరుగును బలి ఇవ్వాలి. అందరు దేవతలకు అనేక విధములైన భక్ష్యభోజ్య పదార్ధములు ఫలములు యవలు మున్నగు వాటిని స్వర్ణమును బలిఇవ్వాలి. ప్రతి నామములో ప్రణవ నామము (ఓంకారము) చివరలో నమ: కలిపి చతుర్థీ విభక్తిలో

బలిని మరియు స్వర్ణమును ఇవ్వవలెను. విప్రునకు పాలిచ్చే ఆవును ఇవ్వవలెను.
సమస్తదేవతలకు దీపముతో పాటు పాయసమును బలి ఇవ్వవలెను. బాహ్యస్థిత దేవతలకు

విధి విధానముతో బలిని ఇవ్వవలెను.

చరక్యై మాషభక్తం చ సఘృతం పద్మ కేశరమ్
హవిశ్చైవ తథాగ్నేయే వితానక విదారికే -135

మాషభక్తం సరుధిరం హారిద్రాభక్తమేవ చ
నైరృత్యాం చ పూతనాయై మాషభక్తేన సంయుతమ్ -136
రుధిరాస్థిపీతరక్తం బలిం దేవ్యై నివేదయేత్
వాయవ్యే పాపరాక్షస్యై మత్స్యమాంసం సురాసవమ్ -137
తత: ప్రాగాదితో దిక్షు స్కంధాయ రుధిరం సురా
అర్యమ్ణే మాషభక్తం చ దక్షిణే వినివేదయేత్ -138
జృమ్భకాయ తథా మాంసం రధిరం పశ్చిమే న్యసేత్
పిలిపిచ్ఛికాయోత్తరే చ అసృగ్యమబలి: స్మృత: -139
ఇత్యేతేషాం దేవతానాం బలిం దద్యాత్ విధానత:
ప్రాసాదాదౌ తథైతేషాం బలిర్దద్యాత్ ప్రయత్నత: -140

చరకీ దేవతకు నేతితో కూడిన మినప అన్నము లేక పద్మకేశరము ఆగ్నేయములో విదారికి వితానకము రక్తముతో కోడిమాంసము మరియు హరిద్రా భక్తము ఇవ్వవలెను. నైరృతి కోణములో పూతనకు రక్తముతో కూడిన మాంసము, ఎముకలు, పసుపురంగు రక్తము, వాయవ్య కోణములో పాపరాక్షసికి చేపలు మాంసము మద్యము బలిని ఇవ్వాలి. పూర్వాది దిశలలో స్కంధునికి రుధిరము మద్యము, దక్షిణములో అర్యమకు మాంసము, పశ్చిమములో జృంభకునకు మాంసము రక్తము, ఉత్తర దిశలో పిలిపిచ్ఛకు రుధిరమును బలి ఇవ్వాలి. ఈ విధముగా దేవతలందరికి విధి విధానముతో ప్రాసాదాదులను బలి ఇవ్వాలి.

భీమ రూపాయ ఈశానే కపోతకసురా బలి:
వసారుధిరమాంసానాం కృశరాన్నాస్తథైవ చ -141
ఆగ్నేయాదితిసన్ధారీ త్రిపురాన్తకరూపధృక్
అగ్ని జిహ్వాస్తు నైరృత్యే దుగ్ధం సైన్ధవసంయుతమ్ -142
మాంసం చ రుధిరం దేయం తస్మై దిక్పాలినే నమ:

కపాలికే పక్వమాంసం రుధిరం సైన్ధవం ప్రయుక్
హేతుకే పూర్వదిగ్భాగే బలి: స్యాత్పాయసపృసృక్ -143

**అగ్నివైతాళికే యామ్యే రుధిరం మాంసమేవ చ** **-144**

**కాలాఖ్యే పశ్చిమే దద్యాత్ బలిం మాంసౌదనస్యచ**

**ఏకపాదే ఉత్తరస్యాం కృశరాయా బలిస్తథా** **-145**

ఈశాన్య కోణములో భీమరూపునకు పావురము, మద్యము, వస, రక్తము, మాంసము,
ఖిచిడి బలి ఇవ్వాలి. ఆగ్నేయములో అధితిసంధారిక, త్రిపురాంతకునకు నైరృతిలో అగ్ని జిహ్వకు సైంధవలవణంతో కూడిన పాలను ఇవ్వాలి. కరాలికునకు వండిన మాంసము. రక్తము, సైంధవ లవణము పాలు బలి ఇవ్వాలి. పూర్వదిశలో హేతుకకు పాయసము, రక్తము, దక్షిణములో అగ్ని వేతాలునకు రక్తము, మాంసము,పశ్చిమ దిశలో కాలాఖ్యునకు మాంసాన్నము, ఉత్తరదిశలో ఏకపాదునకు ఖిచిడి బలి ఇవ్వాలి.

**ఆగ్నేయ పూర్వయోర్మధ్యే గన్ధమాల్యైర్వితానకమ్**

**నైరృత్య పశ్చిమానస్థో జ్వాలాస్య: పరికీర్తిత:** **-146**

**తస్మై దధ్యక్షతయుతమోదకాని చ దాపయేత్**

**దిక్పాలానాం బలిం దత్వా క్షేత్రపాలబలిం తత:** **-147**

**ఆగమోక్తేన మన్త్రేణ వేద మన్త్రేణ వై తథా**

**నమో భగవతే క్షేత్రపాలాయ త్రయ స్త్రింశత్కోటి దేవాధి దేవాయ**

**నిర్జితభారాయ భాసురి త్రినేత్రాయ స్వాజ్ఞకిజ్కిణి జ్వాలాముఖ**

**భైరవరూపిణే తురుమురు మురు లలషష షషష కేజ్కాదురిత దిఙ్ముఖ**

**మహా బాహో అద్యకర్తవ్యే వాస్తు కర్మణి అముకం**

**యజమానం పాహి పాహి ఆయుష్కరా క్షేమకరా భవ అముంపశు**
**దీప సహితం ముణ్డమాష భక్తబలిం గృహ్ణ గృహ్ణ స్వాహా** **-148**

ఆగ్నేయ పూర్వదిశల మధ్యలో గంధము, మాల్యము వితానకము బలిగా ఇవ్వాలి. పశ్చిమ నైరృతి దిశల మధ్యలో జ్వాలాస్యదేవత చెప్పబడింది. దానికి పెరుగు అక్షతలతో కూడిన కుడుములు బలిగా ఇవ్వాలి. క్షేత్రపాలకునకు ఆగమములో చెప్పబడిన రీతిలో మంత్రములు పఠించి, వేదోక్త మంత్రముతో బలిని ఇవ్వాలి.

ఈ క్రింది మంత్రముతో ప్రార్థన చేయాలి.

**“నమో భగవతే ---- గృహ్ణ స్వాహా”**
భగవానుడైన క్షేత్రపాలకునికి నమస్కారము. ముప్పదిమూడు కోట్ల దేవతల అధిపతికి

భారమును జయించిన వానికి ప్రకాశమానుడైన త్రినేత్రునికి, తన శరీరములో ఉన్న కింకిణి జ్వాలా ముఖ భైరవులకు నమస్కారము. తురుమురు తురు లల ష ష ష ష ష కీం కారములతో కూడిన దిక్కులు కలిగిన మహానుభావుడా ! ఇప్పుడు చేయుచున్న యోగ్యమైన వాస్తు కర్మలో

అముక నామ యజమానికి రక్షణ చేయుము. ఆయువు నిచ్చువాడు, కుశలము నిచ్చువాడు దేవసహితమైన ఈ పశువును మాసభక్త బలిని స్వీకరించుగాక స్వాహా.

**ఇతి బలిం దత్వా, నైరృత్యాందిశి భూతేభ్యో సంధ్యాకాలే విశేషత:**
**బలిం దద్యాత్ విధానేన మన్త్రవిన్నక్త భుగ్యమీ**
**పురోహితస్తథా యాజ్యం గుడోదనమథాపి వా** **-149**
**కుల్మాషేణ తు సమ్మిశ్రైర్యావ కాపూప సంయుతై:**
**బహుపక్వాన్న సంయుక్తైర్బాల క్రీడన కైస్తథా** **-150**

**ఫలైశ్చ దాడిమీ బీజై: కాలపుష్పై: మనోరమై:**
**మాత్రానానాశనమితా బలి కర్మణి చోదితా:** **-151**
**"దేవ్యోదేవ మునీన్ద్రాస్త్రిభువనపతో దానవా: సర్వసిద్ధా యక్షా రక్షాంసి**
**నాగా గరుడముఖఖగాగృహ్యకా దేవదేవా:**
**డాకిన్యో దేవవేశ్యా హరిదధిపతయో మాతరో విఘ్ననాథా: ప్రేతా**
**భూతా: పిశాచా: పితృవన్ నగరాద్యాధిపా: క్షేత్రపాలా:** **-152**
**గన్ధర్వా: కిన్నరా: సర్వే జటిలా: పితరో గ్రహా:**

**కూష్మాండా: పూతనా రోగా: జ్వరా: వైతాలికా: శివా:** **-153**

ఈ మంత్రముతో క్షేత్రపాలకునికి బలిని ఇచ్చి సంధ్యా సమయములో నైరృతి దిశలో ఉన్న భూతములకు శాస్త్రోక్త విధానముతో మంత్రమును పఠించి బలిని ఇవ్వాలి. రాత్రి సమయములో భోజనము చేసి సంయమనముతో ఉండాలి. పురోహితునకు బెల్లము అన్నమును బలి ఇవ్వాలి. మినుములతో చేసిన అపూపములు అనేక విధములైన పిండి వంటలు పిల్లలకు ఆటవస్తువులు,ఫలములు, దానిమ్మ గింజలు, ఋతువులలో పుష్పించు పుష్పములు. ఈపదార్థము లన్నియు (వీటిలో కొన్ని భోజనయోగ్యములు కానప్పటికి బలి కర్మలో చెప్పబడినవి.)

ఈ మంత్రముతో ప్రార్థన పూర్వకముగా బలిని ఇవ్వాలి.

**"దేవ్యోదేవ మునీన్ద్ర ----- వైతాలికా:శివా -"**

## ఐదవ అధ్యాయము

దేవీ దేవతలకు మునీంద్రులకు త్రిభువన పతికి, దానవ సర్వసిద్ధి యక్ష రాక్షస, నాగులు, పక్షి, గుహ్యక, దేవతలకు దేవుడు, డాకిని దేవతలు, వేశ్మహరి, సముద్రమునకు భర్త, మాతరుడు విఘ్ననాథుడు ప్రేత భూత పిశాచములు, శ్మశాన నగరములకు అధిపతి అయిన క్షేత్రపాలకుడు, గంధర్వుడు, కిన్నరులు పితృగ్రహములు, కూష్మాండ, పూతన, రోగ, జ్వర, వైతాళికుడైన శివుడు.

**అసృక్ప్లుతాశ్చ పిశునాభక్షమాంసా స్త్వనేకశ:**
**లమ్బ క్రోడాస్తథా హ్రస్వా దీర్ఘా: శుక్లాస్తథైవ చ** **–154**
**ఖఞ్జా: సూలస్తథైకాక్షా: నానాపక్షిసహాఖాస్తథా**
**వ్యాలాస్య: ఉష్ట్ర వక్త్రాశ్చ అవక్రా: క్రోడవర్జితా:** **–155**
**ధమనాభాస్తమాలాభా ద్విపాభా మేఘ సన్నిభా:**
**బగలాభా క్షితినిభా అశనిస్వన సన్నిభా:** **–156**
**ద్రుతగాశ్చ మనోగాశ్చ వాయువేగ సమాశ్చ యే**
**బహువక్త్రా బహుశిరా బహుబాహు సమన్వితా:** **–157**
**బహుపాదా బహుదృశ: సర్వాభరణభూషితా:**
**వికటా ముకుటా: కేచిత్తథా వైరత్న ధారిణ:** **–158**
**సూర్యకోటి ప్రతీకాశా విద్యుత్సదృశ వర్చస:**
**కపిలా హుతభుగ్వర్ణా: ప్రమథా బహు రూపిణ:** **–159**
**గృహ్ణన్తు బలయస్సర్వే తృప్తా యాన్తు బలిర్నమ:** **–160**

రక్త యుక్తుడు పిశునము మరియు అనేక విధములైన మాంసములను భక్షించేవాడు, లంబక్రోడము, హ్రస్వ దీర్ఘ, శుక్ల యుక్తము, అంగహీన, స్థూల ఏకాక్ష మరియు పక్షి, సర్ప సమాన ముఖము, ఒంటె ముఖము, ముఖ హీనము, క్రోడ వర్జితము (చాతి లేక పోవుట) ధమనము, తమాలము, ఏనుగు, మేఘము, బగలము, భూసమానమైన కాంతి,వజ్ర సమానమైన శబ్దము, గాలితో సమానమైన వేగము, అనేక శిరస్సులు అనేక భుజములు కలిగి ఉన్నవాడు అనేక పాదములు నేత్రములు సంపూర్ణమైన భూషణములతో అలంకరణలు కలిగినవాడు, వికట రూపముతో మకుటము రత్నములు ధరించువాడు, కోటి సూర్యులతో సమానమైన తేజస్సు కలిగినవాడు, మెరుపుతో సమానమైన తేజస్సు కలవాడు, కపిల వర్ణము కలిగినవాడు, అగ్ని సమాన వర్ణము కలవాడు ఈ విధముగా అనేక రూపములు గలవాడు

సర్వవిధములైన పూర్ణ బలిని స్వీకరించుగాక తృప్తిని పొందుగాక.

**10. అభిషేక మంత్రము**

**ఆచర్యస్తు తతో నీత్వా కలశం మన్త్రమన్త్రితమ్ –161**

**స్వయం ప్రత్యఙ్ముఖో భూత్వా ప్రాఙ్ముఖం యజమానకమ్**
**స్వశాఖోక్తేన మన్త్రేణ ఆగమోక్తేన వా తథా –162**

**స్నాపయేత్కుమ్భతోయేన మన్త్రై పౌరాణికైస్తథా**
**వైదికైర్వా తథా మన్త్రై: సవస్త్రస్థ: కుటుమ్బవాన్ –163**

**సదారపుత్రమేతస్య యజమానస్య ఋత్విజ:**
**సురాస్త్వామభి షిఞ్చన్తు యే సిద్ధా: పురాతనా: –164**

బలి ఇచ్చిన తరువాత ఆచార్యుడు మంత్రముతో పూజించిన కలశమును తెచ్చి స్వయముగా పశ్చిమ ముఖుడై యజమానిని పూర్వ ముఖునిగా చేసి, తమ శాఖకు సంబంధించిన మంత్రముతో ఆగమ మంత్రములతో పౌరాణిక మంత్రములతో లేక వైదిక మంత్రములతో వస్త్రములు ధరించిన కుటుంబ సభ్యులతో కూడిన యజమానిని కలశ జలములతో స్నానము చేయించాలి.

**బ్రహ్మావిష్ణుశ్చ శమ్భుశ్చ సాధ్యాశ్చ సమరుద్గణా:**
**ఆదిత్యా వసవో రుద్రా అశ్వినౌ చ భిషగ్వరౌ –165**

**అదితిర్దేవమాతా చ స్వాహా సిద్ధి: సరస్వతీ**
**కీర్తిర్లక్ష్మీర్ధృతి: శ్రీశ్చ సినీవాలీ కుహూస్తథా –166**

**దితిశ్చ సురసా చైవ వినతా కద్రురేవ చ**
**దేవపత్న్యశ్చ యా:ప్రోక్తా దేవమాతర ఏవచ –167**

పురాతన సిద్ధమైన జలములతో దేవతలు నిన్ను అభషేకించెదరు గాక. బ్రహ్మ, విష్ణువు, శంభుడు, మరుద్గణము, ఆదిత్యుడు, వసువు, రుద్రుడు, వైద్యులలో ఉత్తములైన అశ్వనీ కుమారులు దేవతల తల్లి అదితి, స్వాహాదేవి, సిద్ధి, సరస్వతి, కీర్తి, లక్ష్మి, దితి, సినీవాలి, కుహు, దితి, సురసా, వినతా, కద్రువ, దేవతల పత్నులు, తల్లులు ఓ యజమానుడా నీకు అభిషేకము చేయుదురుగాక.

**సర్వాస్త్వామభిషిఞ్చన్తు సర్వాశ్చాప్సరసాం గణా:**
**నక్షత్రాణి ముహూర్తాశ్చ పక్షాహోరాత్రసన్ధయ: –168**

సంవత్సరా దినేశాశ్చ కలాకాష్ఠాక్షణాలవా:

సర్వే త్వామభి షిఞ్చన్తు కాలస్యావయవా: శుభా: –169

ఏతేచాన్యే చ మునయో వేదవ్రతపరాయణా:

సశిష్యాస్తే ఽభిషిఞ్చన్తు సదనాశ్చ తపోధనా: –170

అప్సరస గణము, నక్షత్రము, ముహూర్తము అహోరాత్రముల మధ్య నున్న సంధి సంవత్సరస్వామియైన కల, కాష్ఠ, క్షణము మరియు లవము, శుభకరమైన కాలము యొక్క భాగము ఓ యజమానుడా నీకు అభిషేకము చేయుదురు గాక. దేవతలు వేదవ్రత పరాయణులైన మునులు, శిష్య సహితముగా తపోధనులందరు యజమానుడవైన నిన్ను అభిషేకించెదరు.

వైమానికా: సురగణా: సరవై: సాగరై: సహ

మునయశ్చ మహాభాగా నాగా: కిమ్పురుషా: ఖగా: –171

వైఖానసా మహాభాగా ద్విజా వైహాయనాశ్చయే

సప్తర్షయ: సదారాశ్చ ధ్రువ స్థానాని యానిచ –172

మరీచిరత్రి: పులహ: పులస్త్య: క్రతు రఙ్గిరా:

భృగు: సనత్కుమారశ్చ సనకోఽథ సనన్దన: –173

సనాతనశ్చ దక్షశ్చ జైగీషవ్యో భలన్దన:

ఏకతశ్చ ద్వితశ్చైవ త్రితో జాబాలి కశ్యపౌ –174

దుర్వాసా దుర్వినీతశ్చ కణ్వ: కాత్యాయనస్తథా

మార్కండేయో దీర్ఘతపా శునశ్శేపో విదూరథ:

[illegible] వ్యాసోఽత్రి: పరాశర: –175

ద్వైపాయనో యవక్రీతో దేవరాజ: సహానుజ: –176

పర్వతా స్తరవో వల్యా: పుణ్యాన్యాయతనాని చ

ప్రజాపతి ర్దితిశ్చైవ గావో విశ్వస్య మాతర: –177

వాహనాని చ దివ్యాని సర్వే లోకాశ్చరాచరా:

అగ్నయ: పితరస్తారా జీమూతా: ఖం దిశో జలమ్ –178

ఏతే చాన్యే చ బహవో వేదవ్రత పరాయణా:

సేన్ద్రా దేవగణా: సర్వే పుణ్య శ్రవణ కీర్తనా: –179

విమాన స్థితులైన దేవ గణము శబ్దాయమాన సముద్రము, మహాభాగులైన మునులు నాగులు, కింపురుషులు, ఖగులు, మహాబాగులైన వైఖానసులు ఆకాశ గాములైన పక్షులు, స్త్రీలతో కూడి ధ్రువ స్థానంలో ఉన్న సప్తఋషులు మరీచి, పులహా, పులస్త్య అంగిర, భృగు, సనత్కుమార, సనక సనందనాదులు, దక్షులు, జైగీషవ్యుడైన భలంధనుడు ఏకత, ద్విత, త్రిత, జాబాలి, కశ్యపులు, దుర్వాస, దుర్వినీత, కణ్వ, కాత్యాయన, దీర్ఘతపుడైన మార్కండేయుడు, శున, శేఫ, విదూరథులు, జేర్ష, సంవర్తక, చ్యవన, అత్రి, పరాశర, ద్వైపాయన, యవక్రీత. అనుజ సహితుడైన దేవరాజు, పర్వత, వృక్ష, వల్లి, పుణ్యస్థాన, ప్రజాపతి, దితి, విశ్వమాత అయిన గోవు, వాహనము, సంపూర్ణ చరాచరుడు లోకపాలకుడైన అగ్ని, పితరులు,తారలు, మేఘములు ఆకాశము, దిశలు జలములు, వేదవ్రత పరాయునులైన అనేక మంది ఋషులు, పుణ్య కీర్తనుడైన ఇంద్రునితో కూడిన దేవగణములు, వీరందరు సమస్త ఉత్పాతములు శాంతించుట కొరకు ప్రశాంత మనస్సుతో జలములతో నిన్ను అభిషేకించెదరు.

**తోయైస్త్వా మభిషిఞ్చన్తు సర్వోత్పాత నిబర్హణే**
**యధాభిషిక్తో మఘవానేతైర్ముదిత మానసై: –180**
**ఇత్యేతైశ్చార్థ కల్పైస్తు సహితై: సమరుద్గణై:**
**అభిషేకం ప్రకుర్వీత మంత్రై:రోమన్త్రై: పౌరాణి కైస్తథా –181**
**తత: శుద్ధోదకై: స్నానం యజమానస్య కారయేత్**
**వాస్తు మణ్డల మధ్యే తు బ్రహ్మస్థానే ప్రపూజయేత్ –182**
**సురూపాం పృథివీం దివ్య రూపాభరణసంయుతామ్**

**స్త్రీరూపాం ప్రమదా వేష ధారిణీం సుమనోహరామ్ –183**
**మహావ్యాహృతి పూర్వేణ పూజయేత్తాం ధరాం పున:**
**ధారయేతి చ మన్త్రేణ సమ్ప్రార్థ్య చ పున: పున: –184**

అన్ని ఉత్పాతముల నుండి శాంతిని పొందుటకు ప్రసన్నమైన మనసుతో ఇంద్రునికి అభిషేకము చేసినట్లు అర్థ జ్ఞానులైన దేవగణముల నామములు తీసుకొని మరుద్గణ సహితముగా పురాణ మంత్రములతో అభిషేకించవలెను. తరువాత శుద్ధజలముతో యజమానికి స్నానము చేయించవలెను. వాస్తు మండల మధ్య స్థానములో సుందరమైన స్త్రీ వేషధారియైన భూషణములతో మనోహరమైన రూపము కలిగిన భూమిని ధ్యానించాలి. మహావ్యాహృతి పూర్వకముగా మంత్రములతో పూజ చేసి ముందు చెప్పబోవు మంత్రములతో పలుమార్లు

ప్రార్థన చేయవలెను.

**సర్వదేవమయం వాస్తు వాస్తు దేవమయమ పరమ్**

**తత: స్వనామ మన్త్రేణ ధ్యాత్వా తత్ర చ పూజయేత్ –185**

**తతశ్చతుర్ముఖం దేవం ప్రజేశం చాహ్వయేత్తత:**

**గన్ధాదిభిశ్చ తం పూజ్య ప్రణమ్య చ పున: పున: –186**

వాస్తువు సర్వదేవతా స్వరూపము, పరమేశ్వరుదు వాస్తు దేవతామయుదు. అందువలన వాస్తు పురుషుని ధ్యాన మంత్రములతో పూజించవలెను. తరువాత చతుర్ముఖుడైన బ్రహ్మను పూజించవలెను. గంధాదులతో అతనిని పూజించి అనేక మార్లు ప్రణామములు చేయవలెను.

**11. ప్రార్థనా మంత్రము**

**వాస్తు పురుష నమస్తేఽస్తు భూశయ్యాభి రత ప్రభో**

**మద్గృహే ధనధాన్యాది సమృద్ధిం కురు సర్వదా –187**

**వాచయిత్వా తత: స్వస్తి కర్కష్ఠం పరిగృహ్యాచ**

**సూత్రమార్గేణ తోయస్య ధారాం ప్రదక్షిణేన చ –188**

**పాతయేత్తేన మార్గేణ సర్వ బీజాని చైవ హి**

**సర్వబీజైర్జలైరేవ తన్మార్గేణాపి సంచరేత్ –189**

**ఇతి వాస్తు విధానన్తు కృత్వా తాం స్నానమన్డపాత్**

**సమానీయ శిలాం తత్ర సూత్రధారో గుణాన్విత: –190**

**తత్ర దిక్సాధనం కుర్యాత్ గృహ మధ్యే సుసాధితే**

ఓ వాస్తు పురుషుడా! నీకు నమస్కారము. భూతశయ్యాభిరతుడవైన ఓ ప్రభో! నాగృహములో ధనధాన్యాది సమృద్ధిని కలుగజేయుము. దీని తరువాత స్వస్తి వచనములను పలుకుతు చెంబుతో జలమును తీసుకొని యజమాని సూత్ర మార్గమున ప్రదక్షిణ క్రమములో జలమును భూమిపై పోయవలెను. అదే మార్గములో అన్ని రకముల విత్తనములను చల్లుతు అదే మార్గములో యజమాని నడవవలెను. ఈ విధముగా వాస్తు విధానమునుసరించి సద్గుణుడైన సూత్రధారుదు శిలను శిలా మండపము నుండి తెచ్చి, గృహమధ్యములో దిశాసాధన చేసి శిలాస్థాపన స్థానమును నిశ్చయించవలెను.

**[illegible]**

**ఖనిత్వా కోణభాగేతు [illegible] విశేషత: –191**

నాభి మాత్రే తథా గర్తే శిలానాం స్థాపనం శుభమ్ -192
సూత్రచ్ఛేదే భవేన్మృత్యు: కీలే చార్వాఙ్ముఖే గద:
స్కన్ధాచ్యుతే శిరోరోగ: కరాత్గృహపతే క్షయ: -193

గృహేశస్థపతీనాంచ స్మృతిలోపో ఽథ మృత్యుద:
భగ్నే కీర్తివధ: కుమ్భే కుమ్భస్యోత్సర్గవర్జితే -194

ఈశాన్య దిశ నుండి క్రమముగా బంగారపు పారతో కోణ భాగములో విశేషించి మధ్యభాగములో త్రవ్వి నాభిపర్యంతము గోతిలో శిలాస్థాపన చేసిన శుభము కలుగును. సూత్రము (తాడు) తెగిన మృత్యువు, పాతిన కర్ర అధోముఖమైన వ్యాధి,స్కంధముల నుండి జారిన శిరోరోగము, చేతిలో నుండి క్రిందకి పడిన యజమానికి మృత్యువు కలుగును. గృహయజమాని స్థపతులు స్మృతిని కోల్పోయిన మృత్యువు కలుగును. వదలి పెట్టుటకు ముందుగానే కుంభము పగిలిన కులకీర్తి నాశనమగును.

**12. శుభా శుభా శకున విచారము**

సూత్రే ప్రసార్యమాణే తు గర్దభోయది రౌతి చేత్
తత్రాస్థి శల్యం జానీయాచ్ఛ్వశృగాలాదిలంఘితమ్ -195
రవిదీప్తా దిశా యాతు తత్ర చేత్పురుషో రవ:
సంస్పృష్టాఙ్గ సమానే చ తస్మిన్ శల్యం వినిర్దిశేత్ -196
శిలాదిన్యాసకాలే తు వాశన్తే ద్విరదాదయ:
తస్మింస్తద్దేహ సమ్భూతమస్థి శల్యం వినిర్దిశేత్ -197

కుబ్జం వామనకం భిక్షుం వైద్యం రోగాతురానపి
దర్శనం సూత్ర కాలే తు వర్జ యేచ్ఛ్రియమిచ్ఛతా -198
శ్రుతౌ హుల హులానాం చ మేఘానాం గర్జితేన చ
గర్జతా మపి సింహానాం స్వనితం ధనదం భవేత్ -199
సూత్రే ప్రసార్యమాణేతు దీప్తోఽగ్నిర్యది దృశ్యతే
పురుషో ఘోటకారూఢో భవేద్రాజ్యమకణ్టకమ్ -200

సూత్రముతో కొలత చేయు సమయములో గాడిద ధ్వని చేసినచో ఆస్థలములో శల్యము (ఎముక) లున్నవని గుర్తించవలెను. సూర్యుడున్న దిశలో పక్షి కఠోర శబ్దము చేసిన సమయములో సూత్రము శరీరములో ఏ అంగమునకు తగులునో ఆప్రదేశములో

శల్యములుండును. శిలాస్థాపన సమయములో ఏనుగు మొదలైనవి శబ్దము చేసిన, ఆసమయములో వాస్తువు యొక్క అంగవిభాగములో శల్యములున్నవని గుర్తించవలెను. గూనివాడు, పొట్టివాడు, బికారి, వైద్యుడు రోగి సూత్రము విస్తరించే సమయములో కనబడిన

అశుభము కలుగును. బడ బడ శబ్దము వినునపుడు మేఘమ్ము, సింహ గర్జనలు వినబడినపుడు, ధనలాభము కలుగును. సూత్ర ప్రసారణ సమయములో మండుతున్న అగ్ని కనబడిన, గుర్రపు స్వారి చేస్తున్న పురుషుడు కనబడిన రాజ్యము నిష్కంటకమగును.

**శఙ్ఖతూర్యాది నిర్ఘోషే వాస్తు భిర్విపులం గృహమ్**
**యోషితాం కన్యకానాం చ క్రీడనం విత్తవర్ధనమ్ -201**
**ప్రారమ్భే చ శుభా గేహగోపనే మృత్యురోగదా**
**స్తమ్భాద్యా రోపణే మధ్యా ప్రదేశే వృష్టి రుత్తమా -202**

**[illegible] -203**
**ఛత్రధ్వజ పతాకానాం దర్శనే నిధిసమ్భవ:**
**పూర్ణకుమ్భే తు సమ్ప్రాప్తి: స్థైర్యం కలకలధ్వనౌ -204**
**గృహకోణేషు సర్వేషు పూజాం కృత్వా విధానత:**
**ఈశానమాధిత: కృత్వా ప్రాదక్షిణ్యేన విన్యసేత్ -205**
**అనేనైవ విధానేన స్తమ్భ ద్వారాది రోపణమ్**
**వాస్తు విద్యా విధానం తు కారయేత్సుసమాహిత: -206**

శంఖ తూర్యాది ధ్వనులైన గృహములో వస్తువులు నిండిఉండును. స్త్రీలు కన్యలు, ఆటలు ఆడుతున్నట్లు కనబడిన ధనవృద్ధి జరుగును. గృహారంభ సమయములో పై శకునములు శుభమును,గృహము బాగుచేయు సమయములో మృత్యురోగములను కలిగించును. స్తంభ స్థాపన సమయములో కనబడిన మధ్యమ వృష్టి (వర్షము) గృహప్రవేశ సమయములోకనబడినఉత్తమ వృష్టి కలుగును. కాష్ఠచేదన (కర్రను నరుకుట) సమయములో కనబడిన దు:ఖము, శోఖము భయము కలుగును. భూమి పరీక్ష చేయు సమయములో కనిపించిన శుభము కలుగదు. ఛత్రము (గొడుగు) ధ్వజము, పతాకము కనబడిన నిధి దొరికే అవకాశముండును.

పూర్ణ కుంభము కనబడిన లాభము కలకల శబ్దమైన స్థిరత్వము కలుగును. గృహము యొక్క కోణములలో విధిననుసరించి పూజచేసి ఈశాన్య కోణమునుండి ప్రారంభించి ప్రదక్షిణ

క్రమములో శిలాన్యాసము చేయవలెను. ఇదే విధముగా స్తంభములు ద్వారములు స్థాపించ వలెను.వాస్తు విద్యావిధానమును సుఖమును కోరి చేయవలెను.

### 13. శిలా స్వరూప విచారము

**నన్దా భద్రా జయా రిక్తా పూర్ణానామ్నీ యథాక్రమమ్**
**నన్దాయాం పద్మమాలిఖ్య భద్రే సింహాసనం తథా** **–207**

**జయాయాం తోరణం ఛత్రే రిక్తాయాం కూర్మమేవచ**

**పూర్ణాయాం చ చతుర్బాహుం విష్ణుం సంలేఖయేద్ బుధ:** **–208**

**ఓం భూర్భువ: స్వరితి తథా సర్వానావాహనం స్మృతమ్**

**బ్రహ్మా విష్ణుశ్చ రుద్రశ్చ ఈశానశ్చ సదాశివ:** **–209**

**ఏతేపఞ్చైవ పఞ్చేషు భూతానావాహయేత్ పున:**

**స్నపనే చ తత: కుర్యాద్విధి దృష్టేన కర్మణా** **–210**

నంద, భద్ర, జయ, రిక్త, పూర్ణ – ఇవి ఐదు శిలల పేర్లు. నంద శిలలో కమల చిహ్నము, భద్రశిలలో సింహాసనము, రిక్తశిలలో కూర్మ (తాబేలు) చిహ్నము, జయశిలలో తోరణ చిహ్నము, పూర్ణ శిలలో చతుర్భుజుడైన విష్ణుచిహ్నము లిఖించాలి. తరువాత **'భూర్భువస్వ:** అను మంత్రమును చదివి సర్వులను ఆవాహనము చేయాలి. బ్రహ్మ, విష్ణువు, రుద్రుడు, ఈశానుడు సదాశివుడు వీరిని ఆవాహనము చేయాలి. ఐదుగురి స్థానములో భూతములను ఆవాహనము చేసి విధి విధానముతో శిలలకు స్నానము చేయించాలి.

**పఞ్చభి: కలశైర్యుక్తా స్తాసాం నామాన్యత: శృణు**
**పద్మం చైవ మహాపద్మం శఙ్ఖం చ విజయం తథా** **–211**

**పఞ్చమం సర్వతోభద్రం మన్త్రేణావహయేత్తు తమ్**

**అగ్నిర్మూర్ధేతి చ మృదా యజ్ఞా యజ్ఞేతి వారుణై:** **–212**

**అశ్వత్థేతి కషాయేణ పల్లవేన జలేన చ**

**గాయత్ర్యాచ గవాం మూత్రైర్గన్ధద్వారేతి గోమయై:** **–213**

**ఆప్యాయస్వేతి క్షీరేణ దధి క్రాణ్ణేతి వై దధి**

**ఘృతవత్యేతి ఘృతేనైవ [illegible] షయేత్** **–214**

**దేవస్య త్వేతి చ కుశై: కాణ్డాత్ కాణ్డాశ్చ దుర్వయా** **-215**

కలశముల నామములు క్రమముగా **పద్మము మహాపద్మము శంఖము విజయము సర్వతోభద్రము** మంత్రములతో వీటిని ఆవాహనము చేయవలెను. **అగ్ని మూర్ధ** మంత్రమును

చదివి మట్టితో, **యజ్ఞాయజ్ఞా** మంత్రమును చదివి జలముతో, అశ్వర్థ మంత్రమును చదివి కషాయముతో పత్రముల జలముతో, గాయత్రి మంత్రము చదివి ఆవుపేడతో, **ఆపాయస్వ** మంత్రము చదివి పాలతో, **దధిక్రావ్ణో** మంత్రమును చదివి పెరుగుతో, **ఘృతవర్తీతి** మంత్రమును చదివి నేతితో, **మధువాతేతి** మంత్రమును చదివి మధువుతో, **పయ: పృథివ్యామితి** మంత్రమును చదివి పంచగవ్యములతో **దేవస్యత్వేతి** మంత్రమును చదివి కుశలతో (ధర్భలు), **కాణ్డాత్** మంత్రమును చదివి దూర్వాజలముతో అభిషేకము చేయవలెను.

**గన్ధ ద్వారేతి గన్ధేన పఞ్చగవ్యేన వై తథా**

**యా ఓషధీరోషధీభిర్యా: ఫలినీతి ఫలోదకై:** **-216**
**నమస్తేతి వృషశృఙ్గమృదా దాన్యమసీతి చ**

**ధ్యన్యాదీఞ్చిద్రమితి చ కలశేన తథైవ చ** **-217**

**ఓషధయ ఇత్యక్షతైశ్చ యవోఽసీతి యవోదకై:**

**తిలోఽసీతి తిలై:పఞ్చ నద్యేతి చ నదీజలై:** **-218**

**ఇయం మే గఙ్గేతి చ తథా తీర్థానాముదకేన చ**

**నమోఽస్తు రుద్రేభ్యో మృదా నగదన్తి సముద్భవాత్** **-219**

**[illegible] మిశ్రయా** **-220**
**[illegible] సువర్ణోదకసమ్భవై:**

**రూపేణేతి రౌప్యేణ పదస్యాయేతి వస్త్రజై:**

**సంస్నాప్య తీర్థ పయసా తత: శుద్ధోదకేన చ** **-221**

**సమ్మార్జ్య శుభ్ర వస్త్రేణ గన్ధే నాలిప్య సర్వత:**

**బ్రహ్మాదీన్ పూజమేత్తత్ర నామమన్త్రేణ వా తథా** **-222**

**ఉపచారై: షోడశ భిర్మూలమధ్యశిర: స్వపి**

గంధద్వా[illegible] ఓషధి మంత్రమును, [illegible] **-223**

ఔషధములతో కూడిన జలముతో ఫలినీ మంత్రమును, ఫలములు ఉదకములతో **మనస్తే రుద్ర** మంత్రమును, వృషశృంగ (ఎద్దు కొమ్ము) జలముతో **ధాన్యమశీతి** మంత్రమును, కలశజలముతో **ఓషధవా** మంత్రమును, అక్షతల జలముతో **యవో౽శీతి** మంత్రమును, యవోదకముతో (యవలతో కూడిన నీరు) **తిలో౽సీతి** మంత్రమును, తిలోదకముతో (నువ్వులనీటితో) **పంచనద్య:** మంత్రమును, నదీజలముతో **ఇయం మే గంగేతి** మంత్రమును, తీర్థ జలముతో **నమో౽స్తు రుద్రేభ్యో** మంత్రమును, పర్వతము ఏనుగు శాలలందున్న మట్టితో కూడిన జలముతో **స్యోనాం పృథివీం** మంత్రమును, మెత్తని తేనె కలిపిన మట్టితో కూడిన జలముతో హిరణ్యగర్భ మంత్రమును, స్వర్ణ జలముతో **రూపేనేతి** మంత్రమును, వెండితో కూడిన జలముతో **పదస్యయా** మంత్రమును, వస్త్రముతో కూడిన జలముతో తీర్థ జలముతో స్నానము చేయించి మరల శుద్ధ జలముతో స్నానము చేయించి మంచి వస్త్రముతో తుడిచి చందనము పట్టించి బ్రహ్మాది దేవతల మంత్రములతో శిలకు పూజచేసి షోడశోపచారాలతో మూలము, మధ్యభాగము, శిరోభాగమున పూజను చేసి వేదమంత్రములతో అభిషేకము చేయవలెను.

**ఆబ్రహ్మన్నితి నన్దాయాం భద్రం కర్ణేతి వై తథా**
**జాత వేదసేతి తథా యమాయ త్వేతి మన్త్రకై: –224**
**పూర్ణాదర్వేతి పూర్ణాయాం క్రమేణాపి సమాచరేత్**
**మూలమధ్యేపి చ తథా నామ భిర్త్స్యమన్త్రకై: –225**

**బ్రహ్మజజ్ఞానమితి చ విష్ణోరరాటమేవచ**
**నమస్తే రుద్ర ఇతిచ ఇమాం దేవీ సంజపేత్ –226**
**శీర్షే చావాహనం కార్యం తద్విష్ణో: పరమం పదమ్**
**ఇదం విష్ణుర్విచక్రమే త్రేధా నిదధే పదమ్ –227**
**సమఖ్యే దేవ్యా ధియా ఇతి చ త్ర్యమ్బకం యజామహేతిచ**
**మూర్ధానం దివేత్యృచయా సమ్పూజ్య చ యథావిధి –228**
**తేభ్యో హిరణ్యం దత్వా చ వస్త్రాల ఙ్కారవాససీ**

ఆబ్రహ్మన్నితి ... మంత్రములతో క్రమముగా నంద, భద్ర, –229

జయ, రిక్త శిలలకు స్నానము చేయించాలి. **పూర్ణాదర్వీత్యాది** మంత్రముతో పూర్ణ కు మూల మధ్యమ స్థానములలో మంత్రపూర్వకముగా స్నానము చేయించాలి. తరువాత **బ్రహ్మజజ్ఞాన విష్ణోరరాట్, నమస్తే రుద్ర, ఇమం దేవా** మంత్రములను జపించాలి. **తద్విష్ణోపరమం పదమ్**

**ఇదం విష్ణుర్వి చక్రమే త్రేధా నిదధే పదమ్** మంత్రముతో విష్ణువు శిరస్సుపై ఆవాహన చేయాలి. **సమిఖ్యే దేవ్యాధియా త్ర్యంబకం యజామహేతి** మంత్రముతో శివుని ఆవాహన చేసి విధి పూర్వకముగా పూజచేయాలి.స్వర్ణ వస్త్ర అభరణముల నిచ్చు పుణ్యాశ్లోకములను జపిస్తూ శిలన్యాసమును చేయాలి.

**తతస్తు లగ్నే సంప్రాప్తే పంచవాద్యాని వాదయేత్**
**నన్దాం ప్రగృహ్య చ శిలాం తత్రాధారశిలాం న్యసేత్** **-230**
**తత్రోపరి న్యసే త్సప్త కలశం మన్త్ర మన్త్రితమ్**

**సర్వౌషధి జలోపేతం పారదాజ్యమధూప్లుతమ్** **-231**
**పిహితం రత్నగర్భం చ తేజోరాశిభిరన్వితమ్**
**సదాశివస్వరూపీ చ ధ్యాత్వా పఞ్చోప చారకైః** **-232**
**సమ్పూజ్య దీపం విన్యస్య వామభాగేఽధ గర్త్తకే:**
**తత్రోపరి న్యసేన్నన్దాం సమ్పూజ్య చ యథావిధి** **-233**
**నాభిర్మేతిచ మన్త్రేణ స్థిరోభవేతి వై తథా**
**ప్రార్థనాం చ తత: కుర్యాదాగమోక్తేన మన్త్రవిత్** **-234**

తరువాత శుభలగ్నములో పంచ విధములైన వాద్యములను ప్రయోగించవలెను. పుణ్యాహ వచనములతో ఆధారశిలను స్థాపించవలెను. మంత్రోచ్ఛారణ చేస్తు కలశముతో ఔషధిజలము, పాదరసము, నెయ్యి, మధువు నుంచి స్థాపన చేయవలెను. కలశములో రత్నములు వేసి శివధ్యానము చేసి స్థాపన చేయవలెను. మరల పూజచేసి గోతిలో వామభాగములో దీపముంచి పైన నందనామక శిలను పంచోపచారములతో పూజచేయవలెను. **నాభిర్మేతి** మంత్రమును చదువుతు ఆగమోక్త ప్రకారముగా పూజచేయవలెను.

**నన్దేత్వం నన్దినీం పుంసాం త్వామత్ర స్థాపయామ్యహమ్**

[illegible] **-235**

అస్మిన్ రక్షా త్వయా కార్యా ప్రాసాదే యత్నతో మమ -236

మహాపద్మం న్యసేత్తత్ర పూజయే ద్రత్న గర్భితమ్

తత్ర భద్రాం చ సంస్థాప్య పూజయేన్నామమన్త్రకై: -237

భద్రంకర్ణేతి ఋచయా స్థాపయేద్వారుణేస్తథా

భద్రేత్వం సర్వదా భద్రం లోకానాం కురు కాశ్యపి -238

ఆయుర్దా కామదా దేవి సుఖదా చ సదా భవ

త్వామత్ర స్థాపయామ్యద్యగృహేఽ స్మిన్ భద్రదాయిని -239

ఓ నందుడా ! నీవు పురుషులకు ఆనందము కలిగించువాడవు. నేను నిన్ను ఇక్కడ స్థాపించెదను. చంద్రసూర్యులు, తారాగణములున్నంత వరకు ఈప్రాసాదములో నిలిచి ఉండుము. ఓ నందినీ! ఓ దేవవాసిని ఆయుస్సును లక్ష్మిని ఇమ్ము. ఈ ప్రాసాదమును

ప్రయత్నముతో రక్షింపుము. రత్నగర్భితమైన మహాపద్మశిలనుంచి పూజించవలెను. అక్కడ

భద్రశిలనుంచి మంత్రముతో పూజించవలెను. భద్రేకర్ణేతి మంత్రముతో లేక వరుణ మంత్రములతో స్థాపన చేసి భద్రేత్వం సర్వదా మంత్రముతో ప్రార్థన చేయవలెను. ఓ భద్రా ! నీవు లోకకల్యాణము కలిగించుము. ఓ దేవీ! నీవు ఆయువు, కోరికలు సుఖమును ఎల్లప్పుడు ఇచ్చెదవుగాక. ఓ భద్రదాయినీ నిన్ను ఈ గృహములో ఈరోజున స్థాపన చేయుచున్నాను.

ఆధారోపరి విన్యస్య కలశం శఙ్ఖసంజ్ఞకమ్

కోణే షట్సు యజ్ఞే విధివజ్జయాం సంస్థాపయేత్తత: -240

గర్గగోత్ర సముద్భూతాం త్రినేత్రాం చతుర్భుజామ్

ప్రాసాదే స్థాపయామ్యద్య జయాం చారు విలోచనామ్ -241

నిత్యం జయాయ భూత్యై చ స్వామినో భవ భార్గవి

జాతవేదసేతి మన్త్రేణ పూర్వక్తేన చ మన్త్రత: -242

ఆధారోపరి విన్యస్య విజయం కలశం తత:

రిక్తాం సంస్థాపయే త్తత్ర మన్త్రేణానేన మన్త్రవిత్ -243

[illegible] -244

## ఐదవ అధ్యాయము

కోణములో ఆధార శిలపైన శంఖ నామమున్న కలశముంచి విధి పూర్వకముగా పూజ చేసి జయనామము కలిగిన శిలను స్థాపించి పూజ చేయవలెను. గర్గగోత్రములో ఉత్పన్నమైన త్రినేత్రా! చతుర్భుజీ! సుందర నేత్రము కలిగినది అయిన జయను ఈ

ప్రాసాదములో ఈ రోజు స్థాపన చేయుచున్నాము. ఓ భార్గవా! నీవు ఎల్లప్పుడు గృహస్వామికి జయము కలిగించేవాడవు. జాతవేదస మంత్రముతో పూర్వోక్త మంత్రముతో విజయనామ కలశముపై రిక్తనామక శిలను మంత్ర సహితముగా స్థాపన చేయవలెను. **త్ర్యంబకం యజామహేతి** మంత్రముతో సదాశివుని ధ్యానము చేసి మరియు వరుణ మంత్రముతో రిర్తహారిణియైన రిక్తను స్థాపన చేసి ప్రార్థించవలెను.

**రిక్తే త్వం రిక్తదోషఘ్నే సిద్ధిముక్తిప్రదే శుభే**
**సర్వదా సర్వదోషఘ్ని తిష్ఠాస్మి తత్ర నన్దిని –245**
**ఆధారే విన్యసేన్మధ్యే సర్వతోభద్రసంజ్ఞకమ్**
**పూర్ణ రత్నాన్వితం పుష్టం సర్వమన్త్రాభిమన్త్రితమ్ –246**
**తాం చ సమ్పూజ్య విధివత్ ధ్యాత్వా తత్ర సదాశివమ్**
**తత్రోపరి న్యసేత్పూర్ణం పూర్ణానన్దప్రదాయినీమ్ –247**
**పూర్ణే త్వం సర్వదా పూర్ణం లోకానాం కురు కాశ్యపి**
**ఆయుర్దా కామదా దేవి ధనదా సుతదా తథా –248**
**గృహధారా వాస్తుమయీ వాస్తుదీపేన సంయుతా**
**త్వామృతే నాస్తి జగతామాధారశ్చ జగత్ప్రియే –248**

ఓ రిక్తా, నీవు రిక్తదోషమును దూరము చేయుదానవు. ఓశివా నీవు సిద్ధి మరియు ముక్తి దాతవు. సర్వదోషములను నాశనము చేయువాడవు. ఓ నందిని ఈ స్థానములో నీవు ఎల్లప్పుడు ఉండుము. తిరిగి మధ్యలో ఆధార శిలను ఉంచి దాని మధ్యలో రత్నములతో కూడిన సర్వతో భద్ర కలశమును ఉంచి విధిపూర్వకముగా పూజించి సదాశివుని ధ్యానిస్తు దానిపై ఆనందము నిచ్చు పూర్ణ నామమున్న శిలనుంచి పూజించవలెను. **ఓ పూర్ణా! ఓకాశ్యపీ, నీవు సర్వదా పుత్రులను ఇచ్చేదానవు. నీవు గృహమునకు ఆధారమైన వాస్తు పురుషుడవు. వాస్తు దీపముతో కూడినవాడవు. ఓ జగత్ప్రియా నీవు లేనిచో జగత్తుకు ఆధారము లేదు.**

**పూర్ణాదర్వీతి మన్త్రేణ [illegible] మే దేవేతి వై తథా –250**
**మూర్ధానస్ద్వేతి [illegible] తథా శాన్తిమన్త్రైస్థాపయేచ్చ**

సహస్రశీర్షేతి షోఢశభిరగ్నిమీలేతి వై తథా -251

ఇషే త్వోర్జేత్యగ్న ఆపదితి తథా పున:పున:

శన్నోదేవీతి మన్త్రేణ స్థాపయేత్ప్రయత: శుచి: -252

మృదాదినా దృఢీకృత్య ప్రదక్షిణ్యేన సర్వత:

ఈశానాది క్రమేణైవ స్థాప్యా సర్వార్థసిద్ధయే -253

ఆగ్నేయియా చైవ వర్ణానామాగ్నేయాది క్రమేణ చ

సర్వేషామపి వర్ణానాం కేచిదిచ్ఛన్తి సూరయ: -254

**పూర్ణాదర్వీతి** మంత్రముతో **ఇమం మే దేవేతి** మంత్రముతో **మూర్ధా నన్దివేతి** మంత్రముతో శాంతి మంత్రముతో **సహస్రశీర్షేతి** మంత్రముతో ఈ విధముగా పదహారు విధములైన మంత్రములతో మరియు **అగ్నిమీలేతి** మంత్రముతో **ఇషోత్వోర్జేత్యగ్ర** మంత్రముతో **శన్నో దేవేతి** మంత్రముతో స్థాపన చేసి ప్రార్థించాలి. తరువాత మట్టితో గోతిని పూడ్చి సర్వార్థసిద్ధి కొరకు ఈశాన్యాదిక్రమములో శిలలను స్థాపించాలి. అన్ని వర్ణములవారు అగ్నేయ కోణమునుండి శిలాస్థాపన చేయవలెనని కొందరి మతము.

## 14. విసర్జన మంత్రము

యాన్తు దేవగణాస్సర్వే పూజామాదాయ పార్థివీమ్

ఇష్టకామసమృధ్యర్థం పునరాగమనాయ చ -255

తతస్తు ప్రాఙ్ముఖో భూత్వా ఆచార్యాయ నివేదయేత్

దక్షిణాం బ్రహ్మణే దద్యాద్వస్త్రా విత్తాను సారత: -256

[illegible] తత: క్షమస్వేతి పున:పున:

గాం సవత్సాంస్వర్ణయుక్తాం తథా వాసోయుగాన్వితమ్ -257

యజ్ఞాన్తే ఆప్లుతాన్ వస్త్రానాచార్యాయ నివేదయేత్

దైవజ్ఞశ్చ తతస్తోష్య: స్థపతీన్ వైష్ణవానపి -258

దక్షిణాం చ తయోర్దద్యాత్ ఘృతచ్ఛాయాం విలోకయేత్

రక్షాబన్ధో మన్త్ర పాఠస్త్ర్యాయుషం చ సమాచరేత్ -259

[illegible] శక్తిత: -260

**శిల్పివర్గాస్తు సంతోష్య దానమానైస్తథైవ చ**
**సంప్రాప్నోతినరో లక్ష్మీంపుత్రపౌత్రధనాన్వితమ్ -261**

రాజును పూజకొరకు సమస్త దేవగణముల ఇష్ట సిద్ధి కొరకు, ఆగమనము కొరకు తీసుకొని వెళ్లవలెను. తరువాత పూర్వాభిముఖుడై యజమాని పూజా సామగ్రిని ఆచార్యునికి నివేదన చేయవలెను. తన శక్త్యానుసారము ధనమును బ్రాహ్మణులకు దక్షిణ ఇవ్వవలెను. ఉత్తరాభి ముఖముగా కూర్చున్న బ్రహ్మకు ఈ విధముగా తెలుపవలెను. "క్షమించుడు". స్వర్ణముతో స్వర్ణవస్త్రములతో అలంకరింపబడిన దూడతో కూడిన గోవును, యజ్ఞాంతములో శుభ్రవస్త్రములతో నున్న ఆచార్యునికి నివేదన చేయవలెను. తరువాత జ్యోతిష్కునికి స్థపతికి వైష్ణవునికి దక్షిణనిచ్చి సంతృప్తి పరచవలెను. నేతితో తన ముఖము యొక్క ఛాయను చూడవలెను. తరువాత రక్షాబంధన మంత్రపాఠమును త్రాయుషమును చేయవలెను. అనగా యజ్ఞపాత్రకు భస్మమును రాయవలెను. తన శక్తి సామర్థ్యముల ననుసరించి ఋత్విజులకు శిష్యులకు దక్షిణ ఇచ్చి తరువాత దీనులకు అంధులకు దక్షిణ ఇవ్వవలెను. శిల్పులకు దానము నిచ్చి గౌరవించి సంతోషపరచవలెను. ఈ విధముగా చేసిన పురుషునకు ధనము, పుత్రపౌత్రాదులు కలుగును.

**ఐదవ అధ్యాయము సమాప్తము**

# ఆరవ అధ్యాయము

## ప్రాసాద నిర్మాణం

### 1. ప్రాసాద నిర్మాణ విచారము

అథాత: సమ్ప్రవక్ష్యామి ప్రాసాదానాం విధానకమ్
దేవో రుద్రస్తథా విష్ణుర్బ్రహ్మాద్యాస్సుర సత్తమా –1
ప్రతిష్ఠాప్యా: శుభేస్థానే అన్యథా తే భయావహా
గర్తాది లక్షణా ధాత్రీ గన్ధస్వాదేన యా భవేత్ –2
వర్ణేన చ సురశ్రేష్ఠా సా మహీ సర్వకామదా
పితామహస్య పురత: కులాన్యష్టౌ తు యాని వై –3
తారయే దాత్మనా సార్థం విష్ణో ర్మన్దిరకారక:
అపి న: సత్కులే కశ్చిద్విష్ణుభక్తో భవిష్యతి –4
యే ధ్యాయన్తి సదా భక్త్యా కరిష్యామో హరేర్గృహమ్
తేషాం విలీయతే పాపం పూర్వజన్మశతోద్భవమ్ –5

ఇప్పుడు నేను ప్రాసాద నిర్మాణ విధానమును తెలియజేయుచున్నాను. రుద్రుడు, విష్ణువు, దేవతలలో ఉత్తముడైన బ్రహ్మ మున్నగు వారిని స్థాపన చేయవలెను. లేనిచో వీరందరు భయమును కలిగింతురు. గర్తా (గొయ్యి)ది లక్షణములతో కూడినది రుచికరమైనది సుగంధము కలిగినది వివిధ వర్ణములతో శ్రేష్ఠమైనది అయిన భూమి అన్ని కోరికలను తీర్చు దాత అగును. పితామహునకు పూర్వము ఎనిమిది కులములున్నవి. వారికందరికి, విష్ణువునకు మందిరము నిర్మించువాడు తరించును. కులములో ఎవరైన విష్ణుభక్తుడు విష్ణుమందిరమును నిర్మించి ఎల్లప్పుడు ధ్యానించిన అటు వంటి వానికి వంద జన్మల పాపము నష్టమగును.

### 2. దేవాలయ మహత్వము

సురవేశ్మని యావన్తో ద్విజేన్ద్రా: పరమాణవ:
తావద్వర్ష సహస్రాణి స్వర్గలోకే మహీయతే –6
ప్రాసాదే మృన్మయే పుణ్యం మయైతత్కథితం పురా
తస్మాద్దశగుణం పుణ్యం కృతే శైలమయే భవేత్ –7
తతో దశగుణం లోహే తామ్రే శతగుణం తత:

సహస్ర గుణితం రౌప్యే కనకంచ సహస్రకమ్ -08

అనన్తం ఫలమాప్నోతి రత్నాధికే మనోహరే

కనిష్ఠం మధ్యమం శ్రేష్ఠం కారయిత్వా హరేర్గృహమ్ -09

స్వర్గం చ వైష్ణవం లోకం మోక్షం చ లభతే క్రమాత్
బాల్యే చ క్రీడమానా యే పాంశు భిర్భవనం హరే: -10

వాసు దేవస్య కుర్వన్తి తేఽపి తల్లోకగామిన:

యాభూమి: శస్యతే గేహే సా ప్రాసాదవిధౌ తథా -11

యో విధిర్గృహ నిర్మాణే శిలాన్యాసస్య కర్మణి

ప్రాసాదాదిషు సంజ్ఞేయా శ్చతస్రస్తు శిలాస్తథా -12

ఓ ద్విజేంద్రా ! దేవాలయములో ఎన్ని పరమాణువులుండునో అన్ని వేల సంవత్సరములు స్వర్గలోక నివాసము కలుగును. నేను చెప్పిన పుణ్యము మట్టితో నిర్మించిన మందిరము వలన కలుగును. దాని కంటె పదిరెట్లు పుణ్యము రాతితో నిర్మించిన దేవాలయము వలన కలుగును. దాని కంటె పదిరెట్లు పుణ్యము లోహముతో నిర్మించిన మందిరము వలన కలుగును. దాని కంటె వంద రెట్లు పుణ్యము తామ్రముతో (ఇత్తడి) నిర్మించిన దేవాలయము వలన కలుగును. దాని కంటె వెయ్యి రెట్లు పుణ్యము వెండితో నిర్మించిన మందిరము వలన కలుగును. దాని కంటె వెయ్యిరెట్లు పుణ్యము బంగారముతో నిర్మించిన మందిరము వలన కలుగును. రత్నములతో నిర్మించిన మందిరము వలన అనంతమైన పుణ్యము కలుగును.

కనిష్ఠ, మధ్యమ, శ్రేష్ఠ మందిరములు నిర్మించుట వలన స్వర్గలోక, విష్ణులోక, మరియు మోక్ష ప్రాప్తి కలుగును. బాల్యంలో ఎవరైనా మట్టితో ఆడుతూ విష్ణుమందిరము నిర్మించిన విష్ణులోకమునకు వెళ్లెదరు. గృహనిర్మాణమునకు శ్రేష్ఠమైన భూమి ప్రాసాద నిర్మాణమునకు కూడా శ్రేష్ఠమైనది. గృహనిర్మాణములో శిలాన్యాస విధిని నిర్వహించు విధముగా ప్రాసాద నిర్మాణములో కూడా చేయవలెను. కాని ప్రాసాదములో నాలుగు శిలలు ఉండును.

**3. ప్రాసాద శిలాన్యాస విధి**

నన్దా భద్రా జయా పూర్ణా ఆగ్నేయాదిషు విన్యసేత్

చతుష్షష్టి పదం వాస్తు ప్రాసాదాదిషు విన్యసేత్ -13

బ్రహ్మా చతుష్పదో హ్యత్ర శేష: స్వస్వపదే స్థితా:

వాస్తు పూజా విదిశ్చాత్ర గృహస్థాపన కర్మవత్ –14

సమ్పూజ్య వాస్తుం విధివచ్ఛిలాన్యాసం తతశ్చరేత్

ఆదావేవ సమాసేన శిలా లక్షణముత్తమమ్ –15

శిలాన్యాస విధానం తు ప్రోచ్యతే తదనన్తరమ్

శిలావాప్యపి ష్టకా వాపి చతస్రో లక్షణాన్వితా: –16

ప్రాసాదాదౌ విధానేన న్యస్తవ్యా: సుమనోహరా:

చతురస్రా: సమా: కృత్వా సమన్తాద్ధస్త సమ్మితా: –17

విస్తారస్య త్రిభాగేన బాహుల్యేన సుసమ్మితా:

శిలానామిష్ట కానాంచ ప్రమాణం లక్షణం స్మృతమ్ –18

నన్దాద్యాధిష్ఠితా: జ్ఞేయా శిలా వాప్యథ వేష్టకా

శిలారూపాణ్యథో విన్ద్యాన్నన్దాద్యాశ్చేష్టకా: స్మృతా: –19

నంద, భద్ర, జయ, పూర్ణాది శిలలు ఆగ్నేయాది కోణములలో స్థాపించవలెను. ప్రాసాదములో చతుష్షష్టి వాస్తునుపయోగించవలెను. దీనిలో నాలుగు పదములకు స్వామి బ్రహ్మ అగును. మిగిలిన దేవతలు తమ తమ పదములలో ఉండును. దీనిలో కూడా వాస్తు పూజ గృహస్థాపన కర్మకు సమానముగా ఉండును. విధి ప్రకారము వాస్తు పూజ చేసి శిలాన్యాసము చేయవలెను. మొదట సంక్షిప్తముగా శిల యొక్క ఉత్తమ లక్షణములను చూడుదు. తరువాత శిలాస్థాపన విధిని తెలిపెదను. శిల గాని లేక ఇటుక గాని నాలుగు లక్షణములు కలిగి ఉండవలెను. నాలుగుప్రక్కల సమానముగా, సుందరముగా ఉండి ఒక హస్త ప్రమాణమున్న శిలను తయారుచేసి విధి విధానముగ న్యాసము చేయవలెను. పొడవులో మూడవ భాగము వెడల్పుతో శిల లేక ఇటుక ఉండవలెను. నందాది శిలలకు ఆధారముగా శిల లేక ఇటుక ఉండవలెను. మరియు నందాది శిలల రూపమును గ్రహించవలెను.

**4. శుభ శిలా లక్షణము**

సమ్పూర్ణా: సుతలా: స్నిగ్ధా: సుసమా లక్షణాన్వితా:

కుశ దూర్వాఙ్కితా ధన్యా: సధ్వజచ్ఛ త్రచామరా: –20

సకుశాస్తరణోపేతా: కూర్మమత్స్యఫలాన్వితా:

హస్తిదర్పణ వజ్రాజ్యా: ప్రశస్త ధ్వజలాఞ్ఛితా:

శస్తపక్షిమృగాబ్జాశ్చ వృషాబ్జాస్సర్వదోహితా: –21

స్వస్తికా వేదికాయుక్తా నన్దావార్తాఙ్కలాఞ్ఛితా: **–22**
పద్మాది లక్షణోపేతా: శిలా: సర్వార్థ సిద్ధిదా:
తథా గోవాజిపదాఙ్కా: శిలా ధన్యా: సుఖావహా: **–23**

శిలగాని ఇటుకగాని సమతలముతో మృధువుగా శుభలక్షణ యుక్తమైన దర్భలు దూర్వారములతో కూడి ఛత్ర ధ్వజ చామరములతో కూడి ఉండును. ధర్భలతో కూడినది, కూర్మ, మత్స్య, ఫలములతో కూడినది హస్తి(ఏనుగు) దర్పణ (అద్దము) వజ్ర చిహ్నాములతో శ్రేష్ఠమైన ద్రవ్యములతో కూడినది, శ్రేష్ఠమైన,పక్షి, మృగచిహ్నాములు, వృష చిహ్నాములు కలిగినది అయిన శిల సర్వదా హిత కరమగును. స్వస్తిక చిహ్నాములతో కూడినది నందావర్త చిహ్నాముతో కూడినది పద్మ లక్షణములతో కూడినది అయిన శిల సర్వసిద్ధులను కలిగించును. గోవు, అశ్వము చిహ్నాములు గల శిలలు సుఖమును కలిగించును.

క్రవ్యాద మృగ పాదాఙ్కా న శస్తా పక్షిణస్తథా
దిఙ్ముఖా బహుదీనాశ్చ దీర్ఘా హ్రస్వా: క్షతాన్వితా: **–24**
వివర్ణా: స్ఫుటితా భగ్నా: సంత్యాజ్యా లక్షణచ్యుతా:
ప్రశస్తప్రాణి రూపాఙ్కా: ప్రశస్తద్రవ్యలాఞ్ఛితా: **–25**
యథోక్త లక్షణోపేతా: శిలా నిత్యం సుఖావహా:

మాంసాహారులైన పక్షులు, మృగముల చరణ చిహ్నాములతో కూడినది వంకరలు కలిగినది దీనము హీనము దీర్ఘము హ్రస్వము విరిగినది అయిన శిల శ్రేష్ఠమైనది కాదు. విరుద్ధ వర్ణములతో విరిగిన, లక్షణహీనమైన శిలను వదలిపెట్టవలెను. ఏ శిలలో శ్రేష్ఠమైన ప్రాణుల రూపము,ఉత్తమ ద్రవ్యచిహ్నాము, శాస్త్రములో చెప్పబడిన శుభ లక్షణములుండునో ఆ శిల సుఖమును కలిగించును.

**5. ఇటుక లక్షణము**

ఇష్టకానాం సమాసేన లక్షణం శృణు సామ్ప్రతమ్ **–26**
ఏకవర్ణా: సుపక్వాశ్చ బహుజీర్ణాశ్చ వర్జితా:
అప్యఙ్గారాన్వితా నేష్టా: కృష్ణవర్ణాసశర్కరా: **–27**
భగ్నాశ్చ విభ్రమైర్హీనా వర్జనీయా: ప్రయత్నత:

షుష్టమ్మాణా రక్తవర్ణాశ్చతురస్రా మనోరమా: **–28**
నస్సద్యా గృహమానేషు అఙ్గకై: పరికల్పితా:

**శిలన్యాస: ప్రకర్తవ్య: ప్రాసాదే తు శిలామయే** **–29**

**ఇష్టకానాం తు విన్యాస: ప్రాసాదే చేష్టకామయే**

**తస్యా: పీఠం ప్రకుర్వీత తావదేవ ప్రమాణత:** **–30**

ఇటుకల లక్షణములు సంక్షిప్తముగా వినుము. ఒకే వర్ణము కలిగిన బాగుగా కాలిన ఇటుక శ్రేష్ఠమైనది. పురాతనమైన బలహీనమైన ఇటుకను వదిలి పెట్టవలెను. అంగార (ఎరుపు) వర్ణముతో కూడిన లేక నల్లని వర్ణము కలిగిన ఇటుక శ్రేష్ఠమైనది కాదు. విరిగిన ఎత్తు పల్లముగా ఉన్న ఇటుకలను వదలి పెట్టవలెను. శ్రేష్ఠమైన ప్రమాణము కలిగి రక్త వర్ణముతో నాలుగు కోణములు సమానముగా ఉన్న ఇటుక శ్రేష్ఠమైనది. నందాది శిలల ప్రమాణమును గృహ ప్రమాణము ననుసరించి అంగుళముల కొలతను గ్రహించాలి. ఇటుకలతో నిర్మించు గృహమునకు ఇటుకలతో శిలాన్యాసము చేయాలి. దాని కనుగుణంగా పీఠ ప్రమాణమును తయారు చేయాలి.

**ఆధారనామా తు శిలా సుదృఢా సుమనోహరా**

**శైలజే శైలజ: పీఠ శ్చేష్టకే చేష్టక: స్మృత:** **–31**

**శిలాన్యాసాదికో భద్రే మూల పాదో విధీయతే**

**గర్తాం విధాయ కోణేషు చతుర్వేది సమన్వితాన్** **–32**

**తత్రోపరి చ శుక్లానాం తణ్డులానాం చ పూరణమ్**

**ఆగ్నేయాది క్రమేణైవ తాసాం స్థానాని కల్పయేత్** **–33**

ఆధారశిల దృఢము సుందరమైనదై ఉండాలి. రాతితో నిర్మించు గృహమునకు రాతి శిలను,ఇటుకలతో నిర్మించు గృహమునకు ఇటుకలతో తయారుచేసిన శిలను ఉపయోగించాలి. భద్ర నామకమందిరములో నిర్మించు శిలాన్యాసమును మూల పాదమని అందురు. నాలుగు దిశలలో గోతులలో వేదికను నిర్మించి వాటిపై తెల్లని బియ్యమును నింపి ఆగ్నేయాది క్రమములో వాటి స్థానమును కల్పన చేయవలెను.

**తత్రధారా శిలాం న్యస్య స్థిరో భవేతి మన్త్రత:**

**ప్రతిష్ఠాప్య చతుర్ష్వేవ కోణేషు చ నిధాయ చ** **–34**

**తేషాం క్రమేణ తన్మధ్యే కలశం స్థాపయేత్ క్రమాత్**

**షడ్భుశ్చైవ మహో షడ్భుః శఙ్ఖో మకరకసదా** **–35**

**చత్వార: కలశా హ్యేతే దివ్య మన్త్రేణ మన్త్రితా:**

**పల్లవై: సర్వగన్ధైశ్చ సర్వౌషధిభిరన్వితా:** **-36**

**రత్నై: సముద్రజైర్యుక్తాశ్చాష్టధాతుభిరన్వితా:**

**పుణ్య తీర్థోదకైర్యుక్తా: కృత్వోదుమ్బరసమ్భవా:** **-37**

**తత్రోపరి న్యసేన్నన్దాం సులగ్నే చ శుభేదినే**
**సంస్నాప్య పూర్ణతోయేనాస్త్రాయ ఫడితి మన్త్రత:** **-38**

గోతిలో ఆధార శిలను ఉంచి **స్థిరోభవ** మంత్రముతో నాలుగు కోణములలో శిలాస్థాపన చేయవలెను. క్రమముగా ఆధార శిలల మధ్యలో **పద్మము, మహాపద్మము, శంఖము, మకరము** (మొసలి) పేర్లు కలిగిన కలశములను స్థాపన చేయవలెను. ఈ నాలుగు కలశములను మంత్రములచే అభిమంత్రించి వాటిపై పంచ పల్లవములు, పంచగంధములు సర్వౌషధములు, సముద్రములో దొరుకు ముత్యములు, రత్నములు అష్టధాతువులు, తీర్థజలములు, మేడి ఆకులనుంచవలెను. కలశముపై శుభదినము శుభలగ్నములో నందనామక శిలను పుణ్యజలములచే స్నానము చేయించి **అస్త్రాయఫట్** అను మంత్రముతో స్థాపన చేయవలెను.

**పున:స్నాత్వాథ మన్త్రేణ సమ్మార్జ్య పరిపూరయేత్**

**ఓం నన్దాయై నమో గన్ధా ద్యుపచారాన్ ప్రదాపయేత్** **-39**

**గీతవాది త్రఘోషేణ వేదధ్వని యుతేన చ**

**ప్రాగుత్తర శిరస్కాం తాం స్థాపయేత్ ప్రయత: శుచి:** **-40**

**తతోఽ స్త్రతోయం సంగృహ్య ఫడితి పూజయేత్పున:**

**దివ్యరూపాం సువర్ణాభాం సర్వాభరణ భూషితామ్** **-41**

**సర్వలక్షణసమ్పూర్ణాం పరితుష్టాం స్మితాననామ్**
**ధ్యాత్వా స్వమన్త్ర ముచ్చార్య ప్రణమ్య చ పున: పున:** **-42**

**ఆవాహయేత్తతో నన్దాం మన్త్రైర్వైదిక తాన్త్రికై:**

**సమ్పూజయేత్పునస్తాం చ వస్త్ర గన్ధాది నామత:** **-43**

**ధూపయిత్వాథ సామాన్య ముద్రాం వధ్వాథ మన్త్రవిత్**

**కల్పయేచ్చైవ నైవేద్యం దధి మాంసాది సంయుతమ్** **-44**

తరువాత స్నాన మంత్రములతో సమ్మార్జనము చేసి **ఓం నందాయై నమ:** మంత్రమును చదివి గంధాద్యులతో పూజించవలెను. తరువాత మంగళగీతములు వాద్యములు వేద మంత్రధ్వనులతో పూర్వ దిశ లేక ఉత్తరదిశలకు శిరస్సు నుంచి ప్రణామము చేసి శిలాస్థాపన

యుక్తమైనది ప్రసన్నమైనది అయిన శిలను ధ్యానించి ఆశిలకు సంబంధించిన మంత్రములతో పలుమార్లు నమస్కారములు చేయవలెను.

తరువాత వైదిక మంత్రములతో నంద నామక శిలను ఆవాహన చేసి వస్త్ర గంధాదులతో అష్టగంధముల ధూపములతో పూజించి మంత్రజ్ఞుడు సామాన్య ముద్రతో పెరుగు మాంసములను నివేదన చేయవలెను.

**నన్దాయై నమ ఏహ్యేతి పూజయేచ్ఛుద్ధమానస:**
**ఓం నన్దేత్వం నన్దినీ పుంసాం త్వామత్ర స్థాపయామ్యహమ్ -45**
**ప్రాసాదే తిష్ఠ సంహృష్టా యావద్వై చన్ద్ర తారకమ్**
**ఆయుష్కామం శ్రియం నన్దే దదాసి త్వం సదానృణామ్ -46**
**అస్మిన్ రక్షా త్వయా కార్యా ప్రాసాదే యత్నత; సదా**
**ఇతి మన్త్రం సముచ్చార్య ఆగ్నేయే తు తతః పరమ్ -47**

“ఓం నన్దే! నీవు మనుష్యులకు ఆనందము కలిగించుదానవు నిన్ను ఈ స్థలములో స్థాపించెదను. నీవు ఈ భవనములో చంద్ర తారాగణములున్నంత వరకు స్థిరముగా ఉండుము. నీవు మనుష్యులకు ఎల్లప్పుడు ఆయువు, కోరిన కోరికలు, ధనమును ఇచ్చేదానవు. అందువలన నీవు ప్రయత్నముతో ఈ భవనమును ఎల్లప్పుడు రక్షింపుము”. అని మంత్రమును ఉచ్చరించిన తరువాత ఆశిలను ఆగ్నేయ దిశలో స్థాపించవలెను.

**భద్రాం సమ్పూజయేత్తద్వన్నామ మన్త్రేణ పూర్వవత్**
**భద్రేత్వం సర్వదా భద్ర లోకానాం కురు కాశ్యపి -48**
**ఆయుష్కామప్రదా దేవి లోకానాం చైవ సిద్ధిదా**
**నైరృత్యే స్థాపయేత్తాం చ జయాం తద్వత్ప్రపూజయేత్ -49**
**నామమన్త్రేణ పూర్వోక్తమన్త్రేణ చ తథా పున:**
**ఓం జయేత్వం సర్వదా భద్రే సన్తిష్ఠ స్థాపయామ్యహమ్ -50**
**నిత్యం జయావహా దివ్యా స్వామిన: శ్రీప్రదా భవ**
**వాయువ్యే స్థాపయేత్తాం చ జయాం సర్వార్థసిద్ధయే -51**

భద్ర నామక శిలను పూజించి పరిశుద్ధమైన మనసుతో చెప్పవలెను. **ఓ భద్రా! నీవులోకులకు ఆయువును, శుభకామన సిద్ధిని ఇచ్చేదానవు.** ఈ మంత్రమును చదివి నైరృతి దిశలో భద్రనామక శిలను స్థాపించవలెను.

## ఆరవ అధ్యాయము

తరువాత పూర్వోక్త ప్రకారముగా జయ నామకశిలకు మంత్రములతో పూజచేసి పరిశుద్ధమైన మనసుతో స్మరించవలెను. **"ఓ జయా ! నీవు సర్వదా కళ్యాణకారివి. నిన్ను స్థాపన చేయుచున్నాను. స్థిరముగా ఉండుము. గృహస్థునకు శీఘ్రముగా జయమును కలిగించుదానవు".** ఈ మంత్రమును చదివి జయ నామక శిలను సమస్త అర్థములు సిద్ధించుట కొరకు వాయువ్య దిశలో స్థాపన చేయవలెను.

**ఈశానే స్థాపయే త్పూర్ణాం పూర్వవత్సం ప్రపూజ్య చ**
**ఓం పూర్ణే త్వం తు మహా విద్యే సర్వ సందోహలక్షణే** **–52**
**సమ్పూర్ణం సర్వమేవాత్ర ప్రాసాదే కురు సర్వదా**
**శిలానామిష్టకానాం తు వాచనం తదనన్తరమ్** **–53**
**న కర్తవ్యం తు మనసా పితుస్తు శుభ మిచ్ఛతా**

**ఆచార్యాయ చ గాం దద్యాత్సవత్సాం హేమ్న సంయుతామ్** **–54**
**ఋత్విగ్భ్యో దక్షిణాం దద్యాచ్ఛిష్టేభ్యశ్చ స్వశక్తిత:**
**దైవజ్ఞం పూజయేచ్ఛక్త్యా స్థపతిం చ విశేషత:** **–55**
**బ్రాహ్మణాన్ భోజయేచ్ఛక్త్యా దీనాంధాంశ్చైవతోషయేత్**
**ఏవం వాస్తుబలిం కృత్వా భవేత్షోడశ భాగికామ్** **–56**

తరువాత పూర్ణనామ మంత్రముతో పూర్ణ శిలను పూజించి శుద్ధ మనసుతో ధ్యానించవలెను. **"ఓ పూర్ణా! నీవు మహా విద్యారూపము కలిగిన దానవు. ఈ భవనములో ఎల్లప్పుడు సర్వకార్యములకు సంపూర్ణ స్థితిని కలిగింపుము".** ఈ మంత్రమును చదివి పూర్ణనామక శిలను ఈశాన్య కోణములో స్థాపనము చేయవలెను. తరువాత ఇటుకలతో గోతిని పూడ్చవలెను. తరువాత గృహస్థునికి హితము చేయు పురుషుడు శిల మరియు ఇటుకల యొక్క స్తుతి వాక్యములను చదువవలెను. దూడతో కూడిన గోవును స్వర్ణ సహితముగా ఆచార్యునకు దాన మీయవలెను.

బ్రాహ్మణులకు శిష్టులకు యథాశక్తిగా దక్షిణ ఇచ్చి జ్యోతిష్కుని, స్థపతిని విశేషముగా పూజించవలెను. బ్రాహ్మణులకు భోజనము చేయించిన తరువాత అంధులు దీనులైన వారలకు
బ్రాహ్మణులకు శిష్టులకు యథాశక్తిగా దక్షిణ ఇచ్చి జ్యోతిష్కుని, స్థపతిని విశేషముగా పూజించవలెను. బ్రాహ్మణులకు భోజనము చేయించిన తరువాత అంధులు దీనులైన వారలకు

భోజనము పెట్టి ప్రసన్నులను చేయవలెను. ఈ విధముగా వాస్తు బలిని నిర్వహించి షోడశ భాగములతో కూడిన భవన నిర్మాణము ప్రారంభించవలెను.

**6. ప్రాసాద విభాగ లక్షణము**

**తస్య మధ్యే చతుర్భాగం తస్మిన్ గర్భం చ కారయేత్**
**భాగం ద్వాదశకం సార్థం తతస్తు పరికల్పయేత్ –57**
**చతుర్భాగేన భిత్తీనాముచ్ఛ్రాయ: స్యాత్ప్రమాణత:**
**ద్విగుణ: శిఖరోచ్ఛ్రాయోభిత్త్యుచ్ఛ్రాయాచ్చమాన: –58**
**శిరోర్ధా ర్ధస్యచార్ధేన విధేయా తు ప్రదక్షిణా**
**చతుర్దిక్షు తథా జ్ఞేయో నిర్గమేషు తథా బుధై: –59**
**గర్భ సూత్ర ద్వయం భాగే విస్తారే మణ్డపస్య తు**
**ఆయుస్తస్య విభాగాంశైర్భద్రయుక్తం సుశోభన: –60**
**పఞ్చభాగేన సమ్భజ్య గర్భమానం విచక్షణ:**
**భాగమేకం గృహీత్వా తు ప్రాగ్జీవం కల్పయేత్ బుధ: –61**
**గర్భసూత్రసమో భాగాదగ్రతో ముఖమణ్డప:**
**ఏతత్సామాన్యముద్దిష్టం ప్రాసాదస్యేహ లక్షణమ్ –62**

భూమిపై నిర్మించు భవనము యొక్క ప్రమాణమును 16 భాగములు చేసి దానిలో నాలుగు భాగములను మధ్యలో గర్భముగా చేయవలెను. గర్భమునకు నాలుగు ప్రక్కల పన్నెండున్నర భాగములను కల్పన చేసి దానిలో నాల్గవ భాగ ప్రమాణముతో గోడ ఎత్తును ఉంచవలెను. గోడల ఎత్తుకు రెట్టింపు ఎత్తులో శిఖరములనుంచవలెను. శిఖరము యొక్క ఎనిమిదవ భాగ ప్రమాణముతో ప్రదక్షిణను నిర్మించవలెను. నాలుగు దిశలలో నిర్గమ (బయటకు వెళ్ళు) స్థానములో ప్రదక్షిణను నిర్మించవలెను. గర్భసూత్రమునకు రెట్టింపు మండపము యొక్క విస్తారము కల్పించవలెను. ఇతర విభాగములు అంశములతో, భద్రములై అంత్యంత శోభను కలిగించును. బుద్ధిమంతుడు గర్భమును ఐదు భాగములు చేసి ఒక భాగములో తూర్పు ద్వారమును నిర్మించవలెను. గర్భసూత్రమునకు సమానముగా ముఖమండప ముండును. ఇది సామాన్యరీతిలో చెప్పబడిన ప్రాసాద లక్షణం.

**7. అన్య లక్షణములు**

**అథాన్యచ్చ ప్రవక్ష్యామి ప్రాసాదం లిఙ్గమానత:**

## ఆరవ అధ్యాయము

లిఙ్గపూజా ప్రమాణేన కర్తవ్యా పీఠికా బుధైః **–62**

పీఠికార్ధేన భాగే స్యాత్త న్మానేన చ భిత్తయః

బాహ్యభిత్తి ప్రమాణేన ఉత్సేధస్తు భవేత్తతః **–63**

భిత్త్యుచ్ఛ్రాయాత్తు ద్విగుణః శిఖరస్య సముచ్ఛ్రయః
శిఖరస్య చతుర్భాగాః కర్తవ్యాః స్యుః ప్రదక్షిణాః **–64**

ప్రదక్షిణాయాస్తు సమస్త్వగ్రతో మణ్డపో భవేత్

తస్యచార్ధేన కర్తవ్యస్త్వగ్రతో ముఖమణ్డపః **–65**

ప్రాసాదాన్నిర్గతౌ కార్యౌ కపోతౌ గర్భమానతః

ఊర్ధ్వం భిత్త్యుచ్ఛ్రాయౌ తస్య మఞ్జరీ తు ప్రకల్పయేత్ **–66**

మఞ్జర్యా సార్ధమానేన శుకనాసం ప్రకల్పయేత్

ఊర్ధ్వం తథార్ధ భాగేన వేదీ బన్ధో భవేదిహ **–67**
వేద్యాశ్చోపరి యచ్ఛేషం కణ్ఠమామలసారకమ్

ఏవం విభజ్య ప్రాసాదం శోభనం కారయేద్ బుధః **–68**

ఇప్పుడు నేను లింగ ప్రమాణము ననుసరించి ప్రాసాద లక్షణము తెలియ జేయుచున్నాను. పూజనీయ అంగ ప్రమాణము ననుసరించి వేదిక నిర్మాణము చేయవలెను. వేదిక యొక్క అర్ధభాగ ప్రమాణములో గోడ నిర్మాణము చేయవలెను. ఇది బయటి గోడ కంటె ఎత్తుగాఉండును. గోడ ఎత్తుకన్న రెట్టింపు ఎత్తులో శిఖరముండును. శిఖరము ఎత్తులో నాల్గవ వంతుకు సమానమైన ఎత్తులో ప్రదక్షిణ నిర్మించవలెను.ప్రదక్షిణ ప్రమాణమునకు సమానముగా ముందు మండపముండును. దానిలో సగభాగమునకు సమానముగా ముందు భాగములో ముఖ మండపము నిర్మించవలెను. ప్రాసాదమునుండి బయటకు వచ్చు స్థలములో గర్భప్రమాణముతో రెండుకపోతములు నిర్మించవలెను. వీటి ఎత్తు గోడల ఎత్తులో సమానముగా ఉండవలెను. వాటికి మంజిరిని తయారుచేయాలి. మంజరి ప్రమాణమునకు ఒకటిన్నర భాగముతో సమానమైన శుకనాసికను నిర్మించాలి. దీనిపై దీనిలో సగభాగమునకు సమానమైన వేదీబంధ ముండును. వేదిక పైన ఉన్న కంఠ భాగములను ఆమలకసార మందురు. ఈ విధముగా వివిధ భాగములుగా సుందరమైన భవనమును నిర్మించవలెను.

## 8. తృతీయ ప్రాసాద లక్షణము

**అథాన్యచ్చ ప్రవక్ష్యామి ప్రాసాదస్యేహ లక్షణమ్**
**గర్భ మానేన ప్రాసాద ప్రమాణం శృణుత ద్విజా: –69**

**విభజ్య నవధా గర్భం మధ్యే లిఙ్గస్య పీఠికా**
**పాదాష్టకం చ రుచిరం పార్శ్వతః పరికల్పయేత్ –70**
**మానేనానేన విస్తారో భిత్తీనాం తు విధీయతే**
**పాదే పఞ్చగుణం కృత్వా భిత్తీనాముచ్ఛ్రయో భవేత్ –71**
**స ఏవ శిఖరస్యాపి ద్విగుణ: స్యాత్సముచ్ఛ్రయ:**
**చతుర్థా తు శిరో భజ్య అర్థం భాగద్వయస్య వా –72**
**శుకనాసం ప్రకుర్వీత తృతీయే వేదికామతా**
**కణ్ఠమామలసారం చ చతుర్థే పరి కల్పయేత్ –73**
**కపోల యోస్తు సహారో ద్విగుణోఽస్య విధీయతే**
**శోభనైర్వప్రవల్లీ భిరణ్డకైశ్చ విభూషిత: –74**

నేను ప్రాసాదము యొక్క వేరొక లక్షణము చెప్పెదను. గర్భ ప్రమాణముతో ప్రాసాద లక్షణమును వినుము. భవనము యొక్క గర్భ (మధ్య)భాగమును తొమ్మిది విభాగములు చేసి, మందిరము యొక్క సుందరమైన ఎనిమిది పాదముల యొక్క నాలుగు ప్రక్కల వేదికను నిర్మించవలెను. ఇదే ప్రమాణముతో గోడల వెడల్పు తెలుపబడింది. పాద ప్రమాణమునకు ఐదురెట్లు ఎత్తులో గోడ నిర్మించవలెను. ఈప్రమాణమునకు రెట్టింపు ఎత్తులో శిఖర ముండవలెను. శిఖర ప్రమాణమునకు నాల్గవ భాగప్రమాణము.లేక అర్ధ ప్రమాణముతో శుకనాసిక నిర్మించవలెను. అమలకసార నామము కలిగిన కంఠము నాల్గవ భాగములో నిర్మించవలెను. దాని కంటె కపోలముల ప్రమాణము రెట్టింపుగా తెలిపెను, సుందరమైన వస్త్రము, వల్లీ మరియు అండకములతో అలంకరింప బడవలెను.

**ప్రాసాదే యస్తృతీయస్తు మయా తుభ్యం నివేదిత:**
**సామాన్యమపరం తద్వత్ప్రాసాదం శృణుత ద్విజా: –75**
**త్రిభేదం కారయేత్క్షేత్రం యత్ర తిష్ఠన్తి దేవతా:**

**రథం కృత్వా తు మానేన బాహ్యభాగ వినిర్గతమ్**
**నేమి పాదేన విస్తీర్ణా ప్రాసాదస్య సమన్తత: –76**

**గర్భం తు ద్విగుణం కుర్యాన్నేమిమానం భవేదిహ –77**

ప్రాసాదము యొక్క మూడవ భేదము తెలిపితిని. ఇదే విధముగా ప్రాసాదము యొక్క మిగిలిన ప్రమాణములను కూడా సామాన్యరీతిలో వినుము. దేవత ఉన్న ప్రాసాదమును మూడు భాగములుగా విభజించి దాని ప్రమాణముతో రథమును తయార్గుచేసి బయటకు నడిపించవలెను. ప్రసాదమునకు నాలుగు ప్రక్కల ఒక పాద ప్రమాణముతో నేమిని (అంచు) తయారుచేయవలెను. గర్భమునకు రెట్టింపు ప్రమాణములో నేమి ప్రమాణముండును.

**స ఏవ భిత్తీనా ముత్సేధో ద్విగుణ: శిఖరో మత:**
**ప్రాగ్గ్రీవం పఞ్చభాగేన ని: శ్వాసస్తస్య చోచ్యతే –78**
**కారయేచ్ఛిఖరం తద్వత్ప్రాకారస్య విధానత:**
**ప్రాగ్గీవం తస్య మానేన నిష్కాంశేన విశేషత: –79**
**కుర్యాద్ వా పక్షభాగేన ప్రాగ్గ్రీవం కర్ణమూలత:**
**కారయేత్కనకం తత్ర గర్భాన్తే హార మూలత: –80**
**ఏవం తు త్రివిధం కుర్యాజ్జ్యేష్ఠ మధ్య కనీయసమ్**
**లిఙ్గమానానుభేదేన రూప భేదేన వా పున: –81**

ఇదే ప్రమాణముతో గోడల ఎత్తు ఉండును. దానికి రెట్టింపు శిఖరముండును. దానిలో ఐదవ భాగమునకు సమానమైన గ్రీవముండును. దానినే నిశ్వాసమందురు. ప్రాకార శిఖరమును కూడా విధి విధానముతో నిర్మించవలెను. నిష్క అంశ ప్రామాణముతో శిఖరము యొక్క గ్రీవమును పూర్వ దిశలో ఉంచవలెను. లేనియెడల కర్ణ మూలము యొక్క గ్రీవమును పూర్వదిశలో ఉంచవలెను. లేని యెడల కర్ణమూలము యొక్క ఐదవ భాగమునుండి పూర్వదిశలో ఉన్న గ్రీవము వలె శిఖరమును నిర్మించవలెను.దాని గర్భము యొక్క చివరలో హారమూలము నందు కనకమును తయారుచేయవలెను.ఈ విధముగా జ్యేష్ఠ, మధ్య, కనిష్ఠ భేదములతో లింగమాన భేదములతో మూడు విధములైన శిఖరముల నిర్మాణము చేయవలెను.

**9. శిఖర, ప్రాసాద నామములు – ప్రమాణములు**

**ఏతే సామాన్యత: ప్రోక్తం నామత: శృణుతాధునా**
**మేరుమన్దర కైలాస కుమ్భసింహమృగాస్తథా –82**
**విమానచ్ఛన్దకస్తద్వచ్చతురస్రస్తథైవ చ**
**అష్టాస్ర: షోడశాస్రశ్చ వర్తుల: సర్వభద్రక: –83**

**సింహశ్చ నన్దనశ్చైవ నన్దివర్ధన ఏవ చ**

**సంహో వృష: సువర్ణశ్చ పద్మకోఽథ సముద్రక:** **–84**

ఇదే విధముగా ప్రాసాదము యొక్క మిగిలిన ప్రమాణములను కూడా సామాన్యరీతిలో విసుము. దేవత ఉన్న ప్రాసాదమును మూడు భాగములుగా విభజించి దాని ప్రమాణముతో రథమును తయారుచేసి బయటకు నడిపించవలెను. ప్రసాదమునకు నాలుగు ప్రక్కల ఒక పాద ప్రమాణముతో నేమిని (అంచు) తయారుచేయవలెను. గర్భమునకు రెట్టింపు ప్రమాణములో నేమి ప్రమాణముండును. ఓ ద్విజుడా! ప్రాసాద నామములు చెప్పితిని వాటి విభాగములను గూర్చి వినుము.

**ప్రాసాదానామత: ప్రోక్తా విభాగం శృణుత ద్విజా:**

**శతశృఙ్గ చతుర్ద్వారో భూమికా షోడశోచ్ఛ్రిత:** **–85**

**నానావిచిత్రశిఖరో మేరు: ప్రాసాద ఉచ్యతే**

**మన్దరో ద్వాదశ: ప్రోక్త: కైలాసో నవభూమిక:** **–86**

**విమానచ్ఛన్దకం తద్వదనైకశిఖరానత:**

**స చాష్టభూమిక స్తద్వత్సప్తభిర్నన్దివర్ధన:** **–87**

**వింశాణ్డక సమాయుక్తో నన్దన: సముదాహృత:**

**షోడశాస్రకసంయుక్తో నానారూప సమన్విత:** **–88**

**అనేక శిఖరస్తద్వత్సర్వతోభద్ర ఉచ్యతే**

**చన్ద్రశాలాసమోపేతో విజ్ఞేయ: పఞ్చభూమిక:** **–89**

ఓ ద్విజుడా! ప్రాసాద నామములు చెప్పితిని వాటి విభాగములను గూర్చి వినుము.

వంద శృంగములు (కొమ్మువంటి ఆకారము) నాలుగు ద్వారములు, స్థలములో పదహారవ భాగము ఎత్తు కలిగి, వివిధ ప్రకారములైన శిఖరములున్న దానిని **మేరు ప్రాసాద**మందురు. పన్నెండు శిఖములున్న **మందర** మందురు. తొమ్మిది భూమికలున్న దానిని **కైలాస**మందురు. అనేక శిఖరములు, అష్టభూమికలున్న దానిని **విమానచ్ఛందక**మందురు. ఏడు భూమికలున్న **నంది వర్ధనము,** ఇరవైకోణములున్న దానిని **నందనము,** పదహారు కోణములుండి అనేక రూపములతో శిఖరమున్న దానిని **సర్వతో భద్ర**మందురు. ఇది చంద్రశాలవలె ఐదు భూమికలతో ఉండును.

**బలభిచ్ఛన్దక స్తద్వచ్ఛుకనాసస్త్ర యాన్విత:**

## ఆరవ అధ్యాయము

**వృషస్యో ౘ్ఛాయతస్తుల్యో మణ్డితశ్చిత్రవర్జిత:** **-90**

**సింహ: సింహగతిర్జ్ఞేయో గజో గజసమస్తథా**

**కుమ్భ: కుమ్భాకృతిస్తద్వత్ భూమికానవకోచ్ఛ్రయ:** **-91**

**అఙ్గులీపుట సంస్థానం పఞ్చాణ్డకవిభూషిత:**
**షోడశాస్ర: సమన్తాత్తు విజ్ఞేయ: స సముద్రక:** **-92**

**పార్శ్వయోశ్చన్ద్ర శాలాస్య ఉచ్ఛ్రాయో భూమికా ద్వయమ్**

**తథైవ పద్మక: ప్రోక్త ఉచ్ఛ్రాయో భూమికా ద్వయమ్** **-93**

శుక (చిలుక) నాసిక వలె కోణము కలిగి, వృషభము వలె ఎత్తు కలిగి చిత్రము లేనిదై ఉన్న దానిని **బలభీచ్ఛందక**మందురు. సింహ సమానమైన దానిని **సింహ**మని, గజసదృశమైన దానిని **గజ**మని అందురు. కుంభము వలె ఉండి భూమికి తొమ్మిదవ

భాగము ఎత్తు కలిగిన దానిని **కుంభ**మందురు. అంగులి (వేలు) కణుపు వలె ఉండి ఐదు అండములతో నాలుగు ప్రక్కల పదహారు కోణములతో ఉన్న దానిని **సముద్రక**మందురు. రెండు ప్రక్కల యందు చంద్రశాలలో సమానమైన ఎత్తు కలిగి, రెండు భూమికలు మాత్రము ఉన్న దానిని **పద్మక**మందురు.

**షోడశాస్ర: స విజ్ఞేయో విచిత్రశిఖర: శుభ:**

**మృగరాజస్తు విఖ్యాతశ్చన్ద్రశాలావిభూషిత:** **-94**

**ప్రాగ్గ్రీవేణ విశాలేన భూమికాసషడున్నతా**

**అనేకచన్ద్రశాలాస్తు గజ ప్రాసాద ఉచ్యతే** **-95**

**పర్యఙ్కగృహ రాజో వై గరుడో నామనామత:**

**సప్త భూమ్యుచ్ఛ్రయస్తద్వచ్చన్ద్రశాలాత్రయాన్విత:** **-96**

**భూమికా స్తు షడశీతిర్బాహ్యాత: సర్వతో భవేత్**

**తథాన్యో గరుడస్తద్వదుచ్ఛ్రాయో దశభూమిక:** **-97**

**పద్మక: షోడశాస్రస్తు భూమి ద్వయమథాధిక:**

**పద్మతుల్యప్రమాణేన శ్రీ తుష్టక ఇతి స్మృత:** **-98**

విచిత్రమైన శిఖరములతో కూడి పదహారు కోణములున్న మందిరమును

**శుభద**మందురు. విశేషముగా అలంకరింపబడిన చంద్రశాలను **మృగరాజ** మందురు. పూర్వభాగములో విశాలమైన గ్రీవము భూమికి ఆరవ భాగ ప్రమాణము ఎత్తు కలిగి ఉండి

అనేక చంద్ర శాలలున్న దానిని **గజప్రాసాద** మందురు. ఏడు భూమికల ప్రమాణముతో ఎత్తు కలిగి మూడు చంద్రశాలలతో కూడిన దానిని **పర్యంక గృహరాజ లేక గరుడ** నామముతో పిలిచెదరు. బాహ్య భూమి (బయట ప్రదేశము) నాలుగు ప్రక్కల ఎనభై ఆరు హస్తములుండి

పదిభూమికల ప్రమాణముతో ఎత్తు కలిగిన దానిని **గరుడ ప్రాసాద**మందురు. పదహారు కోణములుండి, రెండు భూమికలధికముగా ఉన్న దానిని **పద్మక**మందురు. పద్మముతో సమాన ప్రమాణము కలిగిన దానిని **శ్రీతుష్టక**మందురు.

**పఞ్చాణ్డకస్త్రిభూమిస్తు గర్భేహస్తచతుష్టయమ్**
**వృషో భవతి నామ్నా య: ప్రాసాద: సర్వ కామిక:**
**సప్తకా: పఞ్చకాశ్చైవ ప్రాసాద యే మయోదితా:**
**సింహస్య తే సమా జ్ఞేయా యే చాన్యేఽన్య ప్రమాణత: -99**

**[illegible] యుతా:**
**మేరు: పఞ్చాశద్ధస్త: స్యాన్మన్దార: పఞ్చహీనక: -100**
**చత్వార్వింశత్తు కైలాసశ్చతుస్త్రింశద్వితానకా:**
**నన్దివర్ధన కస్తద్వద్ ద్వాత్రింశత్సము దాహృత:**
**త్రింశద్భిర్నన్దన: ప్రోక్త: సర్వతోభద్రకస్తథా -101**

పంచ అండములు, మూడు భూమికలు, నాలుగు హస్తములు గర్భమున్నదానిని **వృష**మందురు. ఇది అన్ని కోరికలు తీర్చును. సప్తక పంచక ప్రాసాదములు **సింహ** ప్రాసాదముతో సమానమైనవి. ఇతర ప్రమాణములతో ఉన్నవి చంద్రశాలలతో కూడినవి. ఇవన్నీ ప్రాగ్గీవములతో కూడినవై ఇటుకలు కర్రలు రాళ్ళ తోరణములు కలిగి ఉన్నవి. యాభైహస్తముల **మేరువు,** నలభై ఐదు హస్తముల **మందరము,** నలభై హస్తముల **కైలాసము** ముప్పైనాలుగు హస్తముల **వినాయకము,** ముప్పైరెండు హస్తముల **నంది వర్ధనము,** ముప్పైహస్తముల **నందనము** మరియు **సర్వతో భద్రము** చెప్పబడినవి.

**ఏతే షోడశ హస్తా: స్యుశ్చత్వారో దేవ వల్లభా:**
**కైలాశో మృగరాజస్తు వితాన చ్ఛన్దకో గజ: -102**

**ఏతే షోడశహస్తా: స్యురేతేషాం సింహనాదక:**
**గరుడోఽష్టకరో జ్ఞేయ: సింహోదశ ఉదాహృత: -103**

## ఆరవ అధ్యాయము

**కైలాస, మృగరాజు, వితానచ్ఛందక, గజ** ఈ నాలుగు, పదహారు హస్తముల దేవతకు ప్రియమైనవి. ఇవి పన్నెండు హస్తముల ప్రమాణము కలిగి ఉండును. వీటిలో సింహనాదకుడైన గరుడునకు ఎనిమిది హస్తములు, సింహమునకు పది హస్తములు ఉండును.

**ఏవమేవ ప్రమాణేన కర్తవ్యా: శుభ లక్షణా:**
**యక్షరాక్షస నాగానామష్టహస్త: ప్రశస్యతే** **–104**

**తథా మేర్వాదయ: సప్త జ్యేష్ఠ లిఙ్గా: శుభావహా:**

**శ్రీ వృక్షకాదయశ్చాష్టౌ మధ్యే యస్య ఉదాహృతా:** **–105**

**తథా హంసాదయ: పఞ్చ ఉక్తాస్తే శుభదామతా:**

**అథాత: సమ్ప్రవక్ష్యామి శక్త్యా లిఙ్గస్య లక్షణమ్** **–106**

ఇదే ప్రమాణముతో శుభ లక్షణములు కలిగిన మందిరములను నిర్మించవలెను.

యక్ష-రాక్షస-నాగ మందిరములు ఎనిమిది హస్తములున్న శ్రేష్ఠము. అట్లే విధముగా మేరువు మొదలైన ఏడు ఉత్తమ మూర్తులు శుభమును కలిగించును. మధ్యలో శ్రీవృక్షకము మొన్నగు ఎనిమిది చెప్పబడినవి. హంసాదులు ఐదు చెప్పబడినవి. ఇవి శుభమును కలిగించును.

**లిఙ్గదైర్ఘ్యాఙ్గులైర్లిఙ్గవిస్తారం గణయేద్ బుధ:**

**లిఙ్గవిస్తారమానేన త్రిగుణం పీఠవిస్తరమ్** **–107**

**గర్భగేహ ప్రవిస్తారం త్రిభాగం పరికల్పయేత్**

**తేషు భాగేషు చైకేన పీఠవిస్తారమాచరేత్** **–108**

**దీర్ఘం కుర్వన్తి పీఠానాం విష్ణు భాగావసానకమ్**

**మూలే మధ్యే తథోర్ధ్వేచ బ్రహ్మ విష్ణుహరాంశకమ్** **–109**

దీని తరువాత శక్తి సహితములైన మూర్తుల లక్షణములు తెలియజేయుచున్నాను. మూర్తి యొక్క పొడవు, వెడల్పులను అంగుళములతో కొలత చేయవలెను. మూర్తికి మూడురెట్లు ప్రమాణముతో విస్తారము (వెడల్పు) కలిగిన పీఠముండవలెను. గర్భవిస్తారమును మూడు భాగములుగా భావించవలెను. దానిలో ఒక భాగము వేదిక విస్తారముండవలెను. పీఠవిస్తారము విష్ణుభాగము వరకు చేయవలెను. మూలములో బ్రహ్మ, మధ్యలో విష్ణువు చివరలో శంకరుని అంశఉండును.

### 10. పీఠికా లక్షణము

**పీఠికా లక్షణం వక్ష్యే యథావదనుపూర్వశ:**

పీఠోచ్ఛ్రాయే యథావచ్చ భాగాన్ షోడశ కారయేత్ -110

భూమావేక: ప్రవిష్ట: స్యాచ్చతుర్భిర్జగతీమతా

వృత్తోభాగస్త్వథైక: స్యాత్ వృత్తా దూర్ధ్వస్తుభాగత: -111

భాగైస్త్రిభిస్తథా కణ్ఠం పదం కణ్ఠ త్రిభాగత:

భాగైక మూర్ధ్వకే యశ్చ శేషభాగేన పట్టికా -112

ప్రవిష్ట భాగమేకం తు జగతీ యావదేవ తు

నిర్గమస్తు పునస్తస్యా యావద్ వై శేష పట్టికా

వారినిర్గమనార్థస్తు తత్ర కార్యం ప్రమాణత: -113

ఇప్పుడు నేను పీఠిక యొక్క యథార్థ లక్షణమును తెలియజేయుచున్నాను. పీఠము ఎత్తు పదహారు భాగములు చేయాలి. దానిలో ఒక భాగము భూమిలో ఉండును. నాలుగు

భాగములను జగతి అందురు. ఒక భాగము వృత్తాకారములో ఉండును. వృత్తభాగముపై

ఊర్ధ్వ భాగము రెండును. మూడు భాగములు కంఠము, కంఠము నుండి ముఖము భాగము

పదముండును. ఊర్ధ్వభాగములో ఒక భాగము తరువాత శేషభాగములో పట్టిక ఉండును. జగతి వరకు ఒక భాగము భూమిలో ఉండును. జల ప్రవాహము యొక్క నిర్గమ స్థానమును శేషపట్టిక వరకు ప్రమాణము ననుసరించి నిర్మించవలెను.

## 11. అన్యశుభ విచారము

బాణ లిఙ్గాదికం కుర్యాత్సప్తమాంశం త్రిభాగితమ్

పఞ్చభాగం ద్విభాగం వా యథా యోగ్యం యథా స్థిరమ్

సప్తభాగకృతే లిఙ్గే చతురంశా న్నివేదయేత్ -114

పీఠమధ్యగతే గర్తే త్రిభాగం చైకభాగకమ్

పఞ్చభాగే తు భాగాంస్త్రీన్ద్విభాగేఽర్ధం యథాక్రమమ్ -115

ఏవం బాణాది లిఙ్గానాం ప్రవేశ: శంకరోదిత:

స్థూలం శిర: కృశంమూలమున్నతే తన్ముఖం శిర: -116

నిమ్నపృష్ఠమితి ఖ్యాతం బాణగేహాదిలిఙ్గకే

అజ్ఞాతముఖపృష్ఠానాం కన్యా స్పృష్టం ముఖం శిర: -117

బాణ లింగాదులను ఏడు భాగములు, మూడు భాగములు, ఐదుభాగములు రెండు భాగములు లేక యథా యోగ్యముగా అనుకూలత ననుసరించి నిర్మించవలెను. ఏడు

భాగములతో నిర్మించు అంగమును నాలుగు అంశములతో నిర్మించవలెను. పీఠము యొక్క మధ్యభాగములో లోతు మూడు భాగములైన ఒక భాగము,ఐదు భాగములైన మూడుభాగములు, రెండు భాగములైన దానిలో సగము క్రమముగా ఉంచవలెను. ఈ విధముగా

బాణాది లింగముల ప్రవేశము శివునిచే చెప్పబడినది. శిరము స్థూలముగా (లావు) మూలము కృశముగా (సన్నము బలహీనము) ఉండి ఎత్తులో ఉన్న ముఖ భాగములో శిరస్సు ఉండును. ముఖమును పృష్ఠభాగమును గ్రహించలేని స్థితిలో ఉన్నప్పుడు కన్య స్పర్శించుటకు వీలుగా ముఖమును శిరస్సును ఉంచవలెను.

జ్యేష్ఠా మధ్యా కనిష్ఠా చ త్రివిధా బ్రాహ్మణ శ్శిలా:
త్రిగుణం విస్తృతం కుర్యాదన్యథా వా ప్రకారక: -118
ఉక్తానామపి పీఠానాం విస్తారా దధి కాఙ్గులై:

త్రిభాగపీఠవిస్తారం కృత్వా తత్రైక భాగత:
దీర్ఘం కుర్యాత్ప్రణాళం తు త్రిభాగైక విస్తరమ్ -119
బ్రహ్మసూత్రం చతుష్కే తు స్థాప్య కూర్మశిలాం తత:
తద్గర్భే విన్యసేత్కూర్మం సౌవర్ణం ద్వాదశం ముఖమ్ -120
తత్ర రత్నాదిభిస్సార్ధం భూమిం చ హృదయే న్యసేత్
తత్తద్గర్భం హి తస్యైవ నీరన్ధ్రం వజ్రలేపకై:
లిప్త్వాఽథ శాన్తితోయేన ప్రోక్ష్యోల్లిఖ్యోక్తవత్తత: -121
తతస్తే జోఽభిధాం శక్తిం కలితాసనరూపిణీమ్
స్థాపయేచ్ఛ సులగ్నే తు దైవజ్ఞోక్తే ముహూర్తకే -122

జ్యేష్ఠ మధ్య కనిష్ఠ భేదములతో బ్రహ్మ శిల మూడు విధములుగా ఉండును. దాని కంటె మూడు రెట్లు వెడల్పుతో వేరే విధముగా ప్రాకారమును నిర్మించవలెను. ముందు చెప్పబడిన పీఠ విస్తారమునకు అధికముగా మూడు భాగములు అంగుళములతో పీఠమును వెడల్పుచేసి దానికి ఒక భాగ ప్రమాణముతో పొడవును చేయవలెను. వంపును మూడింట ఒక భాగముతో సమానమైన వెడల్పుతో చేయవలెను. బ్రహ్మ సూత్ర చతుష్కము (నాలుగు భాగములు) లో కూర్మ శిలను స్థాపన చేసి దాని గర్భములో ద్వాదశ(పన్నెండు) ముఖములు

కలిగిన స్వర్ణ కూర్మమును స్థాపించవలెను. దానిపైభాగములో రత్నాదులను హృదయస్థానములో స్థాపన చేయవలెను. గర్భస్థానమును వజ్ర లేపనముతో రంధ్రము చేసి వజ్రపు పొడితో

అలకవలెను. దానిపై శాంతి పాఠముతో జలమును జల్లి ఎత్తు పల్లములను సమానముగా చేయవలెను. తరువాత కలితాసన రూపిణియైన తేజ నామకశక్తిని జ్యోతిష్కులు చెప్పిన శుభముహూర్త లగ్నములో స్థాపన చేయవలెను.

**12. మండప లక్షణము**

**అథాత: సంప్రవక్ష్యామి మణ్డపానాం చ లక్షణమ్**
**మణ్డపాన్ ప్రవరాన్ వక్ష్యే ప్రాసాదస్యాను రూపత: –123**
**వివిధా మణ్డపా: కార్యా: శ్రేష్ఠమధ్యకనీయస:**
**నామతస్తాన్ ప్రవక్ష్యామి శృణుష్వ ద్విజసత్తమా: –124**
**పుష్పక: పుష్ప భద్రశ్చ సువృత్తోఽమృతనన్దన:**
**కౌశల్యో బుద్ధిసఙ్కీర్ణో గజ భద్రో జయావహ: –125**
**శ్రీవృక్షో విజయశ్చైవ వాస్తుకోఽర్ధశ్రుతంధర:**
**జయభద్రో విలాసశ్చ సంశ్లిష్ట: శత్రుమర్దన: –126**
**భాగ్యపఞ్చో నన్దనశ్చ మానవో మాన భద్రక:**
**సుగ్రీవో హర్షణ శ్చైవ కర్ణికార: పదాధిక: –127**
**సింహశ్చ యామభద్రశ్చ శత్రుఘ్నశ్చ తథైవ చ**
**సప్త వింశతి రాఖ్యాతా లక్షణం శృణుత ద్విజా: –128**

ఇప్పుడు నేను మండప లక్షణములను చెప్పుచున్నాను. శ్రేష్ఠ,మధ్యమ,కనిష్ఠ భేదములతో అనేక విధములైన మండపములను తయారు చేయవచ్చును. ఓ ద్విజోత్తమా! వాటి నామములను చెప్పెదను వినుము. **పుష్పకము పుష్పభద్రము సువృతము అమృతనందనము కౌశల్యము బుద్ధి సంకీర్ణము గజభద్రము జయావహము శ్రీవృక్షము విజయము వాస్తుకము అర్థశ్రుతంధరము జయభద్రము విలాసము అశ్లిష్టము శత్రుమర్ధనము భాగ్యపంచము నందనము మానవము మానభద్రము సుగ్రీవము హర్షణము కర్ణికారము పదాధికము సింహము యామభద్రము శత్రుఘ్నము** ఇవి ఇరవైఏడు మండప నామములు వీటి లక్షణములు వినుము.

**స్తమ్భాయత్ర చతుష్షష్టి: పుష్పక: స ఉదాహృత:**

**జయ భద్రో విలాసశ్చ సంక్లిష్ష: శత్రు మర్దన: –129**
**ద్వాషష్టి: పుష్పభద్రస్తు షష్టిస్తు వృత్త ఉచ్యతే –130**

## ఆరవ అధ్యాయము

**స్తమ్భోఽష్టపఞ్చాశ ద్వాపి కథ్యతేఽ మృత నన్దన:**
**కోశల్యోఽథ ద్విపఞ్చాశచ్చతు: పఞ్చాశతాత్పున: -131**
**నామ్నాతు బుద్ధి సఙ్కీర్ణో ద్విహీనో రాజ భద్రక:**

**జయావహస్తు షట్పఞ్చాశ శ్రీవత్సస్తు ద్విహీనతః -132**
**ద్వాత్రింశద్ధర్షణో జ్ఞేయ: కర్ణికారశ్చ వింశతి:**
**పదద్వికోఽష్టా వింశతిభిర్ద్విరష్టౌ సింహ ఉచ్యతే -133**
**ద్విహీనో యామభద్రస్తు శత్రుఘ్నశ్చ నిగద్యతే**
**యామభద్ర: క్వచిత్ప్రోక్తో ద్వాదశస్తమ్భసంయుత: -134**
**మణ్డపా: కథితాహ్యేతే యథా వల్లక్షణాన్వితా:**

అరవై నాలుగు స్తంభములున్న మండపము **పుష్పకము**. అరవైరెండు స్తంభములున్నది **పుష్పభద్రము**. అరవై స్తంభములున్నది **వృత్తము**. ఏభై స్తంభములున్నది. **అమృతనందనము**.

ఏభై రెండు స్తంభములున్నది **కౌశల్యము**. ఏభై నాలుగు స్తంభములున్నది **బుద్ధిసంకీర్ణము**. దీనికి రెండు స్తంభములు తక్కువ ఉన్న **రాజభద్రకము**. ఏభై మూడు స్తంభములున్నది **జయావహము**. ఏభైఒక్క స్తంభములున్న **శ్రీవత్సము**. ముప్పైరెండు స్తంభములున్నది **హర్షణము**. ఇరవై స్తంభములున్నది **కర్ణికారము**. ఇరవైఎనిమిది స్తంభములున్నది **పదాధికము**. పదహారు స్తంభములున్నది **సింహము**. దీనికి రెండు స్తంభములు తక్కువ ఉన్నది **యమము**. మరియు **శత్రుఘ్న**నామముతో పిలవబడును. కొన్ని గ్రంథములలో పన్నెండు స్తంభములున్న దానిని **యామభద్ర** మని తెలిపిరి. ఇవి పూర్వము చెప్పబడిన మండప లక్షణములు యథా యోగ్యముగా చెప్పబడినవి.

**త్రికోణవృత్తమధ్యే తు అష్టకోణం ద్విరష్టకమ్ -135**
**చతుష్కోణం చ కర్తవ్యం సంస్థానం మణ్డపస్య తు**
**రాజ్యంచ విజయం చైవ ఆయుర్వర్ధన మేవచ -136**
**పుత్రలాభ: శ్రియ: పుష్టి: స్త్రీ పుత్రాదిషు క్రమాద్భవేత్**
**ఏవం తు శుభద: ప్రోక్త: అన్యథాతు భయప్రద: -137**

త్రికోణ వృత్తముల మధ్యలో అష్ట (8) షోడశ (16) చతుష్కోణ (4)ములతో మండపము తయారు చేయవలెను. అట్లు తయారు చేసిన రాజ్యము, విజయము, ఆయువు, వృద్ధిని పొందును. పుత్రలాభము,లక్ష్మీవృద్ధి, స్త్రీపుత్రాది సుఖము కలుగును. ఈ ప్రకారముగా మండపము శుభఫలము నిచ్చును. లేనియెడల భయమును కలిగించును.

**ఆరవ అధ్యాయము సమాప్తము**

# ఏడవ అధ్యాయము

## ద్వారనిర్మాణము

### 1. గృహముఖ దిశా పద్ధతులు

**అథ౾త: శృణు విప్రేన్ద్ర ద్వారలక్షణముత్తమమ్**
**ద్వారాణాం చైవ విన్యాసా: పక్షా: పఞ్చదశ స్మృతా: –1**

**ప్రథమ పక్షము**

**త్రిషు త్రిషుచ మాసేషు నభస్యాదిషు వై క్రమాత్**
**యద్దిఙ్ముఖో వాస్తునరస్తన్ముఖం సదనం శుభమ్ –2**
**అన్య దిఙ్ముఖగేహం తు దు:ఖశోకభయప్రదమ్**
**తస్మాత్తద్దిఙ్ముఖం ద్వారం ప్రశస్తం నాన్య దిఙ్ముఖమ్ –3**

ఓ విప్రేంద్రుడా ! ఉత్తమ ద్వార లక్షణములను వినుము. ద్వార నిర్మాణములో వివిధ పద్ధతులు చెప్పబడినవి. భాద్రపద, ఆశ్వయుజ, కార్తికాది మూడు మాసములలో పూర్వాది దిశలలో క్రమముగా వాస్తుపురుషుని ముఖముండును. ఏ దిశలో వాస్తు పురుషుని ముఖముండునో ఆ దిశలో ద్వారమున్న గృహమును నిర్మించిన శుభము కలుగును. ఇతర దిశలలో ద్వారము కలిగిన గృహమును నిర్మించిన దు:ఖము, శోకము, భయము కలుగును.

అందువలన అదే క్రమములో ద్వారముంచవలెను. ఇతర దిశలలో ద్వారమున్న గృహము శ్రేష్ఠము కాదు.

**మాస – వాస్తు పురుష ముఖ దిశా పట్టిక**

| మాసములు | వాస్తు పురుషుని ముఖ దిశ |
|---|---|
| భాద్రపద,ఆశ్వయుజ, కార్తీక | పూర్వదిశ |
| మార్గశిర, పుష్య, మాఘ | దక్షిణ దిశ |
| ఫాల్గుణ, చైత్ర, వైశాఖ | పశ్చిమ దిశ |
| జ్యేష్ఠ, ఆషాఢ, శ్రావణ | ఉత్తర దిశ |

**ద్వితీయ పక్షము**

**త్రిషు త్రిషు చ రాశీనాం కన్యాదీనాం స్థితే రవౌ**
**పూర్వాదిషు న కర్తవ్యం ద్వారం చైవ యథా క్రమాత్** –4

కన్యారాశి నుండి ప్రారంభించి మూడు మూడు రాశులలో సూర్యుడున్నప్పుడు పూర్వాది దిశలు మొదలుకొని ద్వార నిర్మాణము చేయరాదు.

**రాశి నిషేధ ద్వార దిశా పట్టిక**

| రాశి | నిషేద ద్వార దిశ |
|---|---|
| కన్య, తుల, వృశ్చిక | పూర్వ |
| ధను, మకర, కుంభ | దక్షిణ |
| మీన, మేష, వృషభ | పశ్చిమ |
| మిధున, కర్కాటక, సింహ | ఉత్తర |

**తృతీయ పక్షము**

**కర్కకుమ్భగతే సూర్యే ముఖం స్యాత్పూర్వపశ్చిమే**
**మేష కీట గతే వాపి ముఖం చోత్తరదక్షిణే** –5
**ముఖాని చాన్యథా కర్తుర్వ్యాధిశోకభయాని చ**
**అన్యరాశిగతే సూర్యే న విదధ్యాత్కదాచన** –6

కర్కాటక కుంభ రాశులలో సూర్యుడున్నప్పుడు పూర్వ పశ్చిమ ముఖములు కలిగిన గృహమును ఆరంభించవలెను. మేష వృశ్చిక రాశులలో సూర్యుడున్నప్పుడు దక్షిణ ఉత్తర ముఖములు గల గృహమును ప్రారంభించవలెను. దీనికి వ్యతిరేకముగా గృహము నిర్మించిన వ్యాధి శోకము భయము కలుగును. ఇతర రాశులలో సూర్యుడుండగా ద్వారమును ఎప్పుడు నిర్మించరాదు.

**చతుర్థ పక్షము**

**సింహే తు పశ్చిమం ద్వారం తులాయాం చోత్తరం తథా**
**కర్కటే పూర్వదిగ్ద్వారం ద్వారం పశ్చిమవర్జితమ్** –7
**కర్కటేஉర్కే చ సింహస్థే పూర్వద్వారం న శోభనమ్**

**తులాయాం వృశ్చికే చైవ ద్వారం పశ్చిమ వర్జితమ్** –8
కర్కటేஉర్కే చ సింహస్థే పూర్వద్వారం న శోభనమ్

సూర్యే మకర కుంభస్థే సౌమ్యద్వారం చ నిన్దితమ్ –9
నృయుక్కన్యా ధనుర్మీన సంస్థితేఽ ర్కే న కారయేత్
ద్వారస్తమ్భౌ తదా దారు సంచయం చ వివర్జయేత్ –10

మాఘే సింహే చ దారుణాం ఛేదనం నైవ కారయేత్
మోహాత్కుర్వన్తి యే మూఢాస్తద్గేహేఽ గ్నిభయం భవేత్ –11

సింహరాశిలో సూర్యుడున్న పశ్చిమ ద్వారము, తులారాశిలో సూర్యుడున్న ఉత్తర ద్వారము, కర్కాటకములో సూర్యుడున్న పూర్వ పశ్చిమ ద్వారములు నిర్మించుట నిషేధము. కర్కాటక సింహ రాశులలో సూర్యుడున్నప్పుడు పూర్వద్వారము శుభమును కలిగించదు. తులా వృశ్చిక రాశులలో సూర్యుడున్నప్పుడు పశ్చిమ దిశను వదలి మిగిలిన దిశలలో ద్వారమును నిర్మించవచ్చును. కర్కాటక సింహరాశులలో సూర్యుడున్నప్పుడు దక్షిణదిశా ద్వారము

శుభమును కలిగించదు. మకర కుంభ రాశులలో సూర్యుడున్నప్పుడు ఉత్తరదిశా ద్వారము
శుభమును కలిగించదు. మిథున, కన్య, ధను మీన రాశులలో సూర్యుడున్నప్పుడు ద్వారమును నిర్మించరాదు. ద్వారమున కుపయోగించు కఱ్ఱను, స్తంభములను సంగ్రహించరాదు. మాఘమాసములో సింహరాశిలో సూర్యుడున్నప్పుడు కఱ్ఱకు సంబంధించిన ఏ పనిని చేయరాదు. మోహవశమున మూర్ఖులెవరైన చేసిన వారికి అగ్ని వలన భయము కలుగును.

**చతుర్థ ద్వార పక్ష పట్టిక**

| సూర్యరాశి | త్యాజ్యద్వార దిశ |
|---|---|
| సింహము | పశ్చిమము |
| తుల | ఉత్తరము |
| కర్కాటకము | పూర్వ, పశ్చిమ |
| కర్కాటక, సింహ | పూర్వ, దక్షిణ |
| తుల, వృశ్చికము | పశ్చిమము |
| మకర, కుంభము | ఉత్తరము |
| మిథున, కన్య, ధను,మీన | ద్వారనిర్మాణము నిషేధము |
| ద్వార, స్తంభ, కాష్ఠము | సంగ్రహణము, నిషేధము |
| మాఘమాసం సింహంలో సూర్యుడున్న | కాష్ఠఛేదన (కఱ్ఱను నరకుట) నిషేధము |

## ఏడవ అధ్యాయము

**పంచమ పక్షము**

**పూర్ణాది త్వష్టమీ యావత్పూర్వాస్యం పరివర్జయేత్**
**ఉత్తరాస్యం న కుర్వీత నవమ్యాది చతుర్దశీ -11**

పూర్ణిమ నుండి అష్టమి వరకు ద్వారమును నిర్మించరాదు. నవమి నుండి చతుర్దశి వరకు ఉత్తర ముఖద్వారము నిర్మించరాదు.

**షష్ఠమ పక్షము**

**ప్రత్యఙ్ముఖం బ్రాహ్మణానాం క్షత్రియాణాం తథోత్తరే**
**వైశ్యానాం పూర్వదిగ్ద్వారం శూద్రాణాం దక్షిణే శుభమ్ -12**

వర్ణానుసారము బ్రాహ్మణులకు పశ్చిమ ముఖద్వారము, క్షత్రియులకు ఉత్తర ముఖ ద్వారము, వైశ్యులకు పూర్వముఖద్వారము, శూద్రులకు దక్షిణ ముఖద్వారము శుభమును కలిగించును.

**సప్తమ పక్షము** **కర్కటో వృశ్చికో మీనో బ్రాహ్మణ: పరికీర్తిత:**
**మేష: సింహోధనుర్ధారీ రాశయ: క్షత్రియా స్మృతా: -13**
**వైశ్యా వృషమృగౌ కన్యా శూద్రా: శేషా: ప్రకీర్తితా:**
**వర్ణ క్రమేణ పూర్వాదిగ్దక్షిణే పశ్చిమే తథా -14**
**యో యస్య రాశోర్మర్త్యస్య తస్యద్వారం తతశ్చరేత్**
**దిశి తద్విపరీతం తు కర్తుర్నేష్ట ఫలం భవేత్ -15**

కర్కాటక వృశ్చిక మీనరాశులు బ్రాహ్మణులకు, మేష సింహ ధనూరాశులు క్షత్రియులకు, వృషభ కన్య మకర రాశులు వైశ్యులకు, మిథున తుల కుంభరాశులు శూద్రులకు సంబంధించినవి. వర్ణానుసారము - పూర్వ దక్షిణ పశ్చిమ ఉత్తరదిశలలో ద్వారములు నిర్మించవలెను. రాశిననుసరించి గృహద్వారముండవలెను. వ్యతిరేకముగా నిర్మించిన గృహస్థునికి నష్టము కలుగును.

**రాశిద్వార పట్టిక**

| రాశి | వర్ణము | ద్వారదిశ |
|---|---|---|
| మీన, కర్కాటక, వృశ్చిక | బ్రాహ్మణ | పూర్వ |
| మేష, సింహ, ధను | క్షత్రియ | దక్షిణ |
| | | |
| వృషభ, కన్య, మకర | వైశ్య | పశ్చిమ |
| మిథున, తుల, కుంభ | శూద్ర | ఉత్తర |

**అష్టమ పక్షము**

**ధనుర్మేష సింహే యదా రాశినాథ**

**స్తదా పూర్వభాగే న్యసేద్ ద్వార మాద్యమ్**

**మృగ కన్యకాగోస్తు ద్వారం చ యామ్యే**
**తులాయుగ్మ కుమ్భే తథా పశ్చిమాయామ్ –16**

**కర్కటే పశ్చిమే మీనే రాశిస్థే చోత్తరే న్యసేత్**

చంద్రుడు ధనుస్సు మేషము సింహరాశులలో ఉన్నప్పుడు పూర్వదిశలో ద్వారము నిర్మించవలెను. చంద్రుడు మకర వృషభ కన్యారాశులలో ఉన్నప్పుడు దక్షిణ దిశలో ద్వారము నిర్మించవలెను. కుంభ, మిథున, తులారాశులలో చంద్రుడున్నప్పుడు పశ్చిమ దిశలో మీన కర్కాటక, వృశ్చిక రాశులలో చంద్రుడున్నప్పుడు ఉత్తరదిశలో ద్వారము నిర్మించవలెను.

చంద్రరాశి ద్వార పట్టిక

| చంద్రరాశి | ద్వారదిశ |
|---|---|
| ధను, మేష, సింహ | పూర్వదిశ |
| మకర, వృషభ, కన్య | దక్షిణ దిశ |
| కుంభ, మిథున, తుల | పశ్చిమ దిశ |
| మీన, కర్కాటక, వృశ్చిక | ఉత్తర దిశ |

**నవమ పక్షము**

**కృత్తికాద్యం సప్తపూర్వే మఘాద్యం సప్త దక్షిణే –17**

**మైత్రాద్యం పశ్చిమే జ్ఞేయం ధనిష్ఠాద్యం సప్త ఉత్తరే**

**యద్దిగ్భసంస్థితే చన్ద్రే తద్దిగ్ద్వారం ప్రశస్యతే –18**

**పృష్ఠదక్షిణవామస్థే న విదధ్యాత్కదాచన**

కృత్తికా నక్షత్రము మొదలుకొని ఏడునక్షత్రముల వరకు (ఆశ్లేష వరకు) పూర్వదిశలో, మఘ నక్షత్రము నుండి విశాఖ నక్షత్రము వరకు దక్షిణ దిశలో, అనురాధ నక్షత్రము నుండి శ్రవణ నక్షత్రము వరకు పశ్చిమ దిశలో, ధనిష్ఠ మొదలు భరణి వరకు ఉత్తరదిశలో ద్వారస్థాపన చేయవలెను. ఏ దిశలో ఉన్న నక్షత్రములో చంద్రుడుండునో ఆ దిశలో ద్వారము నిర్మించిన శుభము. చంద్రుని వెనుక, కుడిఎడమ ప్రక్కలలో ఉన్న నక్షత్రముల దిశలలో ద్వారమును నిర్మించరాదు.

## ఏడవ అధ్యాయము

### చంద్ర నక్షత్ర ద్వార పట్టిక

| చంద్ర నక్షత్రము | ద్వారదిశ |
|---|---|
| కృత్తిక,రోహిణి,మృగశిర,ఆర్ధ్ర,పుర్వసు,పుష్యమి,ఆశ్లేష | పూర్వము |
| మఘ,పుబ్బ,ఉత్తర,హస్త,చిత్త,స్వాతి,విశాఖ | దక్షిణము |
| అనురాధ,జ్యేష్ఠ,మూల,పూ.షాఢ,ఉ.షాఢ,అభిజిత్,శ్రవణం | పశ్చిమము |
| ధనిష్ఠ,శతభిషం,పూ.భాద్ర, ఉ.భాద్ర, రేవతి,అశ్విని,భరణి | ఉత్తరము |

**దశమ పక్షము**

**ప్రాగాది విన్యసేద్ వర్గాన్సవ్య మార్గేణ వై ద్విజా:** **-19**
**సింహే చోత్తర దిగ్ద్వారం పశ్చిమాస్యం వివర్జయేత్**

ఓ ద్విజుడా! పూర్వాది దిశల్లలో సవ్య మార్గములో వర్గులను స్థాపన చేయవలెను. సింహరాశిలో ఉత్తర, పశ్చిమ దిశలలో ద్వారము నిర్మించరాదు.

### వర్గ దిశా పట్టిక

| వర్గము | వర్గములోని అక్షరములు | వర్గదిశ | యోని | అధిపతి |
|---|---|---|---|---|
| అ వర్గు | అ,ఈ,ఉ,ఋ, ఎ,ఐ,ఓ,ఔ | పూర్వము | గరుడుడు | ఇంద్రుడు |
| క వర్గు | క,ఖ,గ,ఘ,ఙ | ఆగ్నేయము | మార్జాలము | అగ్ని |
| చ వర్గు | చ,ఛ,జ,ఝ,ఞ | దక్షిణము | సింహము | యముడు |
| ట వర్గు | ట,ఠ,డ,ఢ,ణ | నైరృతి | శునకము | నిరృతి |
| త వర్గు | త,థ,ద,ధ,న | పశ్చిమము | సర్పము | వరుణుడు |
| ప వర్గు | ప,ఫ,బ,భ,మ | వాయువ్యము | మూషికము | వాయువు |
| య వర్గు | య,ర,ల,వ | ఉత్తరము | గజము | కుబేరుడు |
| శ వర్గు | శ,ష,స,హ | ఈశాన్యము | శశకము | ఈశానుడు |

**ఏకాదశ పక్షము**

**ప్రాగ్దక్షిణే గజద్వారం వృషే ప్రాచ్యాం న చాన్యదిక్**
**పృష్ఠద్వారం న కర్తవ్యం కోణేష్వేవ విశేషత: –20**

పూర్వ దక్షిణ దిశలలో మేష, వృషభ రాశులలో సూర్యుడున్నప్పుడు పూర్వ దిశలలో ద్వారమును నిర్మించవలెను. అన్య దిశలలో నిర్మించరాదు. వెనుక ద్వారము నిర్మించరాదు. విశేషించి కోణములలో ద్వారము ఎప్పుడు నిర్మించరాదు.

**ద్వాదశ పక్షము**

**త్రిషు త్రిషు చ మాసేషు మార్గ శీర్షాదిషు క్రమాత్ –21**
**పూర్వదక్షిణతో యేశపౌలస్త్యాశాం క్రమాదగు:**
**ద్వారే వహ్ని భయం ప్రోక్తం స్తమ్భే వంశ వినాశనమ్ –22**

మార్గశీర్షాది మూడు మూడు మాసములలో క్రమముగా పూర్వ, దక్షిణ, పశ్చిమ, ఉత్తర దిశలలో రాహువు నివసించును. ఆ దిశలలో ఆ మాసములలో ద్వారము నిర్మించిన అగ్నిభయము కలుగును. స్తంభము నిర్మించిన వంశ నాశనమగును.

**మాస దిశా ద్వార పట్టిక**

| మాసము | రాహువున్న దిశ | ద్వార నిర్మాణము |
|---|---|---|
| మార్గశీర్ష,పుష్య,మాఘ | పూర్వము | వర్జితము |
| ఫాల్గుణ, చైత్ర, వైశాఖ | దక్షిణము | వర్జితము |
| జ్యేష్ఠ,ఆషాఢ, శ్రావణ | పశ్చిమము | వర్జితము |
| భాద్రపద,ఆశ్వయుజ,కార్తిక | ఉత్తరము | వర్జితము |

**త్రయోదశ పక్షము**

**రక్ష: కుబేరాగ్ని జలే చ యామ్యే వాయువ్యకాష్ఠాసు చ భానువారాత్**
**వశేత్తమ: చాష్టసు దిక్షు చక్రే ముఖే వివర్జ్యో గమనే గృహే చ –23**

రవి వారాది క్రమములో నైరృతి, ఉత్తరము, ఆగ్నేయము, పశ్చిమము, ఈశాన్యము, దక్షిణము, వాయువ్యము, పూర్వదిశలలో రాహువు నివాసముండును. యాత్ర లేక గృహారంభములలో రాహు దిశను వదలిపెట్టవలెను.

**చతుర్ధశ పక్షము**

**ధ్రువన్యాద్యం గృహం ప్రోక్తం సర్వద్వార వివర్జితమ్**
**ధాన్యే పూర్వదిశిద్వారం దక్షిణే జయసంజ్ఞకమ్ –24**

**ప్రాగ్దక్షిణే నన్దగృహే పశ్చిమే ఖరమేవ చ**
**ప్రాక్పశ్చిమే తథా కాన్తే ప్రత్యగ్యామ్యే మనోరమే –25**
**సువక్త్రే చోత్తరే వర్జ్యం దుర్ముఖే చోత్తరే తథా**
**ప్రాగుత్తరే క్రూరసంజ్ఞే విపదో దక్షిణే తథా –26**
**ధనదే పశ్చిమే వర్జ్యం క్షయం చోత్తరపశ్చిమే**
**ఆక్రన్దే దక్షిణం త్యాజ్యం విపులే పూర్వ మేవచ –27**
**విజయాఖ్యం చతుర్ద్వారమలిన్దై: సర్వతో యుతమ్**
**రాజ్ఞాం సిద్ధికరం ప్రోక్తం సర్వతో భద్ర సంజ్ఞకమ్ –28**

మొదటి గృహము **ధ్రువ** మని చెప్పబడినది. ఏ దిశలోను ద్వారముండదు. రెండవది **ధాన్య** నామము కలిగినది. పూర్వ దిశలో ద్వారముండును. మూడవది **జయ** నామకము దక్షిణదిశలో ద్వారముండును. నాల్గవది **నంద** నామకము పూర్వదిశలలో ద్వారముండును. ఐదవది **ఖర** నామకము పశ్చిమ దిశలో ద్వారముండును. ఆరవది**కాంత** నామకము పూర్వ పశ్చిమ దిశలలో ద్వారముండును. ఏడవది **మనోరమ** నామకము పశ్చిమ దక్షిణ దిశలలో ద్వారముండును. ఎనిమిదవది **సుముఖ** నామకము పూర్వదక్షిణ దిశలలో ద్వారముండును. తొమ్మిదవది **దుర్ముఖ** నామకము ఉత్తరద్వారముండును. పదవది క్రూర నామకము పూర్వ ఉత్తర ద్వారములుండును. పదకొండవది **విపద** నామకము దక్షిణ ద్వారముండును. పన్నెండవది **ధనద** నామకము పశ్చిమ ద్వారము వర్జ్యము. పదమూడవది **క్షయ** నామకము. ఉత్తరపశ్చిమ దిశలలో ద్వారముండును. పద్నాలుగవది **ఆక్రంద** నామకము దక్షిణమును వదిలి మిగిలిన దిశలలో ద్వారముండును. పదిహేనవది **విపుల** నామకము పూర్వ ద్వారముండును. పదహోరవది **విజయ** నామకము నాలుగు దిశలలో ద్వారముండును. వసారాలుండును. ఇది రాజులకు శుభప్రదము మరియు సర్వతోభద్ర నామముతో తెలుపబడినది.

**పంచదశ పక్షము**

**ద్వార చక్రం ప్రవక్ష్యామి యదుక్తం బ్రహ్మణాపురా**

**సూర్యభాద్ భచతుష్కం తు శిరస్యోపరి విన్యసేత్ –29**

**ద్వే ద్వే కోణే ప్రదాతవ్యం శాఖాయుగ్మే ద్వయం ద్వయమ్**

**అధశ్చ త్రీణి దేయాని వేదా మధ్యే ప్రతిష్ఠితా:**

**రాజ్యం స్యాదూర్ధ్వ నక్షత్రే కోణేషూద్వాసనం భవేత్ –30**

**శాఖాయాం లభతే లక్ష్మీం ధ్వజేచైవ మృతిర్భవేత్**

**మధ్యస్థేషు భవేత్సౌఖ్యం చిన్తనీయం సదా బుధై: –31**


**అశ్వినీ చోత్తరాహస్త శ్రుతిమృగా: శుభా:**

**స్వాతౌ పుష్యే చ రోహిణ్యాం ద్వారశాఖావరోపణే –32**

పూర్వము బ్రహ్మ చెప్పిన ద్వారచక్రమును గూర్చి తెలియజేయుచున్నాను. సూర్య నక్షత్రము నుండి నాలుగు నక్షత్రములు ద్వారము (మస్తకము) పైన ఉంచాలి. రెండు రెండు నక్షత్రములు కోణములలో ఉంచాలి. రెండు రెండు నక్షత్రాలు శాఖల యందు, మూడు

నక్షత్రాలు క్రింది భాగములో, నాలుగు నక్షత్రములు ద్వార మధ్యములో కల్పన చేయాలి.

మస్తక నక్షత్రములలో ద్వారనిర్మాణము చేసిన రాజ్యసుఖము, కోణ నక్షత్రములలో ద్వారనిర్మాణము చేసిన ఉద్వాసనము (బయటకువెళ్ళుట) శాఖా నక్షత్రములలో ద్వార నిర్మాణము చేయుట వలన లక్ష్మీప్రాప్తి ధ్వజ (గడప) నక్షత్రములలో ద్వార నిర్మాణము చేసిన మరణము, మధ్య నక్షత్రములలో సుఖము కలుగును. ఈ చక్రము బుద్ధిమంతులైన మనుష్యులు ఆలోచన చేయవలసినది.



## ఏడవ అధ్యాయము

### నక్షత్ర ద్వార పట్టిక

| ద్వారభాగము | మస్తకము | కోణం | శాఖ | గడప | మధ్య |
|---|---|---|---|---|---|
| సూర్యుడున్న నక్షత్రము నుండి | మొదటి నాలుగు నక్షత్రములు | తరువాత ఎనిమిది నక్షత్రములు | తరువాత ఎనిమిది నక్షత్రములు | తరువాత మూడు నక్షత్రములు | తరువాత నాలుగు నక్షత్రములు |
| ఫలితము | రాజ్యసుఖము | ఉద్వాసనము | లక్ష్మీప్రాప్తి | మరణము | సర్వసుఖములు |

అశ్విని ఉత్తర ఉత్తరాషాఢ ఉత్తరాభాద్ర హస్త విశాఖ శ్రవణం మృగశిర నక్షత్రములు శుభకరమైనవి. స్వాతి పుష్యమి రోహిణి నక్షత్రములు ద్వారస్థాపనకు మంచివి.

**2. తిథి విచారము**

**పఞ్చమీ ధనదా చైవ మునినన్దావసౌ శుభమ్**

**ప్రతిపత్సు న కర్తవ్యం కృతే దు:ఖమవాప్నుయాత్**
**ద్వితీయాయాం ద్రవ్యహాని పశుపుత్రవినాశనమ్ –33**

**తృతీయా రోగదా జ్ఞేయా చతుర్థీ భఙ్గకారిణీ**

**కుల క్షయం తథా షష్ఠీ దశమీ ధననాశినీ –34**

**విరోధకృత్వమావస్యా నాస్యాం శాఖావరోపణమ్**

**కేన్ద్రత్రికోణేషు శుభై: పాపైస్త్రయారిగైస్తథా –35**

**ద్యూనామ్బరే శుద్ధియుతే ద్వార శాఖావరోపణమ్**

**శుభం స్యాచ్ఛుభవారే చ పఞ్చకే న త్రిపుష్కరే**
**ఆగ్నేయ ధిష్ణ్యే సోమేహి న కుర్యాత్ కాష్ఠరోపణమ్ –36**

**ప్రణమ్య వాస్తు పురుషం దిక్పాలం క్షేత్రనాయకమ్**

**ద్వార శాఖారోపణం చ కర్తవ్యం తదనన్తరమ్**

**శుభం నిరీక్ష్య శకునమన్యథా పరివర్జయేత్ –37**

పంచమ తిథిలో ధనలాభము సప్తమి, అష్టమి,నవమి తిథులలో శుభము, పాడ్యమిలో ద్వారస్థాపన వలన దు:ఖము కలుగును. ద్వితీయంలో ద్రవ్యహాని పశుపుత్రనాశనము కలుగును.

తదియలో రోగోత్పత్తి, చతుర్థిలో భంగము కలుగును. షష్ఠిలో కులనాశనము, దశమిలో దననాశనము అమావాస్యలో విరోదము. అందువలన ద్వారసాపన చేయరాదు.

**ద్వారతిథి ఫల పట్టిక**

| **తిథి** | **ఫలము** |
|---|---|
| పాడ్యమి | దు:ఖము |
| విదియ | ద్రవ్యహాని |
| తదియ | రోగోత్పత్తి |
| చతుర్థి | భంగము |
| పంచమి | ధనలాభము |
| షష్ఠి | కులనాశము |
| సప్తమి అష్టమి నవమి | శుభము |
| దశమి | ధననాశము |
| అమావాస్య | విరోధము |

లగ్నము నుండి కేంద్రములలో శుభగ్రహములుండి, పాపగ్రహములు 3,6,11 భావాల్లో ఉండి, 7,10 భావములు శుభములైన లగ్నములో ద్వార స్థాపన చేయవలెను. ధనిష్ఠ,శతభిష, పూర్వభాద్ర, రేవతి నక్షత్రములలో, త్రిపుష్కర యోగములలో కృత్తికా నక్షత్రమున్న సోమవారములో ద్వారస్థాపన చేయరాదు. ద్వితీయ తిథిలో ద్రవ్యహాని పశు పుత్రనాశము కలుగును. వాస్తు పురుషునికి దిక్పాలకులకు క్షేత్రపాలునికి ప్రణామము చేసి ద్వారస్థాపన చేయవలెను. శుభశకునములను చూడవలెను. అపశకునములలో ద్వారస్థాపన చేయరాదు.

**3. ద్వార స్థాపన విధి**

**కుడ్యం భిత్యా నకుర్వీత ద్వారం తత్రసుఖే ప్సుభి:**
**కృత్తికా భగమైత్రం తు విశాఖా చ పునర్వసు: –38**
**తిష్యం హస్తం తథార్ద్రాం చ క్రమాత్పూరేషు విన్యసేత్**
**మైత్రం విశాఖా పౌష్ణం చ నైరృత్యం యమదైవతమ్ –39**
**వైశ్వ దేవాశ్వినీ చిత్రా: క్రమాద్దక్షిణమాస్థితా:**
**పిత్ర్యం ప్రోష్ఠ పదార్యమ్ణం తథా మాంసాన్న దైవతమ్ –40**

**వారుణాశ్విన సావిత్ర్యం క్రమాత్పశ్చిమ సంస్థితమ్**
**స్వాత్యాశ్లేషాభిజిత్సౌమ్యం ధనిష్ఠా వైష్ణవం తథా –41**

**యామ్యం బ్రాహ్మం క్రమాత్సౌమ్యం ద్వారేషు చ వినిర్దిశేత్**

**ద్వారర్‌క్షై స్తద్దిశాద్వారం స్థాపయేద్వా విచక్షణ: -42**

**స్తమ్భాద్యారోపణం శస్తం తథైవ విధినాబుధై:**

**అథో ముఖైశ్చ నక్షత్రైర్దేహలీ ఖాతమేవ చ -43**

**తిర్యఙ్ముఖర్‌క్షై ద్వారర్‌క్షైస్తమ్భద్వారావరోపణమ్**

సుఖాభిలాషి యైన పురుషుడు గోడను పగుల గొట్టి ద్వారమును నిర్మించరాదు. కృత్తిక పుబ్బ అనూరాధ విశాఖ పునర్వసు పుష్యమి హస్త ఆర్ద్ర నక్షత్రములు పూర్వదిశలో, అనూరాధ విశాఖ రేవతి మూల భరణి ఉత్తరాషాఢ అశ్విని చిత్త నక్షత్రములు దక్షిణ దిశలో, మఘ పుబ్బ ఉత్తర మూల శతభిష అశ్వని హస్త నత్రక్షములు పశ్చిమదిశలో, స్వాతి ఆశ్లేష అభిజిత్ మృగశిర శ్రవణ ధనిష్ఠ భరణి రోహిణి నక్షత్రములు ఉత్తర దిశలో కల్పన చేయవలెను.

నక్షత్రములు కల్పన చేసిన దిశలలో ద్వారమును స్థాపన చేయవలెను. ఈ విధముగా స్తంభారోపనము చేయవలెను. అధో ముఖ నక్షత్రములలో (ఆశ్లేష విశాఖ మూల ఉత్తరాత్రయం కృత్తిక భరణి మఘ) గడపను ఎత్తుట గోతిని తీయుట చేయవలెను. తిర్యఙ్ముఖ నక్షత్రములలో (అశ్విని పునర్వసు హస్త చిత్త స్వాతి అనూరాధ జ్యేష్ఠ రేవతి) స్తంభము ద్వారముల స్థాపన చేయవలెను.

### 4. స్తంభ స్థాపన విధి

**ప్రాసాదేషు చ హర్మ్యేషు గృహేష్వన్యేషు సర్వదా -44**

**ఆగ్నేయ్యాం ప్రథమం స్తమ్భం స్థాపయేత్తద్విధానత:**

**స్తమ్భోపరి యదా పశ్యేత్కాకగృధ్రాదిపక్షిణ: -45**

**దుర్నిమిత్తాని సంవీక్ష్య తదా కర్తుర్న శోభనమ్**

**తస్మాత్స్తమ్భోపరి ఛత్రం శాఖాం ఫలవతీ తు వా -46**

**ధారయేదథవా వస్త్రం బుధో రత్నాది ని:క్షిపేత్**

**దిక్సాధనం చ కర్తవ్యం శిలాద్వారావరోపణమ్ -47**

**స్తమ్భే చ వాస్తు విన్యాసే తథా చ గృహకర్మణి**

**ప్రాసాదే వా తథా యజ్ఞే మణ్డపే బలికర్మసు -48**

ప్రాసాదములు, గృహములు, రాజభవనములకు, ఆగ్నేయ కోణములో ప్రారంభించి స్తంభములను స్థాపించవలెను. స్తంభములపై కాకి, గ్రద్ధ మొదలగు పక్షులు నివసించిన

అపశకునములుగా భావించవలెను. వీటి దర్శనము వలన గృహ స్వామికి శుభము కలుగదు. అందువలన స్తంభములపై గొడుగు లేక ఫలములతో కూడిన వృక్షశాఖ లేక వస్త్రమును, కప్పవలెను. స్తంభముల క్రింద రత్నాదుల నుంచవలెను. దిశా సాధన చేసి శిలాన్యాసము, ద్వారస్థాపనము చేయవలెను. స్తంభ స్థాపనము వాస్తున్యాసము (ఉంచుట) బలి కర్మలలో దిశాసాధన తప్పక చేయవలెను.

**5. దిశా సాధనము**

**కృత్తికోదయత: ప్రాచీ ప్రాచీ స్యాచ్ఛ్రవణోదయే**
**చిత్రాస్వాత్యన్తరే ప్రాచీ దినప్రాచీ రవే: స్థితా** **–49**
**యది వా శ్రవణం పుష్యం చిత్రా స్వాత్యోర్యదన్తరమ్**
**ఏతత్ప్రాచీ దిశారూపం దన్డమాత్రోదితే రవౌ** **–50**
**ద్వాదశాఙ్గులమానేన శఙ్కునా వా ప్రకల్పయేత్**


కృత్తిక లేక శ్రవణాగ్నినక్షత్రములు ఉదయించినపుడు పూర్వదిశను నిశ్చయించవలెను. చిత్త, స్వాతి నక్షత్రముల అంతముతో సూర్యోదయమగుట వలన పూర్వ దిశను నిశ్చయించవలెను. శ్రవణ, పుష్యమి, చిత్త, స్వాతి నక్షత్రముల అంతరముతో పూర్వదిశా రూపమగునపుడు దండ మాత్రముగా సూర్యోదయమగునపుడు పన్నెండు అంగుళముల కొలతతో శంకువును కల్పన చేయవలెను.

**శిలాతలేఽమ్బు సంశుద్ధే సులిప్తే సమతాఙ్గులే** **–51**
**ఇష్టశఙ్కు ప్రమాణేన సమమణ్డల మాలిఖేత్**
**తన్మధ్యే స్థాపయే ఛ్ఛఙ్కుం వృత్తం కృత్వా ద్విరేఖికమ్** **–52**
**తత్ర చిహ్నంచ తన్మానం మానయో యదనన్తరమ్**
**తేనానుమానేన విషువద్దివసాంతం చ సాధయేత్** **–53**
**యావన్తో వ్యవహి యన్తే తావత్వృతే వినిక్షిపేత్**
**శోధయోద్యోజ యేద్వాపి దక్షిణోత్తరయోర్ద్వయో:** **–54**
**క్రాన్త్యోర్యద వశిష్యేత తత్ప్రాచీ సముదాహృతా** **–55**
**ఈశానమాదిత: పూర్వే ఆగ్నేయాద్ దక్షిణేస్థితా:**
**నైర్ఋత్యాత్పశ్చిమే జ్ఞేయా వాయువ్యాత్సౌమ్యదిక్ స్థితా:** **–56**

శిలా తలము సమతలమై శుద్ధముగా ఉండవలెను. ఇష్టమైన శంకువు యొక్క

ప్రమాణముతో వృత్తమును తయారుచేసి దాని మధ్యలో ఛాయా (నీడ) యొక్క ప్రవేశము నిర్గమ స్థానములో చిహ్నాముండవలెను. రెండవ రోజు కూడా అదే విధముగా శంకువు నుంచవలెను. మరల ఛాయా ప్రవేశ నిర్గమ బిందువుల మీద చిహ్నాముల నుంచి రెండింటి

తేడాను విషువత్ (తుల మేష) సంక్రాంతి దినముల వరకు సాధన చేయవలెను. ఎంత తేడా వచ్చినదో అంత వృత్తములో ఉత్తర దక్షిణ దిశలలో వదలవలెను లేక కలుపవలెను. క్రాంతుల మధ్యలో ఉన్న శేషమును ప్రాచీ దిశగా చెప్పవలెను. ఈశాన్య కోణము నుండి ప్రారంభించి ఆగ్నేయ కోణమువరకు పూర్వ దిశ అగును. ఆగ్నేయ కోణము నుండి నైరృతి కోణము వరకు దక్షిణ దిశ అగును. నైరృతి కోణము నుండి వాయువ్య కోణము వరకు పశ్చిమ దిశ అగును. వాయువ్య కోణమునుండి ఈశాన్య కోణము వరకు ఉత్తరదిశ అగును.




**6. ద్వార ఫల విచారము**

**పూర్వాదిక్రమయోగేన హుతాశే గ్నిభయం భవేత్**
**పర్జన్యే ప్రచురానార్యో జాయన్తే బహు విత్తదా –57**

**మాహేన్ద్రే నృపవాత్సల్యం సూర్యే ... తి క్రోధతా భవేత్**
**సత్యే ... త్వం ... క్రూరత్వం చ భృశం భవేత్ –58**

అన్తరిక్షే చ విజ్ఞేయో నిత్యం చోరసమాగమ:
దక్షిణే స్యాత్పుత్రనాశో వాయవ్యే ప్రేష్యమేవ చ -59
నీచత్వం వితథే జ్ఞేయం గృహే తిష్ఠతి సన్తతి:

శూద్ర కర్మా భవేత్పౌష్ణే నైర్రుత్యే కర్తృనాశనమ్ -60
అధనం భృఙ్గరాజాఖ్యే మృగే పుత్ర వినాశనమ్
పశ్చిమే పిత్ర్యే స్వల్పాయు రధనం చ మహాద్భయమ్ -61

పూర్వాది దిశా క్రమములో అగ్ని పదములో ద్వారము నిర్మించిన అగ్ని వలన భయము కలుగును. పర్జన్య (మేఘము) పదములో ద్వారము నిర్మించిన ఎక్కువ పుత్రికలు, అధికధనము కలుగును. జయంత పదములో అధిక ధనము, మహేంద్ర పదములో ద్వారము నిర్మించిన రాజుతో స్నేహము కలుగును. సూర్య పదములో ద్వార నిర్మాణము వలన అధిక కోపము,

సత్యపదములో నిర్మించిన అసత్య క్రూర స్వభావము, భృశపదములో అత్యంత క్రూరత్వము, అంతరిక్ష పదములో నిర్మించిన దొంగల యొక్క ఆగమనము కలుగును. దక్షిణములో ద్వారము నిర్మించిన పుత్రనాశము, వాయవ్యములో ద్వారము నిర్మించిన నీచ సంతతి కలుగును. వితథలో నీచత్వము,పౌష్ణ పదములో ద్వారనిర్మాణము చేసిన శూద్రకర్మ చేయుట జరుగును. నైర్రుతి పదములో ద్వార నిర్మాణము చేసిన గృహస్వామి నాశనమగును. భృంగరాజ పదములో నిర్ధనము, మృగపదములో ద్వారము నిర్మించిన పుత్రనాశనము, మఘ నక్షత్రములో పశ్చిమములో పిత్రుస్థానములో ద్వారము నిర్మించిన అల్పాయువు ధనభావము, గొప్పభయము కలుగును.

సుగ్రీవే పుత్రనాశం స్తాత్పుష్పదన్తే చ వర్ధనమ్
వరుణే క్రోధ – భోగిత్వం నృపభఙ్గస్తథాసురే -62
నిత్యాతిశోషితాశోకే పాపాఖ్యే పాప సఞ్చయ:
ఉత్తరే రోగవధౌ నిత్యం నాగే రిపుభయం మహత్ -63
ముఖ్యే ధనసుతోత్పత్తిర్భల్లాటే విపులా: శ్రియ:
సోమే తు ధర్మశీలత్వం భుజఙ్గేబహువైరతా -64
కన్యాదోషా: సదాదిత్యే అదితౌ ధన సఞ్చయ:
పదేపదే కృతంశ్రేష్ఠం ద్వారం సత్ఫలదాయకమ్ -65

సుగ్రీవ పదములో పుత్రనాశనము కలుగును. పుష్పదంత పదములో వృద్ధి, వరుణ

భంగము, శోక పదములో ద్వారము నిర్మించిన ప్రతిదినము అతిశోకము కలుగును. పాప పదములో ద్వారనిర్మాణము చేసిన పాపము కలుగును. ఉత్తరములో నిత్యరోగము, మరణము, నాగపదములో శత్రుభయము కలుగును. ముఖ్యపదములో ధనము మరియు పుత్రోత్పత్తి, భల్లాట పదములో అధిక ధనలాభము, సోమ పదములో ద్వారనిర్మాణము వలన ధర్మశీలముండును. భుజంగ పదములో శత్రుత్వము ఆదిత్య పదములో కన్యా దోషము, అదితి పదములో ధనసంచయము కలుగును. శుభఫలములు చెప్పబడిన పదములో ద్వారము నిర్మించిన శుభము కలుగును.

ఉత్తర దిశ

పశ్చిమ దిశ — పూర్వ దిశ

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| రోగ / పాపయక్ష్మ | నాగ | ముఖ్య | భల్లాట | సోమ | భుజంగ | అదితి | దితి / శిఖి |
| శోక | | | | | | | పర్జన్య |
| అసుర | | | | | | | జయంత |
| వరుణ | | | | | | | ఇంద్ర |
| పుష్పదంత | | | | | | | సూర్య |
| సుగ్రీవ | | | | | | | సత్య |
| దౌవారిక | | | | | | | భృశ |
| పితృ / మృగ | భృంగరాజ | గంధర్వ | యమ | గృహక్షత | వితథ | పూష | ఆకాశ / అనిల |

దక్షిణ దిశ

**పద ద్వయం కృతం యత్ర తత్ర మిశ్రఫల ప్రదమ్**

**సూత్రే నవహృతే భాగే వసుభాగే తథైవ చ** **–66**

**ప్రాసాదే కారయేద్ విద్వానావాసే న విచారణా**

**–67**

బహుద్వారేష్వలిన్దేషు న ద్వార నియమః స్మృతః -67





**సదైవ సదనే జీర్ణోద్ధారే సాధారణేష్వపి**

**మూలద్వారం ప్రకర్తవ్యం వటేస్వస్తిక సన్నిభమ్ -68**

**యశ్చాత్రపత్రం ప్రథమగణా కీర్ణం ప్రశస్యమే**

**వీథిప్రమాణాత్పరతో ద్వారం దక్షిణపశ్చిమే -69**

**న కార్యం ప్రథమా కీర్ణం సుఖినం వా ప్రకల్పయేత్**

**ప్రాకారే చ ప్రపాయాం చ ద్వారం ప్రాగుత్తరం న్యసేత్ -70**

**ద్విశాలాసు చ తద్వచ్చ ద్వారం ప్రాగ్వత్ప్రకల్పయేత్**

**చతుర్ద్వారమయే దుర్గే ద్వారదోషో న విద్యతే -71**

గృహ సూత్రమును ఎనిమిది లేక తొమ్మిది భాగములు చేయవలెను. రెండు పదములలో ద్వారనిర్మాణము చేసిన మిశ్రమ ఫలము కలుగును. ప్రాసాద నిర్మాణములో

బుద్ధిమంతులైనవారు ద్వారవిచారము చేయవలెను. గృహ విషయము విచారము చేయవలసిన

అవసరము లేదు. అనేక గడపలు(అలిందములు) కలిగినగృహములో ద్వారముల నియమమును తెలుపరాదు, జీర్ణోద్ధార గృహములో లేక, సాధారణ గృహము యొక్క మూలలో ద్వారమును స్వస్తిక సమానముగా నిర్మించవలెను. దేని ఆతపత్రము ప్రధమ గణములచే కూడి ఉండునో అది శ్రేష్ఠమైనది. వీధి ప్రమాణము కంటె అధిక వెడల్పు కలిగి దక్షిణ పశ్చిమ దిశలందున్న ద్వారమును చిన్నదిగా చేయకూడదు. సుఖముగా లోపలకు వెళ్ళుటకు అనుకూలముగా ద్వారము ఉండవలెను. ప్రాకారములందు మరియు జలగృహములందు పూర్వ ఉత్తర ద్వారములను నిర్మించవలెను. ద్విశాలా గృహములో కూడా ముందు తెల్పిన విధముగా ద్వార నిర్మాణము చేయవలెను. నాలుగు ద్వారములున్న దుర్గములో ద్వారదోషముండదు.

## 7. ద్వార వేధ విచారము

**ప్రధానం యన్మహద్వారం బాహ్యా భిత్తిషు సంస్థితమ్**

**రథ్యావిద్ధం నకర్తవ్యం నృపేణ భూతి మిచ్ఛతా -72**

**సరలేన చ మార్గేణ ప్రవేశో యత్ర వేశ్మని**

**మార్గ వేధం విజానీయాన్నానాశోకఫల ప్రదమ్ -73**

**తరువేధం విజానీయాద్యది ద్వారముఖే స్థితమ్**

**[illegible] -74**

–74





**అపస్మారభయం విద్యాద్నృహోభ్యన్తరవాసినామ్**
**ద్వారాగ్నే పఞ్చవేధం తు దు:ఖ శోకామయప్రదమ్ –75**
**జలస్రావస్తథా ద్వారే మూలేఽ నర్థం చ యోభవేత్**
**ద్వారాగ్రే దేవసదనం బాలానా మార్తిదాయకమ్ –76**

బయటి గోడకు ఉండు ప్రధానమైన మహాద్వారమును ఐశ్వర్యాభిలాషియైన రాజు రథ్య (వీధి) వేధతో నిర్మించరాదు. గృహము సరళ మార్గములో ప్రవేశము కలిగి ఉన్న దానిని మార్గవేధ అందురు. దీని వలన అనేక విధములైన దు:ఖము కలుగును. ద్వారమునకు ఎదురుగా వృక్షమున్న వృక్షవేధ కలుగును. అనేక రోగములు ప్రాప్తించును. అపస్మార భయము గృహములో ఉన్న వారికి కలుగును. ద్వారమునకు ఎదురుగా ఐదు విధములైన ద్వారవేధలున్న దు:ఖము శోకము, రోగము, కలుగును. ద్వారముయొక్క క్రింది భాగములో జలప్రవాహమున్న అనేక అనర్థములు కలుగును. ద్వారమునకు ఎదురుగా దేవ మందిరమున్న బాలలకు కష్టములు కలుగును.

**దేవ ద్వారం వినాశాయ శాఙ్కరం ద్వారమేవ చ**
**బ్రాహ్మణో యచ్చ సంవిద్ధం తద్భవేత్ కులనాశనమ్ –77**
**గృహమధ్యే కృతం ద్వారం ద్రవ్యధాన్యవినాశనమ్**
**అవాతకలహం శోకం నార్యావాసం ప్రదూషయేత్ –78**
**ఉత్తరే పఞ్చమం ద్వారం బ్రహ్మణో విద్ధముచ్యతే**
**తస్మాత్సర్వ శిరా హ్యేవ మధ్యే చైవ విశేషత: –79**
**ద్వారం న కారయేద్ధీమాన్ ప్రాసాదే తు విపర్యయ:**
**దేవతా సన్నిధానే తు శ్మశానాభిముఖం తథా –80**
**స్త్రీనాశం స్తమ్భవేధే స్యాత్పాషాణే చ తథైవ చ**
**దేవతాసన్నిధానస్థే గృహే గృహపతే: క్షయ: –81**
**శ్మశానాభిముఖే గేహే రాక్షసాద్భయమాదిశేత్**
**చతు:షష్ఠి పదం కృత్వాం మధ్యే ద్వారం ప్రకల్పయేత్ –82**

శివ బ్రహ్మ మందిరములు ద్వార సమీపమున ఉన్న కులనాశనమగును. గృహమధ్యభాగములో నిర్మించిన ద్వారము వలన ద్రవ్య,ధాన్యనాశమగును. అకారణ కలహము,

బ్రహ్మ వేధ అందురు. అందువలన బుద్ధిమంతుడైన మనుష్యుడు కోణములో మరియు మధ్య భాగములో ద్వారము నిర్మించరాదు. రాజప్రాసాద విషయములో దీనికి వ్యతిరేకముగా ఉండును. దేవతా సమీపములో, శ్మశానమునకు ఎదురుగా గృహమును నిర్మించిన విపరీత ఫలితములు కలుగునని గుర్తించవలెను. ద్వారమునకు స్తంభ వేధ లేక పాషాణవేధ వలన స్త్రీ నాశము జరుగును. దేవతా సమీపములో గృహమున్న గృహస్థుడు నాశనమగును. శ్మశానమునకు ఎదురుగా గృహమున్న రాక్షస భయము కలుగును. చతుష్షష్టి (అరవై నాలుగు) పదముల వాస్తు కల్పన చేసి మధ్యలో ద్వార నిర్మాణము చేయవలెను.

**8. ద్వార ప్రమాణము**

**విస్తారాద్ ద్విగుణోచ్ఛ్రాయ స్తత్రిభాగ: కటిర్భవేత్**
**విస్తారార్థం భవద్గర్భో విత్తయోన్య: సమన్తత: -83**

**గర్భపాదేన విస్తీర్ణం ద్వారం ద్విగుణముచ్ఛ్రితమ్**
**ఉచ్ఛ్రాయాత్ పాదవిస్తీర్ణా శాఖా తద్వదుదుంబరా -84**

**విస్తార పాదప్రమితం బాహుల్యం శాఖయో: స్మృతమ్**
**త్రిపఞ్చసప్తనవభి: శాఖాభిర్ద్వారమిష్యతే -85**

**కనిష్ఠ మధ్యమం జ్యేష్ఠం యథాయోగం వికల్పయేత్**
**విస్తారాద్ ద్విగుణోచ్ఛ్రాయశ్చత్వారింశద్భిరుత్తమమ్ -86**

ద్వారము యొక్క వెడల్పుకు రెట్టింపు ఎత్తు ఉండును. ఎత్తులో మూడవభాగము కటి ప్రదేశముండును.వెడల్పులో సగభాగము గర్భముండును. విత్తయోని నాలుగు ప్రక్కల ఉండును. గర్భప్రమాణములో నాల్గవ భాగమునకు సమానమైన వెడల్పు, దానికి రెట్టింపు ఎత్తు ఉండును. ఎత్తులో నాల్గవభాగమునకు సమానమైన వెడల్పు కలిగిన గడప యొక్క ద్వారశాఖ ముండును. వెడల్పులో నాల్గవభాగమునకు సమానమైన శాఖను పెంచతూ పోవలెను.మూడు, ఐదు, ఏడు, తొమ్మిది శాఖలు కలిగిన ద్వారము ఇష్టమును కలిగించును. ఇది కనిష్ఠ మధ్యమ, శ్రేష్ఠము అగును. దీనిని యథా యోగ్యముగా తగినట్టుగా నిర్మించవలెను. వెడల్పుకు రెట్టింపు ఎత్తు ఉండును. నలభై హస్తములు ఉత్తమముగా చెప్పబడినది.

**ధన్యముత్తమ మాయుష్యం ధనధాన్యకమేవ చ**

**శతం చాశీతిసహితం వాతనిరమనం భవేత్ -87**
**అధికం దశభిస్తద్వత్తథా షోడశభి: శతమ్**

శతమానం తృతీయం తు భవిత్యశీతిభిస్తథా -88
దశద్వారాణి చైత్రాని క్రమేణోక్తాని సర్వదా
అన్యాని వర్జనీయాని మానసోద్వేగదాని తు -89

ఉత్తమ గృహము ధనము, ధాన్యము, ఆయువును కలిగించును. 180 కిటికీలున్న గృహము గాలికి అనుకూలముగా ఉండును. అందువలన 110,116,100,75,లేక80 ద్వారములుండవలెను. ఈ విధముగా పది విధములుగా ద్వార క్రమమును తెలిపిరి. మిగిలిన ద్వారములను వదలి పెట్టవలెను. అవి మనస్సుకు ఉద్వేగము కలిగించును.

**9. ద్వార వేధ పరిహారము**

ద్వార వేధం తు యత్నేన సర్వథా పరివర్జయేత్
గృహోచ్ఛ్రాయాద్ ద్విగుణితం త్యక్త్వా భూమిం బహి:స్థిత: -90
న దోషాయ భవేద్వేధో గృహస్య గృహిణస్తథా
గృహార్థం గృహిణీ జ్ఞేయా గృహాత్పూర్వోత్తరా శుభా -90
పక్షిణీ సా తథైవ స్యాదన్యగేహే న సిద్ధదా:
పృష్ఠద్వారం నకర్తవ్యం ముఖద్వారావరోధనమ్ -92
పిహితే తు మూఖద్వారే కులనాశో భవేద్ధ్రువమ్
పృష్ఠ ద్వారే సర్వనాశ: స్వయముద్ఘాటితే తథా -93

ద్వారవేధను ప్రయత్నముతో నివారింపవచ్చును. గృహము యొక్క ఎత్తుకు రెట్టింపు దూరములో వేధ ఉన్న గృహమునకు గృహస్వామికి వేధా దోషము కలుగదు. గృహములో సగభాగము గృహిణి అగును. అది పూర్వ ఉత్తరములలో శుభమును కలిగించును. మరియు పక్షిణి అగును. ఇతరులచే నిర్మించిన గృహము శుభము కలిగించదు. ముఖ ద్వారమునకు అవరోధము (అడ్డు) కలిగించు పృష్ఠ (వెనుక) ద్వారము ఎప్పుడు నిర్మించరాదు. ముఖ ద్వారమునకు అవరోధము కలిగిన కులనాశనమగును. పృష్ఠద్వారము తనంతతానే తెరుచుకున్న సర్వనాశనమగును.

**10. కపాట (తలుపు) లక్షణము**

మానోనేవ్యసనం కుర్యాదధికే నృపతేర్భయమ్
అర్ధఖండం యదిద్వారం దలవేధవిధనిర్దిశేత్ -94
కపాట ఛ్ఛిద్రవేధం చ కపాటే వై క్షయోభవేత్

యత్ర విద్ధం యదా ద్వారం ప్రాసాదే చ దనక్షయ: –95





**స్తమ్భం వా రవతే యస్య తస్య వంశక్షయో భవేత్**

**త్రికోణం శకటాకారం శూర్పవ్యజన సన్నిభమ్ –96**

**మురజం వర్తులం ద్వారం మానహీనం చ వర్జయేత్**

**త్రికోణే పీడ్యతే నారీ శకటే స్వామినో భయమ్ –97**

**శూర్పే ధనవినాశ: స్యాద్ధనుషి కలహ: స్మృత:**

**ధననాశస్తు మురజే వర్తులే కన్యకోద్భవ: –98**

ద్వారప్రమాణము కన్న తక్కువ ఉన్న దు:ఖము, ఎక్కువ ఉన్న రాజభయము కలుగును. ఖండితమైన అస్తవేధయగును. తలుపు ఛిద్రమైన (విరిగిన) **ఛిద్ర**వేధ అగును. దీని వలన నాశనము కలుగును. ప్రాసాదములో ఆ విధముగా జరిగిన ధనహాని జరుగును. ద్వారస్తంభము ధ్వనిని కలిగించు గృహములో ఉన్న వారి వంశము నాశనమగును. **త్రికోణాకారము, శకటాకారము** (బండి) **సూపాకారము** (చేట) **వ్యజనాకారము మురజాకారము** (మద్దెల) **వర్తులాకారము** (గుండ్రము)తక్కువ ప్రమాణము కలిగిన ద్వారములను వదలి పెట్టవలెను. త్రికోణ ద్వారమువలన స్త్రీలకు పీడ, శకటాకారము వలన గృహస్వామికి భయము, సూపాకారము వలన ధననాశనము, ధనుషాకారము వలన కలహము, మురజాకారము వర్తులాకారము వలన కన్యాసంతతి కలుగును.

**మధ్య హీనం చ యద్ ద్వారం నానా శోక ఫలప్రదమ్**

**స్తమ్భాగ్రే విన్యసేత్ కాష్ఠం పాషాణం నైవ ధారయేత్ –99**

**నృపాలయే దేవగేహే పాషాణానాం చ కారయేత్**

**ద్వారశాఖా నృపాణాం తు గేహే పాషాణనిర్మితా –100**

**కర్తవ్యం నేతరేషాం చ కారయేన్మతిమాన్నర:**

**గృహమధ్యే కృతం స్తమ్భం బ్రహ్మణో వేధముచ్యతే –101**

**భిత్తి శ్చైవ నకర్తవ్యా సబ్రహ్మస్థానముచ్యతే**

**తత్స్థానం యత్నతో రక్షేద్ గృహే కీలాదికైస్తదా –102**

**బాణ్డేనాశుచినా తద్వచ్ఛల్యేన భస్మనా తథా**

**రోగా నానావిధా: శోకా జాయన్తే తత్ర నిత్యశ:**

ద్వార మధ్య భాగము హీనముగా ఉన్న అనేక విధములైన దు:ఖము కలుగును. స్తంభము యొక్క పై భాగములో కర్రను పెట్టవలెను. రాయిని పెట్టరాదు. రాజ గృహములు

దేవాలయములలో రాతిద్వారములు ద్వారా శాఖలు నిర్మించవచ్చును. ఇతరుల గృహములలో





రాతితో ఎప్పుడు ద్వారములు నిర్మించరాదు. గృహమధ్యములో స్తంభమున్న బ్రహ్మవేధ యగును. గృహమధ్యములో గోడను నిర్మించరాదు. ఆస్థానమును బ్రహ్మస్థానమందురు. బ్రహ్మస్థానమును గృహస్థుడు ప్రయత్నముతో రక్షింపవలెను. అశుభ్రముతో కూడిన వస్తువులు, ఎముకలు, భస్మము, మున్నగు వాటి నుండి రక్షణ కల్పించవలెను. ఆవస్తువులున్న గృహములో నివసించువారు అనేక విధములైన రోగములతో ఎల్లప్పుడు దు:ఖమును పొందుదురు.

## 11. శకట లక్షణము

**ద్వారస్యోపరి యద్ ద్వారం తద్ ద్వారం శకటం స్మృతమ్ -103**
**చతుష్షష్ట్యఙ్గులోత్సేధం చతుస్త్రింశచ్చవిస్తరమ్**
**ద్వారస్యోపరి యత్నేన శివాయ శకటం చ యత్**
**అధ్మా తే క్షుద్రజం ప్రోక్తం కులే కులవినాశనమ్ -104**
**పీడాకరం పీడితం చ అభావం మధ్యపీడితమ్**
**బాహ్యోన్నతే ప్రవాస: స్యాద్ దిగ్భ్రాన్తే దస్యుతో భయమ్ -105**
**దౌర్భాగ్యం నిధనం రోగా దారిద్ర్యం కలహం తథా**
**విరోధశ్చార్థ నాశశ్చ సర్వ వేధే క్రమాద్భవేత్ -106**
**పూర్వేణ ఫలితా వృక్షా: క్షీర వృక్షాశ్చ దక్షిణే**
**పశ్చిమేన జలం శ్రేష్ఠం పద్మోత్పల విభూషితమ్ -107**

ద్వారముపై ఉన్న ద్వారమును శకటమందురు. 64 అంగుళముల ఎత్తు 34 అంగుళముల వెడల్పు కలిగిన ద్వారముపై శకట నిర్మాణము కల్యాణ కరమగును. అది శుభము చేయునిచో క్షుద్రజమందురు. కులనాశనము కలిగించును. పీడను పొందు ద్వారము బాధను కలిగించును. మధ్యలో పీడను పొందు ద్వారము అభావమును కలిగించును. బయటకు ఎత్తుగా ఉన్న ద్వారము పరదేశగమనమును కలిగించును. దిక్కుల భ్రాంతిని కలిగించు ద్వారము చోరభయమును దుర్భాగ్యమును, మరణమును, రోగమును, దరిద్రమును, కలహమును, అర్థ క్షయమును కలిగించును. ఈ ఫలితము పూర్వాది దిశలలో ఉన్న వేధకు వర్తించును. పూర్వదిశలో ఫలముల నిచ్చు వృక్షము దక్షిణములో పాల నిచ్చు వృక్షము శుభమును కలిగించును. పశ్చిమ దిశలో పద్మములు ఉత్పలములతో కూడిన జలము శ్రేష్ఠము.

## 12. గృహస్థితి విచారము

**సర్వతశ్చాపి కర్తవ్యం పరిఖావలయాదికమ్**
**[illegible] -108**

వారుణే శ్రీనివాసస్తు వాయవ్యే గృహమాలికా
ఉత్తరే యజ్ఞశాలాతు నిర్మాల్య స్థానముచ్యతే –109
వారుణే సోమదైవత్యే బలినిర్వాపనం స్మృతమ్

పుర్వతో వృషభస్థానం శేషం స్యాత్సురభ్యాలయుధమ్ –110
జలవాపీ తథేశాన్యే విష్ణోర చ జలశాయనమ్
ఏవమాయతనం కుర్యాచ్ఛుభమణ్డప సంయుతమ్ –111

గృహమునకు నాలుగు ప్రక్కల పరిఖ (కందకము) వలయములను నిర్మించవలెను. దక్షిణములో తపోవన స్థానము, ఉత్తరములో మాతృకలస్థానము నిర్మించవలెను. పశ్చిమములో లక్ష్మీగృహము, వాయవ్యములో గృహపంక్తి, ఉత్తరములో యజ్ఞశాలను, శుభ్రమైన స్థానమును నిర్మించాలి.సోమ దేవతకు ఉత్తరదిశలో బలి స్థానము చెప్పబడినది. పూర్వదిశలో వృషభ స్థానము. మిగిలినది కామధేనువు స్థానమగును. ఈశాన్య దిశలో ఉన్న జలాశయము విష్ణు స్థానముగా చెప్పబడినది. ఈ విధముగా సుందరమైన మండపములతో కూడిన గృహమును నిర్మించవలెను.

ఘణ్టావితానకసతోరణ చిత్ర యుక్తం
నిత్యోత్సవ ప్రముదితేన జనేన సార్ధమ్
య: కారయేత్సురగృహం భవనం ధ్వజాఢ్యం
శ్రీస్తం నముఞ్చతి సదా దివి పూజ్యతేచ –112
ఏవం ద్వారార్చనవిధిం కృత్వా ద్వారబలిం తత:
మహాధ్వజం ద్వారముఖే ప్రవేశ సమయే కృతమ్ –113

పుత్ర దార ధనాదీనాం వృద్ధిదం సర్వకర్మణీ
ఇతి ద్వార విధి: ప్రోక్తో మయా బ్రహ్మ ముఖో దిత:
య:కరోతి విధానేన స సుఖీ పుత్రవాన్ భవేత్ –114

ఘంట, వితానము, తోరణము, చిత్రములు, ధ్వజ చిహ్నములతో కూడిన దేవతా భవనమును ప్రసన్న చిత్తముతో నిర్మించు పురుషుడు ఎల్లప్పుడు లక్ష్మీ సంపన్నుడై ఉండును. స్వర్గములో కూడ పూజనీయుడగును. ద్వారపూజ బలి నిర్వహించిన తరువాత గృహప్రవేశ సమయములో మహా ధ్వజమును ద్వారముపై స్థాపించవలెను.దాని వలన పుత్రులు, ధనము మున్నగునవి వృద్ధియగును. నేను బ్రహ్మద్వారా వినిన ద్వార నిర్మాణ విషయము తెలిపితిని. ఈ విధముగా ద్వార నిర్మాణము చేయువారు పుత్రులతో సుఖముగా ఉందురు.

ఏడవ అధ్యాయము సమాప్తము

# ఎనిమిదవ అధ్యాయము

## జలాశయ విచారము

**1. జలాశయ విచారము**

**అధునా కథయిష్యామి వాపీకూపక్రియావిధిమ్**
**తడాగపుష్కరోద్యాన మణ్డపానాం యథాక్రమమ్ –1**
**ఆయవ్యయాది సంశుద్ధిం మాస శుద్ధిం తథైవ చ**
**యథా గేహే దేవగేహే తథైవాత్రవిచారయేత్ –2**
**త్రికోణం చతురస్రం చ వర్తులం చోత్తమం స్మృతమ్**
**ధనుషం కలశం పద్మం మధ్యమం తజ్జలాశ్రయమ్ –3**
**సర్పోరగం ధ్వజాకారం న్యూనం (ప్రోక్తం) చ నిన్దితమ్**

ఇప్పుడు వాపి (దిగుడు బావి), కూపము (బావి) తటాకము (చెరువు)పుష్కరము (తటాక విశేషము) ఉద్యానవనము మండపముల నిర్మాణ విధిని క్రమముగా తెలియ జేయుచున్నాను. గృహము మందిరములు నిర్మించునపుడు ఏ విధముగా విచారణ చేయుదుమో అదే విధముగా కూపాది నిర్మాణములో ఆయ వ్యయ విచారము మాస శుద్ధి విచారము చేయవలెను. త్రికోణము, చతురస్రము, గోళాకారములో వాపి, కూపాది నిర్మాణములు ఉత్తమముగా ఉండును. ధనుషాకారము, కలశాకారము, కమలాకారము, కలిగిన జలస్థానములు మధ్యమములు, సర్పము ఉరగము (కొండశిలువ) ధ్వజాకారములు కలిగిన జలాశయములు నిందితమగును.

**2. మాస శుద్ధి విచారము**

**కోశో ధాన్యం భయం శోకనాశనం సౌఖ్యమేవ చ –4**
**భయం రోగం తథా దు:ఖం కీర్తి ద్రవ్యాగ్నిజం భయమ్**
**యశశ్చ క్రమతశ్చైత్రమాసాదేస్తత్ఫలం స్మృతమ్ –5**
**రోహిణీ చోత్తరాత్రీణి పుష్యం మైత్రం చ వారుణమ్**
**పిత్ర్యం చ వాస్తుదైవత్వం భగణో వారిబన్ధనే –6**

**జలశేషో భవేత్పూర్వే భౌమే రిక్తం వినిర్దిశేత్**
**–7**

**నన్దా భద్రా జయా రిక్తా పూర్ణా చైవ యథా క్రమాత్**
**యథానామ ఫలం కుర్యాదిత్యాహ కర్మకృత్తథా -8**

చైత్రాది మాసములలో జలాశయము నిర్మించిన క్రమముగా కోశము,ధాన్యము భయము, శోకనాశము, సుఖము, భయము, రోగము, దు:ఖము, కీర్తి, ద్రవ్యము, అగ్నిభయము, యశస్సు కలుగును.

**మాస ఫల చక్రము**

| **మాసము** | **ఫలము** | **మాసము** | **ఫలము** |
|---|---|---|---|
| చైత్రము | కోశము (ధనం) | ఆశ్వయుజము | రోగము |
| వైశాఖము | ధాన్యము | కార్తీకము | దు:ఖము |
| జ్యేష్ఠము | భయము | మార్గశిరము | కీర్తి |
| ~~అషాఢము~~ | ~~శోకనాశము~~ | ~~పుష్యము~~ | ~~ద్రవ్యము~~ |
| శ్రావణము | సుఖము | మాఘము | అగ్నిభయము |
| భాద్రపదము | భయము | ఫాల్గుణము | యశము |

రోహిణి ఉత్తర ఉత్తరాషాఢ ఉత్తరాభాద్ర పుష్యమి అనూరాధ శతభిషం మఘ ధనిష్ఠ శ్రవణ నక్షత్రములలో అన్ని జలాశయములు త్రవ్వుట చేయవలెను. ఆది, మంగళ,శని వారములలో జలాశయము ఆరంభించిన జలము ఎండిపోవును.మంగళవారము శనివారము లలో జలాశయము ఆరంభించిన తక్కువ జలముండును. మిగిలిన వారములలో జలాశయమును ఆరంభించవలెను. నంద (1,6,11) భద్ర (2,7,12) జయ (3,8,13) రిక్త (4,9,14) పూర్ణ (5,10,15) తిథులలో క్రమముగా నామాను రూపముగా ఫలముండునని కర్మకర్తలు తెలిపిరి.

**3. లగ్న శుద్ధి విచారము**

**లగ్నే శశాఙ్కోऽథ జలోదయే వా పూర్ణ: శశీ కేన్ద్ర గతో వ్యయే వా**
**లగ్నేऽథ జీవో భృగుజేऽథ సౌమ్యే జలం చిరస్థం సురసం సుగన్ధమ్ -9**
**భృగు జేऽస్తగే స్యాచ్చకుజే తృతీయే షష్ఠే రవౌ లాభ గతేऽర్క పుత్రే**
**చన్ద్రేష్టషష్ఠో వ్యయవర్జితే చ ప్రియం జలం తద్ భవతీహ చిత్రమ్ -10**

సౌరి తృతీయే మదనే చ చన్ద్రే షష్ఠే రవౌ లాభగతే చ భౌమే



## ఎనిమిదవ అధ్యాయము

**కేన్ద్రే శుభైశ్చాష్టమ వర్జితైశ్చ జలం స్థిరం స్యాద్ధన పుత్రదం చ –11**

చంద్రుడు లగ్నంలో లేక జలరాశులలో (4,8,12) ఉన్న లేక పూర్ణ చంద్రుడు కేంద్రములలో (1,4,7,10) లేక పన్నెండు స్థానములో ఉన్న,లగ్నములో శుక్రుడు లేక బుధుడున్న సమయములో జలాశయమును త్రవ్వటం ప్రారంభించిన ఆ జలము తీపిగ, సుగంధ యుక్తముగా ఉండును.

మంగళ గ్రహము మూడవ స్థానములో, శుక్రుడు ఏడవ స్థానములో, సూర్యుడు ఆరవస్థానములో, శని పదకొండవ స్థానములో,చంద్రుడు పన్నెండు ఆరు ఎనిమిది స్థానములు వదలి మిగిలిన స్థానములలో ఉన్నప్పుడు జలాశయము ప్రారంభించిన జలము తియ్యగా ఉండును. శని మూడవ భావములో, చంద్రుడు ఏడవభావములో, సూర్యుడు ఆరవభావములో, కుజుడు పదకొండవ భావములో, అష్టమభావము వదలి కేంద్రములలో శుభగ్రహము లున్నప్పుడు జలాశయము ప్రారంభించిన జలాశయములో జలము స్థిరముగా ఉండును. ధన పుత్రాది లాభము కలుగును.

**కేన్ద్ర త్రికోణేషు శుభస్థితేషు పాపేషు కేన్ద్రాష్టమ వర్జితేషు**
**సర్వేషు కార్యేషు శుభం వదన్తి ప్రాసాద కూపాది తడాగ వాప్యామ్ –12**
**చన్ద్రోదయే తద్దివసే సురేజ్యే కేన్ద్రస్థితే చోపచయై: ఖలైశ్చ**
**ఉద్యానకూపాదితడాగవాపీ జలాశయనాం కరణం ప్రశస్తమ్ –13**
**సర్వేషు లగ్నేషు శుభం వదన్తి విహాయ సింహాలిధనుర్ధరాంశ్చ**
**గ్రహై: స్సదాలోకన యోగ సౌమ్య యోగాత్త్రకుర్యాజ్జలభాంశవర్గే –14**

కేంద్రములలో కోణములలో శుభగ్రహములున్నప్పుడు, పాపగ్రహములు కేంద్రములు, అష్టమస్థానము వదలి మిగిలిన స్థానములలో ఉన్నపుడు,తటాకాదులు నిర్మించిన సమస్త కార్యములలో శుభము కలుగును.

చంద్రుడు లగ్నములో సోమవారము ఉన్నప్పుడు, గురువు కేంద్రములో,పాప గ్రహములు ఉపచయ స్థానములో (3,6,10,11) ఉన్నప్పుడు ఉద్యాన కూప తటాకములు నిర్మించిన శుభము కలుగును. సింహ వృశ్చిక ధనుర్లగ్నములను విడిచి అన్ని లగ్నములు శుభమని చెప్పిరి. అందువలన శుభగ్రహముల దృష్టి కలిగినపుడు, సౌమ్య యోగము నవాంశ వర్గులలో జలస్థానమును ప్రారంభించవలెను

**4. జలాశయ దిశా విచారము**

**సర్వాసు దిక్షు సలిలం ప్రకుర్యాద్విహాయ నైరృత్య వ్యయమాగ్నివాయూన్**
**పూర్వోత్తరే శాన జలేశ దిక్షు కృతం జలం సౌఖ్యసుతప్రదం చ** **–15**

**నపూర్వకం వారుణదిక్స్థితం చ వివర్జయేన్మధ్య గృహస్థితం చ**
**క్రమేణ గర్గాదివశిష్ఠముఖ్యా దిశా స్థితానాం చ జలాశయానామ్** **–16**

**పుత్రార్తి రగ్నేశ్చ భయం వినాశ: స్త్రీణాం కలిర్బాహ్యమథౌష్ట్యమేవ**
**నై: స్వం ధనం పుత్రవివృద్ధిరుక్తా పూర్వాదిదిక్షు ఫలమేతదేవ** **–17**

నైరృతి, దక్షిణము, ఆగ్నేయము, వాయువ్య దిశలను వదలి మిగిలిన దిశలలో జలాశయమును నిర్మించవలెను. ఈశాన్యదిశలో జలాశయమును నిర్మించిన సుఖము పుత్రలాభము కలుగును. పూర్వపశ్చిమ దిశలలో కూడా పూర్వోక్తఫలము కలుగును. గర్గ

వశిష్ఠాది ఋషులు పూర్వాది సర్వదిశలల్లో క్రమముగా జలాశయములు నిర్మించుట వలన కలుగు ఫలితములను తెల్పిరి. పుత్రకష్టము, అగ్నిభయము, వినాశము, స్త్రీ కలహము, దుష్టత్వము, నిర్ధనత్వము, ధనలాభము పుత్రవృద్ధి.

**జలాశయ దిశా ఫల విచారము**

| **జలాశయమున్న దిశ** | – | **ఫలము** |
|---|---|---|
| తూర్పు | – | పుత్ర కష్టము |
| ఆగ్నేయము | – | అగ్నిభయము |
| దక్షిణము | – | వినాశము |
| నైరృతి | – | స్త్రీ కలహము |
| పశ్చిమము | – | దుష్టత్వము |
| వాయువ్యము | – | నిర్ధనత్వము |
| ఉత్తరము | – | ధనలాభము |
| ఈశాన్యము | – | పుత్రలాభము |

**వ్యాస ప్రమాణం ద్విగుణం చ గుణ్యం హారస్య హారోత్తర తోత్తరస్య**

**మధ్యే ష్టే హారేష్వసి పిణ్డసంజ్ఞమేకాదిహారా విషమా: ప్రశస్తా:** **–18**

**ఆద్యన్తయోర్మధ్యవియుక్త మేతత్తదా వినాశం కురుతే సపత్న్యా: -19**

**పూర్వాపరౌ చోత్తరయామ్యగేషు ఛిద్రేషుహోరేష్వపి మధ్యభాగే**

**కుర్వన్తి శోకం వధబన్ధునాశం హోరేషు మధ్యే ష్వపి చిన్త్యమేతత్ -20**

జలస్థానము యొక్క వెడల్పుకు రెట్టింపు ప్రమాణమున్న దానిని **హోర** మందురు. అటువంటి ఎనిమిది హోరములతో పిండసంజ్ఞ ఉండును. వాటిలో విషమసంజ్ఞ (1,3,5,7) కలిగిన హోరములను శ్రేష్ఠముగా తెలుపుదురు.

ఒక హోరభాగము తరువాత సంధి స్థానములో జలస్థానమున్న వ్యాధి, వినాశము, భయము,శోకము కలుగును. మరియు హోరము యొక్క మధ్యభాగమును వదలి, ఆది అంతరములలో జలస్థానమున్న సపత్నీ వినాశము కలుగును. పూర్వ పశ్చిమ ఉత్తర దక్షిణములందున్న హోరముల మధ్య స్థానములో జల భాగమున్న శోకము, మరణము, బంధునాశము జరుగును. ఈ విషయమును మధ్యలో హోరములున్నప్పుడు విచారణ చేయవలెను.

**ఆద్యన్త యోర్వారగతేషు సూత్రం సర్వేషు హోరాగ్ర గతే శుభా స్యాత్**

**భ్రాతృన్ కలత్రదియథోత్తాణిహోరస్య హోరోత్తరోత్తరస్య -21**

**దిగ్మధ్యసంస్థా: శుభదా నరాణాం వ్యజ్గేషు మధ్యం పశుపక్షినాశనమ్**

**యామ్యోత్తరం హీనధనం కరోతి హీనోదకం హీనధనం కరోతి -22**

హోరసూత్రము యొక్క మధ్యభాగములో జలాశయమున్న శుభము కలుగును. ఈవిధముగా హోరము యొక్క ఉత్తరోత్తర క్రమములో ఉన్న జలాశయము వలన సోదరునికి, భార్యకుశుభమని తెల్పిరి. ఈ దిశ యొక్కమధ్య భాగములో జలాశయమున్న శుభము కలుగును. విదిశలో జలాశయమున్న పశు పక్షులకు మనుష్యులకు అశుభము కలుగును. దక్షిణ ఉత్తర దిశలలో జలాశయమున్న నిర్ధనత్వము కలుగును. తక్కువ జలమున్న ధన హీనులగుదురు.

**5. గ్రహస్థితి ననుసరించి ఫలము**

**చతుర్థాష్టమగై: పాపైర్లగ్నగే వా ఖలగ్రహై:**

**చన్ద్రేఒష్టమే తదాకర్తా మ్రియతే మాసమధ్యత: -23**

**కేన్ద్రే పాప గ్రహైర్యుక్తే అష్టమే చ వ్యయేపివా**

**ధర్మస్థానగతైర్వాపి తజ్జలం క్షీయతేఒచిరాత్ -24**

**తజ్జలే వర్షమధ్యేతు న తిష్ఠతి జలాశయే** **–25**

**ఏక: పాపోఽ ష్టమస్థోఽపి చతుర్థే సింహికాసుత:**

**నవమే భూమి పుత్రస్తు తజ్జలం విషవత్స్మృతమ్** **–26**

జలాశయము ప్రారంభించు సమయములో నాలుగు, ఎనిమిది భావములలో పాప గ్రహములున్నను, లగ్నములో పాపగ్రహములున్నను చంద్రుడు ఎనిమిదవ భావములోఉన్నను గృహస్వామి ఒక నెలలో మరణించును.

కేంద్రములో లేక 8,9,12 భావములలో పాప గ్రహములున్నపుడు జలాశయములోని జలము కొన్ని దినములలోనే నష్టమగును. కేంద్రములో శని, కుజుడు, సూర్యుడు, ఎనిమిదవ భావములో చంద్రుడున్న వర్షము వచ్చు వరకు జలముండదు.

ఒక్క పాప గ్రహమైన 8వ భావములో ఉన్న లేక నాల్గవ భావములో రాహువు, తొమ్మిదవ భావములో కుజుడు ఉన్న జలాశయములో ఉన్న జలము విషతుల్యమగును.

**6. జలాశయారంభ విధిము**

**నన్దాద్యా: పూజనీయా శ్చ పూర్వోక్తేనైన మార్గత:**

**ఈశానాది క్రమేణైవ న్యసేద్ దిక్శోధితే స్థలే** **–27**

**మధ్యే పూర్ణా విని: క్షిప్య కుమ్భోపరి శుభే దినే**

**వరుణస్య విధాయాదౌ పూజామ మంత్రైశ్చవారుణై:** **–28**

**వటవేత సకీలానాం శిరాస్థానే నివేశనమ్**

**తతో గ్రహార్చనం వాస్తుపూజావిధిమత: పరమ్** **–29**

నందాది శిలలను పూర్వోక్త రీతిలో పూజించి, ఈశాన్యాది క్రమములో దిక్శోధన చేసి స్థలములో స్థాపనచేయవలెను. మధ్యలో శుభవారములో పూర్ణను కలశముపై స్థాపన చేసి వరుణ మంత్రముతో వరుణదేవుని పూజించవలెను. తరువాత శిరోభాగములో మర్రి లేక బెత్తములతో చేసిన మేకులతో గ్రహములకు వాస్తు పూజచేయవలెను.

**7. జలాశయ ప్రతిష్ఠా ముహూర్తము**

**సౌమ్యాయనే కీటగతే పతఙ్గే మధు: వినా శీతకరే సుపూర్ణే**

**తథా విరిక్తే వికృతే చ వారే కార్యాప్రతిష్ఠా చ జలాశయానామ్** **–30**

**లగ్నేషు సౌమ్య గ్రహవీక్షితేషు కార్యా ప్రతిష్ఠా ఖలు తత్ర తేషామ్**

**జలాశయే పూర్ణ రాశి చ కేన్ద్రే జీవే విలగ్నే భృగుజేఽ స్తగే వా -31**



## ఎనిమిదవ అధ్యాయము

ఉత్తరాయణములో సూర్యుడున్నప్పుడు, సూర్యుడు వృశ్చికరాశిలో ఉన్నప్పుడు చైత్రమాసము వదలి మిగిలిన మాసములలో, పూర్ణిమలో రిక్తతిథులను (4,9,14) వదలి మిగిలిన తిథులలో శుభగ్రహ వారములలో జలాశయము ప్రతిష్ఠ చేయవలెను.

లగ్నమును శుభగ్రహము చూచునపుడు, జలరాశిలో చంద్రుదున్నప్పుడు, కేంద్రములో గురుడున్నప్పుడు, లగ్నము లేక సప్తమభావములో శుక్రుడున్నప్పుడు ప్రతిష్ఠ చేసిన శుభము కలుగును.

**ఏకోఽపి చాన్యే భవనే స్వకీయే కేన్ద్రస్థితో వా శుభదో నరాణామ్**
**ఏకోఽ పి జీవజ్ఞసితాసితానాం స్వోచ్చ స్థితానాం భవనే స్వకీయే -32**
**కేన్ద్రత్రికోణోపగతా నరాణాం శుభావహంతత్సలిలం స్థిరం స్యాత్ -33**
**యే కుర్వన్తి నరా: పుణ్యా: పురే పానీయ – శాలికామ్**
**విష్ణునా సహమోదన్తే యావద్భూమ్యణిలే జలమ్ -34**

ఏదైన గ్రహము స్వరాశిలో గాని కేంద్రములోగాని ఉన్న మనుష్యులకు శుభమును కలిగించును. బుధ, గురు, శుక్ర, శనివారములలో ఒక గ్రహమైన స్వరాశిలో లేక ఉచ్చ రాశి లేక కేంద్రకోణములలో ఉన్న జలము స్థిరముగా ఉండును. మనుష్యులుండు నగరములలో జలాశయము నిర్మించు మహాత్ముడు ఆజలాశయములో జలముండు వరకు విష్ణుసన్నిధిలో ఆనందమును సుఖమును పొందును.

**ఎనిమిదవ ఆధ్యాయము సమాప్తము**

# తొమ్మిదవ అధ్యాయము

## వృక్షఛేదన - కాష్ఠవిచారము

**1. వృక్ష విచారము**

**అథాஉత: శృణు విప్రేన్ద్ర దారూణాం ఛేదనే విధిమ్**
**సురదారుచన్దన శమీ మధూకతరవస్తథా - 1**
**బ్రాహ్మణానాం శుభా వృక్షా: సర్వకర్మసు శోభనా:**
**క్షత్రియాణాంతు ఖదిర బిల్వార్జునక శింశిపా: - 2**
**శాలాతూనీకసరలా నృపవేశ్మని సిద్ధిదా:**
**వైశ్యానాం ఖాదిరం సిన్ధు స్యన్దనాశ్చ శుభావహా: - 3**
**తిన్దు కార్జున శాశాశ్చ వైసరామ్రాశ్చ కణ్టకా:**
**యేచాన్యే క్షీరవృక్షాచ్చ తే శూద్రాణాం శుభావహా: - 4**

ఓ విప్రుడా ! ఇప్పుడు నీవు వృక్షములు నరికే పద్ధతిని వినుము. దేవదారు, చందనము, శమీ, మధూక (ఇప్ప) వృక్షములు బ్రాహ్మణులకు అన్ని కార్యములకు శుభము కలిగించును. ఖదిర, బిల్వ, అర్జున, శింశిపావృక్షములు క్షత్రియులకు శుభమును కలిగించును. శాల, తూనీక, సరల వృక్షములు రాజగృహములకు శుభము కలిగించును. చంద్ర, సింధు, చందన వృక్షములు వైశ్యులకు శుభమును కలిగించును. తిందుక, అర్జున, శాశ, వైసర, ఆమ్ర (మామిడి) ముళ్ళ, పాల వృక్షములు శూద్రులకు శుభమును కలిగించును.

**2. వృక్ష ఛేదన ముహూర్తము**

**ద్వ్యజ్గ రాశి గతే సూర్యే మాఘే భాద్రపదే తథా**
**వృక్షాణాం ఛేదనం కాష్ఠసఙ్చయార్థం న కారయేత్ - 5**
**సూర్యక్ష ద్వన్ద్వగో తర్క దిగ్విశ్వనఖ సమ్మితే**
**చన్ద్రర్క్షో దారుకాష్ఠానాం ఛేదనం శుభదాయకమ్ - 6**

ద్విస్వభావ రాశులలో సూర్యుడున్నప్పుడు మాఘ మరియు భాద్రపద మాసములలో కర్ర కొరకు వృక్షములు నరకకూడదు. సూర్య నక్షత్రము నుండి 2,4,6,10,13,20

నక్షత్రములలో చంద్రుడున్నప్పుడు వృక్షములు నరుకుట వలన శుభము కలుగును.



## తొమ్మిదవ అధ్యాయము

### 3. శుభాశుభ వృక్ష విచారము

సర్వేషారుపి వర్ణానాం దారవ: కథితా: శుభా:
సురదారుచన్దన శమీశింశిపా: ఖాదిరస్తథా – 7

శాలా: శాల విస్తృతాశ్చ ప్రశస్తా: సర్వజాతిషు
ఏకజాత్యా ద్వజాత్యా వాత్రిజాత్యా వా మహీరుహా: – 8

కారయేత్సర్వగేహేషు తదూర్ధ్వం నైవ కారయేత్
ఏకదారుమయా గేహా: సర్వ శల్యనివారకా: – 9

ద్వజాత్యా మధ్యమా: ప్రోక్తాస్త్రిజాత్యా అధమా: స్మృతా:
క్షీరిణం ఫలినం చైవ కణ్టకాఢ్యం చ వర్జయేత్ –10

శ్మశానేనాగ్నినా చైవ దూషితేఽ పృథవా భువా

వజ్రేణ గర్హితం చైవ వాతభగ్నం తథైవచ –11
మార్గవృక్షం పుత్రభన్నం చైత్యం కర్పూరం చ దైవకమ్

అర్ధ భగ్నార్ధ దగ్ధాశ్చ అర్ధశుష్కాస్తథైవ చ –12
వ్యఙ్గా కుబ్జాశ్చ కాణాశ్చ అతిజీర్ణాస్తథైవ చ

త్రిశీర్షా బహు శీర్షాశ్చ అన్యవృక్షేణ భేదితా: –13
స్త్రీనామ్నా యే చ తరవస్తే వర్జ్యా గృహకర్మణి

అన్ని వర్ణములవారికి శుభ వృక్షములను గూర్చి తెల్పితిని. దేవదారు చందనము శమీ శింశిప (శీశము) చంద్ర, శాలములు అన్ని జాతుల వారికి శ్రేష్ఠమైనవి. ఒకటి రెండు మూడు జాతుల వృక్షములు అన్ని గృహములలో పెంచవచ్చును. మూడు కంటే అధిక జాతుల వృక్షములు గృహములో పెంచకూడదు. ఒకే జాతికి చెందిన వృక్షము యొక్క కర్ర ఉపయోగించిన అన్ని దు:ఖములను నివారించును. రెండు జాతుల వృక్షములకు చెందిన కర్రను ఉపయోగించిన మధ్యమ ఫలము. మూడు జాతుల వృక్షముల కర్రను ఉపయోగించుట అధమ మగును. పాలను ఫలముల నిచ్చు వృక్షములను ముళ్ళ వృక్షములను వదలి వేయవలెను.

శ్మశానములో అగ్ని వలన కాలిన వృక్షము, దూషిత భూమిలో ఉన్న వృక్షము, విద్యుదాఘాతమును పొందిన వృక్షము, తుఫాను వలన పడిన వృక్షము, మార్గములో పడి ఉన్న వృక్షము, కులవృక్షము, దేవస్థానములో ఉన్న వృక్షము, సగము విరిగినది, కాలినది,

ఎండిపోయినది, వంకరలు తిరిగినది, పొట్టిదైన వృక్షము జీర్ణమైన వృక్షము, మూడు లేక





అనేక శిరస్సులు కలిగిన వృక్షము, ఇతర వృక్షములతో కూడిన వృక్షములు, స్త్రీ నామముతో ప్రసిద్ధము. ఈ వృక్షములు గృహనిర్మాణమునకు పనికిరావు.

**క్షీరణ: క్షీరనాశాయ ఫలిన: పుత్రనాశకా:** **–14**

**కణ్టకీ కలహం కుర్వాత్ కాకాచ్ఛత్రం ధనక్షయమ్**
**గృధ్రవృక్షం మహారోగం శ్మశానస్థం మృతి ప్రదమ్** **–15**

**వజ్రాఙ్కం వజ్రభయదం వాతదం వాతదూషితమ్**
**మార్గవృక్షే కులధ్వంసం పురచ్ఛన్న భయప్రదం** **–16**

**కుల్య వృక్షే భవేన్మృత్యుర్దేవ వృక్షే ధనక్షయమ్**
**చైత్యే గృహపతే మృత్యుర్దేవ వృక్షే భయంభవేత్** **–17**

**అర్థ భగ్నే వినాశాయ అర్ధశుష్కేంధన క్షయమ్**

**వ్యజ్ఞే మృతప్రజా జ్ఞేయా: కుబ్జే కుబ్జాస్తథైవ చ** **–18**
**కాణే రాజభయం విన్ద్యాదతి జీర్ణే గృహక్షయ:**

**త్రిశీర్షే గర్భపాత: స్యాద్బహుశీర్షే మృతా ప్రజా:** **–19**

పాలుగారు వృక్షములు పాలను, ఫలవృక్షములు పుత్రులను నాశనము చేయును. ముళ్ళవృక్షములు కలహమును కలిగించును. కాకులు నివసించు వృక్షముల వలన ధనహాని జరుగును. గ్రద్ధ ఉన్న వృక్షము వలన మహారోగము, శ్మశాన వృక్షము వలన మృత్యువు,విద్యుత్ వలన దెబ్బతిన్న వృక్షము వలన వజ్ర భయము కలుగును. తుఫాను వలన నష్టపోయిన వృక్షము వలన వాయు భయము, మార్గవృక్షముల భయము వలన కులనాశము, లతలతో కూడి ఉన్న వృక్షముల వలన భయము. కుల వృక్షముల వలన మృత్యువు, దేవవృక్షము వలన ధనహాని, చైత్యవృక్షము వలన మృత్యువు, సగము కలిన వృక్షము వలన వినాశము, సగము ఎండిన వృక్షము వలన ధనహాని, వంకర వృక్షమువలన సంతానానికి మృత్యువు, కుబ్జ (పొట్టి) వృక్షము వలన కుబ్జసంతానము, కాలవృక్షము వలన రాజభయము, క్షీణవృక్షము వలన గృహహాని మూడు శిరస్సులున్న వృక్షము వలన గర్భపాతము, అనేక శిరస్సులున్న వృక్షము వలన సంతాన మరణము కలుగును.

**అన్యభేదే శత్రు భయమ్ముద్భావే ధ్వైర్యం తథా** **–20**

**వల్లీవృక్ష దరిద్రత్వం పుష్పవృక్ష కులక్షయ: -20**





**సర్పయుక్తే సర్పభయం దేవాలయగతేక్షయ:**
**కన్యాజన్మ తు కన్యాజ్గే సచ్ఛిద్రం స్వామినో భయమ్ -21**
**లిఙ్గే వా ప్రతిమాయాం వా తథా శక్తధ్వజేఽ పి చ**

**ఆగ్నేయ పఞ్చకే చన్ద్రే విదధ్యాత్కదాచన -22**
**గృహే దేవాలయే వాపి పరీక్షేత ప్రయత్నత:**
**మాసదగ్ధం వారదగ్ధం తిథిదగ్ధం తథైవ చ -23**

ఇతర భిన్నమైన వృక్షముల వలన శత్రుభయము, లతలతో చుట్టు కొనబడిన వృక్షము వలన దరిద్రము, పుష్పవృక్షముల వలన కులనాశము, సర్ప వృక్షముల వలన సర్పభయము, దేవాలయ వృక్షము వలన స్వామినాశము కలుగును. కన్యా వృక్షము వలన కన్యా జన్మము, ఛిద్ర వృక్షము వలన స్వామినాశము కలుగును. కృత్తిక నుండి ఐదు నక్షత్రములలో (రోహిణి మృగశిర, ఆర్ద్ర, పునర్వసు) చంద్రుడున్నప్పుడు లింగము, ప్రతిమ, ఇంద్ర, ధ్వజములను కర్రతో చేయకూడదు. గృహము లేక దేవాలయములో సావధానముగా పరీక్షచేయవలెను. దగ్ధమాసములో దగ్ధ మరియు క్షయ తిథిలో కర్ర పని చేయకూడదు.

**4. వృక్ష ఛేదన రీతి**

**ఉత్పాత దూషిత మృక్షం సంక్రాన్తౌగ్రహణేషు చ**
**వైదృతౌ చ వ్యతీపాతేనవిదధ్యాత్క దాచన -24**

ఉత్పాతములతో కూడిన నక్షత్రములు సంక్రాంతి, గ్రహణము వైదృతీ వ్యతీపాతములలో గృహము నిర్మించరాదు.

**సౌమ్యం పునర్వసు ర్నైఋత్రం కరం మూలోత్తరాద్వయే**
**స్వాతౌ చ శ్రవణం చైవ వృక్షాణాం చేదనం శుభమ్ -25**
**సమభూమిర్వనే యస్మింస్తస్మి న్వృక్షం ప్రపూజయేత్**
**గన్ధ పుష్పాది నైవేద్యం బలిం దద్యాద్విశేషత: -26**
**వస్త్రేణాచ్ఛాదితం కృత్వా వేష్టయేత్తన్తునా తథా**
**శ్వేత వర్ణాను వర్ణేన వర్ణానుక్త క్రమేణ చ -27**
**మన్త్రైరేతై ర్యథాన్యాయం ప్రార్థయేత్తం పున: పున:**

**ఆచార్య: సూత్ర ధారశ్చ రాత్రౌ సమధివాస్య చ -28**

స్పృష్ట్వా వృక్షమిమం మన్త్రం బ్రూయా ద్రాత్రె విధానవిత్



మృగశిర పునర్వసు అనూరాధ హస్త మూల ఉత్తర ఉత్తరాషాఢ ఉత్తరాభాద్ర శ్రవణ నక్షత్రములలో వృక్షమును ఛేదించిన (నరికిన) శుభము కలుగును. సమతల భూమిలో ఉన్న వనవృక్షమునకు పూజ చేయవలెను. గంధ పుష్పముల నైవేద్యము బలిని సమర్పించవలెను.

తరువాత దానిని వస్త్రముతో మూసి దారముతో చుట్టవలెను. తెలుపు వర్ణము కలిగిన దారముతో చుట్టవలెను. మంత్రముతో వృక్షమును అనేక మార్లు ప్రార్థన చేసి ఆచార్యుడు గాని లేక పనివాడుగాని ఆ రాత్రి ఆవృక్ష సమీపములో శయనించవలెను. రాత్రిలో వృక్షమును విధి పూర్వకముగా స్పర్శించి ఈ మంత్రమును ఉచ్చరించవలెను.

**యానీహ వృక్షే భూతాని తేభ్య: స్వస్తి నమోఽస్తు వ: –29**
**ఉపహారం గృహీత్వేమం క్రియతాం వా సపర్యయ:**
**ప్రార్థయిత్వా వరయతే స్వస్తి తేఽస్తు నగోత్తమ –30**
**గృహార్థం వా ఽ స్వకార్యార్థం పూజేయం ప్రతిగృహ్యతామ్**
**పరమాన్న మోదకౌదనదధి పల్లోలాదిభిర్దశై: –31**
**మద్యై: కుసుమ ధూపైశ్చ గన్ధైశ్చైవ తరుం పున:**
**సురపితృ పిశాచ రాక్షస భుజగాసురవినాయకాశ్చ**
**గృహ్ణన్తు మత్ప్రయుక్తాం వృక్షం సంస్పృశ్య బ్రూయాత్ –32**
**యానీహభూతాని వసన్తి తాని బలిం గృహీత్వా విధివత్ప్రయుక్తమ్**
**అన్యత్ర వాసం పరికల్పయన్తు గృహ్ణన్తు తామద్య నమోఽస్తు తేభ్య: –33**

అర్థము– **వృక్షముపై నివసించు భూతములకు శుభమగు గాక వానికి నమస్కారము. నేను సమర్పించిన ఉపహారము గ్రహింపుము. నివాసస్థానము వేరొక చోటికి మార్చుము". అని ప్రార్థించి వృక్షమును ఈవిధముగా కోరవలెను. "ఓ వృక్ష శ్రేష్ఠమా ! నీకు కల్యాణమగు గాక. గృహము మరియు అన్ని కార్యముల నిమిత్తము దీనిని స్వీకరింపుము.** పరమాన్నము, కుడుములు అన్నము పెరుగు, మాంసముతో సమర్పణ చేయించి మద్యము, పుష్పము, ధూపము, గంధము వీటితో పలుమార్లు పూజచేయవలెను. సురలు, పితరులు, పిశాచ రాక్షసులు, సర్పములు, అసురులు, వీరందరు నేను సమర్పించు పూజను స్వీకరించుగాక. ఆచార్యుడు వృక్షమును స్పర్శించి ఈ విధముగా పలుకవలెను. ఈ వృక్షముపై నివసించు ప్రాణులు విధి పూర్వకముగా నే నిచ్చు ఈ బలిని స్వీకరించి వేరే చోటులో నివసించు గాక వాటికి పలుమార్లు

నమస్కారము.





**వృక్షం ప్రభాతే సలిలేన సిక్త్వా మధ్వాజ్యలిప్తేన కుఠారకేణ**
**పూర్వోత్తరస్యాం దిశి సంనికృత్య ప్రదక్షిణం శేషమతో విదధ్యాత్ –34**
**ఛేదయేద్వర్తులాకారం పతనం చోపలక్షయేత్**

**ప్రాగ్దిశ: పతనం కుర్వాద్ధనధాన్యసమన్వితమ్ –35**
**ఆగ్నేయామగ్నిదాహ: స్యాద్ దక్షిణే మృత్యుమాదిశేత్**
**నైరృత్యే కలహం కుర్యాత్పశ్చిమే పశువృద్ధిదమ్ –36**
**వాయవ్యే చౌరభీతి: స్యాదుత్తరే చ ధనాగమమ్**
**ఈశానే చ మహా(శ్రేష్ఠం నానా(శేష్ఠం తథైవ చ –37**

ప్రాత:కాల జలముతో వృక్షమును మధువుతో తడిపి నెయ్యి రాసిన గొడ్డలితో ముందు పూర్వోత్తరదిశలో ప్రదక్షిణ క్రమములో నరికి తరువాత మిగిలిన వృక్షభాగములను నరకవలెను.

వృక్షమును గోళాకారములో నరికి, అది పడినపుడు చూడవలెను. పూర్వదిశకు వృక్షము పడిన ధనధాన్య వృద్ధి, ఆగ్నేయములో పడిన అగ్నిభయము, దక్షిణదిశలో పడిన మృత్యుభయము, నైరృతిదిశలో పడిన కలహము కలుగును. పశ్చిమ దిశలో వృక్షము పడిన పశువృద్ధి, వాయువ్య దిశలో పడిన దొంగల భయము, ఉత్తరదిశలో పడిన ధనాగమము, ఈశాన్యదిశలో పడిన అత్యంత శ్రేష్ఠఫలము కలుగును.

**పతిత వృక్ష ఫల చక్రము**

| **వృక్షము పడిన దిశ** | – | **ఫలితము** |
|---|---|---|
| | | |
| ఆగ్నేయము | – | అగ్నిభయము |
| దక్షిణము | – | మృత్యువు |
| నైరృతి | – | కలహము |
| పశ్చిమము | – | పశువృద్ధి |
| వాయువ్యము | – | దొంగల భయము |
| ఉత్తరము | – | ధనలాభము |
| ఈశాన్యము | – | అత్యంత శ్రేష్ఠ ఫలము |
| తూర్పు | – | ధనధాన్యవృద్ధి |

**5. వృక్ష కాష్ఠ సంబంధ విచారము**

భగ్న వా యద్ భవేత్కాష్ఠం యచ్చాన్యత్తరుమధ్యగమ్
తన్న శస్తం గృహే వర్జ్యం దోషదం కర్మ కారయేత్ **–38**

భగ్నకాష్ఠే హతానారీ స్వామినాయుధ సంజ్ఞకే
కర్మకర్తాఽరమన్తస్థం ధన నాశకరం మహత్ **–39**

ఏకభాగం మహాశ్రేష్ఠం ధనధాన్యసమృద్ధిదమ్
పుత్రదార పశుంశ్చైవ నానారత్న సమన్వితమ్ **–40**

ద్విభాగం సఫలం ప్రోక్తం త్రిభాగం దు:ఖదం స్మృతమ్
చతుష్షష్ఠే బన్ధనం చ పఞ్చమే మృత్యుమాదిశేత్ **–41**

జర్జరే ధననాశ: స్యాన్మధ్యే ఛిద్రే గదప్రదమ్
నిష్ఫలే నిష్ఫలం గేహం సఫలం ఫలమేవ చ **–42**

విరూపే ధననాశ: స్యాత్ సక్షతే రోగమేవ చ
హీనాఙ్గే క్షీరనాశం చ వికటే కన్య కోద్భవమ్ **–43**

విరిగిన లేక వేరే వృక్షముల మధ్యలో ఉన్న వృక్షము వలన గృహమునకు శుభము కలుగదు. దానిని వదలి పెట్టవలెను. విరిగిన వృక్షము వలన స్త్రీ నాశమగును. శస్త్రములతో కొట్టబడిన వృక్షము వలన స్వామి నాశనమగును. వృక్షముల యొక్క మధ్యభాగములో ఉన్న కఱ్ఱ వలన కార్మికునకు ధనమునకు హాని కలుగును. వృక్షము యొక్క ఒక భాగములో ఉన్న కఱ్ఱ వలన ధనధాన్య సమృద్ధి జరుగును. పుత్ర, స్త్రీ పశు, రత్నసమృద్ధి జరుగును. రెండు భాగముల కఱ్ఱ శుభ ఫలితము నిచ్చును. మూడు భాగముల కఱ్ఱ వలన దు:ఖము కలుగును. ఐదుభాగముల కఱ్ఱ వలన మృత్యువు కలుగును. పురాతనమైన జీర్ణమైన వృక్షము యొక్క కఱ్ఱ వలన ధనహాని విరిగిన వృక్షకాష్టము వలన రోగభయము కలుగును. నిష్ఫలవృక్ష కాష్ఠము వలన ఫలము కలగదు. కురూప వృక్ష కాష్ఠము వలన ధనహాని, నరుకబడిన వృక్షకాష్ఠము వలన రోగము కలుగును. అంగహీన వృక్ష కాష్ఠము వలన క్షీర (పాలు) నాశనము, వంకర వృక్షముల కాష్ఠము వలన కన్యకల ఉత్పత్తి జరుగును.

కాష్ఠం నో భుజ్యతే కీటైర్యదిపక్వం ధృతం జలే

**కృష్ణపక్షే ఛేదనేతి చ నశుక్లే కారయేద్బుధ:** **-44**



## తొమ్మిదవ అధ్యాయము

**ఉద్ధృత్య కాష్ఠం శకటైర్మనుష్యైర్వా సమన్తత:**

**వైన్యానాశే తస్య నాశ: ఆరభఙ్గే బలక్షయ:** **-45**

**అర్థక్షయోஉక్ష భేదే చ తథా భఙ్గే చ వర్ధకే**

**విజయాయ భవేత్శ్వేత: పీతో రోగప్రదో యత:** **-46**

**జయదశ్చిత్రరూపశ్చ రక్తై: శస్త్రాద్భయం భవేత్**

**ప్రవేశే చైవ దారూణాం బాలకాశ్చాపి తారుణా:** **-47**

**యథా వాచం కథయన్తి తత్తథైవ భవిష్యతి**

**రజ్జుచ్ఛేదే బాలపీడా యన్త్రభేదే తథైవ చ** **-48**

**ఇతి ప్రోక్తం మయా వృక్షచ్ఛేద నార్థం విధానత:**

**శకునాని పరీక్షేత దారుచ్ఛేదన కర్మణి** **-49**

కర్రను ఒక పక్షము వరకు జలములో ఉంచిన కీటకము తినకుండా ఉండును. కర్రను కృష్ణపక్షములో నరకవలెను. శుక్లపక్షములో నరకరాదు. కర్రను నాలుగు ప్రక్కల నుండి మనుష్యుల ద్వారా ఎత్తించి బండిలో పెట్టినపుడు బండి కొయ్య విరిగిన స్వామికి నాశము కలుగును. ఆర భంగము కలిగిన బలక్షయ మగును. చక్రములు విరిగిన లేక కట్టిన తాడు తెగిన ధనహాని జరుగును. తెల్లని కర్ర విజయమును పచ్చని కర్ర రోగమును కలిగించును. అనేక రంగులు కలిగిన కాష్ఠము విజయమును, రక్తవర్ణ కాష్ఠము వలన శస్త్రభయము కలుగును.

కర్రను తెచ్చే సమయములో ఎర్రని వస్త్రము ధరించిన బాలుడు ఏవిధముగా మాట్లాడునో ఆవిధమైన ఫలము కలుగును. త్రాడు తెగియు యంత్రము విరిగిన బాలకులకు నష్టము కలుగును. నేను కాష్ఠము నరుకు విధానమును తెలిపితిని. ఈ పని చేయు సమయములో శకున, అపశకునముల విచారణ చేయవలెను.

**తొమ్మిదవ అధ్యాయము సమాప్తము**

# పదవ అధ్యాయము

## గృహప్రవేశ విచారము

**1. గృహప్రవేశ విచారము**

**అథ ప్రవేశో నవమన్దిరస్య సౌమ్యాయనే జీవసితే బలాఢ్యే**
**స్యాద్వేశనం జ్యేష్ఠతపోఽన్యమాధవే మార్గేశుచౌ మధ్య ఫలప్రదం స్యాత్–1**
**మాఘేఽర్థలాభ: ప్రథమప్రవేశే పుత్రార్థ లాభ: ఖలు ఫాల్గునే చ**
**చైత్రేఽర్థ హానిర్ధనధాన్యలాభో వైశాఖమాసే బహుపుత్రలాభ:**
**జ్యేష్ఠే చ మార్గే చ శుచౌ చ మాసే మధ్య: ప్రదిష్ట: ప్రథమ ప్రవేశ:**
**యాత్రానివృత్తౌ మనుజాధిపానాం వాస్త్వర్చనం భూత బలిం చ పూర్వే–2**

**దినే ప్రదద్యాద్ధథ దిక్క్రమేణ మాంసం హ్యసృక్సాజ్యయుతం చతుర్షు**
**యే భూతానీతి మన్త్రేణ చతుర్దిక్షు బలిం భూతాన్ –3**

ఉత్తరాయణంలో సూర్యుడు గురువు మరియు శుక్రుడు బలవంతులై ఉన్నప్పుడు జ్యేష్ఠ,మాఘ, ఫాల్గుణ,వైశాఖ, మార్గశీర్ష మాసములలో గృహప్రవేశము చేయుట శ్రేష్ఠము. ఆషాఢ మాసములో గృహప్రవేశము మధ్యమఫలము నిచ్చును. మాఘమాసములో ప్రథమ గృహప్రవేశము చేసిన ధనలాభము, ఫాల్గుణమాసములో పుత్రధనలాభము కలుగును. చైత్రమాసములో గృహప్రవేశము వలన ధనహాని, వైశాఖ మాసములో గృహప్రవేశము వలన ధనధాన్య లాభము పశుపుత్ర లాభము కలుగును. జ్యేష్ఠ, మార్గశీర్ష, ఆషాఢమాసములలో ప్రథమ గృహప్రవేశము మధ్యమ ఫలము నిచ్చును.

రాజులు యాత్ర నుండి తిరిగి వచ్చిన తరువాత గృహప్రవేశపు రోజున వాస్తుపూజ మరియు బలిని ఇవ్వాలి. దిశల క్రమము ననుసరించి మాంసము రక్తము నెయ్యి మున్నగు ద్రవ్యములతో **యేభూతాని** అను మంత్రముతో బలి ఇవ్వవలెను.

**గృహమూలే బలిం దద్యాద్ గృహస్యోర్ధ్వే తథైవ చ**
**దద్యాత్ దీపం పూర్వదినే వాస్తు పూజాం తతశ్చరేత్ –4**
**ఘృతం దుగ్ధం తథా మాంసం లడ్డుకం మధు సంయుతమ్**

**పూర్వాది క్రమ యోగేన బలిం దద్యాదిశేషత: –5**

స్కన్ధధరాది యక్షాణా మీశానాదిక్రమేణ చ





**చకోరాది బలిం చైవ విదిక్షు వినివేదయేత్** **-6**

**విష్ణోరరాట మన్త్రేణ పూజయేద్ వాస్తు పూరుషమ్**

**నమోఽస్తు సర్వేభ్య ఇతి సర్పరాజం ప్రపూజయేత్** **-7**

**అన్యేషామపి దేవానాం గాయత్రీమన్త్ర ఈరిత:**
**అపూర్వ సంజ్ఞే తు గృహే విధిరేష ఉదాహృత:** **-8**

గృహము యొక్క మూల ప్రదేశములో, పైభాగములో ప్రవేశించుటకు ముందు దినము దీప దానము బలిని ఇచ్చి తరువాత వాస్తు పూజ చేయవలెను. నెయ్యి మాంసము పాలు లడ్డు మధువును బలిగ పూర్వాది దిశలనుండి క్రమముగా ఇవ్వాలి. అనగా పూర్వదిశలో నెయ్యి, దక్షిణములో పాలు, పశ్చిమములో మాంసము, ఉత్తరములో లడ్డు మధువు బలిగా ఇవ్వాలి.

స్కంధ ధర్మాది యక్షుల్లకు ఈశాన్యాది క్రమములో చకోరాది బలిని ఇవ్వవలెను. **విష్ణోరరాట** మంత్రముతో వాస్తు పురుషుని పూజించవలెను. **నమోఽస్తు సర్వేభ్య** అను మంత్రముతో నాగరాజును పూజించవలెను. అన్యదేవతలను గాయత్రీ మంత్రముతో పూజించవలెను. ఈ గృహప్రవేశ విధిని నూతన ప్రవేశములో చేయవలెను.

**2. గృహ ప్రవేశ సమయ విచారము**

**కాలశుద్ధి విచారోఽత్ర కర్తవ్య: శుభమిచ్ఛతా**

**కుమ్భేర్కే ఫాల్గునే మార్గే కార్తికే తు శుచౌ తథా** **-9**

**నవవేశ్మ ప్రవేశే తు సర్వథా పరివర్జయేత్**

**ద్వన్ద్వసౌపూర్వికే గృహే మాస దోషో న విద్యతే** **-10**

**సుచిర ప్రవాసే నృపతేర్దర్శనే గృహవేశనే**

**భానుశుద్ధి: ప్రకర్తవ్యా చాన్ద్రమాసే ప్రవేశనమ్** **-11**

**నిర్గమాన్నవమే వర్షే మాసేవా దివసేఽపి వా**

**ప్రవేశం నిర్గమం చైవ నైవ కుర్యాత్కదాచన** **-12**

**యద్యేక దివసే రాజ్ఞ: ప్రవేశో నిర్గమస్తథా**

**తదా ప్రావేశికం చిన్త్యం బుధై ర్నైవ తు యాత్రికమ్** **-13**

గృహారమ్భదినే మాసే ధిష్ణ్యే వారే విశేద్గృహమ్

శుభము కోరు మనుష్యుడు గృహప్రవేశములో సమయ శుద్ధిని పాటించవలెను. నూతన గృహప్రవేశము చేయు సమయములో కుంభములో సూర్యుడుండవలెను. మరియు ఫాల్గుణ, మార్గశీర్ష, కార్తీక, ఆషాఢమాసములో కుంభరాశిలో సూర్యుడుండవలెను. నూతనగృహప్రవేశము పై మాసములలో చేయరాదు. ప్రాచీన గృహప్రవేశమునకు మాస సంబంధ దోషములేదు.

అనేక దినములు విదేశములలో ఉన్నప్పుడు లేక రాజ దర్శనము చేసుకొని తిరిగి గృహప్రవేశము చేయునపుడు సూర్యశుద్ధి విచారణ చేసి చంద్ర మాసములో గృహప్రవేశము చేయవలెను. యాత్ర చేయు సమయములో తొమ్మిదవ సంవత్సరములో తొమ్మిదవ నెలలో తొమ్మిదవ దినములో గృహప్రవేశము చేయకూడదు. ఇదే విధముగా ప్రవేశ సమయము నుండి నవమ వర్ష మాస దినములలో యాత్ర చేయరాదు.

రాజు ఒకే రోజున ప్రవేశము మరియు యాత్ర చేయడం జరిగినప్పుడు గృహప్రవేశమునకు ముహూర్త విచారణ చేయవలెను. యాత్ర విషయములో ముహూర్త విచారణ చేయనవసరము లేదు. గృహారంభ సమయములో ఏమాసము, నక్షత్రము, వారమేలున్నవో అవేవార నక్షత్ర మాసములలో గృహప్రవేశము కూడా చేయవలెను. గృహప్రవేశము ఉత్తరాయణములో సూర్యుడున్నప్పుడు చేయవలెను. గడ్డితో నిర్మించిన గృహములో ఏసమయములో నైనా గృహప్రవేశము చేయవచ్చును.

**3. గృహప్రవేశము – శుభాశుభ విచారము**

**కులీర కన్యకా కుమ్భే దినేశే చ విశేద్గృహమ్**

**[illegible] –15**
**పుష్యస్వాతీయుతైస్తైశ్చ జీర్ణే స్యాద్వాసవద్వయే –16**
**క్షిప్రై శ్చరైశ్చ నక్షత్రైర్నవ వేశ్మ – ప్రవేశనమ్**
**న కుర్యాదుగ్ర నక్షత్రై ర్దారుణైర్వా కదాచన –17**
**ఉగ్రో హన్తి గృహపతిం దారుణం తు కుమారకమ్**
**ద్వి దైవభే పత్ని నాశమగ్నిభే త్వగ్నిజం భయమ్ –18**

కర్కాటక, కన్య, కుంభ రాశులలో సూర్యుడున్నప్పుడు గృహప్రవేశము చేయవలెను. ఈ రాశులలో సూర్యుడున్నపుడు గ్రామము నగరము పట్టణములో ప్రవేశము చేయకూడదు.

మృదు,ధ్రువ, (మృగశిర, చిత్త, అనూరాధ, రేవతి, ఉర్తరాత్రయం, రోహిణి) నక్షత్రములలో





నూతన గృహ ప్రవేశము చేయవచ్చును. పై నక్షత్రములతో పాటు పుష్యమి, స్వాతి, ధనిష్ఠ, శతభిష, నక్షత్రములలో పురాతన గృహప్రవేశము చేయవచ్చును. క్షిప్ర, చర, ఉగ్ర,(అశ్విని,హస్త, అభిజిత్, పుష్యమి, పునర్వసు, స్వాతి, శ్రవణం, ధనిష్ఠ, మఘు, భరణి, పుబ్బ, పూర్వాషాఢ,

పూర్వాభాద్ర) మరియు దారుణ సంజ్ఞక నక్షత్రములలో గృహప్రవేశము చేయరాదు. ఉగ్ర నక్షత్రములలో గృహప్రవేశము వలన గృహస్వామికి, దారుణ నక్షత్రములలో గృహప్రవేశము వలన సంతానమునకు నాశము, విశాఖ నక్షత్రమైన స్త్రీనాశము, కృత్తికా నక్షత్రమైన అగ్ని భయము కలుగును.

**ప్రవేశనం ద్వారభై: స్యాదన్య దిక్‌స్థైర్న కారయేత్**
**రిక్తా తిథిం భౌమవారం శనిం వా నైవ కారయేత్**
**కే చిచ్ఛనిం ప్రశంసన్తి చౌరభీతిస్తు జాయతే** **–19**

**కుయోగే పాపలగ్నే వా చరలగ్నే చరాంశకే**
**శుభ కర్మణి య ద్వర్జ్యాస్తే వర్జ్యాస్మిన్ ప్రవేశనే**
**నన్దాయాం దక్షిణ ద్వారం భద్రాయాం పశ్చిమేన తు** **–20**
**జయాయా ముత్తరద్వారం పూర్ణాయాం పూర్వమావిశేత్**

ఏ దిశలో ద్వారముండునో ఆ దిశా నక్షత్రములో ప్రవేశము చేయవలెను. ఇతర దిశా నక్షత్రములలో ప్రవేశము చేయరాదు. రిక్త తిథులలో (4,9,14) మంగళ శనివారములలో ప్రవేశము చేయకూడదు. కొంత మంది విద్వాంసులు శనివారము గృహప్రవేశము చేయవచ్చునని చెప్పెదరు. కాని ఆరోజున ప్రవేశము చేసినదొంగల వలన భయము కలుగును. అశుభగ్రహ యోగములో పాప గ్రహ లగ్నములలో (మేష, వృశ్చిక,సింహ, మకర, కుంభ) చరలగ్నములో చరనవాంశలో, శుభకర్మలు చేయునపుడు ఏవి వదలవలెనో అవన్నియు వదలవలెను.

నంద తిథులలో(1,6,11) దక్షిణ ద్వారప్రవేశము, భద్ర తిథులలో (2,7,12) పశ్చిమ ద్వారప్రవేశము, జయ తిథులలో (3,8.13) ఉత్తర ద్వార ప్రవేశము పూర్ణ తిథులలో (5,10,15) తూర్పు ద్వార ప్రవేశము చేయవలెను.

**వ్యాధిహా ధనహాచైవ విత్తదో బన్ధునాశకృత్** **–21**
**పుత్రహా శత్రుహా స్త్రీఘ్న: ప్రాణహా పిటకప్రద:**

**సిదిదో దనదశెవ బయకుజనురాశిత:** **–22**

జన్మరాశి జన్మలగ్నము కంటె ముందు ప్రవేశ లగ్నమున్న హాని, రెండవదైన వ్యాధి,





మూడవదైన ధనలాభము, నాల్గవదైన బంధునాశము, ఐదవదైన పుత్రనాశము, ఆరవదైన శత్రునాశము, ఏడవదైన స్త్రీనాశము, ఎనిమిదవదైన ప్రాణనాశము, తొమ్మిదవదైన పిటకప్రదము (పెట్టెను ఇచ్చేది), దశమమైన సిద్ధి, ఏకాదశమమైన ధనలాభము, ద్వాదశమమైన భయము కలుగును.

**లగ్నస్థ: క్రమతో రాశిర్జన్మ లగ్నత్ప్రవేశనే**
**లగ్నం సౌమ్యాన్వితం కార్యం న తు క్రూరై: కదాచన** **–23**
**నిన్దితా అపి లగ్నాంశాశ్చరరాశిగతా యది**
**శుభాంశ సంయుతా: కార్యా: కర్తృభోపచయస్థితా:** **–24**
**భూయో యాత్రా భవేన్మేషే నాశం కర్కటకేஉ పివా**
**వ్యాధిం తులాధరే లగ్నే మకరే ధాన్య నాశనమ్** **–25**

**ఏతద్దేవాంశక ఫలం యది సౌమ్యయుతేక్షితా**
**చరాంశే చర లగ్నే చ ప్రవేశం నైవకారయేత్** **–26**

ప్రవేశ కాల లగ్నము శుభగ్రహముతో కూడినదై ఉండవలెను. క్రూర గ్రహములతో కూడిఉండరాదు. నిందితమైన నవాంశము చరరాశి అయినప్పటికి శుభమును కలిగించునదైతే ప్రవేశకర్త యొక్క జన్మరాశికి ఉపచయ స్థానములలో (3,6,10,11) ఉన్న ప్రవేశము చేయవచ్చును.

మేష లగ్నములో ప్రవేశము చేసిన తిరిగి యాత్రా యోగము కలుగును. కర్కాటక లగ్నములో ప్రవేశము చేసిన వ్యాధి కలుగును. మకర లగ్నములో ప్రవేశము చేసిన ధన ధాన్య నాశము కలుగును. ఇది శుభగ్రహములతో కూడిన దుష్టనవాంశ ఫలముగా చెప్పబడినది. చరలగ్నములో చరనవాంశలో గృహప్రవేశము చేయరాదు.

**4. వాస్తు పూజా ముహూర్తము**

**చిత్రా శతభిషాస్వాతీ హస్త: పుష్య: పునర్వసు:**
**రోహిణీ రేవతీ మూలం శ్రవణాత్తర ఫాల్గునీ** **–27**
**ధనిష్ఠా చోత్తరాషాఢా భాద్ర పదోత్తరాన్వితా**
**అశ్వినీ మృగశీర్షంచ అనురాధా తథైవ చ** **–28**

**వాస్తు పూజనమేతేషు నక్షత్రేషు కరోతి య:**

సమ్ ప్రాప్నోతి నరో లక్ష్మీమితి శాస్త్రేషు నిశ్చయ: **-29**



## పదవ అధ్యాయము

చిత్త శతభిష స్వాతి హస్త పుష్యమి పునర్వసు రోహిణి రేవతి మూల శ్రవణము, ఉత్తర ధనిష్ఠ ఉత్తరాషాఢ ఉత్తరాభాద్ర అశ్విని మృగశిర అనూరాధ నక్షత్రములలో వాస్తు పూజచేయు మనుష్యుడు లక్ష్మీప్రాప్తిని పొందునని శాస్త్ర వచనము.

**5. అన్య శుభాశుభ విచారము**

**అభిజిచ్ఛ్రవణయోర్మధ్యే ప్రవేశే సూతికా గృహే**
**నృపాదీనాం బ్రాహ్మణానాం నావధేయం కదాచన -30**
**క్రూరయుక్తం క్రూరవిద్ధం భుక్తం క్రూర గ్రహేణ చ**
**యద్గన్తవ్యం నతచ్ఛస్తం త్రివిధోత్పాత దూషితమ్ -31**
**లత్తయా నిహతం యచ్చ క్రాన్తిసామ్యేన దూషితమ్**
**ప్రవేశే త్రివిధే త్యాజ్యం గ్రహణేనాభి దూషితమ్ -32**
**యావచ్చన్ద్రేన భుక్తం తదృక్షేనైవ తు శోభనమ్**
**జన్మభాద్ దశమం కర్మ సంఘాతర్క్షం తు షోడశమ్ -33**
**అష్టాదశం సాముదాయం త్రయోవింశం వినాశకమ్**
**మానసం పఞ్చవింశాఖ్యం నాచరేదేషు శోభనమ్ -34**
**స్వోచ్చ సంస్థే గురౌ లగ్నే శుక్రే నా వేశ్మ సంస్థితే**
**యస్యాత్ర వేశో భవతి తద్గృహం సౌఖ్య సంయుతమ్ -35**

అభిజిత్, శ్రవణ నక్షత్రముల మధ్యలో బ్రాహ్మణాది నాలుగు వర్గములవారికి సూతికా గృహములో ప్రవేశము నిషిద్ధము. క్రూర గ్రహములతో కూడినపుడు లేక వదలినపుడు లేక క్రూర గ్రహములను చేరు సమయములో ఉన్న నక్షత్రములలో గృహప్రవేశము చేయరాదు.

లత్తా, క్రాంతి,సామ్యదోషములలో, గ్రహణముతో కూడిన నక్షత్రములలో గృహప్రవేశము చేయరాదు. ఈ మూడు సమయములలో చంద్రుడు దోషస్థానము నుండి తొలగు వరకు శుభముగా భావించరాదు.

జన్మ నక్షత్రమునుండి పదవ నక్షత్రము కర్మ సంజ్ఞకము పదహారవ నక్షత్రము సంఘాత సంజ్ఞకము, పద్దెనిమిదవ నక్షత్రము సముదాయ సంజ్ఞకము, ఇరవై ఐదవ నక్షత్రము మానస సంజ్ఞకము. ఈ నక్షత్రములలో శుభకార్యములు చేయరాదు. లగ్నంలో ఉచ్చలో గురుడునప్పుడు

లేక శుక్రుడుచ్చలో నాల్గవభావంలో ఉన్నప్పుడు గృహప్రవేశము చేసిన సుఖము కలుగును.





**స్వోచ్చస్థ లగ్నగే సూర్యే చతుర్థే దేవపూజితే**

**యస్యాత్రవేశో భవతి సంపదాఢ్యం గృహం భవేత్ -36**

**గురౌ లగ్నేఽస్తగే శుక్రే షష్ఠేఽర్కే లాభగే శనౌ**

**ప్రవేశే కాలే యస్యాఽయం యోగ: శత్రువినాశద: -37**

**లగ్నే శుక్రే సుఖే జీవేలా భేఽ ర్కే రిపుగే కుజే**

**వేశ్మ ప్రవేశో యోగేఽ స్మిన్ శత్రునాశకర: పర: -38**

సూర్యుడు లగ్నములో ఉచ్చలో ఉన్నప్పుడు గురుడు ఉచ్చలో నాల్గవభావములో ఉన్నప్పుడు గృహప్రవేశము చేసిన అధిక సంపత్తి కలుగును. గురుడు లగ్నములో, శుక్రుడు సప్తమభావములో, సూర్యుడు ఆరవభావములో, శని పదకొండవ భావములో ఉన్నప్పుడు గృహప్రవేశము చేసిన శత్రునాశనమగును. శుక్రుడు లగ్నములో, గురుడు నాల్గవభావములో, సూర్యుడు పదకొండవ భావములో, కుజుడు ఆరవ భావములో ఉన్నప్పుడు గృహప్రవేశము చేసిన శత్రునాశనమగును.

**గురుశుక్రౌ చ హిబుకే లాభగౌ కుజ భాస్కరౌ**

**ప్రవేశో యస్య భవతి తద్గృహం భూతిదాయకమ్ -39**

**ఏకోఽ పి జీవజ్ఞ శశీ సితానాం స్వోచ్చగ: సుఖే**

**స్వీయేవా తద్గృహం సౌఖ్య దాయకం లగ్నగేఽ పివా -40**

గురు శుక్రులు నాల్గవ భావములో, కుజుడు పదకొండవ భావములో, సూర్యుడు లగ్నములో ఉన్నప్పుడు గృహప్రవేశము చేసిన ధనలాభము కలుగును. గురు బుధ చంద్ర శుక్రులలో ఏ ఒక్క గ్రహమైన ఉచ్చరాశిలో నాల్గవభావములో స్వరాశిలో లేక లగ్నములో ఉన్నప్పుడు గృహప్రవేశము చేసిన సుఖము కలుగును.

**అష్టమస్థే నిశానాథే యది యోగశతైరపి**

**తదా తే నిష్ఫలా జ్ఞేయా వృక్షా వజ్రహతా ఇవ -41**

**క్షీణచన్ద్రోఽ న్య షష్ఠాష్ట సంస్థితౌ లగ్న తస్తథా**

**భార్యా వినాశనం వర్షాత్సౌమ్యయుక్తే త్రివర్షత: -42**

**జన్మలగ్నాదష్టమం స్థానం లగ్నాద్వాథ తదంశకమ్**

**త్యజేచ్చ సర్వ కర్మాణి దుర్లభం యది జీవితమ్ -43**

ప్రవేశ లగ్నాన్నిధనే య: కశ్చిత్ పాప ఖేచర:





**క్రూరర్‌క్షే హన్తి వర్షార్ధాచ్ఛుభర్‌క్షే వాஉష్టవత్సరాత్ -44**

ఎనిమిదవ భావములో చంద్రుడున్న ఎన్ని శుభయోగములున్నను వజ్ర పాతముచే వృక్షములు నాశనమగునట్లు నిష్ఫలమగును. క్షీణచంద్రుడు లగ్నము నుండి 6,8,12 భావములలో ఉన్నప్పుడు ఒక సంవత్సరము లోపల స్త్రీకి హాని కలుగును. శుభగ్రహములు లగ్నములో చంద్రునితో కూడి ఉన్న మూడు సంవత్సరములలో హాని జరుగును.

జన్మరాశి లేక జన్మ నక్షత్రము నుండి ఎనిమిదవ రాశి మరియు దాని నవాంశ లగ్నములో ఉన్నప్పుడు గృహప్రవేశము చేయరాదు. చేసినట్లైన జీవితము దుర్భరమగును. గృహప్రవేశ సమయ లగ్నము నుండి ఎనిమిదవ భావములో పాపగ్రహమున్న ఆరవ మాసములో, శుభరాశి అయిన ఎనిమిదవ సంవత్సరములో గృహస్వామికి నాశనము కలుగును.

**రన్ధ్రాత్పుత్రాద్ధనాదాయాత్పుష్ణమర్‌క్షే స్థితే క్రమాత్**

**పూర్వాశాది ముఖం గేహోద్విశే ద్వామో భవేద్యత -45**
**గురుదేవాగ్నిగోవిప్ర ఊర్ధ్వపాదైర్ధనక్షయమ్**

**సౌమ్యం ప్రత్యక్ఛిరో మృత్యుర్వేశాద్యా రుక్సుతార్తిదా -46**

గృహప్రవేశ సమయ లగ్నమునుండి ఎనిమిదవ భావమునుండి ఐదవభావములో అనగా పన్నెండవ భావములో సూర్యుడున్న పూర్వముఖ ద్వారము నుండి గృహప్రవేశము చేయవలెను. లగ్నము నుండి తొమ్మిదవభావములో సూర్యుడున్న దక్షిణ ముఖ ద్వారము నుండి గృహప్రవేశము చేయవలెను. లగ్నము నుండి ఆరవభావములో సూర్యుడున్న పశ్చిమ ముఖ ద్వారము నుండి గృహప్రవేశము చేయవలెను. లగ్నమునుండి మూడవ భావములో సూర్యుడున్న ఉత్తరముఖ ద్వారమునుండి గృహప్రవేశము చేయవలెను.

గురువు దేవత అగ్ని గోవు విప్రులను వామభాగమున ఉంచవలెను. ఊర్ధ్వపాద నక్షత్రములో గృహప్రవేశము చేసిన ధనహాని జరుగును. ఉత్తర పశ్చిమ దిశలలో తలపెట్టి పరుండిన మృత్యుప్రదము. మంచపు కట్టెపై తల పెట్టి పరుండిన పుత్రులకు నష్టము కలుగును.

**6. శయన సంబంధ విచారము**

**ప్రాక్‌శిర: శయనే విద్యాద్దక్షిణే సుఖ సంపద:**

**పశ్చిమే ప్రబలా చింతా హానిం మృత్యుం తథోత్తరే -47**

ప్రత్యచ్ఛిరా: ప్రవాసే చ నోదక్సుప్యాత్కదాచన -48

పూర్వదిశకు తల పెట్టి పరుండిన విద్యాలాభము దక్షిణదిశకు తలపెట్టి పరుండిన సుఖసంపత్తి పశ్చిమ దిశకు తలపెట్టి పరుండిన అధికచింత, ఉత్తరదిశకు తలపెట్టి పరుండిన మృత్యువు కలుగును. స్వగృహములో పూర్వదిశకు తలపెట్టి పరుండవలెను. అత్తవారింటిలో దక్షిణ దిశలో తలపెట్టి పరుండవలెను. పరదేశములో పశ్చిమదిశలో తలపెట్టి పరుండవలెను. ఉత్తరదిశలో తలపెట్టి ఎప్పుడు పరుండరాదు.

**7. శయ్యా విచారము**

**కథయామి సమాసేన దారు కర్మక్రమేణ చ**
**ఆయశుద్ధా తథా కార్యం యథా గోహరికుఞ్జరా: -49**
**తథైవ దోలికాయానం యథా శోభం విధీయతే**
**ప్రమాణం శృణు విప్రేన్ద్ర యత్ప్రోక్తం హం బృహద్రథాత్ -50**
**కథయామి తథా శయ్యాం యేన సౌఖ్యమవాప్నుయాత్**
**అశనస్పన్దనచన్దన హరిద్రుసురదారుతిన్దుకశాలా:**
**కాశ్మథార్జున పద్మకశాకామ్రా: శింశిపా చ శుభా: -51**

ఇప్పుడు నేను కర్రకు సంబంధించిన విషయము చెప్పెదను. గో, అశ్వ గజాయముల వలె శయ్యను కూడా శుద్ధితో నిర్మించవలెను. అదే విధముగా పల్లకి మిగిలిన వాహనములను ఆయముననుసరించి తయారుచేయవలెను. బృహద్రథుని వలన నేను తెలుసు కొనిన ప్రమాణములను వినుము.

అశన, స్పందన, చందన, హరిద్ర, దేవదారు, తిందుక (తుమికి చెట్టు) శాల, కాశ్మథ, అర్జున, (తెల్లమద్ది) పద్మక, శాక, ఆమ్ర, శింశిప వృక్షముల కాష్ఠము (కర్ర)లు శయ్యను తయారుచేయుటకు శుభకరమైనవి.

**అశనిజలానిలహస్తి ప్రపాతితా మధువిహఙ్గ కృతనిలయా**
**చైత్యశ్మశానపథిజార్ధశుష్కవల్లీ నిబద్ధాశ్చ -52**
**కణ్టకినో యే స్యుర్మహానదీ సఙ్గమోద్భవా యే చ**
**సురప్రాసాదగా యే చ యామ్యాపశ్చిమదిగ్గతా: -53**
**ప్రతినిషిద వృక్షజా యే చాన్యేఽపి అనేకదా**

త్యాజ్యాస్తే దారవస్సర్వే శయ్యా కర్మణి కర్మవిత్ **-54**





**కృతే కులవినాశ: స్యాద్ వ్యాధి: శత్రో ర్భయాని చ -55**

విద్యుత్ జలము, వాయువు, ఏనుగులతో కూల్చబడిన వృక్షము తేనెటీగలు,పక్షులు నివాసముండు వృక్షము, చైత్యము (బౌద్ధాలయము) శ్మశానము, మార్గములందు పడి ఉన్న వృక్షము, సగము ఎండిన వృక్షము, దేవదారు, మందిరములందు పెంచబడిన వృక్షములు, దక్షిణ దిశలో పెరిగిన వృక్షము ఇవి నిషిద్ధ వృక్షములు. ఈ విధముగాఅనేక విధములైన వృక్షములను వండ్రంగి శయ్యను తయారుచేయునపుడు వదలి పెట్టవలెను. నిషేధింపబడిన కఱ్ఱతో శయ్యను తయారు చేసిన కులనాశము, వ్యాధి, శత్రుభయము కలుగును.

**పూర్వచ్ఛిన్నంయత్ర దారు భవేదారమ్భయేత్తత:**
**శకునాని పరీక్షేత కుర్యాత్తస్య పరిగ్రహమ్**
**శ్వేత పుష్పాణి దన్త్యశ్చ దధ్యక్షతఫలాని చ -56**

**పూర్ణ కుమ్భాశ్చ రత్నాశ్చ మాఙ్గల్యాని చ యాని చ**
**తాని దృష్ట్వా ప్రకుర్వీత అన్యాని శకునాని చ -57**

వృక్షమును నరికిన ప్రదేశములో శకున పరీక్షచేసి తీసుకొని రావలెను. తెల్లని పూలు, దంతము, పెరుగు,అక్షతలు, జలము నిండిన కలశము, రత్నములు, శుభకరములైన పదార్ధములను చూచి ఇతర శకునములను పరీక్షించి కఱ్ఱను తీసికొనిరావలెను.

**యవాష్ట కానాముదరే వితుషైరఙ్గులం స్మృతమ్**
**తేన మానేన స్థపతి: శయనాదీన్ ప్రకల్పయేత్ -58**
**శతాఙ్గులా తు మహతీ శయ్యా స్యాచ్చక్రవర్తినామ్**
**అష్టాంశహీన మస్యార్ధే విస్తారం పరికీర్తితమ్ -59**
**ఆయామస్త్ర్యంశకో భాగ: పాదోచ్ఛ్రాయ: సకుక్షిక:**
**సామాన్తానాం చ భవతి సా షడూనాం త థైవ చ -60**

పొట్టు తీసిన ఎనిమిది యవలు ఒక అంగుళమగును. ఈ అంగుళ ప్రమాణముతో వండ్రంగి శయ్యను తయారుచేయవలెను. వంద అంగుళముల శయ్య చక్రవర్తుల కుండవలెను. దీనిలో ఎనిమిదవ భాగము తగ్గించి శేషములో సగభాగము అనగా 43 అంగుళముల ఆరుయవలు ప్రమాణము శయ్య యొక్క వెడల్పు ఉండవలెను. పొడవులో మూడవభాగము అనగా 33 అంగుళములు 3 యవలకు సమానమైన ప్రమాణముతో పాదముల ఎత్తు కుక్షి

సహితముగా ఉండవలెను. చక్రవర్తి యొక్క శయ్య పొడవు వెడల్పులలో ఆరవభాగము





తగ్గించిన ప్రమాణముతో సామంతుల శయ్య ఉండవలెను.

**కుమారాణాం చ సా ప్రోక్తా దశోనా చైవ మన్త్రిణామ్**
**తిషడ్కోనా బలేశానాం వింశోనా చ పురోధసామ్**

**షడంశహీనం తస్యార్ధవిస్తారం పరికీర్తితమ్ -61**
**ఆయామస్త్ర్యంశకో భాగస్త్ర్యంశహీనస్తథైవ హి**
**పాదోచ్ఛ్రాయశ్చ కర్తవ్యశ్చతుస్త్రిద్వ్యఙ్గులై: క్రమాత్ -62**
**సర్వేషామేవ వర్ణానాం సార్ధం హస్తత్రయం భవేత్**
**ఏకాశీత్యఙ్గులై: కార్యా శయ్యా దేవవినిర్మితా: -63**

పదవ వంతు తగ్గించి రాజకుమారుల శయ్య, ముప్పైఆరవ భాగము తగ్గించి మంత్రుల శయ్య, ఇరవై యవ భాగము తగ్గించి సేనాపతుల పురోహితుల శయ్యల ప్రమాణముండవలెను.

ఈ శయ్యల పొడవులో ఆరవ భాగము తగ్గించి శేషభాగములో సగము వెడల్పుగా తెల్పెను. దీనిలో మూడవ భాగము ఆయామ మగును. దీనిని క్రమముగా 4,3,2,లతో గుణించగా వచ్చిన ప్రమాణముతో కూడిన అంగుళముల ఎత్తులో పాదములను తయారుచేయవలెను. అన్ని వర్ణముల వారికి శయ్య మూడున్నర హస్తముల పొడవు ఉండును. దేవతల శయ్య 81 అంగుళములుండును

శయ్యాప్రమాణ పట్టిక

| | శయ్య | | | | పాదము ఎత్తు కుక్షి సహితము | |
|---|---|---|---|---|---|---|
| శయ్యా ప్రమాణము | పొడవు | | వెడల్పు | | | |
| ప్రమాణము | అం॥లు | యవలు | అం॥లు | యవలు | అం॥లు | యవలు |
| చక్రవర్తి | 100 | 0 | 43 | 6 | 33 | 3 |
| సామంతులు | 83 | 3 | 36 | 4 | 27 | 7 |
| రాజ కుమారులు | 90 | 0 | 39 | 9 | 30 | 3 |
| మంత్రులు | 97 | 2 | 42 | 5 | 32 | 4 |
| సేనాపతి | 95 | 0 | 41 | 5 | 31 | 6 |
| పురోహితులు | 95 | 0 | 41 | 5 | 31 | 6 |
| ప్రజలు | మూడు హస్తములు | 0 | 35 | 4 | 27 | 0 |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| దేవతలు | 81 | 0 | – | – | – | – |





**8. శయ్యా కాష్ఠ ఫలము**

**అసనో రోగహర్తా చ పిత్త కృత్తిన్దు కోద్భవ:**
**రిపుహా చన్దనమయో ధర్మాయుర్యశదాయక: –64**

**శింశిపా వృక్షసమ్భూత: సమృద్ధిం కురుతే మహాన్**
**యస్తు పద్మకపర్యఙ్కే దీర్ఘమాయు: శ్రియంసుతమ్ –65**
**విత్తం బహువిధం ధత్తే శత్రునాశం తథైవ చ**
**శాల: కల్యాణాధ: ప్రోక్త: శాఖేనరచిత స్తథా**
**కేవలం చన్దనేనైవ నిర్మితం రత్న చిత్రితమ్**
**సువర్ణ సుతమధ్యాసం పర్యఙ్కం పూజ్యతే సురై: –66**
**అనేనైవ సమాయుక్తా శింశపా తిన్దుకీతి చ**

ఆసన కాష్ఠము (వేగిస కర్ర)తో తయారు చేసిన శయ్య రోగమును తగ్గించును. తిందుక కాష్ఠ శయ్య పిత్త కారకమగును. చందన కాష్ఠముతో చేసిన శయ్య వలన ధర్మము, ఆయువు, యశస్సు, వృద్ధియగును. శీశ కాష్ఠముతో చేసిన శయ్య వలన సమృద్ధి కలుగును. పద్మ కాష్ఠముతో చేసిన శయ్య దీర్ఘాయువు, ధనము పుత్రులనిచ్చును. శత్రు నాశనమును కలిగించును. సర్వసంపదలనిచ్చును. శాల (ఏపె చెట్టు) శాక కాష్ఠముల తో కలిపి తయారు చేసిన శయ్య కళ్యాణ కారకమగును. చందనపు కర్రతో నిర్మించిన శయ్యలో రత్నములు జోడించి మధ్యభాగములో స్వర్ణ లతలను చెక్కిన అటువంటి శయ్యను దేవతలు కూడా పూజింతురు. ఇదే విధముగా శీశము, తిందుక కర్రతో చేసిన శయ్యలు కూడా శుభమును కలిగించును.

**శుభాసనం తథా దేవదారూ శ్రీపర్ణికాపివా**
**శుభదౌ శాకశాలౌ తు పరస్పరయుతౌ పృథక్ –67**
**తద్వత్పృథక్ ప్రశస్తౌ కదమ్బక హరిద్రకౌ**
**సర్వకాష్ఠేన రచితో న శుభ: పరికల్పిత:**
**ఆమ్రేణ వా ప్రాణ హరశ్చాసనో దోషదాయక: –68**

దేవదారు, శ్రీపర్ణ కర్రలతో చేసిన ఆసనము శుభమును కలిగించును. శాక, శాలముల కర్రలతో నిర్మించిన శుభమును ఇచ్చును. ఇదే విధముగా కవాచ, హరిద్రక వృక్షముల కర్ర కూడా శుభము నిచ్చును. అన్ని కర్రలతో నిర్మించిన శయ్య శుభమునీయదు. మామిడి

కర్రతో చేసిన ప్రాణహాని కలిగించును. ఆసన వృక్షపు కర్ర దోష కారకమగును.





**అన్యేన సహితో హ్యేష కరోతి ధనసంక్షయమ్**

**ఆమ్రోదుమ్బరవృక్షణాం చన్దనస్యన్దనా: శుభా:**

**ఫలినాం తు విశేషేణ ఫలదం శయనాసనమ్ –69**

**గజ దన్తాశ్చ సర్వేషాం యోగే శుభఫలా: స్మృతా:**

**ప్రశస్తం చన్దనం తేన కార్యోఽలఙ్కార ఏతయో:**

**దన్తస్య మూలపరిధీ వ్యాయతం ప్రోహ్య కల్పయేత్ –70**

**శయ్యాఫలకమూలే తు చిహ్నాశ్చాసన కోణకే**

**న్యూనజ్గిరిచరాణాం తు కిఞ్చిత్కిఞ్చిత్ప్రశస్యతే –71**

ఇతర కాష్ఠములతో కూడిన ఆసనకాష్ఠము ధననాశనమును కలిగించును. మామిడి, మేడి, చందనము, స్యందన వృక్షముల కాష్ఠముతో చేసిన పలంకము శుభమును కలిగించును. ఫలముల నిచ్చు వృక్షముల కాష్ఠముతో చేస్సిన ఆసనము పలంకము శుభమును కలిగించును. ఏనుగు దంతము అన్ని కాష్ఠములతో కూడి శుభము నిచ్చును. అన్నింటి కంటే శ్రేష్ఠమైనది చందనపు కర్ర అందువలన చందనము, ఏనుగు దంతము యొక్క మూల పరిధిని వెడల్పుగా చేయవలెను. మంచము యొక్క నిలువుపట్టి మూలలో కోణములలో కాళ్ళపై చిన్న చిన్న చిహ్నములను చిత్రించిన శుభము కలుగును.

**శ్రీవృక్షవర్ధమానైశ్చ ధ్వజఛత్రం చ చామరమ్**

**ఛేదే దృష్టే తు హ్యారోగ్యం విజయం ధనవృద్ధిదమ్ –72**

**[illegible] –73**

**స్త్రీరూపే అర్థనాశ:స్తాద్ భృఙ్గరాజే సుతస్య చ**

**లాభ: కుమ్భే నిధి ప్రాప్తిర్యాత్రావిఘ్నం చ దణ్డకే –74**

శ్రీవృక్షము వర్ధమాన వృక్షముల కర్రతో ధ్వజము ఛత్రము వింజామరము(విసన కర్ర) తయారుచేయవలెను. వాటిలో రంధ్రములు కనిపించిన ఆరోగ్యము, విజయము, ధనవృద్ధి కలుగును. చిహ్నము శాస్త్రము ననుసరించి ఉన్న విజయము, గోళాకారముగా ఉన్న భూలాభము కలుగును. లోష్ఠము (పచ్చడి నూరు బండ) వలె గుర్తు ఉన్న ముందు దొరికిన ప్రదేశము

కనిపించిన ధనప్రాప్తి, దండాకార చిహ్నము కనిపించిన యాత్రలో విఘ్నము కలుగును.



## పదవ అధ్యాయము

కృకలాసభుజఙ్గాభే దుర్భిక్షం వానరేణ చ
గృధ్రేలూకస్యేనకాక – సదృశో సఙ్కటో మహాన్ –75
పాశే వాథ కబన్ధేవామృత్యుర్జన విపద్భవేత్
రక్తస్నుతే చ కృష్ణే చ శావే దుర్గన్ధివాన్ భవేత్ –76
శుక్లై: సమై: సుగన్ధైశ్చ స్నిగ్ధైశ్ఛేదై: శుభావహా:
అశుభా చ శుభా యేవ ఛేదాస్తే శయనే శుభా: –77

ఊసరవెల్లి, సర్పము, వానరము కనిపించిన దుర్భిక్షము కలుగును. గ్రద్ద గుడ్లగూబ, డేగ, పక్షి, కాకి సమానమైన గుర్తులు కనిపించిన అధికకష్టము కలుగును. పాశము (త్రాడు) కబంధము రాక్షసాకారము కనిపించిన మృత్యువు లేక కష్టము కలుగును. రుధిరస్రావము, నల్లని వర్ణముతో కూడిన శవాకారము కనిపించిన యజమాని దుర్గంధముతో కూడిన వాడగును. శుక్లసమానమైన సుగంధముతో కూడిన్నరంధ్రమున్న శుభము కలుగును. అశుభ మరియు శుభ రంధ్రములు శయ్యా విషయములో శుభదాయకములగును.

ఈశాదిగో ప్రదక్షిణ్యాత్ప్రశస్తమథనా తథా
అపసవ్యే దిక్త్రయే చ భయం భవతి భూతజమ్ –78
ఏకేన వా విశరణే వైకల్యం పాదత: శుభమ్
ద్వాభ్యాం నతీర్యతే వాతం త్రిచతు: క్లేశ బన్ధితౌ –79
సుషిరే వా వివర్ణే వా గ్రన్థౌ పాదే శరే తథా
వ్యాధి: కుమ్భేఽథవా పాదే గ్రన్థి ర్వదన రోగదా –80
కుమ్భాధ్య భాగే జఙ్ఘాయాం జఙ్ఘా రోగం తథా భవేత్
తస్యాశ్చాథో పదాథోవా ద్రవ్య నాశకర: పర: –81
ఖురదేశేయదాగ్రన్థి: ఖురాణాం పీడనం భవేత్
రాశి శీర్షం త్రిత్రిర్భాగ సంస్థోపి నశుభ ప్రద: –82

ఈశాన్యాదిగా ప్రదక్షిణ క్రమములో రంధ్రమున్న శుభము కలుగును. మూడు దిశలలో వామ క్రమములో ఉన్న భూత భయము కలుగును. ఒకసారి ఛేదన చేసిన (కోసిన) వెంటనే పాదము విడిపోయిన శుభము కలుగును. రెండుమార్లు ఛేదన చేయుట వలన వాయు దోషము, మూడుమార్లు ఛేదన చేయుట వలన క్లేశము బంధనము కలుగును. సంధు

లందు పాదములందు రంధ్రములు వివర్ణముగా కనిపించిన వ్యాధి కలుగును. కుంభములో





రంధ్రము కనిపించిన ముఖ రోగము కలుగును. కుంభం యొక్క మొదటి భాగములో జంఘ భాగములో రంధ్రమున్న, జంఘా (తొడ) రోగము కలుగును. దాని క్రింద భాగములో లేక పాదము యొక్క క్రింది భాగములో రంధ్రమైన మహారోగము కలుగును. మంచపు కోడు క్రింద భాగములో రంధ్రమైన కాలిపాదమునకు పీడ కలుగును. శిరస్సులోని మూడు భాగములలో రంధ్రమైన శుభము కలగదు.

**9. ఛిద్ర నామములు – లక్షణములు**

**నిష్కుటం చాథ కోలాఖ్యం దృష్టి నేత్రం చ వత్సకమ్**
**కోలకం బన్ధుకం చైవ సంక్షేపాచ్ఛి ద్రకస్య చ** **–83**
**ఘటవత్సుషిరం చైవ సఙ్కటాఖ్యం చ నిష్కుటమ్**
**ఛిద్రశ్చే త్పాపనీలం చ కోలాఖ్యం తద్బుధై: స్మృతమ్** **–84**

**విషమం దృష్టి నయనం వైషమ్యం మధ్య దీర్ఘకమ్**
**వామావర్తే చ భిన్నం చ యథా వత్సనాభకమ్** **–85**
**కోలకం కృష్ణవర్ణం చ బన్ధకం యద్ద్విధా**
**దారం సవర్ణఛిద్రం చ తథా పాపం ప్రకీర్తితమ్** **–86**

**నిష్కుటము కోలాఖ్యము దృష్టినేత్రము వత్సకము కోలకము బంధుక**మని వివిధ ప్రకారములుగా రంధ్రములుండును. ఘటము (కుండ) వలె రంధ్రమున్న **సంకటము** మరియు **నిష్కట**మని అందురు. విషమ రంధ్రమునకు **దృష్టి నేత్ర**మని వామావర్తముగా (ఎడమవైపు) రంధ్రమైన **వత్సనాభక**మని అందురు. నల్లని రంధ్రమైన **కోలక**మని, రెండు విధములుగా ఉన్న **బంధు**కమని అందురు. సమాన వర్ణము కలిగిన ఛిద్రమును **దారము** మరియు **పాప**మని అందురు.

**నిష్కుటే ద్రవ్యనాశ: స్యాత్కోలాఖ్యే కులనాశనమ్**
**శస్త్రాద్భయం శూకరే చ వత్సనాభం గదప్రదమ్** **–87**
**కాలబన్ధూక సంజ్ఞశ్చ కీటైర్వర్ధన శోభనమ్**
**సర్వగ్రన్థి యుతం యచ్చ దారు సర్వత్ర నో శుభమ్** **–88**
**ఏకద్రుమేణ ధాన్యం స్యాద్వృక్ష ద్వయ వినిర్మితమ్**

ధన్యైః త్రిభిశ్చ పుత్రాణాం వృద్ధిదం పరికీర్తితమ్ -89
అర్థం యశశ్చతుర్భిశ్చ పఞ్చత్వం పఞ్చభి: స్మృతమ్





**షట్సప్త రచితే కాష్ఠ కులనాశో భవేద్ధ్రువమ్ -90**

**నిష్కటము** వలన ద్రవ్య నాశము, **కోలాఖ్యము** వలన కులనాశము, **శూకరము** వలన శస్త్రభయము, **వత్సకము** వలన రోగము, **కలకము బంధుకము** పేర్లు కలిగిన రంధ్రముల వలన కీటకముల వృద్ధి అశుభదాయకము అగును. అధిక ఛిద్రములతో కూడి ఉన్న కర్ర వలన అన్నికార్యములలో అశుభము కలుగును. ఒక వృక్షకాష్ఠము వలన తయారైన శయ్య వలన ధాన్యము కలుగును. రెండు వృక్షముల కాష్ఠము వలన తయారైన శయ్య వలన ధన్యత కలుగును. మూడు వృక్షముల కర్రవలన తయారైన శయ్య వలన పుత్రులు, నాలుగు వృక్షముల కాష్ఠము వలన ధనము యశస్సు, ఐదు వృక్షముల కాష్ఠము వలన తయారైన శయ్య మరణము నిచ్చును. ఆరు ఏడు వృక్షముల కాష్ఠము వలన తయారైన శయ్య వలన కులనాశన మగును.

**శిరో మూలం చ వృక్షాణామగ్రే పాదా: ప్రకీర్తితా:**
**అనారణ్యే చన్దనే తు యతో మూలం తత: శిర: -91**
**ఇతి ప్రోక్తం మయా విప్రా: శయనాసన లక్షణమ్**
**భఙ్గేచ దోషా: కథితా: స్వామినా సహితేన చ -92**
**పాదభఙ్గే మూలనాశమరణౌ ధనసంక్షయ:**
**శీర్షేతు మరణం విద్యాత్పాదే హానిర్మహాన్ భవేత్ -93**
**శుద్ధే శుభే దినేచైవ కృత్వా తాం నిశి విన్యసేత్**
**శయీత దక్షిణే గేహే సుస్వప్నం శుభదం భవేత్ -94**

వృక్షము యొక్క శిరోభాగమును అగ్ర భాగమన్ని, మూలభాగమున్ను పాదమని అందురు. అరణ్యము కాని ప్రదేశములో ఉన్న చందన వృక్షము యొక్క మూల భాగమే శిరో భాగమగును.

ఓ విప్రుడా నేను శయ్య ఆసనముల లక్షణములను మరియు వాటి వలన గృహ స్వామికి కలుగు దోషములను చెప్పితిని. పాదములో భంగము కలిగిన మూల నాశము. అరణి భంగమైన ధననాశము, శిరోభంగమైన మరణము కలుగును. మూలము నాశనమైన మహాహాని కలుగును. శుభ దినములో శయ్యను నిర్మించి దానిని దక్షిణ గృహములో ఉంచి రాత్రిలో శుభ స్వప్నమును చూచిన శుభము కలుగును.

## 10. గృహ ప్రవేశ కుంభ చక్ర విచారము


**ముఖైకం దిక్షు చత్వారి త్రీణి చ గుదకణ్ఠయో: -95**





**గర్భే చత్వారి దేయాని ప్రదేశే కుమ్భ చక్రకే**
**ఏవం చక్రం సమాలేఖ్యం ప్రవేశార్థం సదా బుధై: -96**
**అగ్ని దాహోముఖే ప్రోక్తం ఉద్వాస: పూర్వతో భవేత్**
**దక్షిణే చార్థాలాభశ్చ పశ్చిమే శ్రీయుతో భవేత్ -97**
**ఉత్తరే కలహశ్చైవ గర్భేగర్భ వినాశకమ్**
**స్థిరతా చ గుదే కణ్ఠే కలశస్య ప్రకీర్తితా: -98**

కుంభా (కుండ) కారములో చక్రమును తయారు చేసి దానిలో సూర్య నక్షత్రము నుండి ఒక నక్షత్రము ముఖములో నాలుగేసి నక్షత్రములు నాలుగు దిశలలో మూడేసి నక్షత్రములు గుద, కంఠములలో నాలుగు నక్షత్రములు గర్భములో లిఖించవలెను.




ముఖ నక్షత్రములలో గృహప్రవేశము చేసిన అగ్ని భయము కలుగును. పూర్వ దిశా నక్షత్రములలో గృహప్రవేశము చేసిన వధ (నరుకుట) జరుగు భయము, దక్షిణదిశా నక్షత్రములలో గృహ ప్రవేశము చేసిన లక్ష్మీప్రాప్తి, ఉత్తరదిశా నక్షత్రములలో గృహప్రవేశము

చేసిన కలహము, గర్భ నక్షత్రములలో గృహప్రవేశము చేసిన గర్భహాని, గుద మరియు కంఠ నక్షత్రములలో గృహప్రవేశము చేసిన స్థిరత్వము కలుగును.



## పదవ అధ్యాయము

**కుంభ నక్షత్ర ఫల పట్టిక**

| స్థానము | నక్షత్ర సంఖ్య | ఫలము |
|---|---|---|
| ముఖ నక్షత్రము | సూర్యుడున్న నక్షత్రము | అగ్నిభయము |
| పూర్వదిశ | 4 నక్షత్రములు | వధ భయము |
| దక్షిణ దిశ | 4 నక్షత్రములు | ధనలాభము |
| పశ్చిమ దిశ | 4 నక్షత్రములు | లక్ష్మీప్రాప్తి |
| ఉత్తర దిశ | 4 నక్షత్రములు | కలహము |
| గర్భము | 4 నక్షత్రములు | గర్భహాని |
| గుదము | 4 నక్షత్రములు | స్థిరత్వము |
| కంఠము | 4 నక్షత్రములు | స్థిరత్వము |

### 11. గృహప్రవేశ సమయ నియమము

స్నాత్వా శుచిర్నిరాహారో౽ లఙ్కరేణ విభూషిత:
పుత్ర దార సమాయుక్త: సామాత్య: సపురోహిత: –99
గన్ధం పుష్పం చ వస్త్రం చ పరిధాయం పునర్నవమ్
పుష్పమాలాన్వితం మార్గం కృత్వా రాజా సుఖాసనే –100
నివేశ్యాగ్నే తథారాజ్ఞీం నివేదయ విజితేన్ద్రియ:
గీతోత్సవాదిభిర్యుక్తో గీతవాద్యాదిసంయుత: –101

ఆద్రేషు పూర్ణాన్ కలశాన్ ద్విజాన్ వేదవిశారదాన్
గాయకాన్ గణికాంశ్చైవ సుమాసన్యా విశేషత: –102
వ్యస్తైర్యాత్రాది శకునై ర్ద్వార మార్గేణ భూపతి:
వితానైస్తోరణై: పుష్పై: పతాకాభి ర్విశేషత: –103
అలంకృత్య నవం గేహం దేహలీం పూజయేత్తత:
దిక్పాలాంశ్చ తథా క్షేత్రపాలం గ్రామపదేవతా: –104
ప్రణమ్య విధివత్పూజ్య ద్వారమార్గే విశేద్గృహమ్
పూజయేద్గణనాథంచ మాతృకాం చ విశేషత: –105

గృహప్రవేశ సమయములో స్నానాదులు చేసి, ఆహారము భుజించక పవిత్రుడై

గృహప్రవేశ సమయములో స్నానాదులు చేసి ఆహారము భుజించక పవిత్రులై భూషణములను ధరించి పుత్ర స్త్రీ మంత్రి పురోహిత సహితముగా యజమాని నూతన





వస్త్రములను గంధ పుష్పములను ధరించి పుష్పమాలలతో గృహమును, వస్త్రములతో మార్గమును అలంకరించవలెను. రాజు రాణితో కూడి సుందర ఆసనమును అలంకరించి, గీత వాద్యములతో పూర్ణ కలశముతో విప్రులు, విద్వాంసులు, గణికులు, సౌభాగ్యశాలురైన స్త్రీలు ముందు నడచుచుండగా నూతన గృహ ప్రవేశమ్ము చేయవలెను.

యాత్రా సమయములో శుభశకునములతో కూడి వితానము (డేరా పందిరి) తోరణము పుష్పము పతాకము మున్నగు వాటితో గృహమును అలంకరించి సింహద్వారమును పూజించి తరువాత దిక్పాలకులకు, క్షేత్రపాలకులకు, గ్రామదేవతలకు పూజ చేసి సింహద్వారము నుండి గృహప్రవేశము చేయవలెను. గణేశుని షోడశ మాతృకలను విశేషించి పూజించవలెను.

**వసోర్ధారాం పాతయిత్వా గ్రహాంశ్చైవ తు పూజయేత్**
**వాస్తునాథం చ సమ్పూజ్య బ్రాహ్మణాన్ పూజయేత్తత:** **–106**
**దక్షిణాం చ తతో దద్యాత్ విద్య ద్భ్యో విత్త శక్తిత:**
**గోద్దానం భూమిద్దానం చ కార్యయేచ్ఛ యథావిధి** **–107**
**పురోహితం చం దైవజ్ఞం స్థపతిన్ పరితోష్య చ**
**దీనాన్ధ కృపణేభ్యశ్చ దద్యాద్దానం చ భోజనమ్** **–108**
**లిఙ్గినం చ విశేషేణ బన్ధువర్గం చ పూజయేత్**
**దాన మానైశ్చ తాన్ సర్వాన్ పరితోష్య యథావిధి** **–109**
**భోజయేద్బన్ధు వర్గాంశ్చ స్వయం భుఞ్జీత వాగ్యత:**
**రాజాచాన్త: పురే వధ్వా స్త్రీ జనైశ్చ సమన్విత:** **–110**
**భోజయేచ్ఛక్తిత: స్వాన్త: పురస్థాన్ స్వజనాం స్తత:**
**విహరేచ్ఛ సుఖం రాజా స్వావాసే భార్యాయాన్విత:** **–111**

వసోర్ధారకు, గ్రహములకు, వాస్తు దేవతకు పూజచేసి బ్రాహ్మణులను పూజించవలెను. శక్త్యనుసారము వారికి దక్షిణ ఇవ్వవలెను. గోదానము, భూదానము విధి ప్రకారము చేయవలెను. పురోహితుని, దైవజ్ఞుని స్థపతులను సంతుష్టపరచి అంధులకు దీనులకు భోజన దానములను చేయవలెను.

సాధువులకు బంధు వర్గమునకు దాన సత్కారములు చేసి సంతుష్టపరచి బంధువులకు భోజనము ఏర్పాటు చేయవలెను. స్వయముగా రాజు అంత:పురములో స్త్రీ జన సహితముగా అందరికి యథాశక్తి భోజనము చేయించవలెను. స్వజనులతో భార్యతో కూడి సుఖముగా

జపరచవలెను.

పదవ అధ్యాయము సమాప్తము





# పదకొండవ అధ్యాయము

## దుర్గ నిర్మాణ విచారము

**1. దుర్గ నిర్మాణము**

**అథాఽ త: శృణు విప్రేన్ద్రదుర్గాణాం కరణం తథా**
**యేన విజ్ఞాన మాత్రేణ అబల: సబలో భవేత్ –1**
**యస్యాశ్రయ మాత్రేణ రాజ్యం కుర్వన్తి భూతలే**
**విగ్రహం చైవ రాజ్ఞాంతు సోమాన్యై: శత్రుభిస్సహ –2**

ఓ విప్రేంద్రుడా ! వినుము. ఇప్పుడు నేను దుర్గములు నిర్మించు విధానమును తెలిపెదను. ఈ జ్ఞానము వలన బలహీనుడు కూడా బలవంతుడగును. దుర్గము (కోట)ను స్థావరముగా చేసుకొని రాజులు రాజ్యమును పాలింతురు. శత్రువులతో యుద్ధము కూడ దుర్గము యొక్క సహాయముతోనే చేయుదురు.

**2. దుర్గ నామములు – లక్షణములు**

**విషమం దుర్గమం ఘోరం వక్రం భీరుం భయావహమ్**
**కపిశీర్ష సమం చైవ రౌద్రాదలకమన్దిరమ్ –3**
**స్థానం విచిన్త్య విషమం తత్ర దుర్గం ప్రకల్పయేత్**
**ప్రథమం మృణ్మయం ప్రోక్తం జలకోటం ద్వితీయకమ్ –4**
**తృతీయం గ్రామ కోటం చ చతుర్థం గిరి గహ్వరమ్**
**పంచమం పర్వతారోహం షష్ఠం కోటం చ డామరమ్ –5**
**సప్తమం వక్రభూమిస్థం విషమాఖ్యం తథాఽష్టకమ్**
**చతురస్రం చతుర్ద్వారం వర్తులం చ తథైవ చ –6**

**విషమము దుర్గము ఘోరము వక్రము భీరువు భయవహము కపిశీర్షము రౌద్రము అలకము మందిరము** అని దుర్గములు పది విధములు. స్థల విచారణ చేసి దానిలో విషమ దుర్గ రచన చేయవలెను. దానిలో మొదటిది మట్టి దుర్గము, రెండవది జలదుర్గము, మూడవది గ్రామకోటము, నాల్గవది గిరి దుర్గము, ఐదవది పర్వతారోహము,

ఆరవది డామరదుర్గము ఏడవది వక్ర భూదుర్గము, ఎనిమిదవది విషమ దుర్గము,
చతుర్భుజాకారముతో నాలుగు ద్వారములు కలిగి గుండ్రముగా ఉండును.





**దీర్ఘ ద్వార ద్వయాక్రాంతం త్రికోణమేకమార్గకమ్**

**వృత్త దీర్ఘం చతుర్ద్వారమర్ధ చన్ద్రం తథైవ చ -7**

**గోస్తనం చ చతుర్ద్వారం ధానుషం మార్గ కణ్టకమ్**

**పద్మ పత్రనిభం చైవ ఛత్రాకారం తథైవ చ -8**

దీర్ఘములైన రెండు ద్వారములతో కూడి త్రికోణముగా మార్గముండి వృత్తము (గుండ్రము) దీర్ఘము (పొడవు) అయిన ద్వారములు అర్ధ చంద్రాకారముగా ఉండును. గోస్తనముల వలె రెండు ద్వారములుండి విల్లు ఆకారములో ముళ్ళ మార్గముండును. మార్గము పద్మ సమానముగా ఉండి గొడుగు ఆకారముతో కూడి ఉండును.

**దశప్రకారాణి మయా ప్రోక్తాని ద్విజ పుఙ్గవ**

**మృణ్మయే ఖననాద్భీతిం జలస్థే మోక్ష బన్ధనాత్ -9**

**గ్రామ దుర్గేఽగ్ని దాహాచ్చ డామరే ప్రవేశాద్ గహ్వరస్య చ**

**పర్వతే స్థానభేదాచ్చ డామరే భూబలాద్భయమ్ -10**

**వక్రాఖ్యే తు వియోగాచ్చ విషమే స్థాయినాం తథా**

**బలా బలాద్యమపదం పునరన్యత్ ప్రవచ్మ్యహమ్ -11**

ఓ ద్విజ శ్రేష్ఠుడా ! నేను పది విధములైన దుర్గముల గురించి చర్చించితిని. మట్టితో నిర్మించిన దుర్గమును త్రవ్వుట వలన భయము కలుగును. జల దుర్గములో మోక్ష బంధనము వలన, అనగా వంతెన వలన భయము కలుగును. గ్రామ దుర్గములో అగ్ని వలన, గుహా దుర్గములో ప్రవేశము వలన, పర్వత దుర్గములో స్థాన భేదము వలన డామర దుర్గములో భూబలము వలన భయము కలుగును. వక్ర (వంకర) దుర్గములో వియోగము వలన, విషమ దుర్గములో అందులో నివసించు రాజు వలన భయము కలుగును. బలాబలముల యొక్క భయముతో కూడిన యమ పదమును నేను చెప్పెదను.

**అతి దుర్గం కాలవర్ణం చక్రావర్తం చ హింవరమ్**

**నాలావర్తం చ పద్మాక్షం పక్షభేదం చ సర్వత: -12**

**కారయేత్ప్రథమం రాజా పశ్చాద్ దుర్గం సమాచరేత్**

ప్రాకారం విన్యస ద్వాదౌ బాహ్యస్థాని పూజయేత్తత: -13
పరిఖాశ్చ తత: కృత్వా తన్మధ్యే చ తత: పున:





సవ్యాపసవ్య మార్గేణ మార్గం తస్య ప్రకల్పయేత్ -14
గృహాణి బాహ్య సంస్థాని కోణే కోణేషు విన్యసేత్
కోశస్థాన్ బాహ్యతో గేహాన్ విషమాన్ కారయేత్తత: -15

అతి దుర్గము, కాల వర్ణము, చక్రావర్తము, హింసవరము, నాలా వర్తము, పద్మాక్ష భేదములతో దుర్గము యొక్క నాలుగు వైపుల కందకము తయారు చేసిన తరువాత దుర్గమును నిర్మించవలెను. మొదట ప్రాకారమును నిర్మించి తరువాత బాహ్య స్థానమును పూజించవలెను. ప్రాకారమును నిర్మించిన తరువాత దాని మధ్యలో సవ్యాపసవ్యము (కుడి ఎడమ ప్రక్కలకు)గా మార్గమును నిర్మించవలెను. దుర్గము బయట గృహములు కోణ భాగములో నిర్మించవలెను. ఆ గృహములకు వెళ్ళు మార్గములు, విషమముగా అనగా అనుకూలము కాని విధముగా ఉండవలెను.

ప్రతోలిం పత్ర కాలాఖ్యాం పరిఖాకాలరూపిణీమ్
యన్త్రం రమణికం కుర్యాచ్ఛకలీ - మన్త్రమణ్డితమ్ -16
ముశలైర్ముద్గరై: ప్రాసైర్యన్త్రై: ఖడ్గైర్ధనుర్ధరై:
సంయుతం సుభటై: శూరై: సంయుతాని చ కారయేత్ -17
తన్మోక్షోఽత్ర పురానోహాన్మోణే కోణే ప్రదాపయేత్
తద్బాహ్యే పరిఖాకారా కాల రూపా సువిస్తరా -18

పత్రకాల నామము కలిగిన కందకమునకు కాలరూపిణి యైన ప్రతోలి నిర్మించి

ప్రాసిలో రంధ్రములతో కూడిన శకలీ యంత్రమును నిర్మించవలెను. ముశల భాగముల్లో
ప్రాస, యంత్ర, ఖడ్గ, ధనుర్ధారులైన సుయోధులను ఏర్పాటు చేయవలెను. కోణ భాగముల్లో
శస్త్రములు ఉపయోగించుటకు రంధ్రములను తయారుచేయవలెను. దాని బయటి స్థలములో కందకమును కాల రూప విస్తారముతో పెద్దదిగా నిర్మించవలెను.

సమే ప్రదేశే మధ్యే తు మహాగేహాని విన్యసేత్
తత్ర సంపూజయేద్వాస్తుం కోటపాలం తథైవ చ -19
క్షేత్ర పాలం చ విధివత్పూర్వవత్తం ప్రపూజయేత్
ఏతద్విధానం సర్వేషు దుర్గేషు చ విధానత: -20

సమతల ప్రదేశము యొక్క భాగములో గృహాలను నిర్మించవలెను. దానిలో వాస్తు పురుషునికి, లోకపాలకునికి క్షేత్ర పాలకునికి విధి పూర్వకముగా పూజచేయవలెను. ఈ





పద్ధతిని అన్ని రకములైన దుర్గములలో చేయవలెను.

**కారేయద్విషమే స్థానే పర్వతే చ విశేషత:**
**బాహ్యేచ పరిఖా కార్యా ప్రాకారం తస్య మధ్యత: –21**

**తన్మధ్యే చ పునర్భిత్తింభిత్తి మధ్యే గృహానపి**
**గృహాణాం మధ్య భాగే తు పరిఖాం నైవ కారయేత్ –22**

**పూర్వవత్కో ణభాగేషు గృహాన్ విన్యస్య పూర్వవత్**
**త్రిపఞ్చ సప్త ప్రాకారాన్ కారయే న్మధ్యత: సదా –23**

**తన్మధ్యేతు మహా పద్మం పూర్వవత్పరి కల్పయేత్**
**తత్రైవ స్థాపయేద్వాస్తుం కోట పాలం తథైవచ –24**

పర్వతములలో విషమ దుర్గ నిర్మాణము చేయవలెను. దీనికి బయటి ప్రదేశములో కందకము, మధ్యలో ప్రాకారము (కోటగోడ) నిర్మించవలెను. దాని మధ్యలో మరల గోడ నిర్మించవలెను. గోడ మధ్యలో గృహములను నిర్మించవలెను. గృహముల మధ్యలో ప్రాకారములు నిర్మించకూడదు. పూర్వము చెప్పిన విధముగా కోణములో గృహములను నిర్మించి మధ్యలో మూడు,ఐదు లేక ఏడు ప్రాకారములను నిర్మించవలెను. దీనికి మధ్యలో పూర్వము వలె మహా పద్మ రచన చేయవలెను. దీని మధ్యలో వాస్తు పురుషుని మరియు కోటను పాలించే స్వామిని స్థాపించవలెను.

**దీర్ఘే దీర్ఘ గృహా న్కుర్యాద్ వృత్తే వృత్తాం స్త్రికోణకే**
**త్రికోణేన్కారయే ద్ధీమాన్ స్వబుద్ధ్యా వా తథైవ చ –25**

**ధానుషే ధనుషాకారం గోస్తనే గోస్తనా కృతిమ్**
**త్రికోణే ఛత్ర ఖణ్డే వా ద్వారం పాతాలతో భవేత్ –26**

**ప్రాకారస్థో ధనుర్ధారీ: సర్వత్ర అవలోకనే**
**తథాభిత్తి: ప్రకర్తవ్యా సుదృఢా విస్తరా శుభా –27**

**ఏవం మయా వినిర్దిష్టాన్ కోటాన్కరోతు బుద్ధిమాన్**
**కోటస్థాన్బాహ్య భాగస్థాన్ య: సర్వానవలోకతే –28**

**తాదృక్ పురాణి సర్వాణి కారయేత్ప్రపతిః క్రమాత**
**అథాతః సంప్రవక్ష్యామి యదుక్తం బ్రహ్మ యామలే** **–29**





పొడవైన దుర్గములలో పొడవుగా, వృత్తాకార దుర్గములో వృత్తాకారముగా త్రికోణాకార దుర్గములో త్రికోణాకారముగా లేక తన బుద్ధికి అనుగుణముగా, ధనుషాకార దుర్గములో ధనుషాకారముగా, గోస్తన దుర్గములో గోస్తనాకారముగా గృహములను నిర్మించవలెను. త్రికోణము మరియు ఛత్ర ఖండముతో ద్వారము క్రిందిభాగము నుండి ఉండును. ప్రాకారముపై నిలిచిన ధనుర్ధారుడైన యోధుడు అన్ని వైపుల చూచుటకు వీలుగా దృఢముగా సుందరమైన ప్రాకారపు గోడను విస్తారముగా (పొడవుగా) నిర్మించవలెను.

ఈ విధముగా నేను చెప్పిన దుర్గములను బుద్ధిమంతుడు నిర్మించును. ఆదుర్గముపై నిలబడి బయటి ప్రదేశమంతయు చూచును. ఇటువంటి అన్ని పురములను రాజు నిర్మించవలెను. ఇప్పుడు నేను బ్రహ్మాయామలములో తెల్పిన విధముగా చెప్పెదను.

**3. దుర్గ శాంతి విధానము**

**యదా కోటస్య నక్షత్రే స్వామి ఋక్షం తథైవ చ**
**గోచారాష్టక భేధేన స్తమ్భానాం భేదనే తథా** **–30**
**పాపాక్రాన్తే మధ్య కోటే జన్మర్క్షే గ్రహ దూషితే**
**వజ్రాస్త్రాగ్న్యాది దోషే చ తథా భూకమ్పదూషితే** **–31**
**కోణభే రాహుణా యుక్తే గ్రహణోత్పాతదూషితే**
**తత్ర శాన్తిః ప్రకర్తవ్యా యథావిద్విధినోదితా** **–32**

దుర్గ నక్షత్రము స్వామి (రాజు) నక్షత్రము ఒకటైనపుడు గోచారాష్టక వర్గు భేదములతో స్తంభ భేదములతో ముందు చెప్పిన నక్షత్రము ఒకటే అయినపుడు, కోట నక్షత్రము, జన్మ నక్షత్రము గ్రహములచే దూషితమైనపుడు వజ్ర (విద్యుత్తు) అస్త్ర, అగ్నులతో దూషితమైనపుడు, భూకంపముల వలన దూషితమైనపుడు, కోణ నక్షత్రము రాహువుచే గ్రహింపబడినపుడు, గ్రహణ ఉత్పాతములు కలిగినపుడు, అటువంటి సమయములలో విధి పూర్వకముగా శాస్త్రోక్తరీతిలో శాంతి చేయవలెను.

**తత్పరేమణ్డపం కుర్యాత్ పతాకాభిరలంకృతమ్**
**అష్ట కుమ్భాంస్తత్ర కుర్యాత్సర్వౌషధిభిరన్వితాన్** **–33**

సర్వబీజై: పఞ్చరత్నైస్సహితైర్యశ్చ పూరితాన
భూమిం చావాహయేత్పూర్వం ద్వితీయే నాగనాయకమ్ **–34**





**తృతీయే కోట పాలం చ స్వామి నశ్చ చతుర్థకే**
**పఞ్చమే వరుణం చైవ షష్ఠే రుద్రం తథైవ చ** **–35**
**సప్తపే చణ్డికాం దేవీం మాతృభి: సప్తభిర్యుతామ్**
**అష్టమే సురనాథంచ తత్తన్మన్త్రైశ్చ పూజయేత్** **–36**

ఆ పురములలో పతాకములతో మండపము నలంకరించవలెను. సర్వౌషధములతో కూడిన ఎనిమిది కుంభములను స్థాపించవలెను. సర్వబీజములు, పంచరత్నములతో కూడిన తీర్థ జలములతో మొదటి కుంభమును, రెండవ కుంభములో నాగరాజును. మూడవ కుంభములో కోటపాలుని, నాల్గవ కుంభములో స్వామిని, ఐదవ కుంభములో వరుణుని, ఆరవ కుంభములో రుద్రుని, ఏడవ కుంభములో సప్తమాతృకలతో కూడిన చండికాదేవిని, ఎనిమిదవ కుంభములో ఇంద్రుని ఆవాహన చేసి వీరందరిని మంత్రయుక్తముగా పూజించవలెను.

**వాస్తు పూజాం తత: కుర్యాత్ గృహమణ్డలాన్ గ్రహాన్**
**గన్ధై: పుష్పై స్తథా ధూపైర్దీపైస్తథా కర్పూరసమ్భవై:** **–37**
**నైవేద్యైశ్చాపి భూమిష్ఠై: ఫేణికై: పూరికాదిభి:**
**శష్కులీభిస్సఖర్జూరైర్లడ్డుకైర్మోదకైస్తథా** **–38**
**నానావిధై: ఫలైశ్చాపి విధివత్తోషయేత్సురాన్**
**ద్వారాగ్రే భైరవం దేవం విధివత్పూజయేత్తత:** **–39**

తరువాత వాస్తు పూజచేయవలెను. గ్రహమండలములో గ్రహములను యథా సంభవముగా పుష్ప ధూప దీప కర్పూరములతో పూజచేయవలెను. నైవేద్యము ఫేణికములు, పూరీలు, శష్కులీ(చక్కిలాలు) ఖర్జూరము, లడ్డు మోదకములు (కుడుములు)మున్నగు వాటితో నానా విధములైన ఫలములతో యథావిధిగా దేవతలను సంతృప్తి పరచి, ద్వారము యొక్క అగ్ర భాగములో భైరవుని విధి విధానముతో పూజించవలెను.

**దిక్పాలాన్పూజయేద్బాహ్యే క్షేత్రే పాలాంశ్చ మధ్యత:**
**హోమం కుర్యాత్ గ్రహాణాం తు స్వశాఖోపవిధానత:** **–40**

వాస్తు హోమం తత: కుర్యాద భూమ్యాదినాం తథైవ చ
భైరవీ భైరవా: సిద్ధి గ్రహా నాగా ఉపగ్రహా: **–41**



## పదకొండవ అధ్యాయము

**భైరవస్య సమీపస్థాంస్తాన్ సమ్పూజ్య యథా విధి**
**క్షేత్రపాలస్య మన్త్రేణ హోమం కుర్యాద్విధానత: –42**

బయట ప్రదేశములో దిక్పాలకులకు, గృహ మధ్య భాగములో క్షేత్ర పాలకునికి పూజచేయవలెను. స్వశాఖానుసారము మంత్రములతో గ్రహములకు హోమము చేయవలెను. తరువాత వాస్తు హోమము మరియు భూమి మొదలగు ఎనిమిది దేవతలకు హోమము చేయవలెను. భైరవి, భైరవుడు, సిద్ధి గ్రహము, భైరవుని దగ్గరగా ఉండు నాగులు మరియు ఉపగ్రహములకు విధి విధానముతో పూజచేసి, క్షేత్ర పాలకునకు మంత్రముతో హోమము చేయవలెను.

**హేమన్తే పఞ్చభిర్బిల్వై ర్బిల్వ బీజైస్తథాపివా**
**వాస్తు హోమం ప్రకుర్వీత కోటపాలస్య నామత: –43**

**స్వామినామస్యమన్త్రేణ ప్రణవాద్యేన వై ద్విజ**
**భూర్భువ: స్వరితిపూర్వేణ పూజాం వా హోమ మేవ చ –44**
**దుష్ట గ్రహాణాం మన్త్రైశ్చ హునే దష్టోత్తరం శతమ్**
**ప్రత్యేకం జుహుయాద్విద్వాంస్తిలైర్వాథ ఘృతేన వా –45**

తరువాత ఐదు మారేడు పత్రములు, ఐదు మరేడు బీజములతో కోటపాలకుని నామమునుచ్చరించి వాస్తు హోమము చేయవలెను. అన్ని దేవతల నామములకు ముందు ప్రణవ (ఓం) నామ సహితముగా **భూర్భవ: స్వ:** మంత్రమును ఉచ్చరిస్తు హోమమును, పూజను చేయవలెను. గ్రహ మంత్రములతో 108 సార్లు ఆహుతి ఇవ్వవలెను. బుద్ధిమంతుడైన మనుష్యుడు ప్రతి గ్రహ నామము పలుస్తూ నువ్వులు మరియు నేతితో హోమము చేయవలెను.

**ఉష్ట్రిమన్త్రం జపేన్మధ్యే సహస్రేన శతేనవా**
**అష్టోత్తరం శతం హుత్వాబలిం దద్యాత్తత: పరమ్ –46**
**పూరికాయాబలిం పూర్వే దక్షిణే కృశరం తత:**
**పశ్చిమే పాయసం దద్యాదుత్తరే ఘృతపాయసమ్ –47**
**దిక్పాలానాం బలిం చైవ క్షేత్రపాలబలిం తత:**
**కోటపాల బలిం చైవ కోటస్వామి బలిం తత: –48**

మధ్యలో ఒక వెయ్యి మార్లు లేక వందమార్లు **ఉచ్ఛిష్టమంత్రమును (ఓం హ్రీం ఉచ్ఛిష్ట వికృత దంష్ట్రానేహూం ఫట్)** జపించవలెను. తరువాత 108 మార్లు ఆహుతినిచ్చి





బలినివ్వవలెను. పూరీల బలిని పూర్వదిశలో,కృశరాన్న బలిని దక్షిణదిశలో, క్షీరాన్నబలిని పశ్చిమ దిశలో, నెయ్యితో కూడిన క్షీరాన్న బలిని ఉత్తర దిశలో ఇవ్వవలెను. దిక్పాల, క్షేత్రపాల, కోటపాల, కోటస్వాములకు బలిని క్రమముగా ఇవ్వవలెను.

**పూరోపరి పశూన్దద్యాద్ ద్వారాగ్రే మహిషం తత:**
**యమశ్లోకం జపేత్పూర్వం సహస్రస్య ప్రమాణత: -49**
**పూర్ణే దత్వాథ విధివత్స్వశక్త్యా దక్షిణాం చరేత్**
**బ్రహ్మణాన్భోజయే త్పశ్చాత్తత: సిద్ధిర్భవిష్యతి**
**పురకర్మతత: కృత్వా సన్ధ్యా కాలే చ నైరృతే**
**బలిం దద్యాద్ విధానేన మన్త్రా న్పూర్వోదితాన్పఠేత్ -50**
**మాంసౌదనబలిం చైవ మన్త్రమేతదుదీరయేత్**

పురమునకు పశుబలిని, ద్వారమునకు మహిష (ఎద్దు) బలిని ఇచ్చి ఒక వెయ్యిమార్లు యమ మంత్రమును పఠించవలెను. విధి పూర్వకముగా పూర్ణాహుతి నిచ్చి తమ శక్త్యనుసారము దానమిచ్చి బ్రాహ్మణులకు భోజనము ఏర్పాటు చేయవలెను. పట్టణ కార్యమును పూర్తి చేసి సంధ్యాసమయములో విధి పూర్వకముగా క్రింద వ్రాయబడిన మంత్రమును పఠిస్తు మాంసము మరియు అన్నమును బలిగా నైరృతి దిశలో ఉంచవలెను.

**ఓం హ్రీం సర్వ విఘ్నానుత్సారయ నననన నన**
**మోహినిస్తమ్భిని మమశత్రూన్ మోహయ మోహయ స్తమ్భయ**

**స్తమ్భయ అస్యదుర్గస్య రక్షాం కురు కురు స్వాహా -51**
**బలిం దత్వా హ్యనేనాపి కృత కృత్యోభవేన్నర:**
**దుష్ట ఋక్షస్య య: స్వామీ తన్మన్త్రేణ చ కారయేత్ -52**

ఓం హ్రీం సర్వ విఘ్నా ------- స్వాహా అను మంత్రమును పఠించి దుష్ట గ్రహముల స్వామికి మంత్ర పూర్వకముగా బలి నిచ్చిన మనుష్యుడు కృతకృత్యుడగును.

**ఖాదిరస్య చ కీలం తు ద్వాదశాఙ్గుల మానత:**
**మృత్యుంజయేన మన్త్రేణ అభిమన్త్ర్య సహస్రధా -53**

స్థిర లగ్నే స్థిరాంశే చ సులగ్నే సుదినే తత:
రోపయేద దుర్గ మధ్యే తు తత: సిద్ధిర్భవిష్యతి





**సర్వదా సుఖభాగీ చ కోటపో భవతి ధ్రువమ్ –54**

ఖాదిర (చంద్ర) చెట్టు యొక్క 12 అంగుళముల పుల్లను తీసుకొని వెయ్యిమార్లు మృత్యుంజయ మంత్రమును జపించి స్థిర లగ్నములో స్థిర నవాంశలో శుభ లగ్నములో శుభ దినములో దుర్గమధ్యములో పాతిన సిద్ధి కలుగును. రాజు ఎల్లప్పుడు సుఖమును పొందును.

**ఓం హ్రీం ఉష్ట్రి వికృతదంష్ట్రానేనే హుం ఫట్**
**ఉష్ట్రీమన్త్రం దశ సహస్రాణి జపిత్వా, ఘృతమధునాపుష్పై: సహస్రమేకం**
**జపే తత: సిద్ధో భవతి యమశ్లోకం ద్వాత్రింశాక్షరం**
**ద్వాత్రింశత్సహస్రాణి జపేత్తత: సిద్ధో భవతి తథా పూర్వా విధినా –55**
**శతశతాని హోమయే త్తత: సిద్ధో భవతి తత్తత్సకలం కర్మ కరోతి**
**ద్వాదశారం లిఖేచ్చకం వృత్త త్రయవిభూషితమ్**

**ఉష్ట్రి మన్త్రశ్చ తద్బాహ్యే యమశ్లోకౌ చ మధ్యత:**
**వజ్రార్గల విధానన్తు కర్తవ్యం దుర్గ రక్షణే**
**భజనే యమరాజాఖ్యమిత్యుక్తం బ్రహ్మయామలే –56**

ఉష్ట్రీ మంత్రమును పదివేల సార్లు జపించి నెయ్యి, తేనె, పుష్పములతో వెయ్యిసార్లు మంత్రములతో హెూమము చేసిన మంత్రము సిద్ధించును. యమ శ్లోకము ముప్పది రెండు అక్షరములు కలిగినది. దీనిని ముప్పది రెండువేల మార్లు జపము చేసిన సిద్ధి కలుగును. పనులన్నియు నెరవేరును. విధి ననుసరించి పదివేల మంత్రమును జపించి హెూమము చేసిన సకల సిద్ధులు కలుగును. పన్నెండు ఆకులు గల చక్రమును మూడు వృత్తములుగా అలంకరించి, చక్రము బయట ఉష్ట్రి మంత్రమును మధ్యలో యమ శ్లోకమును వ్రాయవలెను. వజ్రార్గల విధానముతో దుర్గ రక్షణ చేయవలెను. యమ శ్లోకమును భజించవలెను. ఈ విధముగా బ్రహ్మ యామలములో చెప్పబడినది.

**పదకొండవ అధ్యాయము సమాప్తము**

# పన్నెండవ అధ్యాయము

## శల్యజ్ఞాన శోధనము

### 1. శల్య జ్ఞానము

**అత: పరం ప్రవక్ష్యామి శల్యజ్ఞాన విధిం పున:**
**యేన విజ్ఞాన మాత్రేణ గృహేశ: సుఖమాప్ను యాత్** –1
**గృహారమ్భేచ గణ్డాతి: స్వాఙ్గే యత్ర ప్రవర్తతే**
**శల్యమాసాదయేత్తత్ర ప్రాసాదే భవనే తథా** –2
**సశల్యం భయదం యస్మాదల్ప సిద్ధి ప్రదాయకమ్**
**కారయిత్వా నమస్కారం యజమానం పరీక్షయేత్** –3
**యదఙ్గం సంస్పృశేత్కర్తా మస్తకం శల్యముద్ధరేత్**
**అష్ట తాలాదధస్తస్మిం స్తత్ర శల్యం న సంశయ:** –4

ఇప్పుడు నేను శల్య జ్ఞానము గూర్చి తెల్పెదను. దీని వలన గృహస్థుడు సుఖమును పొందును. గృహారంభ సమయములో శరీరములో ఏ భాగములో దురద కలుగునో వాస్తువు యొక్క ఆ అంగములో శల్యముండును. అది రాజప్రాసాదమైన లేక చిన్న గృహమైన కావచ్చును. శల్యము గృహమునకు భయమును, అల్ప ఫలమును కలిగించును. అందువలన నమస్కారము చేసి తరువాత యజమాని గృహ పరీక్ష చేయవలెను. క్రింద నున్న శరీర భాగములను స్పర్శించిన ఎనిమిది తాలముల లోతులో శల్యముండును. దీనిలో సందేహము లేదు.

**నాసికా స్పర్శనే కర్తుర్వాస్తో: శల్యం తదల్పకమ్**
**స్థిరం వినిశ్చితం బ్రూయాత్తల్లక్ష ణమథోచ్యతే** –5
**శిరస: స్పర్శనే వాస్తో: సార్థహాస్తాదధ: స్థితామ్**
**మౌక్తికం తు కరత్రేణ ముఖస్పర్శేఽ న్య దేహినామ్** –6
**వాజిదన్తం మహాశల్య ముద్ధరేత్ వాస్తు తన్త్రవిత్**
**కరస్పర్శే కరే వాస్తో: ఖట్వాఙ్గే చ కరాదయ:** –7

నాసికను స్పర్శించిన కర్తకు, వాస్తువుకు, అల్పభయము కలుగును. ఇది నిశ్చయము.

దిని అనంతరము దాని లక్షణములను తెల్పెదను. శిరస్సును స్పర్శించి ఒకటిన్నర హస్తముల లోతులో శల్యములను చెప్పవలెను. ముత్యమును లేక అన్య పురుషుని ముఖమును స్పర్శించిన



## పన్నెండవ అధ్యాయము

ఒక హస్తము లోతులో గుర్రపుదంత ఎముకలుండును. వాటిని వాస్తు శాస్త్రజ్ఞుడు తంత్ర విధితో తీయవలెను. చేతిని స్పర్శించిన వాస్తు పురుషుని చేతిలో ఖట్వాంగము (మంచపు కోడు)ను స్పర్శించిన ఒక హస్తము లోతులో శల్యములుండునని చెప్పవలెను.

**2. శల్య జ్ఞాన రీతులు**

**అథాపరమపి జ్ఞానం కథయామి సమాసత:**
**షడ్గుణీకృత సూత్రేణ శోధయేద్ధరణీతలే** **–8**
**సుధృతే సమయే తస్మిన్ సూత్రం కేనాపి లఙ్ఘితమ్**
**తదస్థి తత్ర జానీయా త్పురుషస్య ప్రమాణత:** **–9**
**ఆసక్తో దృశ్యతే యస్మా ద్దిశం శల్యం సమాదిశేత్**

**తస్యామేవ తదస్థీని సప్తత్యఙ్గుల్యమానత:** **–10**
**సూత్రితే సమయే యత్ర ఆసనోపరి సంస్థిత:**
**తదస్థి తత్ర జానీయాత్క్షితౌ క్షణే న సంశయ:** **–11**

నేను వేరే విధముగా శల్య జ్ఞానమును తెల్పెదను. ఆరు గుణములతో చేయబడిన సూత్రము (దారము)ను స్థలము యొక్క నాలుగు వైపుల బంధించవలెను. ఆసూత్రమును బంధించు సమయములో ఎవరైన దానిని దాటిన(ఏజీవి దాటినప్పటికి)ఆ జీవికి సంబంధించిన ఎముకలు పురుష ప్రమాణమపు లోతులో భూమిలో ఉండునని గ్రహించవలెను. సూత్రమును

బంధించు సమయములో ఆసనముపై ఏ జీవి కూర్చొనునో ఆ జీవి యొక్క ఎముకలు నిశ్చయముగా అక్కడ ఉండును. దీనిలో సంశయములేదు.

**నవకోష్ఠే కృతే భూమిభాగే ప్రాచ్యాదితో లిఖేత్**
**అ క చ ట త ప య శాన్క్రమాద్ వర్ణానిమానిచ** **–12**
**పృచ్ఛయాం యది అ: ప్రశ్నే ప్రాచ్యాం శల్యం తదాభవేత్**
**సార్థం హస్త ప్రమాణేన తచ్చ మానుష్య మృత్యవే** **–13**

గృహమును నిర్మించు భూమిలో నవ కోష్ఠక చక్రమును తయారుచేసి దానిలో పూర్వాది

దిశల నుండి క్రమముగా **అ క చ ట త ప య శ** వర్ణములను గుర్తించవలెను.





| వాయవ్యము | ఉత్తరము | ఈశాన్యము |
|---|---|---|
| ప | య | శ |
| త (పశ్చిమము) | హ, ప, య | అ (పూర్వదిశ) |
| ట | చ | క |
| నైరృతి | దక్షిణము | ఆగ్నేయము |

ప్రశ్న కర్త పూర్వ దిశలో ఉన్న 'అ' వర్ణముతో ప్రశ్న ప్రారంభించిన ఆ దిశలో ఉన్న భూమిలో ఒకటిన్నర హస్తముల లోతులో మనిషి ఎముకలుండును. మృత్యువును కలిగించును.

**అగ్నేర్దిశి చ క: ప్రశ్నే ఖరశల్యం కరద్వయో:**
**రాజదణ్డో భవేత్తస్మిన్ భయఞ్చైవ ప్రవర్తతే** **–14**
**యామ్యాం దిశికృతే ప్రశ్నే నరశల్య మధో భవేత్**
**తద్గృహస్వామినో మృత్యుం కరోత్యాకటి సంస్థితమ్** **–15**
**నైరృత్యాం దిశి ట: ప్రశ్నే సార్ధ హస్తా దధస్తలే**
**శునోఽస్థి జాయతే తత్ర డిమ్భానాం జనయేన్మృతిమ్** **–16**

ప్రశ్న కర్త అగ్నేయ దిశలో ఉన్న 'క' వర్ణముతో ప్రశ్నను ప్రారంభించిన ఆగ్నేయ

దిశలో ఉన్న భూమిలో రెండు హస్తముల లోతున గాడిద ఎముకలుండును. రాజదండము కలుగును. ప్రశ్న కర్త దక్షిణ దిశలో ఉన్న 'చ' వర్ణముతో ప్రశ్నను ప్రారంభించిన దక్షిణ దిశా భూమిలో నడుము లోతులో మనిషి ఎముకలుండును. గృహస్వామికి మృత్యుకారకము.

ప్రశ్నకర్త నైరృతి దిశలో ఉన్న 'ట' వర్ణముతో ప్రశ్నను ప్రారంభించిన నైరృతి కోణములో ఒకటిన్నర హస్తములలోతులో కుక్క ఎముకలుండును. గర్భపాతము జరుగును.

**ప్రశ్నే చ పశ్చిమాయాం తు శివశల్యం ప్రజాయతే**
**సార్ధ హస్తే ప్రవాసాయ సదనం స్వామిన: పున:** **–17**
**వాయువ్యాం దిశి ప్రశ్నే తు నరాణాం వా చతుష్కరే**

శల్యం సముద్ధరేత్ ధీమాన్ కరోతి మిత్రనాశనమ్ -18
ఉత్తరస్యాం దిశి ప్రశ్నే గర్ధభాస్థి న సంశయ:



## పన్నెండవ అధ్యాయము

**సార్ధ హస్త చతుష్కే చ పశునాశాయ తద్భవేత్ -19**

ప్రశ్న కర్త పశ్చిమ దిశలో ఉన్న 'త' వర్ణముతో ప్రశ్నను ప్రారంభించిన పశ్చిమ దిశలో ఒకటిన్నర హస్తముల లోతులో నక్క ఎముకలుండును. దీని వలన గృహస్వామి గృహములో ఉండక బయట తిరుగుచుండును.

ప్రశ్న కర్త వాయువ్య దిశలో ఉన్న 'ప' వర్ణముతో ప్రశ్నను ప్రారంభించిన వాయువ్య దిశలో నాలుగు హస్తముల లోతులో మనిషి ఎముకలుండును. దీని వలన మిత్రహాని జరుగును. ప్రశ్న కర్త ఉత్తర దిశలో ఉన్న 'య' వర్ణముతో ప్రశ్నను ప్రారంభించిన ఉత్తర దిశలో నాలుగున్నర హస్తముల లోతులో గాడిద ఎముకలుండును. పశువులకు హాని జరుగును.

**ఈశానదిశి శ: ప్రశ్నే గోశల్యం సార్ధహస్తత:**
**తచ్చ గోధన నాశాయ జాయతే గృహమేధిన: -20**
**మధ్య కోష్ఠే చ య:ప్రశ్నో వక్షో మాత్రాదధస్తదా**
**కేశా: కపాలం మర్త్యాస్థి భస్మ లోహం చ మృత్యవే -21**

ప్రశ్న కర్త ఈశాన్య కోణములో ఉన్న 'శ' వర్ణముతో ప్రశ్నను ప్రారంభించిన ఒకటిన్నర హస్తముల లోతులో ఆవు ఎముకలుండును. గృహస్వామి యొక్క గోధనము నష్టమగును.

ప్రశ్న కర్త కేంద్రములో ఉన్న 'హ, ప, య' అక్షరములతో ప్రశ్నను ప్రారంభించిన కేంద్రములో ఛాతిలోతులో కేశములు, కపాలము, శవము, భస్మము, లోహము, మున్నగునవి ఉండును. దీని వలన గృహస్వామికి మృత్యువు కలుగును.

**శల్య జ్ఞాన పట్టిక**

| వర్ణాక్షరము | దిశ | శల్య విశేషము | శల్యము ఉన్న లోతు | ఫలితము |
|---|---|---|---|---|
| | పూర్వము | మనిషి ఎముకలు | 1 1/2 హస్తములు | మృత్యువు |
| క | ఆగ్నేయము | గాడిద ఎముకలు | 2 హస్తములు | రాజ దండము |
| చ | దక్షిణము | మనిషి ఎముకలు | నడుము వరకు | మృత్యువు |
| ట | నైరృతి | కుక్క ఎముకలు | 11/2 హస్తములు | గర్భస్రావము |
| త | పశ్చిమము | నక్క ఎముకలు | 1 1/2 హస్తములు | ప్రవాసము |
| ప | వాయువ్యము | మనిషి ఎముకలు | 4 హస్తములు | మిత్రహాని |
| య | ఉత్తరము | గాడిద ఎముకలు | 4 1/2 హస్తములు | పశుహాని |
| శ | ఈశాన్యము | ఆవు ఎముకలు | 1 1/2 హస్తములు | గో హాని |
| హ ప య | మధ్యభాగము | కేశములు, | చాతి వరకు | మృత్యువు |

| | | | | |
|---|---|---|---|---|
| | | కపాలము, శవము భస్మలోహాదులు | | |





"ఓం హ్రీం కూష్మాణ్డిని కౌమారి మమహృదయే హ్రీం కథయ కథయ స్వాహా" ఏకవింశతి వారమనేన మన్త్రేణాభిమన్త్ర్య ప్రశ్న మానయేత్ అత్ర దిశ: సూర్యోదయాత్ గణనీయా:

జలాన్తం ప్రస్తరాన్తం వా పురాషాన్తమథాపి వా –22

ఓం హ్రీం కూష్వాణ్డిని ------ స్వాహా అను మంత్రమును ఇరవై ఒక్కమార్లు జపించి ప్రశ్న కర్తనుప్రశ్నించవలెను. దిశల గుర్తింపు సూర్యోదయము నుండి చేయవలెను. జలాంతము ప్రస్తారాంతము పురుషాంతము వరకు భూమిని తవ్వి ఎముకలను తీయవలెను.

**3. శల్యములు తీయు విధము**

క్షేత్రం సంశోధ్య చోద్ధృత్య శల్యం సదనమారభేత్
శల్యానేకవిధా: ప్రోక్తా ధాతుకాష్ఠాస్థిసంభవా: –23

తాన్ పరీక్ష్య ప్రకర్తవ్యో గృహారమ్భోద్విజోత్తమ
యదా న జ్ఞాయతే శల్యం గృహారమ్భణ – కర్మణి –24
ఫలపాకేన శల్యం తత్జ్ఞాతవ్యం కర్మవేదిభి:
సశల్యే వాస్తు సదనే పూర్వం దు:స్వప్న దర్శనమ్ –25
హానిర్వా రోగమతులం ధననాశస్తథైవ చ
అన్యాని వాస్తు శల్యాని కథయామి సమాసత: –26

భూమి నుండి శల్యములు తీసి గృహారంభము చేయవలెను. ధాతువు, కాష్ఠము,

ఎముకలతో తయారగు శల్యములు అనేక విధములుగా ఉండును. వాటిని పరీక్షించి
గృహారంభము చేయవలెను. గృహారంభ సమయములో శల్య శోధన చేయని యెడల గృహనిర్మాణాంతరము ఆ గృహములో ఉండువారు శుభా శుభ ఫలితముల గురించి తెలుసుకొనవలెను. గృహములో శల్యములున్న చెడు స్వప్నములు కలుగును. రోగ ధననాశములు కలుగును. ఇప్పుడు నేను ఇతర శల్యములు గూర్చి తెలిపెదను.

సప్తాహాద్ వాసితే రాత్రౌ గౌర్వా గోష్ఠేథ బన్ధకీ
రోదన్తే వారణోఽ శ్వో వా శ్వానో వా గృహమూర్ధని –27
వాన్యో వా ప్రవిశేద్యస్య నిర్విశఙ్కోఽ థవా మృగ:

శ్వేనో వాథ కపోతో వా వ్యాఘ్రో గోమాయుర్వా తథా -28
గృధ్రో వాప్యథవా కృష్ణసర్పో వాథ శుకోऽపి వా



## పన్నెండవ అధ్యాయము

నరాస్థీని గృహీతశ్చ జాఙ్గలో వాథ కారణాత్ -29
వజ్రేణ దూషితం యచ్చయాచ్చ వాతాగ్ని - దూషితమ్
యక్షో వారాక్షసో వాపి పిశాచో వా తథైవ చ -30
కాకోవా తాడ్యతే రాత్రౌ భూతో వాపి గృహేऽథవా
కలహం చ దివారాత్రౌ యోషితాం యుద్ధమేవ చ -31
తత్రాపిశల్యం జానీయాద్యే చాన్యే గృహదోషకా:
కాష్ఠేऽపి శల్యం జానీయా ద్దారుణాం వ్యత్యయేతథా -32

ఏ గృహములో గోవు షడు రాత్రుల వరకు శబ్దము చేయునో లేక బందీగా ఉండి అరచునో, ఏస్థానములో షనుగు గుర్రము శబ్దము చేయునో, ఏ గృహముపై కుక్క శబ్దము చేయునో, ఏ గృహములో అడవి జంతువు నిర్భయముగా ప్రవేశించునో లేక డేగ, పులి, నక్క

ప్రవేశించునో గ్రద్ద, నల్లని సర్పము, అడవి చిలుక మనిషి ఎముకతో ప్రవేశించునో, ఏ గృహము వజ్రము, వాయువు, అగ్ని, యక్ష, రాక్షస, పిశాచములతో దూషితమగునో ఏ గృహములో రాత్రి కాకులను భూతములను తాడన (కొట్టుట) చేయుడ జరుగునో, ఏ గృహములో స్త్రీలకు పరస్పరము జగడము జరుగునో మరియు పూర్వోక్త స్వప్నములు కలుగునో అటువంటి దోష లక్షణములు కలిగిన గృహములో శల్యములున్నవని గ్రహించవలెను. ఇంటికి ఉపయోగించిన కర్రలు వ్యత్యయము (వంకర టింకర)గా ఉన్న శల్యములున్నవని గ్రహించవలెను.

గోశల్యేవాన్య శల్యే వా శల్యోద్ధారం తతశ్చరేత్
వంశశల్యం చ యచ్ఛల్యం ద్వారశల్యం ద్వారమార్గత: -33
బాహ్యంవేధస్య యచ్ఛల్యం తద్దోషం చ వినాశయేత్
తస్మాదనేక శల్యానాం జ్ఞానం నాస్తి తదా నరై: -34

గోశల్యము లేక అన్య శల్యములున్న శల్యోద్ధారణ వెంటనే చేయవలెను. వంశశల్యము, ద్వారశల్యము, బాహ్య శల్యములున్న వాటిని తొలగించిన దోషము తొలగును. అందువలన అనేక విధములైన శల్యముల జ్ఞానము మనుష్యులకుండదు.

అవశ్యమేవ కర్తవ్య: శల్యోద్ధారౌ హితేప్సుభి:

వాస్తు పూజాంచ విధివత్ కారయేత్పూర్వకే దినే **35**
సుదినే శుభనక్షత్రే చన్ద్ర తారా బలాన్వితే





**శుభే కాలే ప్రకర్తవ్య: శల్యోద్ధారో ద్విజోత్తమై: –36**

హితమును కోరువారు శల్యోద్ధారణ తప్పక చేయవలెను. శల్యోద్ధారణ చేయవలసిన దినమునకు ఒక రోజు ముందు విధి విధానముతో వాస్తు పూజ చేయవలెను. శుభ దినము శుభ నక్షత్రము, చంద్రుడు తారలు అనుకూలముగా ఉన్న సమయములో శుభలగ్నము శుభ సమయములో శల్యోద్ధారణ చేయవలెను.

**శిలాం కుర్యాత్సమాం శ్లక్ష్ణాం హస్తమాత్రాం దృఢాం శుభామ్**
**చతురస్రాం త్రిభాగేన పట్టికాభిర్వినిర్మితామ్ –37**
**తావత్ప్రమాణామాధారశిలాం కృత్వా విధానవిత్**
**నన్దాయాం మస్తకం ప్రోక్తం భద్రాయాం దక్షిణ:కర: –38**
**రిక్తావామకరే ప్రోక్తాజయాయాంచరణౌ తథా**
**నాభిదేశే తథా పూర్ణా శల్యాక్షే వాస్తు పూరుష: –39**

సమతలముగా మృదువుగా నున్నగా కోణములు సమముగా ఒక హస్త ప్రమాణమున్న పట్టికను కొలిచి నిర్మించవలెను. నంద తిథులలో మస్తకము, (తల) భద్ర తిథులలో దక్షిణ(కుడి) హస్తము, రిక్త తిథులలో వామ (ఎడమ) హస్తము జయ తిథులలో చరణములు పూర్ణ తిథులలో నాభి(బొడ్డు) ప్రదేశము చెప్పబడినది. ఈ విధముగా వాస్తు దేవత యొక్క కల్పన చేయవలెను.

**సర్వదేవమయ: పుంసాం సర్వేషాం శోభనోభవేత్ –40**
**తస్మాన్మధ్య ప్రదేశే తు శిలైకాం స్థాపయేద్బుధ:**
**గృహమధ్యే నాభిమాత్రం కృత్వా గర్తం సమన్తత: –41**
**శిలామధ్యే లిఖేద్యన్త్రం స్వస్తి కాఖ్యం సుశోభనమ్**
**ఖనిత్వా స్థపతిస్తస్మింస్త్రి భాగాన్ కారయేద్బుధ:**
**తన్మధ్యే స్వస్తికాకారాం కారయేచ్చ సమన్తత: –42**
**ఈశానాది చతుష్కోణే శిలాం సమ్పూజ్యవేదవిత్**

సర్వదేవ స్వరూపుడైన వాస్తు పురుషుడు అందరికి శుభ ఫలములనిచ్చును. బుద్ధి మంతుడైన మనుష్యుడు మధ్య ప్రదేశములో శిలను స్థాపించవలెను. గృహ మధ్యములో నాభి మాత్రముగా గోతిని త్రవ్వి దానిని నాలుగు పలకలుగా తయారుచేయవలెను. శిల మధ్యలో స్వస్తిక ఆకారములో యంత్రమును సుందరముగా తయారుచేసి శిలలో మూడు భాగములు

కల్పనచేసి దాని మధ్యలో స్వస్తిక చిహ్నమును తయారుచేసి ఈశాన్య కోణములో శిలా పూజ చేయవలెను.





**ఈశాన కోణేనన్దాయా: పూజనఞ్చైవ కారయేత్ -43**
**ఆగ్నేయ కోణే భద్రాం తు నైరృత్యే చ జయం తథా**
**రిక్తాం వాయువ్య దిక్కోణే పూర్ణాం స్వస్తిక మధ్యత: -44**
**పూర్వవత్పూజయేత్తాం తు క్రమేణైవ విధానవిత్**

ఈశాన్య కోణములో నంద, ఆగ్నేయ కోణములో భద్ర, నైరృతి కోణములో జయ, వాయువ్యములో రిక్త, స్వస్తిక మధ్యలో పూర్ణ శిలను విధి విధానముతో క్రమముగా పూజించవలెను.

**చతురాశి పలం కుమ్భం తామ్రేద్ భూతం దృఢం శుభమ్ -45**
**హస్తమాత్రం భవేద్గర్భం శుద్ధం స్యాచ్చతురఙ్గులమ్**
**కణ్ఠం రసాఙ్గులం తస్య విహితం వసువర్చసమ్ -46**

**అష్టౌ కుమ్భా: బహి స్థాప్యా: పూరయేద్భోజనౌషధై:**
**దిక్ష్వష్టసు క్రమేణైవ దిక్పాలానాం చ మన్త్రకై: -47**
**తీర్థ తోయేన సమ్పూర్ణం తథా పఞ్చనదీజలై:**
**పఞ్చరత్నైర్యుతం యచ్చ సకలైర్బీజపూరకై: -48**

84 పలకముల రాగి కలశమును నిర్మించవలెను. దాని గర్భము ఒక హస్తము నాలుగు అంగుళములుండవలెను. కలశము యొక్క కంఠం ఆరు అంగుళములో మెరుస్తూ ఉండవలెను. ఆ కలశమునకు అన్ని వైపుల ఎనిమిది కలశములను స్థాపించవలెను.

దానిలో భోజన ఔషధ పదార్థములు నింపవలెను. వాటిని ఎనిమిది దిశలలో దిక్పాల
మంత్రములతో స్థాపించవలెను. వాటిలో తీర్థ జలములు, పంచనది జలములు పంచ రత్నములు బీజపూరములను నింపవలెను.

**కుఙ్కుమం చన్దనఞ్చైవ కస్తూరీ రోచనాం తథా**
**కర్పూరం దేవదారుఞ్చ పద్మాఖ్యం సురభిం తథా -49**
**అష్టగన్ధం తథాన్యాని గన్ధాన్యస్మిన్ విని: క్షిపేత్**
**వృష శృఙ్గోద్భవా సింహన ఖోద్భవా తథైవ చ -50**
**వారాహవారణరదే లగ్నాశ్చాష్ట మృదస్తథా**

దేవాలయ ద్వార మృద: పఞ్చగవ్యం సమన్త్రితమ్ -51
పఞ్చామృతం తదా పఞ్చపల్లవాన్పఞ్చ వా త్వచా





కషాయాన్ పఞ్చ వా తస్మిన్ కలశే తు విని: క్షిపేత్ -52
త్రిమధుం చ తథా సప్తదాన్యాన్పారద సంయుతామ్
తత్రావాహ్య గణేశాధీన్ లోక పాలామ స్తథైవ చ -53

వరుణం చ గృహే స్థాప్య గాయకం నాగ నాయకమ్
ఆవాహ్య వేద మన్త్రైశ్చ పూర్వోక్తేన విధానత: -54
ఆగమోక్తైశ్చ మన్త్రైశ్చ మన్త్రై: పురాణసమ్భవై:

కుంకుమ, చందనము, కస్తూరి, గోరోచనము, కర్పూరము, దేవదారు, కమలము, సుగంధ పదార్థములు అష్టగంధము మరియు ఇతరములైన సుగంధ ద్రవ్యములు కలశములలో వేయవలెను. ఎద్దుకొమ్ము సింహనఖములతో తీయబడిన మట్టి పంది లేక ఏనుగు దంతములతో తీసినమట్టి , ఎనిమిది విధములైన మట్టి, దేవాలయ ద్వారములందున్న మట్టి, పంచగవ్యమును వాటిలో విడువవలెను. పంచామృతములు, పంచప్లవములు, పంచవృక్షముల చర్మము, పంచ వృక్షముల కషాయము ఆ కలశములో వేయవలెను. మూడు విధములైన మధువు సప్త ధాన్యములు, పాదరసము ఆకలశములో వేసి గణేశుని లోకపాలుని ఆహ్వానించవలెను. వరుణ, కుబేర, శేషనాగులను వైదిక మంత్రములతో పూర్వోక్తవిధి విధానముతో ఆవాహన చేసి స్థాపన చేయవలెను. ఆగమ పౌరాణిక మంత్రములతో పూజించవలెను.

గాయత్ర్యాష్ట శతేనైన వాహృత్యాష్టశతేన వా -55
త్రీణి పదేతిశతథా దద్వి ప్రాస ఇతి వా తథా
అతో దేవా ఇతి తథా దివ్యమన్త్రై: శతద్వయమ్ -56

హుత్వాగ్నౌ విధివద్విప్రా వాస్తు హోమం తతశ్చరేత్
అష్టాధికం తథా హోమం గృహే హోమం తథైవ చ -57
గణపత్యాది లోక పాలానాం చ హోమమాచరేత్
దిక్పాలానాం తథా క్షేత్ర పాలస్యాపి విశేషత: -58

ఎనిమిది వందల గాయత్రీ మంత్రము ఎనిమిది వందల ఆహుతి మంత్రము, వందమార్లు త్రీణి పదమంత్రముతో వంద మార్లు, **విప్రాసో** మంత్రము రెండు వందమార్లు పఠించి అగ్నిలో విధి పూర్వకముగా హవనము చేసి వాస్తు హోమము చేయవలెను. 108మార్లు గృహములో హెూమము చేయవలెను. గణపతి మున్నగు లోక పాలురకు హవనము చేసి,

దిక్పాలకులకు క్షేత్ర పాలకులకు విశేష రీతిలో హవనము చేయవలెను.

**దివ్యాంత రిక్ష భౌమానాం హోమం మన్త్రైశ్చ కారయేత్**





**సులగ్నే సుముహూర్తేతు శిలాస్థాపన మాచరేత్ -59**

**తత్పశ్చిమే మహాదీపం మహాకుంభ శిరోపరి**

**స్థాపయేత్పూర్వ భాగేచ శల్య మన్త్రానుదీరయేత్ -60**

దివ్యులైన అంతరిక్ష, మరియు భౌమ దేవతలకు మంత్రముతో హవనము చేసి శుభ లగ్న శుభముహూర్తములో శిలా స్థాపన చేయవలెను. గర్తములో ఉన్న పశ్చిమ మహా కుంభముపై దీపమునుంచవలెను.

**నన్దే నన్దన వాసిష్ఠేవసుభిశ్చ హితప్రజే**

**తిష్ఠా ష్యస్మిన్నృహాస్తే త్వం సర్వదా సుఖదాభవ -61**

**భద్రే త్వం భద్రదా పుంసాం కురు కాశ్యపనన్దిని**

**ఆయురారోగ్యమతులం సర్వశల్యాన్నివారయ -62**

**జయే భార్గవ దాయాదే ప్రజానాం హితకామ్యయా**

**స్థాపయామ్యత్ర దేవి త్వాం సర్వశల్యాన్ని వారయ -63**

ఓనందా ! నీవు ఆనందము నిమ్ము. ఓ వాసిష్ఠా ! ఓప్రజాహిత కారిణి ! ఈ గృహమధ్య భాగములో నీవు స్థాపింపబడుము. అన్ని కాలములలో నీవు సుఖము నిచ్చెదవు. ఓ భద్రా! నీవు పురుషులకు కల్యాణ కారివి. ఓదేవీ ! నిన్ను ఇక్కడ స్థాపించెదను. నీవు ఆయురారోగ్యములను కలిగించి సంపూర్ణముగా శల్యములను నివారింపుము. ఓ జయా! నీవు భార్గవ పుత్రికవు ప్రజలకు కల్యాణము చేయుము. ఓ దేవీ ! నిన్ను ఇక్కడ స్థాపించేదను.

సంపూర్ణముగా శల్యములను నివారింపుము.

**రిక్తేత్వం రిక్తదోషఘ్నే సిద్ధిదే సుఖదే శుభే**

**సర్వదా సర్వ దోషఘ్ను తిష్ఠాస్మి న్నత్రినన్దిని -64**

**ధన్యజ్గే చాక్షతే పూర్ణే మనోరజ్గి రస: సుతే**

**ఇష్టకే త్వం ప్రయచ్ఛేష్టం శుభఞ్చ గృహిణాం కురు -65**

ఓ రిక్తా! నీవు దోష నాశకురాలవు. ఓ సిద్ధిదాతా! సుఖదాతా శుభదాతా! సర్వకాలములలో సమస్త దోషములను నాశనము చేయుదానవు. ఓ అత్రిపుత్రీ ! ఈ గృహములో నీవు స్థాపింపబడుము. ఓ ధన్వంగా ! ఓ క్షమతా ! ఓ పూర్ణా ! ఓ అంగీరా ! ఓ మునిపుత్రీ ఓ

ఇష్టకా! నీవు గృహస్థులకు శుభమును కలిగించుము.

**తామ్రకుమ్భఇచ్ఛ నిక్షిప్య శిలాం దీపం తథైవ చ**





**గీతవాదిత్ర నిర్ఘోషం కృత్వా తం పూరయేన్మృదా** **-66**

**హృది కృత్వా శిలాకుమ్భం మన్త్రానేతానుదీరయేత్**

**నమస్తే వాస్తు పురుషం భూమిశయ్యారతం ప్రభో** **-67**

**మద్గృహం ధన ధాన్యది సమృద్ధం కురు సర్వదా**

రాగి, కుంభం, శిల మరియు దీపమును గీత వాద్య ధ్వనులతో గర్భములో ఉంచి మట్టితో పూడ్చవలెను. హృదయములో శిల మరియు కుంభమును ధ్యానిస్తూ ఈ మంత్రమును ఉచ్చరించవలెను.

ఓ వాస్తు పురుషుడా ! నమస్కారము భూమిని శయ్యగా ఏర్పరచుకున్నవాడవు ఓ ప్రభూ ! నా గృహములో ధనధాన్య సమృద్ధిని కలిగించుము.

**నాగ నాథ నమస్తేஉస్తు శల్యస్యోద్ధారేణ క్షమ:** **-68**

**వాస్తు రూపో విశ్వధారీ ప్రజానాం హితమావహ**
**పృథ్వీ త్వయా ధృతాలోకా దేవీత్వం విష్ణునా ధృతా**

**త్వం చ ధారయ మాం దేవీ పవిత్రం కురు చాసనమ్** **-69**

**గణపత్యాదయో లోకాదేవా దిక్పాల కాస్తథా**

**సాయుధా: సగణోపేతా: శుద్ధం కుర్వన్తు మే గృహమ్** **-70**

**ఇతి మన్త్రా న్పఠిత్వా తు దద్యాద్బాహ్య బలిం తత:**

ఓ నాగ నాథుడా! నీకు నమస్కారము. నీవు శల్యములను తీయుటలో సమర్థుడవు.

నీవు వాస్తు పురుషుడవు. విశ్వమును ధరించువాడవు. ప్రజలకు హితము కలిగింపుము. ఓ పృథ్వీ ! నీవు లోకమును ధరించుచున్నావు. ఓ దేవీ నిన్ను విష్ణువు ధరించినాడు. ఓ దేవీ! నీవు నన్ను ధారణ చేయుము. ఆసనమును పవిత్రము చేయుము. గణపతి మొదలు లోకపాలురు దేవతుల దిక్పాలకులు గణసహితముగా నాగృహమును పరిశుద్ధము చేయుగాక. ఈ విధముగా మంత్రమును చదివి బలినివ్వవలెను.

**రాక్షసానాం పిశాచానాం గృహ్యా కోరగ పక్షిణామ్** **-71**

**భూతానాఞ్చ తథా యక్ష గణానాం గ్రామ వాసినామ్**

**పూర్వోక్తై రాగమైర్మన్త్రై ర్విధానేన విధానవిత్** **-72**

**సంగృహ్ణన్తు బలిం సర్వే తృప్తా: శల్యం హరన్తు మే**

**కుమ్భాష్ట కానాన్తు జలైస్తద్గృహం చాభిషించయేత్ –73**

213

## పన్నెండవ అధ్యాయము

రాక్షస, పిశాచ, గుహ్యక, సర్ప, పక్షి, భూత, యక్ష, గణములు గ్రామములో నివాసముండు వాటికి పూర్వోక్త ఆగమ మంత్రములతో విధి విధానముతో బలినిచ్చి ఈ మంత్రమును ఉచ్ఛరించవలెను.

**సంగృహ్ణన్తు బలిం సర్వై: తృప్తా: శల్యం హరంతు మే'** సంపూర్ణ దేవతల బలిని స్వీకరించుము. తృప్తిని పొంది శల్యములను హరించుము. తరువాత ఎనిమిది కుంభముల జలములతో గృహమును అభిషేకము చేయవలెను.

**భేద త్రయం తథోత్పాతా గ్రహపీడాశ్చ దారుణా:**

**తేసర్వే నాశమాయాన్తు శల్యోద్ధారే కృతే గృహే –74**

**ఆచార్యాయ చ గాం దద్యాదృత్వి గ్భ్యో దక్షిణాం తథా**

**దాన మానేన సంతోష్య దైవజ్ఞం స్థపతి తథా –75**

**అన్యాంశ్చ విధివత్పూజ్య దక్షిణా భి: స్వశక్తిత:**

**దీనాన్ధ కృపణే భ్యోఽపి లిఙ్గిభ్యోఽ పి విశేషత: –76**

**గాయకే భ్యస్త థాన్యేభ్యో నటేభ్యో దక్షిణాం తత:**

**దద్యాత్స్వ వేశ్మని యథా శక్త్యా విప్రాంశ్చ భోజయేత్ –77**

శల్యోద్ధారణ చేయుట వలన మూడు విధములైన గ్రహముల భయంకర పీడలు తొలగిపోవును. ఆచార్యునికి గో ఋత్విజులకు దక్షిణలిచ్చి సంతోష పరచవలెను. గాయకులు నటులు మున్నగువారికి దక్షిణలిచ్చి యథాశక్తిగా గృహములో బ్రాహ్మణులకు భోజనము ఏర్పాటు చేయవలెను.

**భుఞ్జీత బన్ధుభిస్సార్ధం విహరేచ్చ సుఖం తత:**

**ఏవం య: కురుతే విప్రా: శల్యోద్ధారం స్వవేశ్మని –78**

**సుఖవాన్ దీర్ఘ జీవి స్యాత్పుత్రాన్ పౌత్రాంశ్చ విన్దతి –79**

తాను కూడా బంధువులతో కలసి భోజనము చేయవలెను. సుఖ సంతోషములతో ఉండవలెను. ఓ విప్రుడా! ఈ విధముగా ఏ గృహస్థుడు తన గృహములో శల్యోద్ధారణ చేయునో అతడు సుఖసంతోషములతో దీర్ఘకాలము జీవితమునను భవించును. మరియు పుత్రపౌత్రాదులతో భోగముల ననుభవించును.

పన్నెండవ అధ్యాయము సమాప్తము





# పదమూడవ అధ్యాయము

## గృహవేధ నిర్ణయము

**1. వేధ నిర్ణయము:**

**అతః పరం ప్రవక్ష్యామి గృహాణాం వేధ నిర్ణయమ్**
**అన్ధకం రుధిరం చైవ కుబ్జం కాణం బధీరకమ్ –1**
**దిగ్వక్రం చిపిటఞ్చైవ వ్యఙ్గజం మురజం తథా**
**కుటిలం కుట్టకం చైవ సుప్తఞ్చ శఙ్ఖపాలకమ్ –2**
**విఘటఞ్చ తథా కఙ్కం కైఙ్కరం షోడశం స్మృతం**

ఇప్పుడు నేను గృహము యొక్క వేధ విచారణ గురించి తెలియజేయుచున్నాను. **అంధక రుధిర కుబ్జ కాణ బధిర దిగ్వక్ర చిపిట వ్యంగజ మురజ కుటిల కుట్టక సుప్త శంఖ పాలక విఘట కంక కైంకర** ఇవి పదహారు విధములైన వేధలు.

**అన్ధకం ఛిద్ర హీనఞ్చ విచ్ఛిద్రం దిశికానకమ్ –3**
**హీనాఙ్గం కుబ్జకంచైవ పృధ్వీద్వారం బధీరకమ్**
**రన్ధ్రం వికీర్ణం దిగ్వక్రం రుధిరం ఞ్చా విపద్గతమ్ –4**
**తుఙ్గహీనఞ్చ చిపిటం వ్యఙ్గం చానర్థదర్శనమ్**
**పార్శ్వోన్నతం చ మురజం కుటిలం తాలహీనకమ్ –5**
**శఙ్ఖ పాలంజఙ్ఘిమహీనం దిగ్వక్రం వికటంస్మృతమ్**

**పార్శ్వహీనం తథా కఙ్కం కైఙ్కరం చ హాలోన్నతమ్ –6**
**ఇత్యేతే అధమాః ప్రోక్తా వర్జనీయా ప్రయత్నతః**

రంధ్రములతో కూడిన గృహము అంధక వేధ అగును. దిశా దోషము కలిగిన గృహము **కాణ** అగును. అంగహీన గృహము కుబ్జకము ద్వారము భూమిలో ఉన్న **బధిరము** రంధ్రములతో పాడు పడిన గృహము **దిగ్వక్రము** అవిపద్గముతో ఉన్న గృహము రుధిరము, తక్కువ ఎత్తు ఉన్న గృహము **చిపిటము**, అనర్థము కనిపించిన **వ్యంగజము** ప్రక్కభాగములందు ఎత్తుగా ఉన్న **మురజము ,** తాలహీన ప్రమాణమున్న గృహము **కుటిలము** తొడభాగము కన్న తక్కువ ఎత్తు ఉన్న **శంఖపాలము** దిశలందు వంకరగా ఉన్న **వికటము** ప్రక్కభాగములు

లేని గృహము **కంకము** హేల (నాగలి) సమానమైన ఎత్తు ఉన్న గృహము **కైంకరము** అగును. ఇవన్నియు అధమ గృహములు ప్రయత్నముతో వీటిని వదలి పెట్టవలెను.



## పదమూడవ అధ్యాయము

**అన్ధకే రోగమతులం రుధిరేఽతీ సారజం భయమ్** **-7**
**కుబ్జే కుష్ఠాది రోగ: స్యాత్కాణేన్ధత్వం ప్రజాయతే**
**పృధ్వీ ద్వారే సర్వదు:ఖం మరణం వా ప్రజాయతే** **-8**
**దిగ్వక్రే గర్భనాశ: స్యాచ్చిపిటే నీచసఙ్గతి:**
**వ్యఙ్గే చ వ్యఙ్గతా నై:స్వం మురజే కుటిలే క్షయ:** **-9**
**కుట్టుకే భూత దోష: స్యాత్సుప్తే గృహ పతే: క్షయ:**
**శఙ్కపాలేకురూపం స్యాద్వికటేఽ పత్యనాశనమ్** **-10**
**కఙ్కే శూన్యం కైఙ్కరే చ స్త్రీ హాని: ప్రేష్య తాభవేత్**

**వేధ పట్టిక**

| **వేధ నామము** | **లక్షణము** | **ఫలము** |
|---|---|---|
| అంధకము | ఛిద్రహీనము | అవ్యక్తరోగము |
| రుధిరము | ------- | అతిసార రోగము |
| కుబ్జము | అంగహీనము | కుష్ఠిరోగము |
| కాణము | దిశా దోషము | అంధుల ఉత్పత్తి |
| బధిరము | భూమిగత ద్వారము | సర్వదు:ఖము మరణము |
| దిగ్వక్రం | రంధ్రములతో పాడు పడిన గృహము | గర్భనాశము |
| చిపిటము | తక్కువ ఎత్తు కలిగినది | నీచులతో సహవాసము |
| వ్యంగజము | గృహములో అధిక అనర్థము | అంగహీనత్వము |
| మురజము | ప్రక్కలందు ఎత్తు | ధనభావము |
| కుటిలము | తాలహీనము | నాశము |
| కుట్టుకము | ------ | నాశము |
| సుస్తము | ------ | భూతబాధ |
| శంఖ పాలకము | అంగహీనము | కురూపము |
| వికటము | వంకర దిశలు | సంతానహీనము |
| కంకము | పార్శ్వభాగహీనము | శూన్యత |
| | | |

| | | |
|---|---|---|
| కైంకరము | హలసమాన ఎత్తు | స్త్రీహాని దాసత్వము |





అంధక వేధ వలన అవ్యక్త (చెప్పలేని) రోగము, రుధిరమైన అతిసార రోగభయము కలుగును. కుబ్జ గృహములో కుష్ఠి రోగము కలుగును. కాణ గృహములో అంధులు పుట్టెదరు. పృథ్వీ ద్వార (బధిర) గృహములో అన్ని దు:ఖములు మరణము కలుగును. దిగ్వక్రములో గర్భనాశము, చిపిటలో నీచులతో సహవాసము, వ్యంగజములో అంగహీనత, మురజములో ధనాభావము కలుగును. కుటిలములో నాశము, కుట్టకములో భూతబాధ, సుప్తములో గృహపతి నాశము,శంఖపాలకములో కురూపము, వికటములో సంతాననాశము, కంకములో శూన్యత్వము కైంకరములో స్త్రీ హాని కలుగును.

**2. అన్య గృహ విచారము**

**కులిశేనాహతే దారౌ గృహేస్తస్థే మృతిర్భవేత్ –11**
**వహ్ని దగ్ధే నిర్ధనత్వమపత్యాదిక్షయో భవేత్**

**విరూపా జర్జరీ జీర్ణా అగ్రహీనార్ధ దగ్ధితా: –12**
**అఙ్గ హీనారి ఛిద్రహీనాం ఛిద్రయుక్తాంశ్చ వర్జయేత్**
**వక్రేచ పరదేశ: స్యాచ్ఛుకార్థం స్వామినో భయమ్ –13**

పిడుగు పడిన కఱ్ఱతో నిర్మించిన గృహములో మృత్యువు కలుగును. అగ్నితో కాలిన కఱ్ఱను గృహములో ఉపయోగించిన నిర్ధనము సంతాన హాని కలుగును.

విరూపము, జర్జరము, జీర్ణము, అగ్రభాగహీనము, సగముకాలినది, అంగహీనము, ఛిద్రహీనము, ఛిద్రయుక్తము అయిన కఱ్ఱను వదలిపెట్టవలెను. వంకర కఱ్ఱ వలన పరదేశ నివాసము కలుగు[illegible] ఎండిన [illegible] వలన [illegible]ము కలుగును.

**వ్యఙ్గే రోగభయం ఘోరం సర్వచ్ఛిద్రే మృతిర్భయమ్**
**పాషాణాన్తర్గతం గేహం శుభం సౌఖ్య వివర్ధనమ్ –14**
**గేహే మధ్య స్థితం యచ్చ సర్వ దోష కరం భవేత్**
**విస్తీర్ణమానం య ద్గేహం తదూర్ధ్వం పరికీర్తితమ్ –15**
**శేషాశ్చైవ త్రిభాగం తు తద్గృహం చోత్తమం స్మృతమ్**
**తుఙ్గ మూనాధికం రోగభయం కరోతి విస్తృతాన్ –16**
**త్రికోణం నిర్ధనం శీఘ్రం గృహం దీర్ఘం నిరర్థకమ్**

అథాన్యాన్దశవేధాంశ్చ కథయామి బహి:స్థితాన్ -17

వంకరగా ఉన్న కర్ర వలన భయంకరమైన రోగభయము కలుగును. అన్ని చోట్ల





రంధ్రములున్న కర్రవలన మృత్యువు కలుగును. పాషాణములతో నిర్మింపబడిన గృహము వలన శుభము సౌఖ్యము కలుగును. గృహమధ్యములో పాషాణములున్న సర్వదోషములు కలుగును. గృహము యొక్క విస్తీర్ణపు కొలత ఊర్ధ్వముఖముగా చెప్పబడును. భూభాగము కన్న మూడు రెట్లు ఎత్తు ఉన్న గృహము ఉత్తమమైనది. దాని కన్న తక్కువ లేక ఎక్కువ ఎత్తు ఉన్న రోగభయము కలుగును. త్రికోణ గృహము తొందరగా ధనహీనుని చేయును. బాహ్య స్థానములో ఉన్న పది విధములైన వేధలను గూర్చి తెలిపెదను.

**3. బాహ్య వేధలు**

**కోణ దశ్ఛిద్ర దృక్ఛాయా ఋజువంశాగ్రభూమి కా:**
**సంపాత దన్త యోశ్చైవ భేదాశ్చ దశధా స్మృతా: -18**
**కోణాగ్రే వాన్యగేహే చ కోణాత్కోణాన్తరం పుర:**

**తదా గృహార్ధం సంలగ్నం కోణే [illegible] న శుభదం స్మృతమ్ -19**
**కోణవేధే భవేద్వ్యాధిర్ధననాశో [illegible] రిపుగ్రహ:**
**ఏకం ప్రధానద్వారస్యా భిముఖేఽ న్యత్ప్రధానకమ్ -20**
**ద్వారం గృహోచ్చ ద్విగుణం తాదృగ్వేధం ప్రచక్షతే**
**తాదృగ్వేధే భవేన్నాశో ధనస్య మరణం ధ్రువమ్ -21**

**కోణ ఛిద్ర, దృక్ ఛాయ ఋజు వంశ అగ్ర భూమి సంపాత దంత** ఇవి పది విధములైన బాహ్యవేధలు.

**1. కోణవేధ :** ఏ గృహముయొక్క కోణభాగములో అన్య గృహముందునో మరియు కోణమునకు ఎదురుగా అన్యగృహకోణము సగము తగిలినప్పటికి శుభము కలగదు. కోణ వేధ వలన వ్యాధి, ధనహాని, శత్రుత్వము కలుగును.

**2. ద్వారవేధ :** ఒక గృహము యొక్క ముఖ్య ద్వారమునకు ఎదురుగా వేరొక గృహము యొక్క ద్వారమున్నను, గృహమునకు రెట్టింపు ఏత్తు ఉన్న ద్వారమున్నను ద్వారవేధ అగును. ద్వారవేధ వలన ధనహాని, మరణము కలుగును.

**సమక్షుద్రం క్షుద్రవేధే పశుహాని కరంపరమ్ -22**
**ద్వితీయే తృతీయే యామే ఛాయా యత్ర పతేద్గృహే**

ఛాయాప్రవేశోత్తరా దక్షిణోత్తరే దక్షిణా పశుహానిదమ్ **–23**

వాస్త్వన్తరే భిత్తిసమం శుభదం తత్ప్రకీర్తితమ్ **–24**





**విషమే దోషబహులమ్ ఋజువేధం ప్రజాయతే**

**ఋజువేధే మహా త్రాసో జాయతే నాత్ర సంశయ: –25**

**3. క్షుద్రవేధ :** సమాన క్షుద్ర (చిన్న) గృహము వలన క్షుద్ర వేధ కలుగును. దాని వలన పశువులకు హాని కలుగును.

**4. ఛాయావేధ :** ఒక గృహముపై రెండవ,మూడవ ప్రహారములలో ఇతర గృహముల ఛాయ పడిన వేధ అగును. దీని వలన రోగము పశుహాని కలుగును.

**4. శుభద గృహము** : గృహములలో గృహముల (గదుల) ప్రథమ పంక్తి పూర్వ ఉత్తరములకు, తరువాత పంక్తి దక్షిణ పశ్చిమములకు ఉండి, వాస్తువు యొక్క మధ్య భాగములో సమానమైన గోడ ఉన్న ఆగృహము శుభద గృహమగును.

**5. ఋజువేధ :** విషమముగా ఉన్న గృహము అనగా ఒక ప్రక్క అధిక పొడవు వేరొకప్రక్క తక్కువ పొడవుగా ఉన్న ఋజు వేధ అగును. దీని వలన అనేక దోషములు కలుగును. ఋజు వేధ కలిగిన గృహములో మహా భయము కలుగును. దీనిలో సందేహము లేదు.

**వంశాగ్రే ధ్యానవంశ: స్యాదగ్రే వా భిత్తి బాహ్యగా: –25**

**తద్వంశే వేధయేద్గేహం వంశ హాని: ప్రజాయతే**

**ఉక్షయోర్యత్ర సంయోగే యూపాగ్రేషు ప్రజాయతే –26**

**ఉక్షవేధం విజానీయాద్వినాశ: కలహో భవేత్**

**పూర్వోత్తరే వాస్తుభూమౌ విపరీతే థ నిమ్నకా: –27**

**ఉచ్చవేధో భవేన్నూనం తద్వేధేన శుభప్రదమ్**

**ద్వయోర్గృహాన్తరగతేర గృహం తచ్ఛుభదాయకమ్ –28**

**6. వంశవేధ :** గృహమునకు ఎదురుగా వెదురు గడలు ఉన్న లేక బయట గోడ ఉన్న వంశ వేధ అగును. వంశ వేధ వలన వంశమునకు హాని కలుగును.

**7. ఉక్షవేధ :** గృహము యొక్క రెండు భుజముల సంయోగము యూపస్తంభము యొక్క అగ్రభాగము వరకు ఎదురుగా వెళ్ళిన ఉక్షవేధ అగును. అటువంటి గృహములో వినాశము కలహము జరుగును.

**8. ఉచ్చవేధ :** ఏ వస్తువు పూర్వోత్తర భాగములలో వ్యతిరేకముగా ఉండునో లేక పల్లముగా

ఉండునో అది ఉచ్ఛవేధ అగును. ఇది శుభమును కలిగించదు. రెండు గృహముల మధ్యలో ఉన్న గృహము వలన శుభము కలుగును.





**గృహోచ్ఛాదర్ధ సంలగ్నే తథా పారాగ్రసంస్థితమ్**
**సంఘాతమేలనం యత్ర గేహయోర్భిత్తిరేకత: -29**
**విధివశ్యం శీఘ్రమేవ మరణం స్వామినోర్ద్వయో:**
**పర్వతాన్ని: సృతం చాశ్మదన్తవద్భిత్తి సమ్ముఖమ్ -30**
**తద్దన్త వేధ మిత్యాహు: శోకం రోగం కరోతి తత్**

**9. సంపాత వేధ :** గృహము యొక్క ఎత్తుకు సగ భాగములో వేరొక గృహమున్న అదిమొదటి గృహమునకు అగ్రభాగములో ఉన్న లేక రెండు గృహములకు మధ్యలో గోడ ఉన్న సంపాత వేధ అగును. గృహస్వామికి మృత్యువు కలుగును.

**10. దంత వేధ :** పర్వతము నుండి వేరైన రాయి గృహము యొక్క గోడకు ఎదురుగా ఉన్న దంత వేధ అగును. శోకము రోగము కలుగును.

**ఆధిత్యకాసు యద్గేహం యద్గేహం పర్వతాదధ: -31**
**యద్గేహం చాశ్మసంలగ్నం ఘోరం పాషాణ సంయుతం**
**ధారాగ్రం సంస్థితం వాపి సంలగ్నాన్తర పర్వతే -32**
**నదీ తీరస్థితం వాపి శృఙ్గాన్తరగతం తథా**
**భిత్తి భిన్నం తు యద్గేహం సదా జల సమీపగమ్ -33**
**రుదన్తం ద్వార శబ్దార్థం కాకోలూకనివాసితమ్**
**కపాట ఛ్ఛిద్ర హీనం రాత్రే చ శశనాదితమ్ -34**

**స్థూలసర్ప నివాసంచ యత్ర వజ్రాగ్ని దూషితమ్**
**జల స్రావాన్వితం భీరుం కుబ్జం కాణం బధీకరమ్ -35**
**యచ్ఛోప ఘూతాదిభవం బ్రహ్మహత్యాన్వితం తథా**
**శాలావిహీనం యచ్చాపి శిఖాహీనం తథైవ చ -36**
**భిత్తి బాహ్యగతైర్దారుకాష్ఠై రుధిర సంయుతమ్**
**కృతం కణ్టకి సంయుక్తం చతుష్కోణం తథైవ చ -37**
**శ్మశానదూషితం యచ్చ యచ్చ చైత్యనికాస్థితమ్**

వాసహీనం తథా మ్లేచ్ఛచాణ్డాలైశ్చాధివాసితమ్ -38
వివరాన్తర్గతం వాపి యచ్చ గోధాధివాసితమ్





తద్గృహే న వసేత్కర్తా వసన్నపి న జీవతి -39
తస్మాత్సర్వ ప్రయత్నేన వర్జయేన్మతి మాన్నర:

పర్వతముపైన మరియు దిగువ భాగములో ఉన్న గృహము, రాళ్లతో కూడిఉన్న, పెద్ద పాషాణములతో కలిసిన, ధారాగ్ర భాగమందున్న, పర్వత మధ్య ప్రదేశములో ఉన్న, నదీతీరములందున్న, శిఖరాగ్రముపై ఉన్న గోడల కంటే భిన్నమైన, జలసమీపములందున్న, శబ్ధము చేయు ద్వారమున్న, కాకులు గుడ్లగూబలు నివాసముంటున్న, రంధ్రములతో కూడి ఉన్న, రాత్రులందు కుందేలు శబ్దములు కలిగిన, సర్పము నివాసముంటున్న, వజ్ర పాతాగ్నితో కూడి ఉన్న, జలప్రవాహముతో కూడిన, కుబ్జము కాణము బధిరముగా ఉన్న, పైనుంచి క్రిందికి పడి మృత్యువు కలిగించిన, బ్రహ్మ హత్యాయుక్తమైన, శాలాశిఖాహీనమైన, గోడల కర్రలు రక్తముతో కూడి ఉన్న నాలుగు దిశలలో ముళ్లు కలిగి ఉన్న శ్మశానమునకు దగ్గరగా

ఉన్న, చైత్యమునకు దగ్గరగా ఉన్న, నివాసమునకు అనుకూలము కాని, ఛండాల మ్లేచ్ఛులు నివాసముంటున్న పెద్ద కన్నములతో కూడి ఉన్న,ఉడుములకు నివాసముగా ఉన్న, గృహము గృహస్థుడు నివసించుటకు అనుకూలము కాదు. అందు నివసించిన మృత్యువు కలుగును. అందువలన ప్రయత్నముతో అటు వంటి గృహమును వదలి పెట్టవలెను.

అన్యవేశ్మ స్థితం దారు నైవాన్యస్మిన్ప్రయోజయేత్-40
నాగృహం కారయేద్ధీమాన్పురాణై ర్నచదారుభి:
కుర్వన్నాప్నోతి మరణం సమ్పదాం నాశమేవ చ -41

జీర్ణే తు నూతనం శస్తం నో జీర్ణే నూతనే శుభమ్
పూర్వోత్తరే నచగతా ఉచ్చస్థా దక్షిణే పరే -42
తిర్యగ్గజాతా: సర్వదిశాభాగే పీడావహా: గృహా:
దక్షిణే యోజన ముచ్చం పశ్చిమే చార్ధ యోజనమ్ -43
తదర్ధముత్తరే చైవ తస్యార్థం పూర్వదిక్ స్థితమ్
ఏతద్వేధం నృపాణాంచ గృహానాం కథితం ద్విజా: -44

ఇతర గృహములలో ఉపయోగించిన కర్రను నూతన గృహములకు వాడరాదు. కర్రతో కొత్త గృహములను నిర్మించరాదు. ఆవిధముగా చేసిన గృహస్వామికి మృత్యువు కలుగును.

సంపద నాశనమగును. పాత గృహములో కొత్త కర్రను వాడిన శుభము కలుగును. కొత్త గృహములో పాత కర్రను వాడిన శుభము కలుగదు.



## పదమూడవ అధ్యాయము

గృహము పూర్వోత్త భాగములో పల్లముగా, దక్షిణ పశ్చిమ భాగములో ఎత్తుగా ఉన్న అన్ని దిశలు వంకరగా ఉన్న గృహ భాగములన్ని భయమును కలిగించుచున్న, దక్షిణములో ఒక యోజనము ఎత్తుగా ఉన్న, పశ్చిమములో అర్ధయోజనము ఎత్తుగా ఉన్న,దానిలో సగము ఉత్తర దిశలో ఉన్న దానిలో సగము పూర్వభాగములో ఎత్తుగా ఉన్న వేధను కలిగిచును. ఓ ! ద్విజుడా నేను రాజుల గృహములకు చెప్పితిని.

**4. ద్విజుల గృహ వేధలు**

**విశేషేణ ద్విజాతీనాం ప్రమాణం కథయామ్యత:**
**పూర్వోత్తరే నీచభాగా శయపాదాన్వితం తథా** **-45**
**దణ్డానాం పశ్చిమే యామ్యే ద్విశతం సార్ధసంయుతమ్**
**ఊర్ధ్వీ భూత: పుమాన్యస్య గేహాద్గేహాన్తరం యది** **-46**
**దక్షిణస్థం ప్రపశ్యేత తద్వేధం చ వినిర్దిశేత్**
**ఉచ్చస్థో పృధ నీచస్థ: తదా యామ్యగృహం త్యజేత్** **-47**

ఇప్పుడు విశేషించి ద్విజాతుల గృహముల ప్రమాణమును తెల్పెదను. పూర్వోత్తర దిశలలో పల్లపు భాగము 100 పాదములుండి పశ్చిమ దక్షిణములలో పొడవు 250 దండములుండి దానిపై భాగములో ఉన్న మనుష్యుడు గృహముయొక్క దక్షిణభాగములో ఉన్న గృహమును చూచిన అది వేధగా చెప్పబడును. ఉచ్చ భాగము లేక నీచ భాగములో ఉన్నప్పటికి దక్షిణ గృహమును వదలి పెట్టవలెను.

**ఆయు: పుత్ర కళత్రాని నర: శీఘ్రం వినశ్యతి**
**పూర్వోత్తరే గృహే నీచే భవేదాదౌ జలాన్తికే** **-48**
**మధ్య భూమిర్న దోషాయ యావద్దృష్టిపథేఽనయో:**
**తుఙ్గస్థే పూర్వదిగ్భాగే దణ్డాన్వింశతి సమ్మితాన్** **-49**
**న చాన్యజాతీయనరో నృపసద్మ వసేన్నర:**
**సౌమ్య భాగే తథా త్రింశచ్చత్వారింశచ్ఛ పశ్చిమే** **-50**
**యామ్యే పఞ్చాశత్సంఖ్యాని దణ్డాని నీచసస్థిత:**

ప్రాసాద వీథీచ తథా గృహం చ ఆగ్నేయ వాయవ్యతథేశరక్షే
త్రికోణ వేధ: కథిత: క్రమేణ సుతార్థినా తత్ర వివర్జనీయా: –51





ఆ గృహములో నివాసమున్న ఆయువు, పుత్ర, స్త్రీ నాశము శీఘ్రముగా జరుగును. పూర్వోత్తరములలో ఉన్న గృహము పల్లముగా ఉండి, జల సమీపములో ఉన్న మధ్య భూమి దోషకారకము కాదు. ఈ రెండు గృహములు చూచుటకు యోగ్యమైనవి. గృహము పూర్వభాగములో 20 దండములు ఎత్తు ఉన్న శుభము కలుగును.

ఇతర జాతుల మనుష్యులు రాజ గృహములో ఉండరాదు. ఉత్తర భాగములో 30 దండములు, పశ్చిమ భాగములో 40 దండములు, దక్షిణములో 50 దండములు ఉన్న స్థలములో పల్లపు భాగములో నివాసమున్నప్పుడు ప్రాసాదమునకు వీధులకు ఆగ్నేయ వాయువ్య దక్షిణ దిశలలో ఉన్న వేధలను త్రికోణ వేధలని సంక్షేపముగా తెలిపెను. పుత్రాభిలాషులైన గృహస్థులు వదలి పెట్టవలెను.

**ఆగ్నేయం దృష్టితో విద్ధం వాయౌ ద్విగుణభూమిషు**
**నైరృత్యే దృక్పథం యావదీశానే త్రిగుణం గృహాత్ –52**
**ఏతన్నృపాణాం కథితం వర్ణానామను పూర్వశ:**
**పూర్వాశా దిక్క్రమేణైవ బ్రాహ్మణాది క్రమేణ చ –53**
**పఞ్చాశద్ధనుషాన్నీచైర్విధేయం ద్విజమన్దిరాత్**
**తథా సౌమ్యజనో నీచో దణ్డాన్ సప్తతి సమ్మితాన్ –54**
**జలాశాసంస్థితోఽ పృచ్ఛే ప్రాన్త దణ్డాన్ హరేత్పురాత్**
**యామ్యేచ్ఛస్థో హరేద్గేహం దణ్డాన్ వింశతి సమ్మితాన్ –55**

ఆగ్నేయ కోణ గృహము వలన విద్ధమగును. వాయువ్య కోణ గృహము రెట్టింపు భూమితో విద్ధమగను. నైరృతి కోణములో దృష్టి మార్గములో ఉన్న ఈశాన్య కోణములో త్రిగుణ (మూడురెట్లు) దూరములో గృహము ఉన్న వేధ కలుగును. ఇది రాజుల కొరకు వర్ణ క్రమముగా తెలుపబడినది. ఈ వేధ పూర్వదిశాదిగా బ్రాహ్మణాదులకు క్రమముగా తెలుపబడినది.

ద్విజుల గృహములకు 50 ధనుస్సుల నీచలో (పల్లములో) అంత్యజుల మందిరములు నిర్మించవలెను. సౌమ్య స్వభావులైన 70 దండముల నీచలో గృహములు నిర్మించవలెను.

పశ్చిమములో ఉన్న గృహముల ఎత్తు పుర ప్రమాణముననుసరించి దండ పర్యంతము తక్కువగా ఉండవలెను. దక్షిణ దిశా గృహములో 20 దండములు ఎత్తు తక్కువగా ఉండవలెను.





**5. అన్య వేధలు**

**శూద్రాణాం తు సమాసేన కథయామి పురాత్పురమ్**
**దశ దణ్డాని పర్యన్తం ప్రయాన్తే పూర్వనీచగమ్ –56**

**ఉత్తరే ద్వాదశం దణ్డం నీచస్థానస్థితస్య తు**
**పశ్చిమే త్రింశద్దణ్డాని యది చేదుచ్ఛభూమిషు –57**

**దక్షిణే శతదణ్డాని గృహాణి పరి వర్జయేత్**
**వైపరీత్యే పాదహీనాన్ దణ్డాన్సన్త్యజ్య బుద్ధిమాన్ –58**

**శతం దణ్డాని పర్యన్తం పీడ్యతే పురవాసినామ్**
**సమభూమిషు సన్త్యాజ్యో వేధోఽయం ద్విజపుఙ్గవై: –59**

**దక్షిణేఽన్తో దిగ్విషయే భవనవరేఽర్థక్షయోఽఙ్గనాదోషా:**

**సుతమరణం ప్రేక్షత్వే భవతి సదా తత్ర వాసినాం పుంసామ్ –60**

సంక్షేపముగా శూద్ర పురములను గూర్చి తెల్పెదను. ప్రాంత భాగములో పది దండముల వరకు పూర్వభాగములో నీచలో ఉన్న, గృహము యొక్క ఉత్తర భాగములో పన్నెండు దండములుండవలెను. పశ్చిమవైపు ఉన్న గృహము ఎత్తు ముప్పై దండములుండవలెను. గృహమునకు దక్షిణ భాగములో వంద దండముల వరకు వదలవలెను. విపరీత భాగములలో బుద్ధిమంతుడైన మనుష్యుడు ముందు చెప్పిన దానిలో నాల్గవ వంతు దండములను వదలవలెను.

వంద దండముల వరకు పట్టణ వాసులకు పీడ కలుగును. ద్విజ శ్రేష్ఠులకు సమాన

భూమిలో వేధను వదలి పెట్టవలెను. దక్షిణ దిశ చివరకు అంతమైన గృహములో ధనహాని
స్త్రీ హాని జరుగును. ఇతర గృహములకు కనిపించు గృహములో నివసించు వారి పుత్రులకు మృత్యువు కలుగును.

**గృహం గృహార్ధం చ తథా చతుర్థీ భాగో భవేద్దిగ్విషయే స్థితో వా**
**ఊర్ధ్వే చ నీచే యమదిక్స్థితస్య గేహం చ చాగ్రేప్రభవేచ్ఛదోష: –61**

**అమావాస్యోద్భవా కన్యాపితృహాయోగత: సుత:**
**తథా యామ్యం గృహం త్యాజ్యం నరేణ భుతిమిచ్ఛతా –62**

**రక్తకేశీ చ లమ్బోష్ఠీ పిఙ్గాక్షి కృష్ణ తాలుకా**

**భర్తారం హన్తి సా క్షిప్రం తథా యామ్యగృహోత్పురమ్ -63**

సంపూర్ణ గృహము లేక అర్ధభాగము లేక నాల్గవ భాగము విదిక్కులలో ఉన్న దక్షిణ





పశ్చిమ దిశా గృహమునకు ఎత్తులో లేక పల్లములో వేరొక గృహమున్న దోషము కలుగును. అమావాస్యలో పుట్టిన కన్య, పితృనాశక యోగములో పుట్టిన పుత్రుడు వ్యర్థమగును. అదే విధముగా దక్షిణదిశలో ఉన్న గృహమును ఐశ్వర్యాభిలాషయైన మనుష్యుడు వదలిపెట్టవలెను.

ఎర్రని వెంట్రుకలు, పొడవైన పెదవులు, పచ్చని కన్నులు, నల్లని నాలుక. కలిగిన కన్య పతిని శీఘ్రముగా చంపునట్లుగా దక్షిణ దిశా గృహము వలన నష్టము కలుగును.

**ఆలస్యేన యథా గేహం కుపుత్రేణ యథాకులమ్**
**దారిద్రేణ యథా జన్మ వృథా యామ్యగృహోత్పురమ్ -64**
**ఉదీచీం విన్యసే దాదౌ పశ్చాద్యామ్యం తు విన్యసేత్**
**తద్గృహం విద్యతే తత్ర పుత్ర దారాది నాశనమ్ -65**
**ఈశానే విన్యసే చ్ఛాగం నఛాగ: సింహభక్షక:**

సోమరితనము వలన దేహము, కుపుత్రుల వలన కులము, దరిద్రము వలన జన్మ నష్టమగునట్లుగా దక్షిణ దిశా గృహము వలన నష్టము కలుగును. ముందు ఉత్తర దిశా గృహమును నిర్మించి తరువాత దక్షిణ దిశా గృహమును నిర్మాణము చేసిన స్త్రీ పుత్రాదులకు నాశనము జరుగును. ఈశాన్యములో ఛాగమును (మేక) స్థాపించినప్పటికి సింహమును తినలేము.

**ఆగ్నేయస్థం గృహం కాకం వాయువ్యస్థం చ శ్యేనకమ్ -66**
**కాకంచ భక్షయేదాదౌ పశ్చాన్నైరృత్యదిక్కృతమ్**

**ఛాగ సదృశమీశానే సింహనామ్నా తు నైరృతే -67**
**సింహో భక్షయతే శ్యేనం నకాక: శ్యేనభక్షక:**
**ఆగ్నేయాది క్రమేణైవ అన్త్యజా: వర్ణసఙ్కరా: -68**
**జాతి భ్రష్టాశ్చ చౌరాశ్చ విథిక్స్థానైవ దోషదా:**
**వైపరీత్యేన వేధ: స్యాత్తద్గృహాణాం విరోధత: -69**

ఆగ్నేయ కోణములో ఉన్న గృహము కాకమగును. వాయువ్య కోణ గృహము శ్యేన (డేగ) మగును. డేగ కాకిని భక్షించును. తరువాత నైరృతి దిశలో పనిని చేయవలెను.

ఈశాన్యములో మేక చిహ్నమును నిర్మించవలెను. నైరృతి గృహము సింహనామముతో ఉండును. సింహము మేకను భక్షించును. కాకి డేగను భక్షించలేదు.



## పదమూడవ అధ్యాయము

ఆగ్నేయ కోణము నుండి క్రమముగా అంత్యజులకు వర్ణసంకరులకు నిర్మాణము చేయవలెను. జాతి భ్రష్టులు, దొంగలు విదిక్కులలో నివాసమున్న దోషముండదు. దీనికి వ్యతిరేకముగా గృహములున్న దోషము కలుగును.

**ఉత్తరే ద్విగుణా భూమి: సమా భూమిశ్చ పూర్వకే**
**పశ్చిమే త్రిగుణా భూమి: క్రోశ మేకం తు దక్షిణే** **–70**
**మేఖలా సంస్థితం గేహం దూరస్థాభిముఖం చ యత్**
**తద్గృహం న శుభం ప్రోక్తం యది సౌమ్యోత్తరేస్థితమ్** **–71**
**దశహస్తా మేఖలా స్యాచ్చతుర్థాంశేన వా గృహాత్**
**నగరాద్ద్విగుణాభూమి: పరిత్యాజ్యా శుభే ప్సునా** **–72**
**నగరం కారయేచ్చాన్యత్త్రవేధం వినిర్దిశేత్**

**యస్మిన్మార్గే జనాస్సర్వే మృతా యాన్తి పితృక్షయమ్** **–73**
**మార్గ: స ఏవ విజ్ఞేయ: శేషా దేశాన్తరం ప్రతి**

గృహమునకు ఉత్తర దిశలో రెట్టింపు భూమి, పూర్వదిశలో గృహ సమాన భూమి,పశ్చిమంలో మూడురెట్లు, దక్షిణములో క్రోసు దూరము ఉన్న శుభము కలుగును. మేఖలపై ఉన్న ద్వారమునకు ఎదురుగా ఉన్న గృహము ఉత్తర దిశలో ఉన్నప్పటికి శుభమును కలిగించదు. పది హస్తములు లేక గృహములో చతుర్థాంశము మేఖల యగును. శుభమును కోరు మనుష్యులు నగరము నుండి రెట్టింపు భూమిని వదలి పెట్టవలెను. లేకున్న

వేరొక్క నగరము నిర్మించవలెను. అక్కడ వేధ విచారణ చేయవలెను. ఏ మార్గము నుండి మరణించిన మనుష్యుడు యమలోకమునకు పోవును దానినే మార్గమని (వీధి) అందురు. మిగిలిన మార్గములు దేశాంతరము లగును.

**గృహభిత్తుషు యే లగ్నాస్తే గృహా గృహిణాం సదా** **–74**
**భయదా: పుత్రసన్తాపకారకాస్త్రత్ర కారయేత్**
**యధాయామ్యం తథావాయుం యథా వాయుం తథా ఉదక్** **–75**
**యథా ఉదక్తథా పూర్వం ఫలసామ్యం ప్రకీర్తితమ్**
**ఆకర్ష యేద్యథా చాప మారూహ్యా భవనం నర:** **–76**

విలోకయతి బాణేన లక్ష్యవత్తం ఛినత్తిస:
మూలాత్తదీశ కాష్ఠాన్తం జలేనాపూరితం స్థలమ్ –77





నవిలీనం క్వచిద్రన్ధ్రే తదన్తస్థం న దోషకమ్

గోడలు కలిసి ఉన్న గృహస్థుల గృహములు భయమును కలిగించును. పుత్రులకు దు:ఖమును కలిగించును. అందువలన దక్షిణ దిశలో గృహమును నిర్మించిన పశ్చిమ దిశలో కూడా నిర్మాణము చేయవలెను. ఉత్తర దిశలో గృహము నిర్మించిన అదే విధముగా పూర్వదిశలో గృహము నిర్మించిన సమానమైన ఫలితము కలుగును.

మనుష్యుడు గృహముపైకి ఎక్కి ధనుస్సును సంధించగలిగి బయట ఉన్న మనుష్యులను చూడగలిగి బాణముతో లక్ష్యమును ఛేదించగలిగి మూలము నుండి అతని స్వామి ఉన్న దిశ వరకు జలముతో పరిపూర్ణమై, ఎవరు కూడా రంధ్రములందు దాగుటకు అనుకూలము కానటువంటి భూమి మీద నిర్మించిన గృహము దోషరహితమగును. ఛిద్ర (రంధ్ర) హీనమైన భూమి మీద నిర్మించిన గృహము దోషరహితమగును.


కూపోద్యాన ప్రపావాపీ తడాగే చ జలాశయే –78
మన్దిరే దేవసదనే చైత్యే ప్రాకారతోరణే

సతతం వసతే వాస్తు తన్మధ్యస్థం గృహం శుభమ్ –79

దక్షిణోత్తర యోశ్చైవ తథా పశ్చిమ పూర్వయో:
మార్గయోర్మేలనం యత్ర తచ్చతుష్పథమీరితమ్ –80

కూపము, ఉద్యానవనము, జలాశయము, దిగుడు బావి, తటాకము, మందిరము, దేవస్థానము చైత్యము, ప్రాకారము, తోరణము, వీటిలో ఎల్లప్పుడు వాస్తువు నివాసముండును.

అందువలన వీటి మధ్య ఉన్న గృహము శుభమును కలిగించును. దక్షిణ ఉత్తరములు, పశ్చిమ పూర్వ దిశల మార్గములు కలిసిన ప్రదేశమును చతుష్పథమందురు.



### 6. శుభ గృహ - కూప విచారము

ఆదౌ గృహం దక్షిణభాగసంస్థం పశ్చాత్తథోత్తరమ్
మధ్య స్థానకృతం గేహం న దుష్యతి కదాచన -81
తథైవ పశ్చిమే పూర్వే కృత మధ్య గతం గృహమ్
తథైవ సుఖదం ప్రోక్తం సదనం పశ్చిమే స్థితమ్ -82
విషమే న భవేద్వేధం న వేధం చ నతోన్నతే
గృహస్య దక్షిణే భాగే కూపో దోషప్రదో మత: -83
అపత్యహాని ర్భూనాశస్త్వథవా రోగమద్భుతమ్
ఆదర్శనేన దీపారే దూరే వా సమభూమిషు -84
నవేధన్తే గృహా: సర్వే యథోక్తా దిశి సంస్థితా:

మొదట దక్షిణభాగములో తరువాత ఉత్తరభాగములో మరియు వాటిమధ్యలో నిర్మించిన గృహము వలన ఎప్పుడు దోషము కలుగదు. ఇదేవిధముగా పూర్వపశ్చిమ దిశల మధ్యలో నిర్మించిన గృహము సుఖమును కలిగించును. పశ్చిమదిశా గృహము కూడా సుఖదాయకమగును. విషమ నతోన్నత (ఎత్తుపల్లము) గృహములలో కూడా వేధ కలుగదు. గృహమునకు దక్షిణభాగములో కూపము దోషమును కలిగించును. సంతానహాని, భూనాశము, అద్భుతరోగములు కలుగును. దీప పంక్తి దర్శనము కానపుడు సమభూములు దూరముగా ఉన్నప్పుడు సంపూర్ణ గృహము పూర్వోక్తదిశలో ఉన్నప్పుడు వేధ కలుగదు.

### 7. వృక్ష వేధ విచారము

అశ్వత్థశ్చ ప్లక్షవటోదుమ్బరాశ్చ క్రమేణ చ -85
పూర్వాది దిక్షువేధ: స్యాత్సర్వేషాం ప్రాక్తనావిదు:
రాజవృక్షం తదానిమ్బం చామ్రకం కదలీఫలమ్ -86
పూర్వాదిక్రమయోగేన వేధన్త్యేతద్ ద్రుమాంస్తథా
ఆగ్నేయాది క్రమేణైవ క్షీరిణోఽథ కదమ్బకా: -87
కణ్టకా: కదలీస్తమ్భా వేధన్తే చ ఫలద్రుమా:
వివరం పూర్వదిగ్భాగే దక్షిణే మఠమన్దిరమ్ -88

పశ్చిమే పౌష్కరం తోయం ఖాతముత్తర సంజ్ఞకే

పూర్వేణ ఫలినోవృక్షా: క్షీరవృక్షశ్చ దక్షిణే -89





పశ్చిమే జలజావృక్షా రిపుతో భయదాయకా:

రావి, జువ్వి, మర్రి, మేడి, వృక్షములు క్రమముగా పూర్వాది దిశలలో ఉన్నవేధ కలుగును. ఇది ప్రాచీన ఆచార్యుల మతము, రాజవృక్షము, నిమ్మ, మామిడి, అరటివృక్షములు పూర్వాది దిశలలో ఉన్న వేధకలుగును. ఆగ్నేయాది విదిశలలో క్రమముగా పాలుగారు వృక్షములు, కదంబ వృక్షములు (కడిమి చెట్లు) ముళ్ళ వృక్షములు అరటి వృక్షములు వేధను కలిగించును. పూర్వదిశలో ఛిద్రము (రంధ్రము) దక్షిణములో మఠము లేక మందిరము, పశ్చిమములో కమలములతో కూడిన జలాశయము, ఉత్తరములో కందకము పూర్వదిశలో ఫలవృక్షములు, దక్షిణములో క్షీరవృక్షములు పశ్చిమములో జలవృక్షములు ఉన్నచో శత్రుభయమును కలిగించును.

క్షీరణశ్చార్థ నాశాయ ఫలినోదోషదా మతా: -90

దశదణ్డాని పర్యన్తం పీడ్యన్తే పురవాసినామ్
కలహం చాక్షిరోగంచ వ్యాధిశోకం ధనక్షతి: -91

వీధ్యన్తరేణ దోష: స్యాన్నదోషం మార్గమధ్యగమ్

విదిక్స్థం నైవవేధం తు న వేధం దూరత: సదా -92

నీచస్థానే భవేద్వేధ: కోణవేధస్తథైవ చ

భిత్యన్తరే న దోష: స్యాన్నదోషశ్చైత్య మధ్యమే -93

పాలు గారు వృక్షములు ధనహానిని కలిగించును. ఫలవృక్షములు దోషము, పది దండముల దూరము వరకు పురజనులకు పీడను కలిగించును, కలహము నేత్రరోగము వ్యాధి, శోకము, ధనహాని కలుగును. వీధి మధ్యలో వృక్షమున్న దోషము మార్గమధ్యములో దోషము లేదు. దూరముగా విదిశలలో ఉన్నప్పటికి వేధకలుగదు. నీచస్థానములో వేధకలుగును. కోణములో గోడల మధ్యలో దోషము లేదు. చైత్యమధ్యములో దోషము కలుగదు.

న దోష: పుష్కరాన్తస్థం నదోషోబాణ ఘాతకే

నదోషంతు వికోణేతు నదోషం ఫలవృక్షకే -94

నదోషం నీచజాతేషు నదోషం భగ్నమన్దిరే

చతుష్పథాన్తే న భవేద్వేధో జీర్ణగృహాన్తరే -95

అత్యుచ్చ మతినీచం చ మధ్యేవిషమలఙ్ఘనమ్

అన్తర్జలాద్రిపతనే వేధదోషో న విద్యతే -96





అన్తరా రోపితావృక్షా బిల్వాదాడి మ కేశరా:

నతత్ర వేధదోష: స్యాత్సత్యం బ్రహ్మముఖాచ్ఛ్రుతమ్ -97

పుష్కర (చెరువు) మధ్యలో బాణఘాతము వలన దోషములేదు. విదిశలలో ఉన్న ఫలవృక్షములలో దోషము లేదు. నీచజాతులలో, భగ్నమందిరములలో దోషము లేదు. చౌరాస్తా చివరలో పురాతనభవనముల మధ్య దోషములేదు. అతిగా ఎత్తు, పల్లము లేక మధ్యభాగములో విషమలంఘనమున్న, మధ్యలో జలము పర్వతమున్న వేధ దోషము లేదు. మధ్యభాగము బిల్వ(మారేడు) దాడిమ (దానిమ్మ) నిమ్మకేసర వృక్షములను పెంచిన వేధదోషముండదు. ఇది సత్యము బ్రహ్మముఖము నుండి విన్నది.

**8. వేధ దోష నివారణము**

షడ్వర్షేమ్రియతే స్వామీ గతశ్రీర్నవమేభవేత్

చతుర్థే పుత్రనాశ: స్యాత్సర్వనాశస్తథాష్టమే -98

పక్షేణ మాసేన ఋతుత్రయేణ సంవత్సరేణాపి ఫలం విధత్తే

శుభాఽ శుభంక్షేమమిదం బుద్ధైస్తు నాత: పరం తత్ర విచారమస్తి -99

మాతఙ్గే దక్షిణే భాగే పూర్వేపశ్చాత్త థోత్తరే

సింహో విధత్తే మరణం పుత్రాణాం దోషదం మహత్ -100

పూర్వే వృషం తథాతోయే ధ్వజం దోషకరం మహత్

ఇతి కణ్ఠరవో గేహౌ యామ్యపశ్చిమ దిక్స్థితౌ -101

వేధ కలిగిన ఆరవ సంవత్సరములో స్వామినాశము, తొమ్మిదవ సంవత్సరములో ధనహీనత పద్నాలుగవ సంవత్సరములో పుత్రనాశము, పద్దెనిమిదవ సంవత్సరములో సర్వనాశము జరుగును. గృహము ఒక పక్షము, ఒకమాసము, ఆరుమాసములు ఒక సంవత్సరములో శుభము లేక అశుభ ఫలితములనిచ్చును. ఇది నియమము దీనిని మించి విచారణ చేయవలసిన అవసరములేదు.

గృహమునకు దక్షిణభాగములో గజస్థానము, పూర్వపశ్చిమ ఉత్తర భాగములలో సింహస్థానమున్న మృత్యువు కలుగును. పుత్రులకు దోషకారకమగును. పూర్వదిశలో వృష,

జల ధ్వజములున్న మరియు సింహము యొక్క గృహము దక్షిణ పశ్చిమదిశలలో ఉన్న దోషముకలుగును.





**పూర్వోత్తరే ధ్వజోక్షాణాం మహాపీడాకరో మతౌ:**
**జమ్భీరై: పుష్పవృక్షైశ్చ పనసైర్దాడిమైస్తథా** **–102**
**జాతీభిర్మల్లికాభిశ్చ శయపత్రైశ్చ కేసరై:**
**నాలికేరైశ్చ పుష్పైశ్చ కర్జికారైశ్చ కింశుకై:** **–103**
**వేష్టితం భవనం నృణాం సర్వసౌఖ్యప్రదాయకమ్**
**అదౌవృక్షాది విన్యస్య పశ్చాద్ గేహాణి విన్యసేత్** **–104**
**అన్యథా యదికుర్యాత్తు తద్గృహం నైవ శోభనమ్**
**నగరం విన్యసేదాదౌ పశ్చాద్ గేహాని విన్యసేద్** **–105**

పూర్వదిశలో వృష, జల ధ్వజములున్న దోషమగును. సింహము యొక& గృహము దక్షిణ పశ్చిమములైనప్పటికి దోషమగును. పూర్వఉత్తరములలో ద్వజమున్న పశువులకు నష్టము కలుగును. నిమ్మ, పూలవృక్షములు, పనస, దానిమ్మ, జాజిమల్లి, శతపత్రము, కేసరము, కొబ్బరి, గన్నేరు, కింశుక పుష్పములు ఆవరించి ఉన్న గృహము సర్వసు:ఖములు కలిగించును. అందువలన ముందు వృక్షములు నాటి తరువాత గృహ నిర్మాణము చేయవలెను. దీనికి వ్యతిరేకముగా చేసిన గృహము అందముగా ఉండదు. ముందు నగర నిర్మాణము చేసిన తరువాత గృహనిర్మాణము చేయవలెను. దీనికి వ్యతిరేకముగా చేసిన శుభము కలుగదు.

**9. పతాకారోపణము**

**పీతాఽథ పూర్వేకపిలా హృతాశే**
**యామ్యేథ కృష్ణా నిరృతౌ చ శ్యామా** **–106**
**శుక్లా ప్రతీచ్యాం హరితాథ వాయౌ**
**శ్వేతాథ సౌమ్యే ధవలా చ ఈశే** **–107**
**ఈశానపూర్వయోర్మధ్యే శ్వేతా పశ్చిమ – నైరృతే**
**తయోర్మధ్యే రక్తవర్ణాపతాకా పరికీర్తితా** **–108**
**సర్వవర్ణా తథామధ్యే పతాకాకిఙ్కిణీయుతా**
**బాహుప్రమాణా కర్తవ్యా స్తమ్భంబాహు ప్రమాణకమ్** **–109**
**యద్వారమార్గే పూర్వే తు ధ్వజ: షోడశహస్తక:**

స్తమ్భోఽస్య విధివత్ స్థాప్య: సఘణ్టాభరణీ కృత: -110
పుష్పఫలాన్విత: స్థాప్యోద్వార మార్గేఽ థ దక్షిణే



## పదమూడవ అధ్యాయము

పీత (పసుపు పచ్చ) వర్ణ పతాకము పూర్వదిశలో, కపిల వర్ణము ఆగ్నేయ దిశలో, కాల (నలుపు) వర్ణము దక్షిణములో, శ్యామ వర్ణము నైరృతిలో, శుక్ల వర్ణము పశ్చిమములో, పచ్చని వర్ణము వాయువ్యములో, తెల్లని వర్ణము ఉత్తరములో, ధవళవర్ణము పతాకము ఈశాన్యములో ఉంచవలెను.

పూర్వ ఈశాన్య దిశలమధ్యలో శ్వేతపతాకము, పశ్చిమనైరృతి దిశలమధ్యలో ఎరుపురంగు పతాకము ఉంచవలెను. జలతారు కుచ్చులు కలిగిన పతాకము మధ్యభాగములో ఉండును. ఈపతాకము మరియు స్తంభప్రమాణము భుజప్రమాణములో ఉండవలెను.

**పతాక చక్రము**

| దిశ | పతాకవర్ణము | దిశ | పతాకవర్ణము |
|---|---|---|---|
| | | | |
| పూర్వము<br>పశ్చిమం | పసుపు పచ్చ<br>తెలుపు | ఆగ్నేయం<br>వాయువ్యం | కపిల<br>పచ్చ |
| ఉత్తరం | తెలుపు | ఈశాన్యం | తెలుపు |
| దక్షిణం | నలుపు | పూర్వ ఈశాన్య మధ్యము | తెలుపు |
| | | పశ్చిమనైరృతి మధ్యము | ఎరుపు |
| నైరృతి | శ్యామ | మధ్యభాగములో | జలతారు కుచ్చులు అన్ని వర్ణములు |

ద్వారమార్గములో పూర్వభాగములో 16 హస్తముల ధ్వజముండును. దీని స్తంభమును గంటలు, ఆభూషణములతో అలంకరించి విధిపూర్వకముగా స్థాపించవలెను. పుష్పమాలలతో కూడిన స్తంభమును ద్వారమార్గమునకు దక్షిణములో స్థాపించవలెను.

# సమాపనము

ఇతిప్రోక్తం వాస్తుశాస్త్రం పూర్వం గర్గాయధీమతే – 1

గర్గాత్పరాశర: ప్రాప్తస్తస్మాత్ప్రాప్తో బృహద్రథ:
బృహద్రథా ద్విశ్వకర్మా ప్రాప్తవాన్ వాస్తుశాస్త్రకమ్ – 2

స విశ్వకర్మా జగతో హితాయా ఒ కథయత్పున:
వాసుదేవాదిషు పునర్భూలోకే భక్తితో ఒ బ్రవీత్ – 3

ఇదం పవిత్రం పరమం రహస్యం య:పఠేన్నర:
స్యాత్తస్యావితథా వాణీ సత్యం సత్యం వదామ్యహమ్ – 4

అథ సువిమలబుద్ధో విశ్వకర్మా మహాత్మా
సకల గుణవరిష్ఠ: సర్వశాస్త్రార్థవేత్తా
సకలసురగణానాం సూత్రధార: కృతాత్మా
భవననివసతాం సచ్ఛాస్త్రమేతచ్చకార – 5

ఈ వాస్తు శాస్త్రమును మొట్టమొదట బ్రహ్మ గర్గునికి తెలిపెను. గర్గుడు పరాశరునికి, పరాశరుడు బృహద్రథునికి, బృహద్రథుడు విశ్వకర్మకు ఈ వాస్తుశాస్త్రమును వివరించెను. విశ్వకర్మ జగత్కల్యాణము కొరకు వాసుదేవాదులకు భూలోకములో భక్తిభావముతో తెల్పెను.

పవిత్రమైన రహస్య యుక్తమైన ఈ గ్రంథమును చదివినవారి వాక్కు సఫలమగును. నేను సత్యమును తెలుపుతున్నాను. అత్యంత పవిత్రమైన ఈ వాస్తువిద్యను సర్వగుణశ్రేష్ఠుడు సర్వశాస్త్రజ్ఞాన సంపన్నుడు సర్వ దేవతాగణములకు సూత్రధారుడు, పుణ్యాత్ముడు అయిన విశ్వకర్మ భవన నివాసులైన జనులకు తెల్పెను.

## విశ్వకర్మ ప్రకాశము సమాప్తము





### గ్రంథకర్త పరిచయం

జ్యోతిషవిశారద - వాస్తు సమ్రాట్

## డా॥ ముదుండి విశ్వనాథరాజు

జననం : 01.11.1952

జన్మస్థలం : పాలకోడేరు (మండలం) పశ్చిమగోదావరిజిల్లా.

విద్యార్హతలు : భాషా ప్రవీణ.ఎం.ఏ.తెలుగు, హిందీ, సంస్కృతం, ఎం.ఏ జ్యోతిషం.(యూనివర్సిటీలో ప్రథములుగా ఉత్తీర్ణత) జ్యోతిర్వాస్తు డిప్లొమ, కన్నడ భాషా డిప్లొమ.

అధ్యాపకత్వం : ప॥గో॥జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 1976 నుండి 1982 వరకు తెలుగు భాషా బోధన (ప్రస్తుతం) నేషనల్ పోలీసు అకాడమీలో ఐ.పి.ఎస్ అధికారులకు తెలుగు కన్నడ భాషల బోధన.
తెలుగు యూనివర్సిటీ జ్యోతిష విభాగంలో వాస్తు, జ్యోతిషశాస్త్ర బోధన.

రచనలు : కాలేజీ విద్యార్థుల కొరకు తెలుగు వ్యాకరణం, ఇంగ్లీషు తెలుగు హిందీ భాషలలో డిక్షనరీలు, స్వబోధినులు, కన్నడ హిందీ ఇంగ్లీషు సంస్కృత భాషల అనువాదాలు.
ప్రాచీన వాస్తు శాస్త్రాలు ఆధునిక వాస్తు పరిశీలన పరిశోధనగ్రంథం.

అభిలాష : ప్రాచీన ఆధునిక వాస్తుల సమన్వయంతో భవన నిర్మాణ సలహాలను, జ్యోతిష శాస్త్ర ప్రయోజనాలను